


RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

Epaper.Telanganapatrika.in



Your Own Domain | Including Hosting
Affordable Cost | Easy to Share online
Simple News Clipping | Responsive Design

Are You Looking
For Best Website Designing



Ph: 7680072285



ఎడిటర్ : బూర్ల వెంకన్న  కరీంనగర్  సంపుటి : 17  సంచిక : 86  ఆదివారం , జూలై 13 , 2025 ,  పేజీలు -20  వెల : 5/-





## న్యాయవాద వృత్తి ఎన్నో సవాళ్లతో
# కూడుకున్నది

- చేసే వృత్తిని, చేసే పనిని ప్రేమించగలగాలి
- కోర్టు తీర్పులపై సమగ్ర అవగాహనతో ఉండాలి
- న్యాయవ్యవస్థలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌కు ఇదే ఛాన్స్
- నల్సార్ వర్సిటీ స్నాతకోత్సవంలో సుప్రీం చీఫ్ జస్టిస్ గవాయ్

**హైదరాబాద్,తెలంగాణ పత్రిక :** న్యాయవాద వృత్తి ఎన్నో సవాళ్లతో కూడుకున్నదని సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవా య్ అన్నారు. వృత్తిని, చేసే పనిని ప్రేమించాలి. అప్పుడే సరైన ఫలితాలు పొందగలుగుతాం. ప్రస్తుతం న్యాయవ్యవస్థలో ఎన్నో సవాళ్లు ఉన్నా యి. కొన్ని కేసుల విచారణ దశాబ్దాల పాటు సాగటం ఆందోళనకరం అని పేర్కొన్నారు. హైదరాబాద్‌లోని నల్సార్ లా యూనివర్సిటీ–లో 22వ స్నాతకోత్సవం శనివారం ఘనంగా జరిగింది. హైదరాబాద్ నల్సార్ యూనివర్సిటీ స్నాతకోత్సవ కార్యక్రమానికి జస్టిస్ బీఆర్ గవాయ్, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, సుప్రీం కోర్టు జడ్జి జస్టిస్ పీఎస్ నరసింహ, హైకోర్టు సీజే జస్టిస్ సుజయ్‌పాల్ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా జస్టిస్ మిగతా 2లో...

## ఆదాయంలో అధికభాగం
# వడ్డీల చెల్లింపులకు ఖర్చు

- రుణాలపైన వడ్డీ తగ్గించుకోవడానికి ప్రయత్నం చేస్తున్నాం
- మౌలిక సదుపాయాల కల్పనపైనా దృష్టి
- యువతకు ఉపాధి కల్పించాలనే లక్ష్యం
- ప్రధాని ఆర్థిక సలహా మండలి ఛైర్మన్ మహేంద్రదేవ్‌తో భేటీలో సిఎం
- సిజెఐ గవాయ్‌తో మర్యాదపూర్వక భేటీ





**హైదరాబాద్,తెలంగాణ పత్రిక :** వడ్డీలు చెల్లిం చడం కోసమే రాష్ట్ర ఆదాయం ఖర్చు చేయాల్సి వస్తోందని, రుణాలపైన వడ్డీ తగ్గించుకోవడానికి ప్రయత్నం చేస్తున్నామని సిఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. సమాఖ్య విధానంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పరస్పరం గౌరవించు కున్నప్పుడే.. అభివృద్ధి సాధ్యమని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొ న్నారు. ప్రధానమంత్రి ఆర్థిక సలహా మండలి ఛైర్మన్ ఎస్.మహేంద్రదేవ్ శనివారం ముఖ్యమం త్రిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సంద ర్భంగా తెలంగాణను అభివృద్ధి పథంలో తీసుకెళ్లే అంశాలపై చర్చించారు. హైదరాబాద్‌తో పాటు– రాష్ట్రంలోని పట్టణ ప్రాంతాల్లో మౌలిక సదుపా యాల కల్పనపై దృష్టి సారించినట్లు సీఎం మిగతా 2లో...




# ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ

**కేంద్ర ఎన్నికల కమిషన్ పరిశీలన**

**న్యూఢిల్లీ,తెలంగాణ పత్రిక :** ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణపై కేంద్ర ఎన్ని కల కమిషన్ కీలక నిర్ణయం తీసుకో నున్నట్లు– తెలుస్తోంది. త్వరలోనే దేశవ్యాప్తంగా ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ చేపట్టనున్నట్లు– కేంద్ర ఎన్ని కల కమిషన్ అధికారులు తెలిపారు. ఆగస్టులో ఓటర్ల జాబితా సవరణని ప్రారంభించేందుకు కేంద్ర ఎన్నికల సంఘం సన్నాహాలు చేస్తోంది. బీహార్ ఎన్నికల నేపథ్యంలో చేపట్టిన ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణపై ఇప్పటికే పెద్ద ఎత్తున విమర్శలు, ఆరోపణలు వస్తున్నాయి. ప్రత్యేక సవరణకు గ్రీన్‌సి గ్నల్ ఇస్తూనే ఈసీకి సుప్రీంకోర్టు కొన్ని సూచనలు మిగతా 2లో...



## విమాన ప్రమాదంపై
# ప్రాథమిక నివేదిక

- విచారణకు పూర్తిగా సహకరిస్తామన్న బోయింగ్

**న్యూఢిల్లీ,తెలంగాణ పత్రిక :** అహ్మదాబాద్‌లో ఎయిర్ ఇండియా విమాన ప్రమా దంపై ఎయిర్‌క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో ప్రాథమిక నివేదిక విడుదల చేసిన క్రమంలో బోయింగ్ సంస్థ స్పందించింది. మొత్తం 15 పేజీల తో ప్రాథమిక నివేదికలో కీలక విషయాలు వెల్లడించింది. మిగతా 2లో...

## సీతారామ ప్రాజక్టు
# నీటి విడుదల

- మోటర్‌కు స్విచ్ ఆన్ చేసిన మంత్రి ఉత్తమ్

**ఖమ్మం,తెలంగాణ పత్రిక :** గోదావరి జలాలను ఖమ్మం జిల్లాలోని సాగర్ ఆయకట్టుకు తరలించేందుకు శనివారం సీతారామ ప్రాజెక్టులో భాగంగా అశ్వాపురం మండలం కొత్తూరు వద్ద ఏర్పాటు–చేసిన ఎత్తిపోతల నుంచి ఒక మోటారు ఆన్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వెంటపడి సాగర్ ఆయకట్టుకు గోదావరి జలాలను తరలించే పనులను పూర్తిచేశారు. ప్రస్తుతం గోదావరికి వరద ఉధృతంగా వస్తోంది. మరో వైపు పాలేరు వద్ద అండర్ టన్నెల్ గత ఏడాది కూలిపోయింది.. దీంతో సాగర్ జలాలు ఖమ్మం జిల్లాలోని పంటపొలాలకు విడుదల చేయలేని పరిస్థితి నెలకొంది. మరో



పదిరోజులు వరకు నీరు రాని పరిస్థితి. దీనివల్ల తల్లాడ, కల్లూరు మేజర్ల కింద పొలాలు ఎండిపోతున్నాయి.. దీనిని దృష్టిలో పెట్టుకొని మిగతా 2లో...

## కాంగ్రెస్ ప్రభుత్వానిది
# ప్రచారార్భాటం

- స్కూటీలు, పెళ్లికి లక్ష నగదు, తులం బంగారం ఏవీ
- ప్రభుత్వంపై బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత విమర్శలు

**రంగారెడ్డి,తెలంగాణ పత్రిక :** ఈ ప్రభుత్వం ప్రజ లకు సేవ చేయడం కంటే ప్రచారానికే ఎక్కువ ప్రాధాన్యత ఇస్తోందని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఆరోపించారు. ఎన్నికల ముందు అమ్మాయిలకు స్కూటీలు, పెళ్లికి లక్ష రూపాయల నగదు, తులం బంగారం ఇస్తామని చేసిన హామీల్లో ఏ ఒక్కదాన్ని కూడా ఈ ప్రభుత్వం నెరవేర్చలేదని ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ నియోజకవర్గ పర్యటనలో పాల్గొన్న ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత, తెలంగాణ ప్రభు త్వంపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి పాలనను టార్గెట్ చేసిన ఆమె, ఈ ప్రభుత్వం ప్రజలకు సేవ చేయడం కంటే ప్రచారానికే ఎక్కువ ప్రాధాన్యత ఇస్తోందని ఆరోపించారు. రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీకి తరచూ వెళ్లే వ్యక్తిగా, రాష్ట్రానికి తక్కువ



సమయాన్ని కేటాయిస్తున్నారని విమర్శించారు. ఇందిరమ్మ ఇళ్ల కమిటీ–లు మొత్తం కాంగ్రెస్ కార్యకర్తలతోనే నిండి ఉన్నాయని ఆరోపించిన కవిత, సీఎం సొంత జిల్లా అయిన మహబూబ్ నగర్‌లో అంబులెన్సులకు డీజిల్ లేక అస్తవ్యస్త పరిస్థితులు నెలకొన్నాయని మిగతా 2లో...

## కుల సర్వే, బీసీలకు 42 శాతం
# రిజర్వేషన్లు



- కాంగ్రెస్ ప్రభుత్వ చారిత్రక నిర్ణయాలు
- వీటిని అభినందించలేకపోతున్న బిఆర్ఎస్
- పిసిసి చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్

**హైదరాబాద్,తెలంగాణ పత్రిక :** కుల సర్వే, బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు.. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో తీసుకున్న విప్లవాత్మక నిర్ణయాలని తెలంగాణ పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు. కీలకమైన ఈ నిర్ణయాలను అభినందించేందుకు కూడా భారత రాష్ట్ర సమితి అధినేత కేసీఆర్‌కు మనసు రావడం లేదని విమర్శించారు. హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడిన మహేశ్ కుమార్ గౌడ్.. విప క్షాల తీరుపై విమర్శలు గుప్పించారు. గతంలో ఎన్నో బిల్లుల విషయంలో భారత రాష్ట్ర సమితి.. భారతీయ జనతా పార్టీకి మద్దతు ఇచ్చింది. బీసీలకు మేలు జరిగే నిర్ణయంపై మాత్రం కేసీఆర్ నోరు విప్పడం లేదు. కడు పునిండా విషం పెట్టుకొని కౌగిలించుకొన్నట్లుగా విప క్షాల ధోరణి ఉంది. పదేళ్లు అధికారంలో ఉన్న భారత రాష్ట్ర సమితి బీసీలకు రిజర్వేషన్ల మిగతా 2లో...

## రవాణా శాఖలో విప్లవాత్మక
# మార్పులు

- వాహనాల ఫిట్‌నెస్, డ్రైవింగ్‌పై అవగాహన
- మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడి



**నల్లగొండ,తెలంగాణ పత్రిక :** తెలంగాణలో రవాణా శాఖలో విప్లవాత్మక మార్పులు తెచ్చామని మంత్రి పొన్నం ప్రభాకర్ వ్యాఖ్యానించారు. వాహనాల ఫిట్‌నెస్, డ్రైవింగ్‌పై అవగాహన లేకపోవడంతో ప్రమాదాలు జరుగుతున్నాయని చెప్పు కొచ్చారు. శనివారం నల్లగొండలో మంత్రులు పొన్నం ప్రభాకర్, కోమటిరెడ్డి వెంకటరెడ్డి పర్యటించారు. పలు అభివృద్ధి కార్యక్రమాల్లో మంత్రులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడారు. తెలంగాణలో 17 ఆటోమేటిక్ టెస్టింగ్ స్టేషన్‌లు నిర్మిస్తున్నామని చెప్పుకొచ్చారు. 15 సంవత్సరాలు దాటిన వాహనాలు మిగతా 2లో...

## ప్రాజెక్టుల సత్వర
# పూర్తికి చర్యలు

- భూసేకరణ సమస్యలు పరిష్కరించాలి
- అధికారులకు మంత్రి ఉత్తమ్ ఆదేశం

**హైదరాబాద్,తెలంగాణ పత్రిక :** నీటిపారుదల ప్రాజెక్టులకు భూసేకరణ, సహాయ – పునరా వాస పనులను వేగవంతం చేయాలని మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి అధికారులను ఆదేశించారు. భూసేకరణ ప్రక్రియలో ఎలాంటి జాప్యం లేకుండా సరైన సమయంలో తగిన నిర్ణయాలు తీసుకొని ముందుకు సాగాలన్నారు. ప్రాజెక్టులకు సంబంధించిన వివిధ అంశాలపై సచివాలయ ంలో అధికారులతో మంత్రి సమీక్ష నిర్వహిం చారు. చాలా కాలంగా భూసేకరణలో జాప్యం కారణంగా గడువులోగా పనులు పూర్తికావడం లేదన్నారు. అంచనా వ్యయంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. వాటిని పరిష్కరించేందుకు



భూ యజమానులు తదితరులతో సంప్రదింపులు జరపాలి. పరిహారం, పునరావాస ప్రక్రియను పారదర్శకంగా, సున్నితంగా నిర్వహించాల్సి ఉం టుంది. ఆలస్యం చేస్తే ప్రజల నుంచి వ్యతిరేకత పెరగడంతో పాటు– మిగతా 2లో...

## బోనాల చెక్కుల పంపిణీలో
# ఉద్రిక్తత

- కాంగ్రెస్, బీఆర్ఎస్ కార్యకర్తల మధ్య తోపులాట

**హైదరాబాద్,తెలంగాణ పత్రిక :** సికింద్రాబాద్‌లో బోనాల చెక్కుల పంపిణీలో ఉద్రిక్తత చోటు– చేసుకుంది. ప్రోటోకాల్ పాటించడం లేదంటూ బీఆర్ఎస్ నేతలు ఆందోళనకు దిగారు. ఈ క్రమంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ కార్యకర్తల మధ్య తోపులాట చోటు– చేసుకుంది. సీఎం సలహాదారుడు వేం నరేందర్ రెడ్డి, మిగతా 2లో...

# ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

- ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమాన్ని, అభివృద్ధిని వివరించాలి
- కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలి
- నియోజకవర్గాన్ని హెల్త్‌,ఎడ్యుకేషన్ ల హబ్ గా తీర్చిదిద్దాం

మంత్రి దామోదర్ రాజనర్సింహ

**సంగారెడ్డి :** ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకువెళ్లాలని మంత్రి దామోదర రాజనర్సింహ సూచించారు. సం గారెడ్డిలోని తన నివాసంలో ఆందోల్ నియోజకవర్గ



ముఖ్య కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశాన్ని నిర్వ హించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ప్రజా ప్రభుత్వం వచ్చిన తర్వాత ఇచ్చిన హామీలను దశలవారికి అమలు చేస్తున్నమన్నారు. ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, భూభారతి, రైతు రుణమాఫీ, రైతు భీమాలను అమలు చేయడంతో పాటు పెన్షన్లు, కొత్త రేషన్ కార్డుల జారీ, మిగతా 2లో...

# కల్తీ కల్లు బాధితుల్లో పెరుగుతున్న కిడ్నీ బాధితులు

- కిడ్నీ పనిచేయని వారి సంఖ్య 9కి చేరిక

వివరాలు 2లో

RNI No. APTEL/2008/23088
తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా విజన్
Epaper.Telanganapatrika.in


(మొదటి పేజీ తరువాయి)

## ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ

చేసింది. బీహార్ తర్వాత అసెంబ్లీ ఎన్నికలు జరిగే పశ్చిమబెంగాల్, తమిళనాడు తదితర రాష్ట్రాల్లోనూ ఇదే పక్రియను చేపట్టనుందని ప్రచారం జరుగుతోంది. ఎన్నికలు జరిగే రాష్ట్రాల్రే కాకుండా దేశవ్యాప్తంగా ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణకు సిద్ధమవుతున్నట్లు- కేంద్ర ఎన్నికల కమిషన్ అధికారులు వెల్లడించారు. ఇందుకు సంబంధించి ఆయా రాష్ట్రాల్ర ఎన్నికల సంఘం అధికారులకు ఇప్పటికే సమాచారం ఇచ్చినట్లు- ఈసీ అధికారులు తెలిపారు. పూర్తిస్థాయి షెడ్యూల్‌ని త్వరలోనే కేంద్ర ఎన్నికల సంఘం ప్రకటించే అవకాశాలు ఉన్నాయి.

## విమాన ప్రమాదంపై ప్రాథమిక నివేదిక

విమానం టేకాఫ్ అయ్యాక ఇంధన కంట్రోలర్ స్విచ్‌లు సెకన్ పాటు ఆగిపోయినట్లు వెల్లడించింది. ఈ నివేదికపై బోయింగ్ సంస్థ స్పందించింది. విచారణకు తాము పూర్తి గా సహకరిస్తామని పేర్కొంది. అంతేకాదు బాధితులకు అండగా ఉంటామని వెల్లడించింది. 'ఎయిర్ ఇండియా విమానం-171 ప్రమాదంలో మరణించిన ప్రయాణికులు, సిబ్బంది చుట్టూనే మా ఆలోచనలు తిరుగుతున్నాయి. దర్యాప్తునకు పూర్తిగా సహకరిస్తాం. బాధిత కుటుంబాలకు అండగా ఉంటాం. అంతర్జాతీయ పౌర విమానయాన సంస్థ ప్రొటోకాల్ ప్రకారం.. ఏఐ-171కు సంబంధించిన పూర్తి సమాచారాన్ని ఏఏఐబీకి అందించేందుకు సిద్ధంగా ఉన్నాం' అని పేర్కొంది. ఈ మేరకు బోయింగ్ ఓ ప్రకటన విడుదల చేసింది. మరోవైపు ప్రాథమిక నివేదికలో కీలక విషయాలు వెల్లడయ్యాయి. విమానం టేకాఫ్ అయ్యాక ఇంధన కంట్రోలర్ స్విచ్‌లు సెకన్ పాటు- ఆగిపోయినట్లు- వెల్లడించింది. పైలట్ ఎందుకు స్విచ్ ఆఫ్ చేసినట్లు- మరో పైలట్‌ను ప్రశ్నించాడని, తాను స్విచ్ ఆఫ్ చేయలేదని మరో పైలట్ సమాధానం ఇచ్చాడని నివేదికలో పేర్కొంది. కాక్‌పిట్‌లో ఇవే పైలట్ల ఆఖరి మాటలని తెలిపింది. తర్వాత పైలట్లు- మేడేకాల్ ఇచ్చారని, ఎయిర్ ట్రాఫిక్ కంట్రోలర్ (ఆ÷ఈ) స్పందించినప్పటికీ ఎలాంటి స్పందన రాలేదని వెల్లడించింది. ఈలోపే విమానం కూలిపోయిందని పేర్కొంది. ఈ ప్రమాదం వెనుక ఎలాంటి కుట్ర కోణం లేదని తెలిపింది. పక్షి ఢీకొన్న ఆనవాళ్లు కూడా కన్పించలేదని నివేదికలో తెలిపింది. 'విమానం ప్రయాణించిన మార్గానికి సమీపంలో పక్షులు ఎగరలేదు. పక్షి ఢీ కొన్న ఆనవాళ్లు కూడా గుర్తించలేదు. వాతావరణ సంబంధిత సమస్యలు కూడా లేవు. ఆకాశం కూడా క్లియర్‌గా ఉంది. విజిబిలిటీ- బాగుంది. గాలి స్వల్పంగా వీస్తోందని తెలిపింది. అంతేకాదు, ప్రమాదం వెనుక ఎలాంటి కుట్ర కోణం లేదని తెలిపింది. విమానంపై దాడి జరిగినట్లు- చెప్పేందుకు ఎలాంటి ఆధారాలూ కనిపించలేదని వివరించింది.

## రవాణా శాఖలో విప్లవాత్మక మార్పులు

స్క్రాప్‌కి వెళ్తున్నాయని మంత్రి పొన్నం ప్రభాకర్ వివరించారు. రాష్ట్రం వాహన సారథిలోకి ఎంట్రీ- అయిందని చెప్పారు. వాహనాల ఫిట్‌నెస్, పొల్యూషన్ అన్నీ వాహన సారథిలో చూసుకోవచ్చని తెలిపారు. ఏఐ ద్వారా డ్రైవింగ్ లైసెన్స్‌లు ఇచ్చేలా చేస్తున్నామని అన్నారు. యాక్సిడెంట్‌లు చేస్తే లైసెన్స్‌లు వెంటనే రద్దు చేస్తున్నామని స్పష్టం చేశారు. రాష్ట్రంలో ఆటోమేటిక్ -టె-స్టింగ్ స్టేషన్, స్క్రాప్ పాలసీ, ఈవీ పాలసీ తీసుకువచ్చామని నొక్కిచెప్పారు. డ్రైవింగ్ -ట్రైనింగ్ సెంటర్లు వస్తున్నాయని...అక్కడ -ట్రైనింగ్ తీసుకున్న తర్వాతనే లైసెన్స్‌లు వస్తాయని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. నల్గొండ జిల్లాలో రూ.8 కోట్లతో ఆటోమేటెడ్ టెస్టింగ్ స్టేషన్ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశామని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు. ఇది తెలంగాణలోనే రెండవ ఆ÷ూ సెంటర్ అని ఉద్ఘాటించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయడంలో పొన్నం ప్రభాకర్ కేబినెట్‌లో కొట్లాడారని గుర్తుచేశారు. నిజాం కాలంలో మొదటి డిపో నార్కెట్‌పల్లి అని ఇప్పుడు 60 బస్సు లు ఉన్నాయని.. ఇంకో 20 బస్సులు కావాలని సూచించారు. నల్లగొండ డిపోను నూతనంగా నిర్మించాలని మంత్రి పొన్నం ప్రభాకర్‌కి మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.

## సీతారామ ప్రాజక్టు నీటి విడుదల



మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చొరవతో ఇరిగేషన్ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సీతారామ ప్రాజెక్టు కింద కొత్తూరు వద్ద ఏర్పాటు- చేసిన మోటార్లలో ఒక దానిని శనివారం ఆన్ చేశారు. దీనివల్ల గోదావరి జలాలు ఏన్కూరు వద్ద సాగర్ కాలువలో ప్రవేశించి తల్లాడ, కల్లూరు మేజర్ల కింద ఉన్న సుమారు 30వేల ఎకరాల్లో ఉన్న వరిపంటను రక్షించేందుకు అవకాశం ఉంది. సీతారామ ప్రాజెక్టు పూర్తి స్థాయిలో అందుబాటులోకి రాకపోయినప్పటికీ అవకాశం ఉన్న మేరకు మోటార్లు బిగించి ఖమ్మం జిల్లా రైతును ఆదుకోవడంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కృషి అభినందనీయమని రైతులు తెలిపారు.

## బోనాల చెక్కుల పంపిణీలో ఉద్రిక్తత



సికింద్రాబాద్ ఎమ్మెల్యే పద్మారావు ముందే కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతలు పోటా పోటీ నినాదాలు చేశారు. చెక్కులు పంపిణీ చేస్తుండగా బీఆర్ఎస్ నేతలు స్టేజ్‌పై కరెంట్ కట్ చేశారు . బీఆర్ఎస్ నేతల తీరుపై వేం నరేందర్ రెడ్డి అసంతృప్తి వ్యక్తం చేశారు. తప్రోటోకాల్ పాటించడం లేదంటూ బీఆర్ఎస్ కార్పొరేటర్లు ఆందోళనకు దిగారు. ప్రోటోకాల్ పేరుతో ఎమ్మెల్యే పద్మారావు వివాదం సృష్టిస్తున్నారంటూ డిప్యూటీ- మేయర్ శ్రీలత శోభన్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే పద్మారావు, కాంగ్రెస్ ఇంఛార్జ్ సంతోష్ అనుచరుల మధ్య వాగ్వాదం చోటు- చేసుకుంది. పరస్పరం నినాదాలు చేసుకున్నారు. దీంతో సికింద్రాబాద్ కట్టమైసమ్మకు సంబం ధించిన బోనాలు వేడుక చెక్కుల పంపిణీ వివాదాస్పదంగా మారింది. ప్రోటోకాల్ ప్రకారం అన్నీ జరిగాయని కాంగ్రెస్ నేతలు చెబుతున్నారు. ప్రోటోకాల్ కోసమే తప్ప ఎమ్మెల్యే అసలు తమకు అందుబాటు-లో ఉండటం లేదంటూ హస్తం నేతలు ఆందోళనకు దిగారు. తీవ్ర గందరగోళం నెలకొనడంతో వెంటనే పోలీసులు కాంగ్రెస్, బీఆర్ఎస్ కార్యకర్తలను చెదరగొట్టారు.

## కుల సర్వే, బీసీలకు 42 శాతం




పెంపు అంశంపై ఏనాడూ దృష్టి పెట్టలేదు. మేం సాధించిన రిజర్వేషన్ల పెంపును.. కవిత తన విజయంగా చెప్పడం హాస్యాస్పదంగా ఉంది. బీసీ రిజర్వేషన్ల పెంపు పక్రియను మేము చేపట్టినప్పుడు కవిత జైలులో ఉన్నారు. తిహాడ్ జైలులో ఉన్న కవిత బీసీ రిజర్వేషన్ల పెంపు కోసం ఎప్పుడు పోరాటం చేశారో చెప్పాలి. ఆమె మాటలు విని తెలంగాణ సమాజం నవ్వుకుంటోంది. కవిత ఇప్పుడు ఏ పార్టీలో ఉన్నారో ఆమెకైనా స్పష్టత ఉందా? అని ఎద్దేవా చేశారు. ఇదిలావుంటే మిగులు రాష్ట్రంగా ఉన్న తెలంగాణను అప్పుల రాష్ట్రంగా ఎందుకు మార్చారో భారత రాష్ట్ర సమితి నేతలు చెప్పాలని ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి డిమాండ్ చేశారు. గాంధీభవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. చర్చకు రాకుండా సీఎం రేవంత్‌రెడ్డిని ఎందుకు దూషిస్తున్నారని ప్రశ్నించారు. అసెంబ్లీలో అర్థవంతమైన చర్చ జరగాలని ప్రజలు ఆశిస్తున్నారని తెలిపారు. నీటిపారుదల శాఖ గురించి తాము మాట్లాడుతుంటే అసత్యాలు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు.

## న్యాయవాద వృత్తి ఎన్నో సవాళ్లతో

(మొదటి పేజీ తరువాయి) గవాయ్ మాట్లాడుతూ.. న్యాయవాదులు నిరంతరం తమను తాము నిరూపించుకోవాల్సి ఉందన్నారు. కోర్టు తీర్పు లకు సంబంధించి సమగ్ర అవగాహన కలిగి ఉండాలన్నారు. ప్రస్తుతం న్యాయవాద విద్యలో ప్రవేశించే వారి సంఖ్య పెరుగుతోంది. ఏఐ, డేటా ప్రైవసీ విషయంలో అనుకూల, ప్రతికూల ప్రయోజనాలు ఉన్నాయి. సరైన మార్గదర్శకత్వం ఉంటేనే.. నైపుణ్యం సాధించగలమన్నారు. మెం టార్‌షిప్‌ను ఒక బాధ్యతగా భావించాలన్నారు. జస్టిస్ గవాయ్ తన ప్రసంగంలో యువ న్యాయ వాదులకు, న్యాయ రంగ ప్రవేశిస్తున్న విద్యార్థు లకు పలు కీలక సూచనలు చేశారు. నేటి ప్రపంచంలో న్యాయవ్యవస్థ ముందున్న సవాళ్లను గుర్తు చేసిన ఆయన, మన దేశం వివిధ లీగల్ ఛాలెంజెస్‌ను ఎదుర్కొంటోంది. ఇలాంటి సమ యంలో, న్యాయవాదులు, న్యాయ సేవలో ఉన్న వారు 'ఎవరేం చెబుతున్నారు' అనే విషయాన్ని క్షుణ్ణంగా వినడం చాలా ముఖ్యం అన్నారు. న్యాయవ్యవస్థలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌ను ఉపయోగించే సమయం ఆసన్నమైంది. సరైన పద్ధతిలో దాన్ని వినియోగించుకుంటే, ఇది తీర్పు లను వేగంగా ఇవ్వడంలో దోహదపడుతుందని సీజేఐ పేర్కొన్నారు. విద్యార్థులు, వారి కుటుం బాలు విదేశీ డిగ్రీల కోసం ఆర్థికంగా భారమ వ్వకూడదని హెచ్చరించిన ఆయన, మన దేశం లోనే నాణ్యమైన న్యాయ విద్య ఉంది. విదేశీ డిగ్రీల వల్ల మన టాలెంట్ పెరుగుతుందను కోవడం తప్పు. మన టాలెంట్ మన పనితనంతో నిరూపించుకోవాలి. ఫారిన్ డిగ్రీల కోసమే కుటుంబాలను అప్పుల పాలుచేయడం అవసరం లేదని చెప్పారు. మనం ఏ పని చేస్తున్నా, అది ఎంత మనసు పెట్టి చేస్తున్నాం అనేది ముఖ్యం. న్యాయ రంగంలో విశ్వాసం, నిబద్ధత, , ప్రజల సేవకే ముఖ్య ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన యువ న్యాయవాదులకు సందేశమిచ్చారు. ఈ స్నాతకోత్సవం సందర్భంగా డిగ్రీలు అందుకున్న విద్యార్థులు, వారి కుటుంబాల్లో ఉత్సాహం కనిపించింది. ముఖ్య అతిథుల ప్రసంగాలు యువతలో ఆశాభావాన్ని పెంపొందించాయి. నల్సార్ యూనివర్సిటీ- తన స్థాయిని నిరూపించుకుంటూ న్యాయవిద్యా రంగంలో దేశానికి ప్రతిభావంతులైన న్యాయవాదులను అందించడంలో ముందుండుతుందని చీఫ్ జస్టిస్ సుజయ్ పాల్ పేర్కొన్నారు.

## ఆదాయంలో అధికభాగం వడ్డీల

వివరించారు.రాష్ట్ర వ్యాప్తంగా సారించామని సిఎం రేవంత్ రెడ్డి తెలిపారు. సమాఖ్య విధా నంలో కేంద్రం, రాష్ట్రాలు పరస్పరం గౌరవించు కోవాలన్నారు. యువతకు ఉపాధి కల్పించాలనే లక్ష్యంతో ముందుకెళ్తున్నామని, మూడు రంగాల అభివృద్ధి కోసం ప్రణాళికలు రూపొందిస్తున్నా మని తెలియజేశారు. అధిక వడ్డీలకు తీసుకున్న రుణాలపైన ఆందోళన వ్యక్తం చేశారు. అధిక శాతం వడ్డీల కారణంగా రాష్ట్రాభివృద్ధి కుంటు పడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజల సంక్షేమం కోసం కృషి చేయాలని ఇలాంటి విధా నం ద్వారానే, సమాఖ్య వ్యవస్థ బలోపేతమవు తుందని, దేశాభివృద్ధి సాధ్యమవుతుందని చెప్పారు. యువతకు ఉపాధి అవకాశాలు కల్పిం చడమే ధ్యేయంగా ముందుకు సాగుతున్నాం. రాష్ట్రంలో పారిశ్రామిక రంగంతోపాటు సేవల రంగం అభివృద్ధి కోసం ప్రణాళికలు రూపొం దిస్తున్నాం. ఉద్యోగులకు సముచితమైన అవకాశాలు కల్పిస్తేనే రాష్టానికి కంపెనీలు వస్తాయి. హైదరాబాద్ చుట్టూ రీజినల్ రింగ్ రోడ్, ఆర్‌ఆర్‌ఆర్‌ను ఔటర్‌తో అనుసంధానిస్తూ రేడియల్ రోడ్లు నిర్మిస్తున్నాం అని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. సమావేశంలో రాష్ట్ర ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్‌కుమార్ సుల్తానియా పాల్గొన్నారు. ఇదిలావుంటే హైదరాబాద్ పర్యటనలో ఉన్న సుప్రీం చీఫ్ జస్టిస్ గవాయ్‌ను సిఎం రేవంత్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు.



## కాంగ్రెస్ ప్రభుత్వానిది ప్రచారార్భాటం

మండిపడ్డారు. రేషన్ షాపుల్లో పంపిణీ చేస్తున్న సన్న బియ్యంలో 50 శాతం వరకు నాణ్యతలేని దొడ్డుబియ్యమే ఉండటం దారు ణమని వ్యాఖ్యానించిన ఆమె, దీనిని ఆధారాలతో నిరూపిస్తామని చెప్పారు. మరోవైపు ఉచిత బస్సు ప్రయాణాల పేరుతో గ్రామాలకు వెళ్లే బస్సులను తక్కువ చేశారని, ఫ్రీ పథకాలు అందిస్తామనే చెప్పి సేవలు కట్ చేసిన దారుణ పాలన ఇది అని విమర్శించారు. ఇప్పటికే ఈ ప్రభుత్వం రెండు లక్షల కోట్ల రూపా యల అప్పు చేసి రాష్ట్రాన్ని ఆర్థిక సంక్షోభంలోకి నెట్టిందని కూడా ఆమె ఆరోపించారు. ఇది పనిచేసే ప్రభుత్వం కాదు... ప్రజలే వెంటే ఉండి పని చేయించుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని హేళన చేసిన కవిత, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా ఓటేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు.

## ప్రాజెక్టుల సత్వర పూర్తికి చర్యలు



చట్టపరమైన ఇబ్బందులు తలెత్తుతాయి. తద్వారా పనులకు ఆటంకం కలుగుతుంది.జిల్లా స్థాయిలో సమన్వయం ఎంతో ముఖ్యమని.. పనుల పురోగతికి ఆటంకంగా మారిన సమస్యలను పరిష్కరించేందుకు కలెక్టర్లతో సమన్వయం చేసుకోవాలన్నారు. ప్రతి స్థాయిలోనూ పనులు సాఫీగా జరగాలని స్పష్టం చేశారు. జిల్లాల వారీగా ప్రాజెక్టుల స్థితిగతులపై ఆరాతీసిన మంత్రి ఉత్తమ్.. ముఖ్యమైన సమస్యలను గుర్తించారు. వ్యవసాయం, ఆర్థిక వ్యవస్థ, దీర్ఘకాలిక ఆర్థిక భద్రతకు ప్రాజెక్టులు ఎంతో ముఖ్యమన్నారు. కరవు ప్రభావిత ప్రాంతాలకు సాగునీరు అందించే కీలకమైన పాలమూరు-రంగారెడ్డి, సీతారామ సాగర్ ప్రాజెక్టుల పనులపై ప్రత్యేకంగా దృష్టి సారించాలి. కాలువ లైనింగ్ మొదలు సొరంగాల వరకు ఎలాంటి జాప్యం లేకుండా పనులు పూర్తి చేసేందుకు ప్రాధాన్యం ఇవ్వాలని అధికారులను ఉత్తమ్ ఆదేశించారు.

## కల్తీ కల్లు బాధితుల్లో పెరుగుతున్న కిడ్నీ బాధితులు

### కిడ్నీ పనిచేయని వారి సంఖ్య 9కి చేరిక



**హైదరాబాద్,జులై 12:** కూకట్‌పల్లి కల్తీ కల్లు ఘటనలో బాధితులకు వైద్యం కొనసాగుతోంది. కల్తీ కల్లు బారిన పడిన వారిలో 33 మంది నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. నిమ్స్‌లో చికిత్స పొందుతున్న వారిలో కిడ్నీ బాధితుల సంఖ్య పెరుగుతోంది. ఇప్పటికే కిడ్నీ పనిచేయని బాధితుల సంఖ్య తొమ్మిది మందికి చేరింది. ఇప్పుడు తాజాగా మరో ఇద్దరు బాధితులకు కూడా డయాలసిస్ చేయాల్సిన పరిస్థితి నెలకొంది. మరోవైపు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న వారిలో 11 మంది ఆరోగ్యం నిలకడగా ఉన్నట్లు- వైద్యులు తెలిపారు. ఇంకో 12 మందిని అబ్జర్వేషన్‌లో ఉంచి చికిత్స అందిస్తున్నారు డాక్టర్లు.మరో 19 మంది వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఈ కల్తీ కల్లు ఘటనలో ఇప్పటి వరకు తొమ్మిది మంది మృత్యువాత పడిన విషయం తెలిసిందే. ఇక కల్తీ కల్లు ఘటనలో ప్రధాన నిందితుడు కూన సత్యం గౌడ్‌ను కూకట్‌పల్లి పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఆయన కుమారులు రవితేజ గౌడ్, సాయితేజ గౌడ్‌ను ఇప్పటికే పోలీసులు అరెస్ట్ చేశారు. కూన సత్యం గౌడ్ అరెస్ట్‌తో నిందితుల సంఖ్య ఐదుకు చేరింది. అలాగే ఈ ఘటనలో బాల్‌నగర్ ఎ-కై-÷-సజ్ సీఐపై వేణుకుమార్‌పై వేటు- పడింది. కల్తీ దందాపై చర్యలు తీసుకోని కారణంగా ఎక్సైజ్ సీఐను ఉన్నతాధికారులు సస్పెండ్ చేశారు. అంతేకాకుండా మరికొంత మందిపై విచారణకు ఎక్సైజ్ శాఖ ఆదేశాలు జారీ చేసింది. కల్తీ కల్లు ఘటనపై కూకట్‌పల్లి, కేపీహెచ్‌బీ పోలీస్ స్టేషన్‌లలో మూడు కేసులు, బాలానగర్ ఎ-కై-÷-సజ్ స్టేషన్‌లో ఆరు కేసులు నమోదు అయ్యాయి.

## ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

(మొదటి పేజీ తరువాయి)



సన్నబియ్యం, ధాన్యం కొనుగోల్లు, సన్నాలకు రూ. 500 బోనస్ వంటి కార్యక్రమాలను అమలు చేస్తున్నమని వివరించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమాన్ని, అభివృద్ధిని ప్రజలకి వివరించాలని మంత్రి దామోదర్ రాజనర్సింహ కార్యకర్తలను కోరారు. ఆందోల్ ను ఇతర నియోజకవర్గాలకు ఆదర్శంగా అభివృద్ధి చేస్తున్నామన్నారు.ఇక్కడ విద్య, వైద్య రంగాల అభివృద్ధికి విశేష ప్రాధాన్యం ఇస్తున్నామన్నారు. ఇప్పటికే నియోజకవర్గాన్ని హెల్త్‌ఎ,డ్యుకేషన్ ల హబ్ గా తీర్చిదిద్దామన్నారు. రోడ్ల అభివృద్ధికి కూడా ఎంతో ప్రాధాన్యత ఇస్తున్నమన్నారు. ప్రభుత్వ పథకాల ద్వారా లబ్ధి లబ్ధిదారులను గుర్తించి ఇంటింటికి వెళ్లి గత 18 నెలల్లో చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించాలని కార్యకర్తలకు మంత్రి సూచించారు. పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లే కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని విజ్ఞప్తి చేశారు. గ్రామాలు, మండలాలలో సమన్వయ కమిటీలను ఏర్పాటు చేసుకొని ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలా కృషి చేయాలని కోరారు. రోడ్ల మరమ్మత్తులు, కొత్త రోడ్ల నిర్మాణం, పాఠశాలలలో, ఆసుపత్రులలో మౌలిక సదుపాయాల కల్పనకు పెద్దపీట వేస్తున్నమన్నారు. కేజీబీవీ, మోడల్ స్కూల్స్, సంక్షేమ హాస్టల్లో, జూనియర్, డిగ్రీ, నర్సింగ్, పాలిటెక్నిక్ కళాశాలలో ఆదర్శంగా తీర్చిదిద్దుతున్నామన్నారు. కొత్తగా అడ్వాన్సు ట్రైనింగ్ ఇన్ ఇన్స్టిట్యూట్లు, డెవలప్మెంట్ సెంటర్లను స్కూల్లోనూ ఏర్పాటు చేస్తున్నామని మంత్రి కార్యకర్తలకు వివరించారు. ఈ సమావేశంలో డీసీసీ అధ్యక్షురాలు, కార్పొరేషన్ చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి, ఎంపి సురేష్ శెట్కార్ , సిలారపు త్రిష దామోదర్ రాజనర్సింహ, పీసీసీ ఉపాధ్యక్షులు సంగమేశ్వర్, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ అంజయ్య, పీసీసీ సభ్యులు కిషన్, ఏఎంసీ చైర్మన్లు సుధాకర్ రెడ్డి, జగన్మోహన్ రెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్లు మల్లారెడ్డి, కచూర్ రావు, మాజీ మున్సిపల్ చైర్మన్ మల్లయ్య, వివిధ మండలాల కాంగ్రెస్ పార్టీ బ్లాక్ అధ్యక్షులు దిగంబర రావు, శేషారెడ్డి, రమేష్, నిమ్మ రమేష్ , బాలాజీ నర్సింహులు, పద్మనాభరెడ్డి, దశరథ్ , దుర్గారెడ్డి, పోలీసు కృష్ణ, ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

## బిసి రిజర్వేషన్లపై అసెంబ్లీలో చర్చించాలి

### భాజపా ఎమ్మెల్యే పాయల్ శంకర్ డిమాండ్

**హైదరాబాద్,జులై 12:** బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల వ్యవహారంలో రాష్ట్ర ప్రభుత్వం హడావుడి చూస్తుంటే బీసీలను మోసం చేస్తున్నట్లు అనుమానాలు వ్యక్తమవుతున్నాయని భాజపా ఎమ్మెల్యే పాయల్ శంకర్ పేర్కొన్నారు. ఆర్డినెన్సు తీసుకురాకుండానే బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేసినట్లు కాంగ్రెస్ నేతలు మాట్లాడుతున్నారని వ్యాఖ్యానించారు. ఇందులో సాధ్యాసాధ్యాలను పరిశీలించడం లేదని అన్నారు. భాజపా రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ఎప్పుడూ ఇచ్చిన మాట మీద నిలబడలేదన్నారు. బీసీ రిజర్వేషన్లకు మతపరమైన అంశాన్ని జోడించారు. మతపరమైన రిజర్వేషన్లను రాజ్యాంగం, సుప్రీం కోర్టు అంగీకరించవు.

## రప్పా రప్పా నరుకాతననడం కాదు

### కనుసైగలతోనే పని అయిపోవాల్సిందే
### మాజీమంత్రి పేర్ని నాని వ్యాఖ్యల దుమారం
### కృష్ణా జిల్లా అవనిగడ్డ పోలీస్ స్టేషన్‌లో కేసు

**గుడివాడ,జులై 12:** రప్పా రప్పా అని నరుకుతామని అరవడం కాదని, కనుసైగతోనే పని అయి పోవాలంటూ వైకాపా నేత, మాజీ మంత్రి పేర్ని నాని చేసిన వ్యాఖ్యలు వైరల్‌గా మారాయి. కృష్ణాజిల్లాలో వైకాపా కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. మనం అధికారంలోకి వచ్చాక.. ఇప్పుడు తప్పులు చేసిన వాళ్లను నరికేద్దామంటూ కార్యకర్తల్ని రెచ్చగొట్టారు. కూటమి నేతలు, కార్యకర్తలను లక్ష్యంగా చేసుకుంటామంటూ పరోక్షంగా హెచ్చరించారు. ఈ క్రమంలో మాజీ మంత్రి పేర్ని నానిపై కృష్ణా జిల్లా అవనిగడ్డ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. అవనిగడ్డ, పామర్రు నియోజకవర్గాల్లో జరిగిన వైసీపీ కార్యకర్తల సమావేశాల్లో రప్పా రప్పా అనటం కాదు చేసి చూపించండి.. అంటూ రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే. పేర్ని నాని వ్యాఖ్యలపై చర్యలు తీసుకోవాలంటూ టీ-డీపీ రాష్ట్ర నేత కనపర్తి శ్రీనివాసరావు.. అవనిగడ్డ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఆయన మాట్లాడుతూ బియ్యం దొంగ పేర్ని నాని.. శాంతిభద్రతలకు భంగం కలిగించేలా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. వెంటనే చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసులను కోరారు. మరోవైపు పేర్ని నాని వ్యాఖ్యలపై అవనిగడ్డ నియోజకవర్గ టీ-డీపీ, జనసేన పార్టీ నేతలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కృష్ణా జిల్లాలో నిర్వహించిన బాబు ష్యూరిటీ- మోసం కార్యక్రమాల్లో మాజీ మంత్రి పేర్ని నాని (ఊ÷ృ ఃషుస ।స కశ) వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. 'లోకేష్ రెడ్ బుక్ అంటే.. మీరు రప్పా రప్పా అంటు-న్నారు.. ఏదైనా చేయాలంటే చీకట్లో కన్నుకొడితే అయిపోవాలే తప్ప.. రప్పా రప్పా అని అనటం కాదు.. అంటూ కార్యకర్తలకు సూచించారు.

## ఎపిలో ప్రాథమిక హక్కులకు భంగం

### అణచివేత చర్యలపై జగన్ ఆగ్రహం

**అమరావతి,జులై 12:** ప్రజలు తమ సమస్యలను స్వేచ్ఛగా చెప్పుకుని, సమాధానం నుంచి కోరుకునే అవకాశం ఉండాలని మాజీ సిఎం జగన్ మోహన్ రెడ్డి తెలిపారు. ఎపిలో ప్రజాస్వామ్య ప్రాథమిక హక్కులకు భంగం కలుగుతోందని అన్నారు. ఎపిలో జరుగుతున్న అణచివేతలపై జగన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. పోలీస్ వ్యవస్థను అడ్డం పెట్టుకుని ప్రశ్నించే గొంతులను నులిమేస్తున్నారంటూ జగన్ ట్వీట్ చేశారు. ఎపి సిఎం చంద్రబాబు నాయుడు నిరంకుశ పాలనలో అడ్డగోలుగా అణచివేయపడుతోందని, పోలీసులతో అధికార దుర్వినియోగం చేయిస్తూ, అసమ్మతి గళాలను నులిమేస్తున్నారని మండిపడ్డారు. గుంటూరు మిర్చియార్డులో.. పొదిలిలో పొగాకు రైతులను పరామర్శించేందుకు వెళ్తే మూడు కేసులు పెట్టి 15 మందిని అరెస్టు.

RNI No. APTEL/2008/23088
తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా విజన్
Epaper.Telanganapatrika.in
ఆదివారం, జూలై 13, 2025
కరీంనగర్



## కమ్యూనిస్టు నాయకుడు దొడ్డ నారాయణ రావు మృతి బాధాకరం

■ కోదాడ మాజీ సర్పంచ్ ఎర్నేని వెంకటరత్నం బాబు



**కోదాడ : జూలై :**1940 వ దశకంలో నిజాం నవాబుకు వ్యతిరేకంగా పోరాడిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధులు సీనియర్ కమ్యూనిస్టు నాయకుడు నల్గొండ జిల్లా సిపిఐ మాజీ కార్యదర్శి చిలుకూరు మాజీ ఎంపీపీ దొడ్డ నారాయణ రావు మృతి బాధాకరమని కోదాడ కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ సర్పంచ్ ఎర్నేని వెంకటరత్నం బాబు అన్నారు. శనివారం దొడ్డ నారాయణ రావు పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాసేవకే జీవితం అంకితం చేసిన వ్యక్తి నారాయణరావు అన్నారు. చిలుకూరు మండల అభివృద్ధిలో నారాయణరావు పాత్ర కీలకమన్నారు. గ్రామ సర్పంచిగా, ఎంపీపీగా,సింగిల్ విండో చైర్మన్ గా, బాధ్యతలు చేపట్టి పదవులకు వన్నె తీసుకొచ్చారని గుర్తు చేశారు.

ఆయన ఆశయ సాధనకు నేటి యు వత కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బత్తిని హనుమంతరావు, డాక్టర్ నాగబండి శ్రీనివాసరావు, డాక్టర్ లక్ష్మీ ప్రసాద్, వేమూరి విద్యాసాగర్, రావెల కృష్ణారావు, శేష లు నివాళులర్పించారు.

## పలువురిని పరామర్శించిన హరీష్ రావు




**సిద్దిపేట జిల్లా ప్రతినిధి, జులై 12 (తెలంగాణ పత్రిక):**మాజీ మంత్రి,సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు నియోజకవర్గంలో పలువురిని శనివారం పరామర్శించారు. సిద్దిపేట పట్టణంలోని ఇమామ్ బాద్ కి చెందిన పట్టణ పార్టీ ఉపాధ్యక్షులు మెడిశెట్టి శ్రీనివాస్ తండ్రి మాజీ ఉప సర్పంచ్ మెడిశెట్టి రాజయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. అదేవిధంగా రోడ్డు ప్రమాదంలో గాయపడిన పార్టీ నాయకులు సత్యంను పరామర్శించి తన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. నంగునూర్ మండలం గట్ల మల్యాల గ్రామానికి చెందిన పార్టీ సీనియర్ నాయకులు వీర్యా నాయక్ తల్లి మాజీ సర్పంచ్ బుగ్గలవ్వ మృతి చెందగా ఆమె చిత్ర పటానికి నివాళ్లు అర్పించి వారి కుటుంబాన్ని పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్రజా ప్రతినిధులు, పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీకి బీసీలమంతా రుణపడి ఉంటాం

■ యువజన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు ఏనుగుల ప్రశాంత్ కుమార్




**బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, జులై, 12) :**రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం విలాసాగర్ యువజన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు ఏనుగుల ప్రశాంత్ మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా బీసీలకు 42 శాతం రాజకీయ, ఉద్యోగ రంగాలలో రిజర్వేషన్లు కల్పించినందుకు బీసీలమంతా కాంగ్రెస్ పార్టీకి రుణపడి ఉంటామని ఇచ్చిన మాట ప్రకారం కాంగ్రెస్ అధినాయకుడు రాహుల్ గాంధీ,తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, కాంగ్రెస్ ప్రభుత్వం మాట నెరవేర్చుకున్నారన్నారు,బీసీల హృదయాల్లో చిరస్థాయిగా వారి స్థానం ఉంటుందన్నారు,రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలందరూ మాకుమ్మడిగా కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి ఘన విజయం అందించాలన్నారు,32 శాతం ఉన్న బీసీ రిజర్వేషన్లను 23 శాతానికి తగ్గించి బీసీల నడ్డి విరిచిన బీ.ఆర్.ఎస్ పార్టీని పాతాళంలోకి తొక్కాలన్నారు,బీజేపీ పార్టీ బీసీలను కేవలం ఓట్లు వేసే యంత్రాలుగా చూసి కేంద్రంలో గద్దెనెక్కి బీసీలపై కపట ప్రేమ చూపిస్తుందని ఆరోపించారు,దమ్ముంటే దేశవ్యాప్తంగా బీసీ రిజర్వేషన్లను అమలు చేసి చూపించాలని డిమాండ్ చేసారు,

## బీసీలకు ఇచ్చిన మాట ప్రకారం 42 శాతం రిజర్వేషన్స్ అనేది చారిత్రాత్మక నిర్ణయం పిల్లి కనకయ్య



**వేములవాడ అర్బన్,జూలై,11,తెలంగాణ పత్రిక :**స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42% రిజర్వేషన్ కల్పిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం చారిత్రాత్మకమైన తీసుకుందని కాంగ్రెస్ పార్టీ అర్బన్ మండల అధ్యక్షుడు పిల్లి కనకయ్య అన్నారు. 42% రిజర్వేషన్ ఆమోదం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ వేములవాడ అర్బన్ మండలం నంది కమాన్ వద్ద సీఎం రేవంత్ రెడ్డి,మంత్రులు, ప్రభుత్వ విప్ స్థానిక ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశం లోని ఏ రాష్టం కూడా కులగణన చేయలేదని, బీసీ లకు ఇచ్చిన మాట ప్రకారం తెలంగాణ ప్రభుత్వమే కులగనన చేసి, స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42% రిజర్వేషన్ కల్పించిందనీ అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రం రాజు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు గుర్రం విద్యాసాగర్, కత్తి కనకయ్య, నాయకులు రగుడు పరుశరాములు, పండగ ప్రదీప్, గాలిపెల్లి స్వామి, ఇటిక్యాల లింగయ్య, సిలువేని మల్లేశం, ప్రభాకర్, ఎర్రం సత్తయ్య, రాజిరెడ్డి, చంద్రయ్య, సుదర్శన్, ఊరడి రాంరెడ్డి, వంకాయల భూమయ్య, ఈర్నాల గణేష్, వనపర్తి దేవరాజు, మారుపాక సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

## పలు సమస్యల పరిష్కారం కోసం కేంద్ర మంత్రిని కలిసిన డాక్టర్ గణేష్ గౌటే



**గంభీరావుపేట తెలంగాణ పత్రిక జూలై 12 :**శివసేన పార్టీ రాష్ట్ర కోరి కమిటీ సభ్యులు గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు డాక్టర్ గణేష్ గౌటే పత్రిక ప్రకటన ద్వారా తెలియజేస్తూ శుక్రవారం రోజున డిల్లీలో కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డిని కలిసి సికింద్రాబాద్ లోని కొన్ని సమస్యల పరిష్కారం కోసం మాట్లాడటం జరిగింది అలాగే రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలంలోని కొత్తపల్లి గ్రామానికి సంబంధించిన డబ్బులు రోడ్డు నిర్మాణానికి కేంద్రం నుండి నిధులు మంజూరు చేసేలా కృషి చేయాలని కోరినట్టు తెలిపారు కేంద్ర ప్రభుత్వం గోమాత రక్షణ చట్టం తీసుకువచ్చేలా చూడాలని కోరడం జరిగింది దానికి సానుకూలంగా స్పందించిన మంత్రి సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారని తెలిపారు కేంద్ర మంత్రిని కలిసిన వారిలో శివసేన పార్టీ రాష్ట్ర కోర్ కమిటీ సభ్యుడు గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు డాక్టర్ గణేష్ గౌటే బీజేపీ రాష్ట్ర నేత ఖైరతాబాద్ గణేష్ ఉస్తావా సమితి కన్వీనర్ నర్సింగ్ గౌడ్, హరీష్ తదితరులు ఉన్నారు

## శరవేగంగా శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ పునర్నిర్మాణం పనులు

■ పునర్నిర్మాణంలో భాగస్వామి కావడం నాపూర్వజన్మ సుకృతం.. మల్లు గారి నర్సాగౌడ్







**గంభీరావుపేట తెలంగాణ పత్రిక జులై 12 :**రాజన్న సిరిసిల్ల గంభీరావుపేట మండల కేంద్రంలో సీతారాంబజార్ లో గల అతి పురాతన ఆలయం శ్రీ ఆలి వేలు మంగ పద్మావతి సమేత వెంకటేశ్వర స్వామి ఆలయం పూర్వపు రోజుల్లో స్వయంభువుగా వెలిసిన అభయ ఆంజనేయ స్వామి వారు రావి చెట్టు నీడన భక్తులకు అభయం ఇస్తూ ఆశీర్వచనం అందిస్తూ ఉండే

1974 సంవత్సరము లో ఆంజనేయ స్వామి వారికి ఆలయం నిర్మాణం చేయదలచి పూసల కుల పెద్దలు కీర్తి శేషులు శ్రీ ముద్రకోల.నర్సయ్య,శ్రీ కావేటి.రాములు పూసల కులస్తులు, గ్రామస్తులు, భక్తుల సహకారం తో ఆలివేలుమంగ పద్మావతి సమేత వెంకటేశ్వర స్వామి వారి గుడి నిర్మాణం చేయడం జరిగింది తరువాత గుడి ప్రాంగణములో శ్రీకృష్ణ యాదవ సంఘము వారి ఆధ్వర్యంలో శ్రీ కృష్ణ భగవాన్ గుడిని.సంతోషి ఫైనాన్స్ వారి సహకారంతో శ్రీ కోటగిరి.సత్యవతి రాజమౌళి శ్రీ సంతోషిమాత అమ్మ వారి గుడి ని తరువాత చీకోటి.సత్తయ్య కుటుంబం వారు శ్రీ షిరిడీ సాయిబాబా గుడిని ఏర్పాటు చేయడం. తరువాత కాలం లో ఆలయం లో నవగ్రహ విగ్రహాల ప్రతిష్ట లు చేయడంతో పూజారి శ్రీ అనంత రామ శర్మ అర్చకత్వంతో స్వామికి నిత్య పూజల తో భక్తులు భజన కీర్తనలతో తరించారు. వారి తదనంతరం వివిధ కారణాల తో నిత్య పూజలు జరపకపోయిన దూప దీప నైవేద్యాలతో పూజలు నిర్వహించడం జరుతుంది ఆలయ ఆవరణ లో కీర్తి శేషులు గబ్బుల.బాలయ్య కొత్తపెల్లి వారి సహకారంతో నిర్మాణం చేసిన కళ్యాణ మండపం లో ప్రతి సంవత్సరం శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం వైభవంగా జరుపుకొనీ శ్రీ అలివేలుమంగా పద్మావతి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి ఉత్సవ విగ్రహాలను స్వామి వారి రథంపైన పుర వీధుల గుండా ఊరేగింపు జరిపి భక్తులు భజన కీర్తనలతో భక్తి పారవశ్యం తో అంగరంగ వైభవంగా స్వామి వారి కళ్యాణం ప్రతి సంవత్సరం జరుపబడును రథం దాత శ్రీ ముద్రకోల. లక్ష్మి క్రి”శే పోచయ్య రామయంపేట సహకారంతో శ్రీ వెంకటేశ్వర స్వామి అలివేలు మంగ పద్మావతి లను ఊరేగింపుగా చేయడం అనేది జరుగుతుంది అదేవిధంగా శ్రీ యాదవ సంఘము ఆధ్వర్యంలో శ్రీ కృష్ణ జన్మ అష్టమి వేడుకలు ప్రతి ఏటా కన్నుల పండుగ జరుపుకుంటున్నారు అన్ని కులాల ఇతరుల ఆర్థిక సహాయం తో గుడికి అనుకోని ఉన్న పరిసర స్థలాల ను కొనుగోలు చేయడం వల్ల గుడి ప్రాంగణము విశాలంగా మారి నిర్వహణకు అసౌకర్యం గా మారి దేవాలయం చుట్టూ ఉన్న ప్రహరీ గోడ కూలి భక్తులకు ఇబ్బంది గా మారడం వలన గ్రామంలోనీ ఏకైక శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయాన్ని ఆధునీకరణ చేయాలని ఆ వెంకటేశ్వర స్వామి సంకల్పం తో మల్లుగారి.నర్సయ్య గౌడ్ సారధ్యంలో శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ కమిటి ఆలయ పునర్నిర్మాణం పనులు ప్రారంభించడం జరిగింది గతం లో ఆలయ అభివృద్ధి కోసం మందుల. నర్సయ్య , కె. రాజాగౌడ్, సాయబుగారి.నర్సాగౌడ్ , గిర్నీ.కిషన్ సహకరించారు ఆలి వేలు మంగ పద్మావతి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం పునరుద్ధరణతో పాటు ఎక్కడా లేని విధంగా గోవిందా గోపాల గోసేవ మందిరం.అష్ట లక్ష్మి మాతలకు ఎనిమిది గుడుల నిర్మాణం ఆలయం ముందు ప్రాకారం సాలారం దేవతా మూర్తుల విగ్రహాలు,రథ శాల నిర్మాణం ఆలయ ప్రహరీ గోడ నిర్మాణం, నవగ్రహ విగ్రహల పునః ప్రతిష్ట మరియు ఆలయ ధ్వజ స్తంభం ఆధునీకరణ తో పునః ప్రతిష్ఠ మరియు తులసి మాత అమ్మ వారి నిర్మాణం ఇతర ఆలయ అవసరాలకు అనుగుణంగా మరమ్మతులు చేయడం జరుగుతుంది భక్తులు కోరిన కోరికలు తీర్చే కొంగుబంగారంగా ప్రసిద్ధి చెందిన శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయం ఆధునీకరణ చేసి ఆ భగవంతునికి నిత్య పూజలు జరిగేలా భక్తులు,ప్రజలు,గ్రామస్తులు దాతలు అందరి సహయ సహకారాలు అందించాలని కోరుతు ఆలయ పునర్మాణం లో భాగస్వాములు అవుతూ స్వామి వారి సంకల్పం లో పాలు పంచుకొని వెంకటేశ్వర స్వామి వారి కృపకు పాత్రులు అవ్వాలని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ కమిటి గంభీరావుపేట్ వారు కోరుతున్నారు

## ద్రవ రూపంలో నానో డీఏపీ

■ రైతులకు ఎంతో ప్రయోజనన్ని ప్రోత్సహిస్తున్న కేంద్ర ప్రభుత్వం



**సారంగాపూర్, జులై 12 (తెలంగాణ దినపత్రిక):**కేంద్ర ప్రభుత్వం గుళికల రూపంలో ఉన్న యూరియా, డీఏపీలకు బదులుగా ద్రవ రూపములో తయారు చేస్తోంది. దీంతో రైతులకు రవాణా, దూర భారం తగ్గుతుంది. అర లీటరు నానో యూరియా, డీఏపీ ఒక బస్తా యూరియా, డీఏపీతో సమానం, పత్తి, కురగాయాల సాగుకు పైపాటుగా పిచికారి చేయాలి. దుకాణం నుంచి తీసుకురావడం, పొలానికి తీసుకు పోవడం నానో యూరియా, డీఏపీ చాలా నులుపు. ఆదే బస్తా తీసుకెళ్లడంతో అన్నదాతలకు భారం అవుతుంది. ఒక బస్తా యూరియా ఎకరా పొలంలో వాడంతో 60 శాతం మాత్రమే మొక్క గ్రహించగలుగుతుంది. మిగితా 40 శాతం గాలిలో కలిసి వాయు కాలుష్యం ఏర్పడుతుంది. డీఏపీ కూడా దుక్కిలో వేయాల్సి ఉన్నా పైపాటుగా వేయడంతో నష్టమే కానీ, మొక్కకు ఎలాంటి ఫలితం దకదు.రైతులు నానో యూరియా, డీఏపీలను నేరు గా కానీ ఏదైనా పురుగు మందులో కలిపి పతి పై పిచికారి చేయాలి. పిచికారి చేయడంతో నేరుగా ఆటల ద్వారా మొక్క వంద శాతం గ్రహిస్తుంది. రసాయనిక ఎరువులు నేరుగా భూమిలో వేయడంతో భూ సాంద్రత తగ్గుతుంది. వర్షాబావ పరిస్థితిలో, అధిక వర్షపాతం లోను నానో యూరియాను పంపుతో పిచికారి చేయొచ్చు. దీంతో పంట ఎదుగుదల ఎక్కడా ఆగదు. ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం డీఏపీని కూడా ద్రవ రూపంలో తయారు చేస్తుంది. రైతులు సేంద్రియ ఎరువులను భూమిలో వేసి కలియ దున్నుకొని నానో ఎరువులను పంటలపై పిచికారి చేస్తే అధిక దిగుబడులు వస్తాయని మండల వ్యవసాయ శాఖ అధికారి ప్రదీప్ రెడ్డి తెలిపారు.రైతులకు అవగాహన కల్పిస్తున్నాం..ప్రస్తుతం పత్తి విత్తనాలు విత్తుకొని నెల రోజులు కావొస్తుంది. వర్గాలు, అంతంత మాత్రంగానే కురుస్తున్నాయి. పైపాటుగా నానో డిఏపీ మొదటి సారి పిచికారి చేసుకోవచ్చు. తిరిగి రెండోసారి 50 రోజులకు పిచికారి చేసు కోవాలి. ఎకరాకు ఒక లీటరు రెండు దఫాలుగా పిలికారి చేయాలి. నానో ఎరువులపై రైతులకు అవగాహన కల్పిస్తున్నాం. ఇంకా చాలా మంది రైతు లకు నానో డీఏపీ, యూరియాపై అవగాహన లేదు. ప్రతి పర్టిలైజరు దుకాణంలో విరివిగా నానే యూరియా, డీఏపీలను అందుబాటులో ఉంచాలి. రానురాను అన్ని రసాయనిక ఎరువులు ద్రవ రూపంలో వస్తాయి. ప్రదీప్ రెడ్డి మండల వ్యవసాయ శాఖ అధికారి

## తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పంపిన బీసీ బిల్లుకు కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలపాలి

■ బీసీ హక్కుల సాధన సమితి ధనుంజయ నాయుడు



**శంషాబాద్ ప్రతినిధి, జూలై 12 తెలంగాణ పత్రిక :** తెలంగాణ రాష్ట్రంలో బీసీల శకం ప్రారంభమైందని బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనంజయ నాయుడు అన్నారు. శుక్రవారం నాడు ఆయన శంషాబాద్ లో బీసీ హక్కుల సాధన సమితి రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ..... ఇటీవల కాలంలో తెలంగాణ రాష్ట్రంలో అస్తిత్వ ఉద్యమాలు ఊపందుకుంటున్న పరిస్థితి నేడు కనిపిస్తున్నదని ఒకపక్క ఎమ్మార్పీఎస్ వర్గీకరణ మరో పక్క స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్ కొరకు బీసీ ఉద్యమాలకు తలొగ్గి రాష్ట్రంలో బీసీ కులగణనను చేపట్టడం 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని శాసనసభలో బిల్లు ఆమోదింపజేసి కేంద్రానికి పంపి రాష్ట్రపతి ఆమోద ముద్రకై డిమాండ్ చేయడం మరోపక్క కరుడుగట్టిన బీసీ వ్యతిరేక పార్టీ బిజెపి కూడా బీసీ ఉద్యమాలకు తలవంచి బీసీ కుల గణన చేపడతామని ముందుకు రావడం...ఇవన్నీ కూడా బీసీ ఉద్యమ విజయాలుగా భావించవచ్చని ఆయన అన్నారు. సెప్టెంబర్ 30 నాటికి తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహించాలని హైకోర్టు తీర్పు ఇచ్చిన నేపథ్యంలో నిన్న జరిగిన రాష్ట్ర మంత్రివర్గంలో 42 శాతం బీసీలకు రిజర్వేషన్ ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించడం హర్షణీయమని కేంద్ర ప్రభుత్వం కూడా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పంపిన బీసీ బిల్లుకు ఆమోదం ముద్ర వేసేలా చర్యలు తీసుకోవాలని అందుకు రాష్ట్ర బిజెపి నేతలు రాష్ట్రానికి చెందిన బిజెపి ఎంపీలు బిజెపి మంత్రులు కేంద్ర ప్రభుత్వపై ఒత్తిడి తెచ్చి బీసీ బిల్లు సాధించాలని అందుకు కాంగ్రెస్ బిజెపి సమన్వయంతో పనిచేసి బీసీలకు న్యాయం చేయాలని ఇప్పుడు బీసీలకు అన్యాయం జరిగితే మరో 10 ఏళ్లపాటు బీసీలు వివక్షతకు గురువుతూనే ఉంటారని ఎట్టి పరిస్థితుల్లోనూ 42 శాతం రిజర్వేషన్ తేల్చకుండా స్థానిక ఎన్నికలకు వెళ్ళనీయబోమని అందుకు అవసరమైతే రాష్ట్రంలోని అన్ని బీసీ సంఘాలను ఐక్యం చేసి బీసీ ఐక్య ఉద్యమాలను నిర్మిస్తామని ఆయన హెచ్చరించారు. సమావేశానికి కేతరాజు నరసింహ అధ్యక్షత వహించగా జిల్లా ప్రధాన కార్యదర్శి పల్నాటి యాదయ్య కార్యక్రమాల నివేదిక ప్రవేశపెట్టారు సమావేశంలో బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర సహాయ కార్యదర్శి బొడ్డుపల్లి కృష్ణ, జిల్లా ఉపాధ్యక్షులు జె ఆనంద్ గౌడ్,

రాములు గౌడ్, జిల్లా కోశాధికారి పొన్నాడి శ్రీనివాస్ కుంచాల సౌజన్య మారే బోయిన నరేందర్ సదానంద గౌడ్ పడమటి వెంకటయ్య దేరంగుల శంకర్ రాపోలు రమేష్ బండారి రేణుక, కొండే బాలరాజు పాల్గొన్నారు.

## బీసీల హక్కుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

■ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్






**రాజేంద్రనగర్ ప్రతినిధి, జూలై 12,తెలంగాణ పత్రిక :** రాజేంద్రనగర్ నియోజకవర్గం శాసనసభ సభ్యుడు ప్రకాష్ గౌడ్ శుక్రవారం నాడు మైలార్దేవపల్లి లోని తన నివాసం వద్ద సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 42% బీసీ రెసర్వేషన్ లపై స్పందిస్తూ ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి,పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ కు కృతజ్ఞతలు తెలిపారు.వెనుకబడిన తరగతుల రిజర్వేషన్ల అంశంపై బీసీల హక్కులు సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన అన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో బీసీల పాత్ర అమోఘమైనదని వారి అభ్యున్నతికి ప్రభుత్వం ఎల్లప్పుడూ ప్రాధాన్యత ఇస్తుందన్నారు.ప్రస్తుతం ఉన్న రిజర్వేషన్ల అమలుతీరును సమీక్షించి అవసరమైతే వాటిని మరింత పటిష్టం చేయడానికి తమ ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు.ముఖ్యమంత్రి గురించి మాట్లాడుతూ ఒక ఓసి బిడ్డ ముఖ్యమంత్రిగా ఉంటూ బీసీలపై ఎనలేని ప్రేమ చూపించారని ఆయన ముఖ్యమంత్రి ని కొనియాడారు. అలాగే పిసిసి ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్ కూడా ఒక బీసీ పీసీసీ ప్రెసిడెంట్ గా ఉండడం బీసీ లందరికీ గర్వకారణమన్నారు. అనంతరం ఆయన ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం చేసి అనంతరం కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో బిసి ప్రతినిధులు పాల్గొన్నారు.

# మత్తులో యువత జగద్గిరిగుట్ట పరిధిలో విచ్చల విడిగా గంజాయి వాడకం

- నిర్మానుష్య ప్రాంతాలే అడ్డాలు
- మత్తులో పడి జీవితాలను నాశనం చేసుకుంటున్న విద్యార్థులు, యువకులు
- ఎక్సైజ్ శాఖ, టాస్క్ ఫోర్స్ పోలీసుల కళ్ళు గప్పి గంజాయి వాడకం





**తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్:** మత్తు పదార్థాలు, గంజాయిమత్తుకు బానిసలుగా మారుతున్న యువత నిండు జీవితాలను నాశనం చేసుకుంటున్నారు. కుత్బుల్లాపూర్ నియోజక వర్గం జగద్గిరిగుట్ట పరిధిలోని గంజాయి భూతం జడలు విప్పుతోంది. కొందరు యువకులు, విద్యార్థులు మద్యంతోపాటు గంజాయి ఇతర డ్రగ్స్ లో జోగుతున్నారు. గత సోమవారం రాత్రి జగద్గిరిగుట్ట పాపిరెడ్డి నగర్ లో నలుగురు యువకులు వెనకనుంచి వస్తున్న వ్యక్తి హార్న్ మోగించాడని అతని ద్విచక్ర వాహనాన్ని ఆపి ఇష్టానుసారంగా అతనిపై పిడుగులు గుద్దుతూ అడ్డుగా వచ్చిన వారిని భయభ్రాంతులకు గురి చేస్తూ రెచ్చిపోయారు. గాయపడ్డ అతని ముక్కులోంచి నోటిలోంచి తీవ్రమైన రక్తస్రావమై ముక్కుదూలం పగిలి అపస్మారక స్థితిలోకి వెళ్లిపోయాడు. మానవత్వం మరచి క్రూరంగా మృగాళ్లా మారి అతన్ని కింద పడవేసి ఇష్టానుసారంగా కాళ్లతో తన్నుతూ రెచ్చిపోయారు. ఇంత జరుగుతున్నా ఆ నలుగురు యువకులను ఆపడానికి ఎవరూ ముందుకు రాలేదు. మద్యం మత్తులో ఎవరిని ఏం చేస్తారో అని చూస్తూ ఉండిపోయారు తప్ప యువకులను ఎవరు కట్టడి చేయలేకపోయారు. ఇప్పటికే సోషల్ మీడియా ఊబిలో పడి చిత్తవుతున్న యువత తాము నిర్దేశించుకున్న లక్ష్యం వైపు సాగకుండా తల్లిదండ్రులు తమపై పెట్టుకున్న ఆశలను వమ్ము చేస్తూ యువకులు, విద్యార్థులు తప్పటి అడుగులు వేస్తూ వారి జీవితాలను చేజేతులా నాశనం చేసుకుంటున్నారు. గంజాయిని సేవించడం సరదాగా అలవాటు చేసుకుని మత్తులో కూరుకు పోతున్నారు. గంజాయి మత్తుకు క్రమక్రమంగా అలవాటు పడిన విద్యార్థులు, యువకులు ఒక్కసారి గంజాయి మత్తుకు అలవాటు పడి అందులో నుంచి బయటపడలేక కొందరు ఏజెంట్లుగా మారుతున్నారు. గంజాయికి డబ్బులు లేక దొంగతనాలు ఇతర నేరాలకు సైతం పాల్పడుతూ తల్లిదండ్రులను సైతం బెదిరింపులకు ఇష్టాను సారంగా వ్యవహరిస్తున్నారు. ఇంకొందరు పెద్ద ఎత్తున కమిషన్లు రావడం ఉచితంగా గంజాయి లభించడంతో స్మగ్లర్లుగా మారుతున్నారు. పలు కారణాలతో బానిసలు...ఒత్తిడినుంచి బయటపడేందుకు కొందరు గంజాయికి దాసోహం అవుతుండగా ఫేస్ గ్లో పెరుగుతుందని అపోహతో మరికొందరు గంజాయి మత్తుకు బానిసలుగా మారుతున్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం లోని గతంలో సోదాలు నిర్వహించగా పలుమార్లు గంజాయి బయటపడింది. ముఖ్యంగా యువత, విద్యార్థులు మద్యం, గంజాయి కి బానిసలుగా మారుతున్నట్లు ఎక్సైజ్ శాఖ, టాస్క్ ఫోర్స్ చేసిన సోదాల్లో ఎన్నోసార్లు బయటపడింది. గంజాయిని విక్రయించే పలువురిని పోలీసులు ఇటీవల అరెస్టు కూడా చేశారు. మద్యం మత్తులో ఇప్పటికే మునిగి తేలుతున్న యువత క్రమేపీ గంజాయి, కొకైన్ తదితర మత్తు పదార్థాలను వినియోగిస్తూ కొత్త మత్తుకు అలవాటు పడుతున్నట్లు తెలుస్తోంది. గంజాయి విరివిగా దొరుకుతుండడంతో యువతలో వినియోగం పెరిగిపోయింది. నిర్మానుష్య ప్రదేశాలే అడ్డాలు...నిర్మానుష్య ప్రదేశాలు, ప్రభుత్వ పాఠశాలలను అడ్డాగా చేసుకుని గంజాయిని సిగరెట్ లలో వినియోగిస్తున్నారు. జగద్గిరిగుట్ట పరిధిలో పలు కాలనీలలో 50 గ్రాముల గంజాయిని 250 నుంచి 300 రూపాయల వరకు విక్రయిస్తున్నట్లు సమాచారం. మద్యం సేవించి గంజాయి ఆకును సిగరెట్ లలో నింపుకుని తాగడంతో పాటు హుక్కా ద్వారా కూడా వినియోగిస్తున్నారు. గతంలో కైసర్ నగర్ లో గంజాయితో పాటు డ్రగ్స్ కూడా బయటపడింది. డబ్బున్న యువకులు, విద్యార్థులు గంజాయి, కొకెయిన్ తదితర మత్తు పదార్థాలను వినియోగిస్తుంటే, మధ్యతరగతి, పేద వర్గాలకు చెందిన కొందరు మత్తు కోసం అల్ప్రోజోలాం, క్లోరల్ హైడ్రేట్, వైటనర్ లిక్విడ్, దగ్గు మందులను మత్తునిచ్చే ఇతర ఇంజక్షన్లను వినియోగిస్తున్నట్లు తెలుస్తోంది. ఉత్తరాది కార్మికుల ద్వారా గంజాయి...గంజాయి స్మగ్లర్లు తమ వ్యాపారాన్ని విస్తరించే దిశగా ఉత్తరాది నుంచి వచ్చే కార్మికులను ఏజెంట్లుగా మార్చుకున్నారు. స్థానికులు ఏజెంట్లుగా ఉంటే ఎవరికైనా అనుమానం వస్తుందని భావించిన మాఫియా ఒడిశాకు చెందిన వారిని ఏజెంట్లుగా చేసి గంజాయి వ్యాపారం కొనసాగిస్తుందని సమాచారం.మానసిక వైకల్యంలో విపరీతమైన మార్పులు... గతంలో గంజాయిని విక్రయించే వారి ప్రవర్తనలో స్వల్ప మార్పులు కనిపించగా ఇప్పుడు భారీ స్థాయిలో చూడాల్సివస్తుంది. గంజాయిని మరింతగా ఆస్వాదించాలనే తాపత్రయంతో మోతాదుకు మించి పీలుస్తూ గొడవలు, ఘర్షణలకు దిగుతున్నారు. ప్రధానంగా మానసిక వికార స్వభావం ప్రదర్శిస్తూ ఎదుటి వ్యక్తి ఊహించని విధంగా దాడులకు పాల్పడుతున్నారు. మద్యం గంజాయి, సేవించిన తర్వాత ద్విచక్ర వాహనానికి ఉన్న సైలెన్సర్ ని తొలగించి పెద్ద పెద్ద శబ్దాలతో కూడుకున్న సైలెన్సర్లను తగిలిస్తూ చుట్టుపక్కల వారిని భయభ్రాంతులకు గురిచేస్తున్నారు. ఇదేంటని ప్రశ్నిస్తే వారితో గొడవలకు దిగుతున్నారు. గంజాయి... అరికట్టేదెలా... గంజాయి అక్రమ విక్రయాలు, వినియోగం ఇప్పుడు మాములు విషయం అయిపోయింది. బహిరంగ మార్కెట్లో లభించే సామాన్య మత్తుపదార్థంగా గంజాయి మారిపోయింది. కొన్నిచోట్ల శివారు ప్రాంతాలు, మరికొన్ని చోట్ల ఇళ్లు, దుకాణాలు సైతం గంజాయి హాట్ స్పాట్లుగా మారిపోయాయి. పట్టణాలు, పల్లెలు అనే తేడా లేకుండా నిత్యం గంజాయి ఎక్కడో ఒకచోట పట్టుబడుతూనే ఉంది. గంజాయిని సీజ్ చేయడం నిందితులపై కేసులు నమోదు చేయడం వరకు బాగానే ఉన్నా, క్షేత్రస్థాయిలో వినియోగదారుల సంఖ్య నానాటికి పెరిగిపోతుండడం ఆందోళన కలిగిస్తుంది. ఇప్పటికైనా టాస్క్ ఫోర్స్, ఎక్సైజ్ శాఖ పోలీసు అధికారులు గంజాయి కి బానిసలుగా మారిన యువతపై దృష్టి పెట్టి...అసలు రవాణా ఎక్కడి నుంచి ఇక్కడికి సాగుతోందనే విషయం తేటతెల్లమవుతుంది.

# బుద్ధుని శాంతి మార్గమే ప్రపంచానికి అవసరం



**వాంకిడి జూలై 11 (తెలంగాణ పత్రిక):-** భారతీయ బౌద్ధ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు ప్రొఫెసర్ పరంధాములు దేశ ,విదేశాల్లో నెలకొన్న పరిస్థితులను అదుపులో ఉంచడానికి బుద్ధిని మార్గమే అవసరమని భారతీయ బౌద్ధమహాసభ జాతీయ ఉపా అధ్యక్షులు,నల్ల సూర్య ప్రకాష్,రాష్ట్ర అధ్యక్షులు, ప్రొఫెసర్ పరంధాములు అన్నారు.గురువారం రాత్రి వాంకిడి మండల కేంద్రంలోని జేత్వాన్ బుద్ధ విహార్ లోఈ నిర్వహించిన 34వ వర్ష వాస్ కార్యక్రమాన్ని,ప్రహ్లాద్ ముండే ఫంక్షన్ హాల్ లో ,"బుద్ధునితో నా ప్రయాణం" నా నాటకం ను ప్రారంభించిన అనంతరం వారు మాట్లాడారు.బౌద్ధం గురించి అందరికి తెలియజేయడానికి రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ "బుద్ధునితో నా ప్రయాణం " అని నాటకంను వర్షవాస్ కార్యక్రమం సందర్భంగా నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. మహారాష్ట్రకు ఆనుకొని ఉన్న జిల్లాలలో వర్షపాస్ కార్యక్రమం ఉధృతంగా నిర్వహిస్తున్నారని ఈ సాంప్రదాయాన్ని దక్షిణ తెలంగాణ వైపు తీసుకువెళ్ళి ప్రజలను భాగస్వాములు చేయనున్నట్లు వారు తెలిపారు. బౌద్దుల ఆత్మగౌరవాన్ని కాపాడడం కోసం బౌద్ధ మరియు అంబేద్కర్ కార్యక్రమాలను నిరంతరం నిర్వహించాలని వారు పేర్కొన్నారు. రాష్ట్రంలోని బహుజనుల అందిరికి అంబేద్కర్, బుద్ధుని ఆశయాలను తెలియజేయడానికి భారతీయ బౌద్ధమహాసభ కృషి చేస్తుందని బహుజనలందరు మహానీయుల బాటలో నడవాలని ఆయన పేర్కొన్నారు. వాంకిడి జేత్వాన్ బుద్ధ విహార్ నిర్మాణానికి కృషివాంకిడి మండల కేంద్రంలోని జేత్వాన్ బుద్ధ విహార్ నిర్మాణానికి తమ వంతు సహకారం అందిస్తామని, రాష్ట్ర కౌన్సిలింగ్ లో ఈ విషయంపై చర్చిస్తామని భారతీయ బౌద్ధమసభ రాష్ట్ర అధ్యక్షులు ప్రొఫెసర్ పరంధాములు పేర్కొన్నారు. అందుకు గాను వాంకిడి బుద్ధ విహార్ ఫోటోలు మరియు వీడియోలు తీసుకున్నట్లు ఆయన తెలిపారు.రాష్ట్రంలో రానున్న మూడు నెలల పాటు నిర్వహిస్తున్న వర్ష వాస్ కార్యక్రమాలను నిర్వహించాలని అన్నారు. రాష్ట్ర నాయకుడికి ఘన సన్మానం 34 వర్ష వాస్ కార్యక్రమానికి , "బుద్ధుడితో నా ప్రయాణం" తెలుగు నాటకంను ప్రారంభించడానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన భారతీయ బౌద్ధమసభ రాష్ట్ర అధ్యక్షులు ప్రొఫెసర్ పరంధాములు, జాతీయ ఉపాధ్యక్షులు నల్ల సూర్య ప్రకాష్, అదే విధంగా రాష్ట్ర నాయకులు అయినటువంటి బాలాజీ గాయక్వాడ్, డాక్టర్ సునీల్ కుమార్ గారిని బుధవారం రాత్రి భారతీయ బౌద్ధమసభ, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యువజన సంఘం, సిద్ధార్థ యువజన సంఘం, వర్షపాస్ కమిటీ,రమాబాయి మహిళా మండలి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రాష్ట్ర నాయకులకు జిల్లా, మండల నాయకులు శాలువాలు, పూల బొకేలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో భారతీయ బౌద్ధమసభ జిల్లా అధ్యక్షులు అశోక్ మాహుల్కర్, భారతీయ బౌద్ధమసభ మండల అధ్యక్షులు దుర్గం దుర్గాజి ,ప్రధాన కార్యదర్శి విజయ్ ఉప్రే, గౌరవ అధ్యక్షులు జయరాం ఉప్రే, సమాజ అధ్యక్షులు ఉప్రే రాజేశ్వర్ , దుర్గె శ్యామ్ రావు, ఉపాధ్యక్షులు దుర్గం శ్యామ్ రావు దొండుజి, సునీల్ దుర్గే, నాయకులు ప్రతాప్, రోషన్ ఉప్రే, అరుణ్ రాజేంద్రప్రసాద్ దుర్గం శ్రీనివాస్, దుర్గం పెంటు, జయంత్ కుమార్, జైపాల్, మహేష్ కొయ్యాల ,మారుతి ,రమేష్ మనోజ్ నూతన్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకి ఎప్పుడు అందుబాటులోఉంటాము

- సత్తుపల్లి మున్సిపాలిటిని రాష్ట్రంలోనే నెంబర్ వన్ స్థానంలో ఉంచుతాం
- మార్నింగ్ వాక్ కార్యక్రమం ప్రారంభంలో ఎమ్మెల్యే డాక్టర్ మట్టా దంపతులు



**సత్తుపల్లి, జులై 12 (తెలంగాణ పత్రిక) :**సత్తుపల్లి పట్టణం మున్సిపల్ పరిధిలోని 1 వ వార్డ్ గుడిపాడు రోడ్ లో మొదటి రోజు మార్నింగ్ వాక్ కార్యక్రమం లో భాగంగా సత్తుపల్లి నియోజకవర్గ శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ ప్రజల సమస్యలు తెలుసుకుంటున్నారు. శనివారం మొదటిరోజు వార్నింగ్ వాక్ లోభాగంగా ఒకటవ వార్డు గుడిపాడు రోడ్ లో సత్తుపల్లి మున్సిపల్ అధికారులతో, ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్ అధికారులతో, పోలీస్ శాఖ అధికారులతో కలిసి ప్రతి ఇంటింటికి వెళ్లి ప్రతి వ్యక్తిని కలుసుకుంటూ కాలనీ సమస్యలను ప్రతి ఒక్కటి తెలుసుకుంటు సాగిన మార్నింగ్ వాక్ కార్యక్రమం ప్రారంభించారు. గత బిఆర్ ఎస్ పార్టీ పాలన కాలంలో సత్తుపల్లి మున్సిపాలిటీ అభివృద్ధికి నోచుకోలేదని, కేవలం పేపర్లో వార్తలకు, శంకుస్థాపనకు మాత్రమే పరిమితం అయ్యాయని, అందుకే ఈనాడు సత్తుపల్లి మున్సిపల్ పరిధిలోని 23 వార్డుల్లో అనేక సమస్యలు సంవత్సరాలు తరబడి పరిష్కారం లేక పేరుకు పోయాయని తెలిపారు. గత మున్సిపాలిటీ పాలనలో ప్రజల సమస్యలు తెలుసుకుని, పరిష్కరించే నాధుడే లేడని... ఆనాడు సత్తుపల్లి మున్సిపాలిటీని అవినీతిమయం చేసిన దుస్థితి ఈరోజు మన కళ్ళముందే కనబడుతుందని, మున్సిపాలిటీలో పేరుకుపోయిన సమస్యలు పరిష్కారం కోసం నేడు ఈ కాంగ్రెస్ ప్రభుత్వంలో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో, రాష్ట్ర మంత్రి, బట్టి, తుమ్మల, పొంగులేటి ఆధ్వర్యంలో సత్తుపల్లి మున్సిపాలిటీ అభివృద్ధిపై నడిపిస్తామని ప్రజలకు భరోసానిస్తున్నారు. డాక్టర్ మట్టా దంపతులు. కాంగ్రెస్ అభ్యర్థిగా సత్తుపల్లి నియోజకవర్గంలో సత్తుపల్లి పట్టణం నుండి కూడా భారీ మెజార్టీ అందించిన సత్తుపల్లి మున్సిపల్ ప్రజలకు ఎంతో రుణపడి ఉంటాం అన్నారు. వారి కష్ట నష్ట సుఖాల్లో తోడు నీడగా ఉంటాం అన్నారు. సత్తుపల్లి మున్సిపల్ పరిధిలోని 23 వార్డుల్లో సంబంధిత అధికారులతో స్వయంగా సమస్యను పరివేక్షించి, అత్యంత త్వరలోనే ఆ సమస్యలు పరిష్కార దిశగా కృషి చేస్తాము అన్నారు.

తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలు, పట్టణ అభివృద్ధి కార్యక్రమాలు ప్రతి ఒక్కటి ప్రజలకు వివరిస్తూ, ప్రతి వ్యక్తిని ఆత్మీయంగా పలకరిస్తూ ముందుకు సాగిన మార్నింగ్ వాక్ కార్యక్రమం ముందుకు సాగింది. వార్డుల్లో గుర్తించిన సమస్యలను వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి ఏఎంసీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, సత్తుపల్లి మున్సిపల్ కమిషనర్ నరసింహ, ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్, పోలీస్ శాఖ, సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాదె చెన్నారావు, మున్సిపల్ వైస్ చైర్మన్ సుజాల రాణి, కౌన్సిలర్స్ పద్మజ్యోతి, కంటే నాగలక్ష్మి, నాగుల్ మీరా, దూదిపాల రాంబాబు, సీనియర్ నాయకులు చల్లగుండ్ల నరసింహారావు, చల్లగుల్ల కృష్ణారావు, కమల్ పాషా, మానుకోట ప్రసాద్, సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళ,యూత్ నాయకులు, సత్తుపల్లి పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

# 108 అంబులెన్సులో సుఖప్రసవం



**వనపర్తి జిల్లా తెలంగాణ పత్రిక చిన్నంబావి మండలం తేదీ జులై 12 :**చిన్నంబాయి మండలం కాలూర్ గ్రామానికి చెందిన నాగజ్యోతికి పురిటి నొప్పులు రావడంతో 108 అంబులెన్స్ కు సమాచారం ఇవ్వగా చిన్నంబావి మండల 108 అంబులెన్స్ సిబ్బంది తక్షణమే అక్కడికి చేరుకొని సిహెచ్ సి వీపనగండ్ల హాస్పిటల్ తరలిస్తుండగా మార్గమధ్యలో పురిటి నొప్పులు ఎక్కువ రావడంతో ఈ ఆర్ సి పి డాక్టర్ సారధి సహాయంతో ఈఎంటి నరేందర్ డెలివరీ చేయడం జరిగింది వారికి పండంటి మగ బిడ్డ జన్మనిచ్చినట్లు టెక్నీషియన్ నరేందర్ పైలట్ రాఘవేంద్ర ఆశ వర్కర్ పుష్ప తెలిపారు. 108 సిబ్బందిని కుటుంబ సభ్యులు అభినందించారు.

## అంబేద్కర్ యువజన సంఘాల నాయకులతో పత్రిక సమావేశం



**సంగారెడ్డి జూలై 12 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి టీ .మాణిక్యం :**సంగారెడ్డి జిల్లా కొండాపూర్ మండలం అంబేద్కర్ యువజన సంఘం ప్రజా సంఘాల నాయకులతో సమావేశం నిర్వహించడం జరిగినది .ఈ సమావేశంలో ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం జిల్లా అధ్యక్షులుపంబళ్ల దుర్గాప్రసాద్ మాట్లాడుతూ, సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ సంగారెడ్డి జిల్లా కలెక్టర్ కలసి సదాశివపేట మండలంలోని గ్రామాల రైతుల భూములను పరిశ్రమల పేరిట తీసుకోవడం అన్యాయమని వారి దృష్టికి తీసుకెళ్లాడని హరిస్తున్నాము కానీ అదేవిధంగా ఎమ్మెల్యే గారు మాట్లాడే విధానాన్ని తప్పు పట్టడం జరిగినది. అదేవిధంగా నియోజకవర్గంలోని కంది, మరియు సంగారెడ్డి, కొండాపూర్ మండలాలలో వివిధ గ్రామాల్లో గత ప్రభుత్వంలో కూడా ఇదేవిధంగా అన్యాయంగా నిరుపేద రైతుల భూములను క్రషర్ల పేరిట, ల్యాండ్ పు లి 0గ్, ప్రభుత్వ అవసరాల కోసమని తీసుకోవడం జరిగినది. వాటి విషయం కూడా స్పందిస్తే బాగుంటుందని నియోజకవర్గ రైతులే కావున వారి పక్షాన కూడా ఇప్పటికైనా ఎమ్మెల్యే గారు స్పందించి వారికి న్యాయం చేయాలని అంబేద్కర్ యువజన సంఘం తరపున ఎమ్మెల్యే గారిని కోరడం జరిగినది. ఈ సమావేశంలో అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షులు మోహన్ రాజ్, ఉపాధ్యక్షులు మన్నే నవీన్, జై గోపాల్, మచ్చేందర్, నరసింహారెడ్డి, ఎం నవీన్, సురేష్, రాజు తదితరులు యువజన సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## నార్సింగి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కోట వేణు గౌడ్ కు జన్మదిన శుభాకాంక్షల వెల్లువ



**రాజేంద్రనగర్ ప్రతినిధి జూలై 12 తెలంగాణ పత్రిక :** రాజేంద్రనగర్ నియోజకవర్గం లోని నార్సింగి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కోట వేణు గౌడ్ జన్మదినం సందర్భంగా పలువురు ప్రజాప్రతినిధులు, కమిటీ సభ్యులు, నాయకులు ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యలను తీరుస్తూ ప్రజల మన్ననలు పొందిన నాయకుడిగా కోట వేణు గౌడ్ పేరుపొందారు. శుక్రవారం నాడు ఆయన జన్మదిన సందర్భంగా కార్యకర్తలు నార్సింగ్ ప్రజలు పెద్ద ఎత్తున ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గుటిమల్కాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ తలారి మల్లేష్ , మణికొండ మున్సిపాలిటీ మాజీ ఫ్లోర్ లీడర్ కె. రామకృష్ణారెడ్డి , నార్సింగి వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ శ్రీరాములు , మార్కెట్ కమిటీ డైరెక్టర్లు కుమార్ , లక్ష్మిశ్రీ , గుడ్డిమల్కాపూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బండారి శంకర్ , నాయకులు శ్రవణ్ కుమార్ శ్రీనివాస్ తదితరులు కోట వేణు గౌడ్ గారికి శుభాకాంక్షలు తెలియజేశారు.

ఈ సందర్భంగా కోట వేణు గౌడ్ అందరికీ ధన్యవాదాలు తెలియజేస్తూ, వ్యవసాయ మార్కెట్ అభివృద్ధికి ప్రజలకు తన సేవలను కొనసాగిస్తానని తెలిపారు.

## సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేసిన గడ్డం శేఖర్ యాదవ్



**రాజేంద్రనగర్ ప్రతినిధి, జూలై 12, తెలంగాణ పత్రిక :** రాజేంద్రనగర్ నియోజకవర్గం లోని శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలో అంబేద్కర్ విగ్రహం వద్ద కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గడ్డం శేఖర్ యాదవ్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కేటాయించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నేతృత్వంలోని క్యాబినెట్ నిర్ణయించడంతో మంత్రి వర్గానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు జల్ పల్లి నరేందర్,కంటెస్టడ్ జడ్పిటిసి గడ్డం విజయ్ శేఖర్ , శేఖర్ ముదిరాజ్,సులోచన, కౌన్సలర్ బండి శ్రీకాంత్, అంజన్న,లింగం యాదవ్, కౌన్సలర్ లు మక్కూరు శ్రీకాంత్ యాదవ్, తాజ్ బాబా సర్పంచ్ లు రమేశ్ యాదవ్, జగన్నాధం,నజీర్ భాయ్,నర్సింగ్ రావు రవీందర్ నాయక్,శ్రీధర్, రవి నాయక్, గన్ని భాయ్ ఉమా,చందు యాదవ్, అఫ్రోజ్, గజ్జెల కృష్ణ ముదిరాజ్, నరసింహ ముదిరాజ్, జ్యోన్నాడ రఘు, బిర్లా కృష్ణ, యాది సత్యం ముదిరాజ్, , లింగం గౌడ్,నిరటి నరసింహ, ప్రవీణ్, సురేందర్ సిద్ధులు , కుమార్ ,%ఎష్ట్ర% శేఖర్ దేవేందర్ రాకేష్ ప్రభాకర్ పాండు నగేశ్ శ్రీనాథ్, ఇమ్రాన్,ప్రభు,సందీప్

సర్పంచిలు మాజీ కౌన్సిలర్లు, ఎంపిటిసిలు మాజీ వార్డు సభ్యులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు వివిధ సంఘాల నాయకులు,యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## గంభీరావుపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో వన మహోత్సవం



**గంభీరావుపేట తెలంగాణ పత్రిక జులై 12 :**రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో వన మహోత్సవమును పురస్కరించుకొని డిపార్ట్మెంట్ ఆఫ్ బోటనీ అధ్యాపకులు సుచరణ్, ఎన్ఎస్ఎస్ పిఓ పాక ధర్మపురి ఆధ్వర్యంలో కళాశాల ప్రిన్సిపల్ విజయలక్ష్మి అధ్యక్షతన మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా కళాశాల ఆవరణంలో పలు మొక్కలు నాటారు. ఇట్టి కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రిన్సిపాల్ మాట్లాడుతూ మొక్కలు నాటడం వల్ల పర్యావరణం పరిరక్షించబడుతుందని, పర్యావరణ పరిరక్షణ మన అందరి బాధ్యత కాబట్టి మన పరిసరాల్లో మొక్కలు నాటి కాలుష్య రహిత సమాజాన్ని నిర్మించాలని, తద్వారా ఆరోగ్యకరమైన వాతావరణం ఏర్పాటు చేసుకోవాలని పిలుపునిచ్చారు ఇట్టి కార్యక్రమంలో వైఎస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం ప్రభాకర్, అధ్యాపకులు ఆంజనేయులు, ఆది విష్ణు, వి.వాణి, శ్రావణ్, కెవి.బిక్షమయ్య, శ్రీనివాస్,మనోహర్, మహేష్, భార్గవి, కృష్ణ ప్రసాద్ అధ్యాపకేతర బృందం శ్రీనివాసు, సత్యం, శంకరయ్య, సత్యానందం, రజియా, హసిఫా, జ్యోతి,రవి తదితరులు పాల్గొన్నారు.

# గణపవరం శ్రీ వరవర రంగనాయక స్వామి దేవస్థానంలో పవిత్రోత్సవ పూజలు

- దేవాలయ చైర్మన్ ఇర్ల లక్ష్మారెడ్డి



**కోదాద : జూలై 12 :** పవిత్రోత్సవం సందర్భంగా కోదాడ మండలం గణపవరం గ్రామంలోని శ్రీ వరవర రంగనాయక స్వామి దేవస్థానం నందు ఆలయ చైర్మన్ ఇర్ల లక్ష్మారెడ్డి లక్ష్మి దంపతులు పవిత్రోత్సవం సందర్భంగా ద్వారా తోరణ పూజ, మూర్తి కుంభ ఆరాధన, మూల మంత్ర హోమం, నిత్య పూర్ణాహుతి తీర్థ ప్రసాద వితరణ ప్రత్యేక పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ మహిళా భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇల్లు మంజూరు పత్రాలు అందజేసిన ఎమ్మెల్యే డాక్టర్ మట్టా దంపతులు



**సత్తుపల్లి, జులై 12 (తెలంగాణ పత్రిక) :** సత్తుపల్లి పట్టణం లోని 16, 21 వార్డుల్లో అర్హులు గల లబ్ధిదారులకు శనివారం సత్తుపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ ఇందిరమ్మ ఇల్లు మంజూరు పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమం లో సత్తుపల్లి ఎఎంసి చైర్మన్ దోమ ఆనంద్, సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాదె చెన్నారావు, సత్తుపల్లి మున్సిపల్ వైస్ చైర్మన్ తోట సుజాల రాణి, మాజీ కౌన్సిలర్ దూదిపాల రాంబాబు, సీనియర్ నాయకులు చల్లగుళ్ల నరసింహారావు, చల్లగుళ్ల కృష్ణయ్య, కమల్ పాషా, మానుకోట ప్రసాద్, సారథి రెడ్డి, సత్తుపల్లి నియోజకవర్గం ఎన్ ఎస్ యూ ఐ అధ్యక్షులు సందీప్ గౌడ్, సత్తుపల్లి పట్టణ మాజీ కౌన్సిలర్స్, సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

# శ్రీగాధలో రైతుల కోసం ఇంప్రూవ్మెంట్ ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు



**గంభీరావుపేట తెలంగాణ పత్రిక జులై 12 :** రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం శ్రీగాద గ్రామంలో వంతెన సమీపాన 5 లక్షల ఇరవై వేల రూపాయలతో ఇంప్రూవ్మెంట్ ట్రాన్స్ఫార్మర్ ను సెస్ డైరెక్టర్ గౌరినేని నారాయణరావు ఏర్పాటు చేసి ప్రారంభించారు అనంతరం సెస్ డైరెక్టర్ నారాయణ రావు మాట్లాడుతూ రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉండడం కోసమే ఈ ఇంప్రూవ్మెంట్ ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు ఈ ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేయడం పట్ల రైతులు హర్షం వ్యక్తం చేస్తూ సెస్ డైరెక్టర్ నారాయణరావు కి కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో సెస్ డైరెక్టర్ గౌరినేనీ నారాయణ రావు, ఏఈ ఆనంద్ కుమార్, రైతులు, నేతలు తదితరులు పాల్గొన్నారు

# ఇందిరమ్మ ఇండ్ల పనులను పరిశీలించిన మాజీ ఎంపీ



**తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సీ షేక్ షాకీర్ -జులై 12 :-** ఆదిలాబాద్ జిల్లా ఉట్నూర్ మండలం దంతానపల్లి గ్రామం లో ఇందిరమ్మ పనులను పరిశీలించిన ఆదిలాబాద్ మాజీ పార్లమెంట్ సభ్యులు శ్రీ సోయం బాపూరావు మాట్లాడుతూ ప్రజాపాలనాలో పేదప్రజలకోసం రాష్ట్ర ముఖ్యమంత్రి పనిచేస్తున్నారని ప్రతి ఒక్కోరికి ఇందిరమ్మ ఇల్లు వస్తుంది అని అన్న వారి వెంట టీపీసీసీ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ మొహమ్మద్ ముబీన్ దోసండ్ల రాజేష్ ఇందిరమ్మ లబ్ధిదారులు పాల్గొన్నారు.

# దశ దిన కర్మ కు హాజరై ,ఆర్ధిక సాయం అందచేసిన

- బిజెపి పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి



**నర్సంపేట జులై 12 తెలంగాణ పత్రిక :** దుగ్గొండి మండలం మల్లంపల్లి గ్రామానికి చెందిన పుట్టపాక రవి దశ దిన కర్మ కార్యక్రమానికి హాజరై రవి చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లులు అర్పించి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, 5000 రూపాయల ఆర్థిక సహాయం అందించిన భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి%ా%ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శులు కథారాబాజీ చిరంజీవి ,కొండపాక మధు ,మండల ఉపాధ్యక్షులు పొగాకు విగ్నేష్ ,సకినాల నరేష్ ,మాదం భాస్కర్ ,కార్యదర్శి ఇజ్జగిరి వేణు ,సీనియర్ నాయకులు జగదీష్ ,బట్టి రాజు ,తిమ్మాపురం శ్రీనివాస్ ,బుసరీ నరేష్ తదితరులు పాల్గొన్నారు

# భూక్య జాన్సన్ నాయక్ నిర్వహించిన మెగా జాబ్ మేళా కార్యక్రమానికి హాజరైన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్





**తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సీ షేక్ షాకీర్ -జులై 12 :-** ఖానాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి భూక్య జాన్సన్ నాయక్ శనివారం రోజు నా ఖానాపూర్ లో నిర్వహించిన మేగా జాబ్ మేళా కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్ హాజరయ్యారు. జాన్సన్ నాయక్ నిర్వహించిన జాబ్ మేళను అభినందిస్తూ జాన్సన్ ని ఎమ్మెల్యేలు అనిల్ జాధవ్, కోవ లక్ష్మీ సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాధవ్ మాట్లాడుతూ యువకులు ఈ చక్కటి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సేవ చేయడానికి పదవులు
అక్కర్లేదు అన్న దానికి ఉదాహరణకు జాన్సన్ నాయక్ ప్రత్యేక్షం అని అన్నారు. యువతకు ఉపాధి కల్పించడం అనేది గొప్ప విషయమని తప్పకుండా మరికొన్ని
రోజుల్లో బోథ్ నియోజకవర్గంలో కూడా జాబ్ మేళా నిర్వహించి యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని అన్నారు.

# ప్రతిభావంతులకు పో పా చేయూత

- ఘనంగా ప్రతి పురస్కారాల ప్రదానం



**సిరిసిల్ల టౌన్ జూలై 12 (తెలంగాణ పత్రిక) :** ప్రతిభావంతులైన విద్యార్థుల ఉన్నత విద్యకు (పోపా)పద్మశాలి ఆఫిషియల్స్, ప్రొఫెషనల్స్ అసోసియేషన్ నిరంతరం చేదోడుగా నిలుస్తుందని పలువురు వక్తలు అన్నారు. పోపా ఆధ్వర్యంలో ప్రతిభావంతులైన విద్యార్థులకు పురస్కారాల ప్రదానోత్సవం పట్టణంలోని పద్మశాలి కల్యాణభవనంలో శనివారం నిర్వహించారు. అతిథులుగా టెక్స్టైల్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ మాజీ చేర్మన్ గూడూరి ప్రవీణ్, ప్రముఖ వైద్యులు గూడూరి రవీందర్, గీతావాణి, ఎంఈవోలు దూస రఘుపతి, కృష్ణహరి, విశ్రాంత ప్రిన్సిపాల్ గాజుల ప్రతాప్, మచ్చ అనందం. న్యాయవాది. గెంట్యాల భూమేశ్, మామిడాల భూపతి తదితరులు హాజరై మాట్లాడారు. పద్మశాలి. సామాజిక వర్గంలో ప్రతిభకు కొదవలేదని, పేదరికం పెద్ద చదువులకు ఆటంకం కాకూడదని ఉన్నత చదువులకు ప్రోత్సాహం అందిస్తున్నట్లు వెల్లడించారు. ప్రతి వేసవిలో విద్యార్థుల శ్రేయస్సు కోసం పాలీసెట్, స్పోకెన్ ఇంగ్లిష్ ఉచిత శిక్షణలతో పాటు కార్మిక ప్రాంతాల్లో ఆరోగ్య, వైద్య శిబిరాలను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. అవార్డులు అందుకున్న విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను నిర్ణయించుకుని రాజీ లేని కృషితో జీవితంలో రాణించాలని ఆకాంక్షించారు. అనంతరం ఎస్సెస్సీ, ఇంటర్మీడియట్, ఎప్సెట్, ఇంజనీరింగ్ వంటి కోర్సుల్లో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు నగదు బహుమతులు, ప్రశంసా పత్రాలు, జ్ఞాపికలు అందజేశారు. పోపా సేవల్లో ప్రత్యక్ష భాగస్వాములను. ఆర్థిక విరాళాలు అందించిన దాతలను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో పోపా ప్రతినిధులు దేవత ప్రభాకర్, చేరాల ప్రభాకర్, బైర్ ప్రభాకర్, ఆడెపు వేణు, మోర దామోదర్, అంకారపు జ్ఞానోద,
వాసాల హరిప్రసాద్, గడ్డం సత ్యనారాయణ, శ్రీపతి భూమేశ్, గుండెల్లి రవి, ద్యావన పెల్లి పం ్మేశ్వర్, బండారి శ్రీనివాస్, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు ఇసుక కొరత లేదు

- కలెక్టర్ సందీప్ కుమార్ ఝా
- జిల్లెల్లలో 26 ఇందిరమ్మ ఇండ్ల పత్రల పంపిణీ





**తంగళ్ళపల్లి తెలంగాణ పత్రిక జులై 12 :** ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు ఇసుక కొరత లేదని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా స్పష్టం చేశారు.తంగళ్ళపల్లి మండలం జిల్లెల్ల గ్రామానికి చెందిన 26 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ మంజూరు పత్రాలు ఎంపీడీఓ కార్యాలయంలో కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పంపిణీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... లబ్దిదారులు వారికి కేటాయించిన ఇండ్లలోకి వెంటనే వెళ్ళాలని సూచించారు.ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారుల ఎంపిక పారదర్శకంగా జరిగిందని పేర్కొన్నారు. పైలట్ ప్రాజెక్టులో భాగంగా రాళ్లపేట గ్రామంలో నిర్మిస్తున్న ఇండ్లు తుది దశకు చేరుకున్నాయని వెల్లడించారు మండలంలో ఇందిరమ్మ ఇండ్ల పురోగతిపై పీడీ హౌసింగ్, ఎంపీడీఓను అభినందించారు.
మట్టి కోసం ఆందోళన చెందవద్దుమట్టి కోసం లబ్దిదారులు ఆందోళన చెందుతున్నారని తమ దృష్టికి వచ్చిందని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు తమ గ్రామంలోని చెరువు, తమకు సంబంధించిన పొలంలో ఉన్న మట్టిని వినియోగించుకునేందుకు గ్రామ పంచాయితీ కార్యదర్శి ద్వారా తహశీల్దార్ కు తెలిపితే ఆయన అనుమతి తీసుకున్న తర్వాత ఆ మట్టిని గృహ నిర్మాణ అవసరాలకు వినియోగించుకునేందుకు అవకాశం ఉంటుందని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో కెకె.మహేందర్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ వెలుముల స్వరూప, వైస్ చైర్మెన్ నర్సింగం, పీడీ హౌసింగ్ శంకర్, డీపీఓ షర్ఫుద్దీన్, ఎంపీడీఓ లక్ష్మీనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# కీతవారిగూడెంలో నూతనంగా కమిటీలు ఎన్నిక





ఉపాధ్యక్షుడిగా బండారు నాగుల మీరా,ఇంద్రపల్లి రాంప్రసాద్

**తెలంగాణ పత్రిక, జులై 12 గరిడేపల్లి:** ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ వారి ఆదేశాలను సారం జిల్లా, మండల, మరియు గ్రామ నూతన ఎమ్మార్పీఎస్, ఎం ఎస్ పి, ఎమ్మెస్ ఎఫ్, కమిటీలను ఏర్పాటు చేయడం జరుగుతుంది. సూర్యాపేట జిల్లా ఇన్చార్జి బచ్చలకూరి వెంకటేశ్వర్లు మాదిగ గారి ఇన్చార్జి బాధితులతో,సూర్యాపేట జిల్లా అధ్యక్షులు చింత వినయ్ బాబు మాదిగ అధ్యక్షతన నూతన కమిటీలను వేయడం జరుగుతుంది. తేది అనగా 12-07-2025 న గరిడేపల్లి మండలం కీతవారిగూడెం గ్రామంలో గ్రామంలో గరిడేపల్లి మండల ఎంఆర్పిఎస్ అధ్యక్షుడు కొత్తపల్లి రవి మాదిగ ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి మండల కో కోఆర్డినేటర్ కుర్రి వెంకన్న మాదిగ, ఉపాధ్యక్షులు దురే వినోద్, ఎం ఎస్ పి మండల అధ్యక్షులు పోలేపల్లి రాంబాబు, అధికార ప్రతినిధి అభిషేక్ , ప్రచార కార్యదర్శి కడప వీరస్వామి,మరియు ఎమ్మార్పీఎస్ నాయకులు ఆలపల్లి శేఖర్,కొత్తపల్లి పవన ఆధ్వర్యంలో నూతన కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కమిటీలో కీతవారిగూడెం నూతన ఎమ్మార్పీఎస్ నూతన అధ్యక్షుడిగా పిడమర్తి రవి ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. లను, ప్రధాన కార్యదర్శిగా గుండెపంగు నరేష్ , సహాయ కార్యదర్శిగా కడప నాగరాజ్ , కోశాధికారిగా బండారు నరసింహ, సోషల్ మీడియా సాయి సైదులు , అధికార ప్రతినిధి గోపాల్ దాస్ హుస్సేన్, ప్రచార కార్యదర్శి అమరవరపు సుధాకర్, గౌరవ అధ్యక్షులుగా బండారు బిక్షం,సలహా దారులుగా పిడమర్తి సైదులు, పిడమర్తి హుస్సేన్, బండారు అంజి, సైదులు, అంజయ్య, అలాగే ఎమ్మెస్పి అధ్యక్షులు బండారు రమేష్ను,ఉపాధ్యక్షులుగా పిడమర్తి గురుస్వామిని,ప్రధాన కార్యదర్శిగా పిడమర్తి మహేష్ను, ప్రధాన కార్యదర్శి పిడమర్తి మహేష్, అధికార ప్రతినిధి బండారు గోపి, కోశాధికారి పిడమర్తి శ్రీను, పిడమర్తి సైదులు, బండారు విజయ్ అలాగే ఎమ్మెస్ ఎఫ్ అధ్యక్షుడు బండారు వేణు, ఉపాధ్యక్షుడు నకిరేకంటి రవి, ప్రధాన కార్యదర్శి పిడమర్తి మహేష్,కన్వీనర్ కడప అనిల్, కో కన్వీనర్ పెదమర్తి పవన్,కార్యవర్గ సభ్యులుగా కడప వీరబాబు, అమరవరపు పరశురాం, పెదమర్తి వెంకన్న బండారు సైదులు,బండారు చంద్రయ్య ఇట్టి కార్యక్రమంలో గ్రామ పెద్దలు, మేధావులు, మహిళలు, యువకులు విద్యార్థులు మొదలైన వారు పాల్గొనడం జరిగింది.

# వినాశనకర విధానాలతో ఆర్థిక సంక్షోభంలో రైతాంగం

- రైతాంగ భూ పోరాట ఉద్యమాలకు దిక్సూచి కామ్రేడ్ ఓంకార్
- ఐక్య ఉద్యమాలే రైతాంగ సమస్యలకు పరిష్కారం
- ఏఐకేఎఫ్ రాష్ట్ర సదస్సులో ఎంసిపిఐ(యు) రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి





**నర్సంపేట జులై 12 తెలంగాణ పత్రిక :** పాలకుల వినాశనకర విధానాలతో ఉత్పత్తి ఖర్చులు పెరిగి పండిన పంటకు కనీస మద్దతు ధర రాక రైతాంగం అప్పుల పాలై ఆత్మహత్యలు చేసుకుంటున్నారని వ్యవసాయాన్ని వీడి ఇతర పనుల వైపు మల్లుతున్నారని ఎంసిపిఐ(యు) రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి అన్నారు. అఖిలభారత రైతు సమాఖ్య (ఏఐకేఎఫ్) ఆధ్వర్యంలో వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధులు మాజీ ఎమ్మెల్యే అమరజీవి కామ్రేడ్ మద్దికాయల ఓంకార్ శతజయంతి వార్షికోత్సవాల్లో భాగంగా రైతాంగ ఉద్యమాలు ఓంకార్ పాత్ర అనే అంశంపై రాష్ట్ర సదస్సు ములుగు జిల్లా కేంద్రంలోని గిరిజన భవనంలో రాష్ట్ర అధ్యక్షులు వసుకుల మట్టయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా ఎంసిపిఐ(యు) రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి, ఏఐకేఎఫ్ జాతీయ నాయకులు వల్లపు ఉపేందర్ రెడ్డి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దారపు రమేష్ ఏఐకేఎస్, ఏఐయూకేఎస్, ఏఐకేఎంకేస్, తెలంగాణ రైతు సంఘం, ఏఐఏడబ్ల్యూఎఫ్ రాష్ట్ర బాధ్యులు తుమ్మల వెంకట్ రెడ్డి పాయం చిన్న చంద్రన్న ప్రసాదన్న సోమిడి శ్రీనివాస్ గోనె కుమారస్వామి తదితరులు హాజరై ప్రసంగించారు. వక్తలు మాట్లాడుతూ అమరజీవి కామ్రేడ్ మద్దికాయల ఓంకార్ తన జీవితాన్ని తాడిత పీడిత ప్రజల విముక్తి త్యాగం చేశారని దున్నేవాడికే భూమి కావాలని ఉమ్మడి వరంగల్ జిల్లాలో 1,67 వేల ఎకరాల భూములను పేదలకు దక్కేలా కృషి చేశారని ఆదివాసి గిరిజనులకు ఒకటి ఆఫ్ 70, పిసా చట్టాలను రాజ్యాంగంలోని ఆరవ షెడ్యూల్ ను తూచా తప్పకుండా అమలు చేయాలని పోడు రైతులందరికీ హక్కులు కల్పించాలని తునికాకు గిట్టుబాటు రేట్లు ఇవ్వాలని అనేక నిర్బంధాలను తట్టుకొని భూస్వాములకు పాలకులకు వ్యతిరేకంగా పోరాడి అనేక విజయాలు సాధించిన గొప్ప వ్యక్తిని నర్సంపేట నుంచి అసెంబ్లీకి శాసనసభ్యుడిగా ఐదు దఫాలుగా తిరుగులేని మెజారిటీతో ఎన్నికై చట్టసభలను కష్టజీవుల గొంతుకను ప్రజా సమస్యల పరిష్కారానికి ఉపయోగించిన ఏకైక ప్రశ్నించే గొంతుకాగా అసెంబ్లీ టైగర్ గా నిలిచాడని పేర్కొన్నారు. ఆయన త్యాగాలు ఆదర్శాల స్ఫూర్తితో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న రైతు వ్యతిరేక చట్టాలను విధానాలను నిరసిస్తూ పండించిన పంటకు కనీస మద్దతు ధర చట్టాన్ని పోడు భూములకు అటవీ హక్కులను సాధించుకునేందుకు మార్కెట్ దోపిడిని నివారించేందుకు రాజకీయాలకతీతంగా రైతాంగాన్ని ఐక్యం చేసి పోరాటాలను ఉధృతం చేయాలని పిలుపునిచ్చారు.
ఈ కార్యక్రమంలో ఏఐకేఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎన్ రెడ్డి హంసారెడ్డి కోశాధికారి గుండెబోయిన చంద్రయ్య రాష్ట్ర నాయకులు కుసుంబ బాబురావు ప్రజా సంఘాల రాష్ట్ర కార్యదర్శులు వ%శీ%గళ రాధసుధ కన్నం వెంకన్న తుకారా%శీ% నాయక్ కర్ర రాజిరెడ్డి గడ్డం నాగార్జున మంద రవి నీల రవీందర్ నాగేల్లి కొమురయ్య మాస్ సావిత్రి మహమ్మద్ రాజా సాహెబ్ సుంచు జగదీశ్వర్ చిర్ర సూరి వక్కల కిషన్ లతోపాటు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

# మల్లారం లో ఇందిరమ్మ ఇళ్లు శంకుస్థాపన



**తెలంగాణ పత్రిక (జులై 12 )మధిర:** మధిర మండలం మల్లారం గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు మల్లు భట్టి విక్రమార్క కృషితో మంజూరైన ఇల్లు నిరుపేదలకు గ్రామంలో 12 మందికి లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లకు శంకు స్థాపన ముఖ్య అతిథిగా పాల్గొన్న మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సోరంశెట్టి కిషోర్ ఆనాడు బట్టి విక్రమార్క చేపట్టిన పాదయాత్రలో అనేకమంది ఇల్లు లేని సమస్యను బట్టి విక్రమార్క చేరవేగా ఆనాటి హామీల్లో భాగంగా అర్హులైన ప్రతి కుటుంబానికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని ఐదు లక్షల రూపాయలు ఇస్తామని ఇచ్చిన మాట ప్రకారం నేడు అమలపరుస్తున్న సందర్భంగా చాలా సంతోషంగా ఉందని ఇది నిజంగా పేదలకు పండగ లాంటి వాతావరణం అని నియోజకవర్గ ప్రజలు రాష్ట్ర ఉప ముఖ్య మంత్రివర్యులు మల్లు భట్టి విక్రమార్క ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు
ఈ కార్యక్రమంలో హౌసింగ్ ఏ ఈ అక్తార్ , గ్రామ పంచాయితీ సెక్రటరీ మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు నిడమనూరు వంశి సీనియర్ కాంగ్రెస్ నాయకులు కరివేద రాంబాబు మార్కెట్ కమిటీ డైరెక్టర్ అద్దంకి రవికుమార్ మాజీ సర్పంచ్ కర్నాటి రామారావు దుంప వెంకటేశ్వర రెడ్డి గ్రామ కాంగ్రెస్ నాయకులు కొంగర వెంకటేశ్వరరావు కొంగర రమేష్ పుల్లారావు వెంకట్రామయ్య షేక్ పీర్ సాహెబ్ మొగిలి రమేష్ మధిర సొసైటీ డైరెక్టర్ కొంగర రమేష్ ఇందిరమ్మ కమిటీ వెంగళ పరుశురాం దారెల్లి ప్రసాద్ గొల్లమందల మాణిక్యం మొగిలి తిరుపమ్మ ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు గ్రామ కాంగ్రెస్ నాయకులు పలువురు పాల్గొన్నారు

# పెద్దవాగు ప్రాజెక్టుపై ప్రభుత్వం సీత కన్ను

- గండి పడి సంవత్సరం కావస్తున్న పట్టించుకోని వైనం
- నిండి కుండల కనిపించే ప్రాజెక్ట్ పశువుల బీడుగా మారిన వైనం
- భారీ గండితో వ్యవసాయం కుంటిబడిన పరిస్థితి
- ఉమ్మడి ఖమ్మం జిల్లాకి ముగ్గురు మంత్రులు ఒక ఎమ్మెల్యే ఉన్న పనులు శూన్యం
- పర్యటించారు. పరిశీలించారు. ప్రకటించారు. ఫలితం లేదన్నారు.





**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి జులై 12 (తెలంగాణ పత్రిక) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట మండలం గుమ్మడిపల్లి పరిధిలో ఉన్న పెద్ద వాగు ప్రాజెక్టు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రాజెక్టుల్లో పెద్ద ప్రాముఖ్యత పొందిన ప్రాజెక్ట్ పేరు కాంచిన విషయం విధితమే, అధికారుల ప్రలోభావిత లోపం వల్ల గత సంవత్సరం లాకులు ఓపెన్ కాక ప్రాజెక్టు నుండి గండిపడి, పరిధిలో ఉన్న పంట పొలాలు భారీ గుంటల తోటి ఓర్రెలు కోసుకుపోవటం రైతుల్లో తీవ్ర విషాదాన్ని నింపింది, గత కొంతకాలం పాటు స్థానిక గ్రామాల పరిధిలో విద్యుత్ అంతరాయం కూడా ఏర్పడింది,పెద్దగా ప్రాణనాష్టం జరగకపోయినప్పటికీ ప్రజలు సైతం బిక్కుబిక్కుమంటూ ప్రాణాలను అరిచేతులు పెట్టుకొని పరుగులు తీసిన సంఘటనలు ఎన్నో ఉన్న కొన్ని జీవరాశుల సైతం మరణించిన సంఘటన లేకపోలేదు. అటువంటి సందర్భంలో ఆంధ్ర అధికార యంత్రం తెలంగాణ అధికారులు భారీ స్థాయిలో బందోబస్తులను సమీపాన ఏర్పాటు చేసి పర్యవేక్షించి తక్షణమే నిధులు విడుదల చేసి గండిపడిన పెద్దవాగు ప్రాజెక్టు పూర్వం వైభవం తీసుకొచ్చే విధంగా రెండు రాష్ట్రాలలో చైతన్యం తీసుకొస్తామని ఉమ్మడి ఖమ్మం జిల్లా మంత్రివర్యులు సైతం హామీలు ఇవ్వడం జరిగింది అంతేకాకుండా జిల్లా కలెక్టర్లతో పాటు మంత్రివర్యులు మరియు ప్రజా పక్ష నాయకులు సైతం ప్రాజెక్టును సందర్శించి తక్షణమే నిధులు కేటాయించాలని కనీసం ఈ ఏడాదికైనా వ్యవసాయానికి సరిపడా నీటిని నిలువ చేసేందుకు మరమ్మతులు కొనసాగించాలని తెలపటంతో తెలంగాణ ప్రభుత్వం తూతూ మంత్రంగా 3.90 కోట్ల రూపాయలతో రిగ్గుబండను ఏర్పాటు చేయటం కొద్దిపాటి వర్షానికే అది కాస్త కొట్టుకుపోవడం మరల రిగ్గుబండ నిర్మాణానికి పూనుకోవటం పనులు ప్రారంభించడం తూతూ మంత్రంగా రిగ్గుబండ నిర్మాణం చేపట్టి చేతులు దులుపుకోవడం వంటి కార్యక్రమాలు కొనసాగించినప్పటికీ ప్రస్తుత పరిస్థితులలో కొద్దిపాటి వర్షానికి రిగ్గుబండ ఎత్తు వరద నీరు అరా కోరగా నీళ్లు చేరటం అయినప్పటికీ పెద్దవాగు ప్రాజెక్టులో నీళ్లు లేకపోవడం అందర్నీ ఆశ్చర్యానికి గురిచేస్తుంది, ప్రస్తుతం ప్రాజెక్టు లోపల పశువులు మేస్తుండటంతో అందరూ వింతగా చూస్తున్నారు, ఇకనైనా మా పంట పొలాలు బాగుపడేనా !పెదవాగు ప్రాజెక్టు పరిసర ప్రాంతాల్లో ఉన్న సుమారు 1600 ఎకరాలు పంట పొలాలు సైతం గత సంవత్సరం పెదవాగు ప్రాజెక్టు కొట్టుకుపోయి భారీ స్థాయిలో గండి పడటంతో పంటల సైతం సర్వనాశనమయ్యాయి. అదే విషయంపై పంట పొలాలు సైతం కొన్ని గ్రామాలు ఆంధ్రప్రదేశ్ సరిహద్దున ఉండటం తోటి తెలంగాణ ప్రభుత్వంతో పాటు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కూడా చర్యలు చేపడుతుందని ఎంతో సంతోషపడిన రైతన్నలకు గుంపులో సడే మీ అన్న విధంగా సంఘటన పరిసర ప్రాంతంలో అధికారులు ప్రజాప్రతినిధులు ఉన్నతాధికారులు వచ్చి సందర్శించి పరిశీలించినప్పటికీ నేటికీ పూర్తి కాకపోవడంపై, స్థానిక రైతులు సైతం విచారణలోనే ఉండిపోయారు, నేటికీ పంటలు వేసుకునే పరిస్థితి లేక దిగులుతో ఆర్థికంగా కృంగిపోతున్న పరిస్థితులు ప్రాజెక్టు అడుగు బాగానే ఉన్న రైతులు కళ్ళల్లో స్పష్టంగా కనిపిస్తుంది, కొంతమేరకు ప్రభుత్వం సహాయ సహకారాలు అందించినప్పటికీ వ్యవసాయ భూములు సాగులో రాకపోవడమం కొంత వైభగమైతే కట్టను పూర్తి స్థాయిలో మరమ్మతులు చేయక నీళ్లు లేకపోవడం మరో విశేషం, ఇకనైనా పూర్తి స్థాయిలో కట్టను పూర్తి చేసి, నష్టపోయిన రైతులకు పూర్తిస్థాయిలో నష్టపరిహారం అందజేసి రైతుల కష్టాలను గుర్తించాలని స్థానిక రైతులు కోరుతున్నారు,

# వార సంత వేలం పాటలో గ్రామ పంచాయతీకి నిధులు ఫుల్ కాని సంతలో సౌకర్యాలు మాత్రం నిల్

- వర్షాకాలంలో చినుకు పడితే చిత్తడే
- బురద తో తీవ్ర ఇబ్బంది ఎదుర్కొంటున్న వ్యాపారస్తులు మరియు మండల ప్రజలు








**వాంకిడి జూలై 12 (తెలంగాణ పత్రిక):-**వాంకిడి మండల కేంద్రంలో 363 జాతీయ రహదారి కి 500 మీటర్ల దూరంలో చిక్లి వాగుకు ఆనుకొని ప్రతి గురువారము వార సంత జరుగుతుంది.సంతకు మండలం నుంచే కాకుండా ఆసిఫాబాద్ మరియు మహారాష్ట్ర చంద్రపూర్ జిల్లా నుంచి వందల సంఖ్య లో వ్యాపారస్తులు పండ్లు కూరగాయలు మరియు ఇతర వస్తువులు విక్రయించడానికి మరియు వేల సంఖ్యలో ప్రజలు కూరగాయల కోసం వస్తారు .సంత కోసం ప్రతి ఏడాది గ్రామపంచాయతీ అధికారులు మార్చి నెల చివరి వారంలో వేలం పాటను నిర్వహిస్తారు.దీని ద్వారా వాంకిడి గ్రామ పంచాయతి కి సంవత్సరానికి 9 లక్షల నుంచి 10 లక్షల వరకు నిధులు సమకూరుతాయి. కాని ఆ నిధులతో సంతలో సౌకర్యాలు కల్పించడంలో మాత్రం గ్రామ పంచాయతి అధికారులు విఫలం అవుతున్నారు. అనేక సమస్యలతో వార సంత కొట్టు మిట్టాడుతున్నది. వార సంతలో కనీస సౌకర్యాలైన మరుగుదొడ్లు, మూత్రశాలలు మరియు తాగునీరు లేక కూరగాయల వ్యాపారస్తులు, వినియోగదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వ్యాపారస్తులకు శాశ్వత షెడ్లు లేక తాత్కాలికంగా దేరాలను నిర్మించి , కూర్చవడానికి గద్దెలు కూడా లేకపోవడంతో నేల పైనే కూర్చొని పండ్లు, కూరగాయాలు మరియు ఇతర వస్తువులు విక్రయిస్తున్నారు. వర్షాకాలంలో వార సంతలో వ్యాపారస్తుల మరియు వినియోగదారుల పరిస్థితి మరింత క్లిష్టంగా మారుతుంది. వ్యాపారస్తులకు కూర్చోవడానికి గద్దెలు లేకపోవడం వర్షం వస్తె వరద నీళ్లలో కూరగాయలు మరియు ఇతర వస్తువులు కూడా కొట్టుకు పోతున్నాయి అని , సిమెంటు రోడ్డు లేక బురద లోనే కూరగాయలను కొంటున్నాం అని , వర్షం వస్తె కనీసం నిలబడడానికి స్థలం కూడా ఉండదని వ్యాపారస్తులు ఏర్పాటు చేసిన దేరాల్లోనే ఉండి తల దాచుకుంటూ వర్షం తగ్గే వరకు నరకయాతన అనుభవిస్తున్నామని కూరగాయలు కొనడానికి వచ్చిన ప్రజలు గ్రామ పంచాయతి అధికారాల పై ఆగ్రహం వ్యక్తం చేశారు. సంత గుత్తేదారుడు రశీదులు ఇవ్వకుండా ఒక్కొక్క వ్యాపారస్తుని నుంచి 60 రూపాయలు వసూలు చేస్తున్నాడని రశీదులు ఇవ్వమని అడిగితే తరాజులు లాక్కొని ఇష్టం వచ్చినట్టు వ్యవహరిస్తుండని వ్యాపారస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇంత డబ్బులు వసూలు చేస్తున్న సంతలో సౌకర్యాలు ఎందుకు కల్పించడం లేదని గుత్తేదారున్ని ప్రశ్నిస్తే, మీరు ఇష్టం ఉంటేనే సంత కు రండి అని లేకపోతే రాకండి అని ఇష్టం వచ్చినట్లు బూతులు మాట్లాడుతున్నాడని, మరియు సౌకర్యాల గురించి నిలదిస్తె గ్రామ పంచాయతి అధికారులను అడగాలని ,నాకేం తెలియదని,నేను కేవలం డబ్బులు వసూలు చేస్తాను అని సమాధానం ఇచ్చి వెళ్ళిపోతాడు. 363 జాతీయ రహదారి నుంచి సంతకు వెళ్ళడానికి మట్టి రోడ్డు ఉండడంతో వర్షం వస్తే రోడ్డు మొత్తం బురద మయంగా మారి సంతకు వచ్చే ద్విచక్ర వాహనదారులు, పాదచారులు మరియు ఆటో ట్రాలీల మీద పండ్లు, కూరగాయల ఇతర వస్తువులు తీసుకునే వచ్చే వ్యాపారస్తులు రావడానికి నరకం చూస్తున్నారు. కావున ఇకనైనా గ్రామపంచాయతీ అధికారులు, మండల మరియు జిల్లా సంబంధిత అధికారులు, మండల ప్రజా ప్రతినిధులు స్పదించి వాంకిడి వార సంతలో ఉన్నా అన్ని సమస్యలను త్వరితగతిన పరిష్కరించి,వేలం ద్వారా గ్రామ పంచాయితికి వచ్చిన నిధులతో మరియు ఇతర నిధులతో అన్ని వసతులతో కూడిన సంతను నిర్మించాలని, వ్యాపారస్తులు మరియు మండల ప్రజలు అధికారులను వేడుకుం టున్నారు.

# క్యాబినెట్ లో బీసీ బిల్లు రిజర్వేషన్ ఆమోదం పొందడం చారిత్రాత్మకం

- ఇచ్చిన మాట ప్రకారం బీసీలకు 42% రిజర్వేషన్ అమలు



క్యాబినెట్ సమావేశాలలో బీసీ బిల్లుకు 42 శాతం ఆమోదం

**తెలంగాణ పత్రిక నాగర్ కర్నూల్ జిల్లా :**చారగొండ మండల కేంద్రంలో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి పాలాభిషేకం కార్యక్రమంలో నిర్వహించారు. సందర్భంగా మండల అధ్యక్షుడు బలరాం గౌడ్ మాట్లాడుతూ దేశంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం చారిత్రాత్మక నిర్ణయం తీసుకొని బీసీలకు న్యాయం చేసిందని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో బీసీకు కులగననా చేసి బీసీలకు న్యాయం చేస్తానని కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట ప్రకారం అధికారంలోకి వచ్చి కొద్ది నెలల్లోనే బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేసినందుకు తెలంగాణ చేసినందుకు స్వాగతిస్తూ సంతోషిస్తున్నామని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బలరాం గౌడ్ అన్నారు. అలాగే బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు వెంకట్ గౌడ్ మాట్లాడుతూబీసీ అభివృద్ధికి,వారి సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధి ఉందని అన్నారు. ఈ బిల్లుకు కృషి చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,మంత్రి వర్గానికి, ఎమ్మెల్యేలకు,ముఖ్యంగా అచ్చంపేట స్థానిక ఎమ్మెల్యే చిక్కుడు వంశీకృష్ణ కు ఎంపీ మల్లు రవికి అలాగే బీసీ మంత్రులు పొన్నం ప్రభాకర్,శ్రీహరి,పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. పలువురు కాంగ్రెస్ ముఖ్య నాయకులు 42 శాతం బీసీ రిజర్వేషన్ పైన సంతోషం వ్యక్తపరిచారు ఈ కార్యక్రమంలో బిసి నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# బెదిరింపులకు పాల్పడుతూ డబ్బులు వసూలు చేస్తున్న దండుపాలెం ముఠా అరెస్ట్

- భారీ కుంభకోణం బట్టబయలు చేసిన జిల్లా పోలీసు యంత్రాంగం
- 11 మందిపై కేసు నమోదు, నలుగురి అరెస్ట్, కీలక నిందితులు పరారీ, వారిని పట్టుకోవడానికి ప్రత్యేక బృందం ఏర్పాటు
- వివరాలను వెల్లడించిన ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్



**తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సీ షేక్ షాకీర్ - జులై 12 :-** తెలంగాణ మహారాష్ట్ర రాష్ట్రాల గుండా కొనసాగే జాతీయ రహదారి 44 గుండా ప్రయాణించే అక్రమంగా తరలించే పశు వుల వాహనాల వద్ద బ్లాక్మెయిలింగ్ దందాలకు పాల్పడుతూ లక్షల వసూలు చేస్తున్న భారీ కుంభకోణాన్ని జిల్లా పోలీసులు బట్టబయలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ వివరాలను తెలియజేస్తూ, నేరెడిగొండ పట్టణం నందు 11 మందిపై కేసు నమోదు చేసి, నలుగురిని అదుపులోకి తీసుకొని అరెస్టు చేసే రిమాండ్ కు తరలించడం జరిగిందని తెలిపారు. వీరు ప్రధానంగా పశువుల అక్రమ రవాణాను ఆదిలాబాద్ గుండా రాష్ట్రాల మీదుగా తరలించేందుకు ముఠాగా ఏర్పడి వాహనాలను తనిఖీ చేస్తూ వాహన యజమానులు డ్రైవర్ల వద్ద బెదిరింపులకు పాల్పడుతూ డబ్బులు వసూలు చేయడం, లేనియెడల వారిపై దాడులు పోలీసులకు ఫిర్యాదులు చేస్తామంటూ బెదిరింపులకు పాల్పడుతూ ఉన్నారని తెలిపారు. అక్రమ దందాను ముఠా సభ్యులు వ్యాపారంగా నిర్వహిస్తున్న విషయాన్ని తెలియజేశారు. ముఖ్యంగా ఈ ముఠా సభ్యులలో మహారాష్ట్ర యావత్ మాల్ జిల్లా కానిస్టేబుల్ సందీప్ అనే వ్యక్తి కీలకంగా వ్యవహరిస్తూ పశువుల అక్రమ రవాణాను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఆదిలాబాద్ జిల్లాకు సంబంధించిన రోహిత్ షిండే అనే రౌడీషీటర్ జిల్లాలో కీలకంగా వ్యవహరిస్తూ పశు వుల అక్రమ రవాణా చేస్తున్న వారిపై బెదిరింపులకు పాల్పడడం మరియు ఇదివరకే కుమ్మక్కైన అక్రమ రవాణా వారిని అడ్డుకోకుండా మామూళ్లను వసూలు చేస్తూ ఉన్న విషయాన్ని తెలియజేశారు. వీరికి సహకరించినటువంటి నలుగురు ముఠా సభ్యులను శనివారం రోజు నా అరెస్టు చేసి రిమాండ్ కు తరలించడం జరిగింది అని తెలిపారు. ముఠా సభ్యుల వివరాలు నేరేడుగొండ కు సంబంధించిన చేతన్ కుమార్, అన్వేష్, పట్టణంలోని మజార్, ఆనంద్ మొత్తం 11 మంది పై నేరడిగొండ పోలీస్ స్టేషన్ నందు కేసు నమోదు చేసినట్లు తెలిపారు. చట్ట వ్యతిరేకంగా దందాలకు పాల్పడి బెదిరింపులకు పాల్పడిన వారిపట్ల కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ హెచ్చరించారు. బాధితులు ఎవరైనా జిల్లా పోలీసు యంత్రాంగాన్ని నిర్భయంగా సంప్రదించాలని వారికి తగిన న్యాయం చేస్తానని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఇచ్చోడా సీఐ బండారి రాజు, నేరేడిగొండ ఎస్సై ఇమ్రాన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# తల్లాడ సర్పంచ్ బరిలో షేక్. రోబో



**తల్లాడ, (తెలంగాణ పత్రిక) జూలై 12 :** తల్లాడ మేజర్ గ్రామపంచాయతీ ఎన్నికల బరిలో తల్లాడకు చెందిన ముస్లిం మైనార్టీ నాయకులు, ప్రజా కలం ఖమ్మం జిల్లా స్టాపర్ షేక్. మెహరాజ్ (రోబో) ఉండనున్నారు. రాష్ట్రంలో బీసీ జనాభా ప్రాతిపదికన స్థానిక సంస్థల ఎన్నికల్లో 41% రిజర్వేషన్లు కల్పిస్తామని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేశారు. ఈ మేరకు తల్లాడ గ్రామపంచాయతీ సర్పంచ్ బిసి రిజర్వేషన్ అయ్యే అవకాశాలు మెండుగా ఉన్నాయి. ఈ నేపథ్యంలో బీసీ మైనార్టీ వర్గానికి చెందిన రోబో సర్పంచ్ బరిలో ఉండేందుకు సిద్ధమవుతున్నాడు. ఈ మేరకు తన వర్గానికి సమాచారం అందించారు. గతంలో జనరల్, ఎస్సీ, ఎస్టీ సర్పంచులు విజయం సాధించారు. ఈసారి బిసి సామాజిక వర్గానికి చెందిన వారితో పాటు ముస్లిం నాయకులు కలిస్తే గెలుపు తనదే అవుతుందని భావించి ఎన్నికల్లో పోటీ చేస్తానని రోబో ప్రకటించారు.

# పచ్చని చెట్ల పై గొడ్డలి వేటు




**తల్లాడ, (తెలంగాణ పత్రిక)జూలై12 :**దట్టమైన అడవులు క్రమంగా అంతరించిపోతున్నాయి. కలప స్మగ్లర్ల దురాశ.. పోడు సాగుదారుల అత్యాశ.. పట్టింపులేని అటవీ అధికారుల తీరు వెరసి దండకారన్యాన్ని తలదన్నే ఏజెన్సీ ప్రాంతం ఇప్పుడు చిట్టడివిని తలపిస్తోంది. రిజర్వ్ ఫారెస్ట్ సైతం అక్రమార్కుల గొడ్డలి వేటుకు కరిగిపోతుంది. ఫలితంగా మైదానాలే దర్శనమిస్తున్నాయి. ఆక్రమణదారులు.. స్మగ్లర్లు ఇష్టానుసారం అడవిని నరికేస్తున్న ఎవరికి పట్టడం లేదు. దీనికి తోడు వన్యప్రాణుల వేటగాళ్లు కూడా జత కడుతున్నారు. ఫలితంగా అడవులే కాదు జంతువులు కూడా కనిపించడం లేదు. పచ్చని చెట్లు గొడ్డలి వేటుకు నేలకొరిగి పోయినా అధికారులకు పట్టింపు లేకుండా పోయింది.కొత్తగా పోడు చేస్తున్నా, కలప అక్రమ రవాణా జరుగుతున్నా అటవీశాఖ నిమ్మకు నీరెత్తినట్టు వ్యహవరిస్తోంది. ఫలితంగా ఈ ప్రాంతంలో అడవులు కనుమరుగు అవుతున్నాయి. అడవుల రక్షణకు క్షేత్రస్థాయిలో సిబ్బంది ఉన్నా ధనదాహంతో పట్టించుకోవడం లేదు. ఎంతో విలువైన టేకు నిరంతరం అక్రమ రవాణా జరుగుతున్నా అటవీశాఖ తమకేమీ తెలియదని బుకాయిస్తోంది. అభివృద్ధి పేరిట ఒకవైపు అడవులు అంతరించి పోతుంటే ధన దాహానికి మిగిలిన అడవులు కూడా కనిపించకుండా పోతున్నాయి.

# నివాళులర్పించిన బీఆర్ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గ ఇంచార్జ్ బడే నాగజ్యోతి



**మంగపేట,జులై,12(తెలంగాణ పత్రిక) :** మండలం తిమ్మంపేట గ్రామానికి చెందిన చిలకమర్రి వేణు ఇటీవలే మృతి చెందగా వారి స్వగృహంలో జరిగిన దశదినకర్మలకు హాజరై చిత్రపటానికి పూలువేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు అలాగే మల్లూర్ -మొట్లగూడెం గ్రామనీకి చెందిన అరెల్లి వెంకటయ్య ఇటీవలే మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన బీఆర్ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గ ఇంచార్జ్ బడే నాగజ్యోతి మంగపేట మండల పార్టీ అధ్యక్షులు కుడుముల లక్ష్మి నారాయణ ,మండల ప్రధాన కార్యదర్శి గుండేటి రాజు యాదవ్,జిల్లా సీనియర్ నాయకులు తుమ్మ మల్లారెడ్డి, జగదీష్,ఏటూరునాగారం మండల పార్టీ అధ్యక్షులు గడదాసు సునీల్ కుమార్, జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు, ఎండి ఖాజా పాషా,బి ఆర్ టి యు ములుగు జిల్లా అధ్యక్షులు కుర్బన్, మండల సీనియర్ నాయకులు, చిలకమర్రి రాజేందర్,చిట్టీమల్ల సమ్మయ్య, నూతిలకంటి ముకుందం,, చల్లగురుగుల తిరుపతి, పూజారి శ్రీను, బుట్టో, చీకుర్తి సుధాకర్, ఇదునూరి రవీందర్, గుడిసేవ నాగేశ్వరావు, మదరి రామయ్య ,ఆనందం, దంతానపల్లి నరేందర్,నడిగోట్టు సాంబయ్య, పూరషోత్తం, నీలం రమేష్ , గంగుల శ్రీనివాస్ , గ్రామ కమిటీ అధ్యక్షులు యాగ్గడి అర్జున్, మునిగల సంబులు, రూప భద్రయ్య,బీసీ సెల్ మండల ప్రధాన కార్యదర్శి కుదురుపాకు చిట్టిబాబు,మండల సోషల్ మీడియా ఇంచార్జ్ గుడివాడ శ్రీహరి, యూత్ నాయకులు కొమరం సిద్దు , కమలాపురం గ్రామ సోషల్ మీడియా ఇంచార్జ్ మునిగేలా నరేష్, సాంబయ్య,కుమారస్వామి, అజ్జు ,నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మాట తప్పే అలవాటు మడిమా తిప్పే అలవాటు కాంగ్రెస్ పార్టీ కీ లేదు

- మంగపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మైల జయరామ్ రెడ్డి



**మంగపేట,జులై12 (తెలంగాణ పత్రిక) :**మంగపేట మండల కేంద్రం లోని వైస్సార్ విగ్రహం వద్ద బీసీ సెల్ మండల అధ్యక్షులు ముత్తినేని ఆదినారాయణ ఆధ్వర్యంలో నిర్వహించిన పాలాభిషేకం కార్యక్రమానికి ముఖ్య అతిధిగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మైల జయరామ్ రెడ్డి విచ్చేసి రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డికి రాష్ట్ర మంత్రులు ధనసరి అనసూయ సీతక్క, పొన్నం ప్రభాకర్, కొండ సురేఖమ్మ ల చిత్ర పఠలకు పాలాభిషేకం చేసి భాణా సంచ కాల్చారు ఈ కార్యక్రమ అనంతరం అయన మాట్లాడుతూ...ఎన్నికల్లో భాగంగా కామారెడ్డి నియోజకవర్గం లో బీసీ డిక్లరేషన్ బీసీ లకు కచ్చితంగా 42% శాతం అమలు చేస్తాం అని ఇచ్చిన హామీ కీ కట్టుబడి రాష్ట్ర ప్రభుత్వం దేశం లోనే ఎక్కడ జరగని విధంగా కుల ఘనన చేసి మేమెంతో మాకంత అనే విధంగా తెలంగాణ క్యాబినెట్ సమావేశం లో రానున్న స్థానిక సంస్థ ల ఎన్నికలలో 42% రిజర్వేషన్ లతో ముందుకు వెళ్తాము అని రాష్ట్ర మంత్రి మండలి లో నిర్ణయం తెలిపడంతో మాట ఇస్తే కచ్చితంగా ఇచ్చిన మాట పైన నిలబడే పార్టీ కాంగ్రెస్ పార్టీ అని మరొమారు రుజువు చేసిన క్యాబినెట్ కు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమం లో..
జిల్లా, నియోజకవర్గ, బ్లాక్ కాంగ్రెస్, మండల, గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు..

# ఆత్మ విశ్వాసం ఒక రోజు పూసి వాడి పోయే పువ్వులకి ఎంత ఆత్మ విశ్వాసం ఉందో కదా



**కోదాడ : జూలై 12 :**మనుషులం మనం ఆమాత్రం ఉండదా మనకు ఆత్మ స్థైర్యం.మనిషి అన్నవాడు ఎప్పుడూ ధైర్యంగా ఉండాలి.అంతే కాదు కష్టమైనా సుఖమైనా సమభావనతో ఉంటూ నవ్వుతూ ఉండాలి అప్పుడే మనిషికి జీవితం అంటే భయం ఉండదు.మరియు భవిష్యత్తు అంటే బాధ ఉండదు. వర్షం కురిసినతర్వాతనే ప్రకృతి మరింతఅందంగా కనిపిస్తుంది. అలాగే మనిషి జీవితం కూడా అంతే.సమస్యలు కష్టాలు అధిగమిస్తేనే జీవితం విలువతెలుస్తుంది. సేకు శ్రీనివాసరావు అధ్యక్షులు వాసవి క్లబ్ కోదాడ.

# చలో సూర్యాపేట బిజెపి రాష్ట్ర అధ్యక్ష పర్యటన విజయవంతం చేయండి

■ సంకినేని వెంకటేశ్వరరావు బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు



కోదాడ : జూలై 12 :14 వ తేదీన రాష్ట్ర బిజెపి అధ్యక్షులు ఎన్ రామచంద్ర రావు సూర్యాపేట జిల్లా కేంద్రంలో పర్యటించనున్న సందర్భంగా వారి పర్యటనను విజయవంతం చేయాలని కోరుతూ కోదాడ పట్టణ కేంద్రంలో ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించడం జరిగింది.ఇట్టి సమావేశానికి బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు సంకినేని వెంకటేశ్వరరావు, జిల్లా ప్రబారి రాజమౌళి హాజరై మాట్లాడుతూ ఈనెల 14వ తేదీన ఎన్ రామచంద్ర రావు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులుగా నియామకం అయిన తర్వాత మొదటిసారి వారి సొంత ప్రాంత అయిన సూర్యాపేట జిల్లాకు విచ్చేయుచున్న సందర్భంగా నాయకులు కార్యకర్తలు అందరూ రాష్ట్ర అధ్యక్షులు పర్యటనను విజయవంతం చేయాలని కోరారు. ప్రతి పోలింగ్ బూత్ నుండి అత్యధిక సంఖ్యలో కార్యకర్తలు నాయకులు తరలివచ్చి రాష్ట్ర అధ్యక్షుని పర్యటనను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షురాలు చల్లా శ్రీలత రెడ్డి,
మాజీ జిల్లా అధ్యక్షులు బొబ్బ భాగ్యరెడ్డి,అసెంబ్లీ కన్వీనర్ కనగాల నారాయణ, రాష్ట్ర నాయకులు కనగాల వెంకటరామయ్య, నూనె సులోచన, కడియం రామచంద్రయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి అక్కిరాజు యశ్వంత్, హను మంతరావు, ఓరుగంటి కిట్టు, జల్లా జనార్ధన్ రావు, మండలాల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# బీసీలకు 42% శాతం రిజర్వేషన్ కల్పిస్తూ రాష్ట్ర మంత్రి మండలి లో తీర్మానం

■ హర్షం వ్యక్తం చేసిన మండలపద్మశాలి యువజన అధ్యక్షులు పోతు గోపి



మల్లాపూర్ జూలై 12 (తెలంగాణ పత్రిక) మల్లాపూర్ మండల కేంద్రంలో:స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు 42% శాతం ర్వేషన్లు కల్పిస్తూ రాష్ట్ర మంత్రి మండలి లో తీర్మానం చేయడంపై మల్లాపూర్ మండలపద్మశాలి యువజన అధ్యక్షులు పోతు గోపి గారుహర్షం వ్యక్తం చేశారు సంబంధిత చట్ట సవరణకు ఆర్డినెన్స్ జారిచేసి సంబంధిత స్థానిక ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ నిర్ణయంపై అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిరిపురం వినోద్ జక్కని రఘు,సతీష్, రాజేష్, శివ, శేఖర్ తదితరులు పాల్గొన్నారు

# నియోజకవర్గ ఇన్చార్జిగా గడ్డం వీరస్వామి



గుండాల,తెలంగాణ పత్రిక: గుండాల మండలం పెద్ద పడిశాల గ్రామానికి చెందిన గడ్డం వీరస్వామి ని బి ఎస్ పి ఆలేరు నియోజకవర్గ ఇన్చార్జిగా శనివారం జరిగిన సమావేశంలో ఆ పార్టీ రాష్ట్ర కోఆర్డినేటర్ దాగిల్ల దయానందరా వు ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షులు బాసాని మహేందర్ నియోజకవర్గ ఇన్చార్జిగా నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా గడ్డం వీరస్వామి మాట్లాడుతూ పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని తన నియామకానికి సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా జోనల్ కోఆర్డినేటర్ కొంగరి బాలరాజ్, ఇంచార్జ్ గంధమల్ల లింగస్వామి, ఆలేరు భువనగిరి నియోజకవర్గ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం



మల్లాపూర్ జూలై 12 (తెలంగాణ పత్రిక) :రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు కేబినెట్లో తీర్మానం చేయడంపై మల్లాపూర్ మండల కేంద్రంలోని భారతమాత కూడలి వద్ద మండల కాంగ్రెస్ నాయకులు సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ కోరుట్ల నియోజకవర్గ ఇన్చార్జి జువ్వాడి నరసింగరావు, మండల నాయకులు అంతడపుల పుష్పలత నర్సయ్య, జలపతి రెడ్డి, నూతిపెల్లి రాజం, శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయిలో నీట్ ర్యాంక్ సాధించిన అరిగే అవినాష్‌కు ఘన సన్మానం

■ గంభీరావుపేట మండల ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో



గంభీరావుపేట తెలంగాణ పత్రిక జూలై 12 :రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రానికి చెందిన అరిగే రమేష్,లతల రెండవ కుమారుడు అరిగే అవినాష్ నీట్ పరీక్షలో రాష్ట్ర స్థాయిలో 1456వ ర్యాంకు సాధించి మండలానికి గర్వకారణంగా నిలిచాడు. ఈ సందర్భంగా గాంభీరావుపేట ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షుడు శత్రబోయిన లక్ష్మణ్ ఆధ్వర్యంలో మండల సంఘం తరపున శనివారం ఘనంగా సన్మానం చేశారు. సంఘం సభ్యులు అవినాష్ కు శుభాకాంక్షలు తెలిపి అభినందించారు కార్యక్రమానికి సంఘ మండల అధ్యక్షులు ఛత్రబోయిన లక్ష్మణ్ ముదిరాజ్ అధ్యక్షత వహించగా సంఘ ప్రతినిధులు, గ్రామ పెద్దలు, విద్యార్థులు హాజరయ్యారు. ముదిరాజ్ సంఘం రాష్ట్ర నాయకులు పర్ష హనుమాన్లు మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షులు లక్ష్మణ్ మాట్లాడుతూ అవినాష్ లాంటి యువత విజయాలు సాధించడం వల్ల సామాజిక సమూహానికి మానసిక బలాన్నిస్తుంది. అతడి సాధన యువతకు ఆదర్శంగా నిలుస్తుంది అని పేర్కొన్నారు.అవినాష్ మాట్లాడుతూ నిరంతర కృషి ఉపాధ్యాయుల మార్గదర్శనం, తల్లిదండ్రుల ప్రోత్సాహం వల్లే ఈ స్థాయికి చేరగలిగాను. నా తదుపరి లక్ష్యం మెడికల్ సీటు పొందడం, వైద్య రంగంలో సేవలందించడం అని తన భావనలు పంచుకున్నాడు.అనంతరం మండల ముదిరాజ్ సంఘం కుల బాంధవులు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు

# శాస్త్ర సాంకేతిక నూతన పద్ధతుల ద్వారా కేసుల పరిష్కారానికి కృషి చేయాలి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్

■ సాంకేతిక పరిజ్ఞానంపై సిబ్బందికి పూర్తి అవగాహన ఉండాలి
■ పోలీస్టేషన్ రైటర్స్, సీసీటీఎన్ఎస్ రైటర్లకు, పోలీసు సిబ్బందికి శిక్షణ





తెలంగాణ పత్రిక వనపర్తి జిల్లా ప్రతినిధి జులై-12: వనపర్తి జిల్లా పోలీసు కార్యాలయంలో పోలీస్ పని విభాగాల నిర్వహణలో భాగంగా జిల్లాలోని అన్ని పోలీస్టేషన్'లో కానిస్టేబుళ్లకు పోలీస్టేషన్ రైటర్స్, సీసీ టీఎన్ఎస్ రైటర్లు, కొత్త పోలీసు సిబ్బందికి శిక్షణ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్టేషన్'లో కేసులు పెండింగ్ లేకుండా పని చేయాలని ఎప్పటికప్పుడు కేసు వివరాలు సీసీటీఎన్ఎస్ అంతర్జాలంలో నమోదు చేయాలని కేసుల పరిశోధనలో నాణ్యతను పెంచి ఎఫ్.ఐ.ఆర్ నుండి చార్జ్ షీట్ రిపోర్టు వరకు ఉండవలసిన మెలకువలు గురించి అనగా ఎఫ్.ఐ.ఆర్, పంచనామా, నేరస్తుల ఒప్పుకోలు పంచనామ, స్టేట్'మెంట్ రికార్డు చేయు విధానము అటువంటి విషయాలను శిక్షణ ద్వారా క్షుణ్ణంగా నేర్చుకోవాలని. నూతన చట్టాలపై అవగాహన కల్పించి జరిగినటువంటి నేరానికి, నేర స్థలానికి జత చేయడం విషయాలను నూతన టెక్నాలజీని వాడుకునే విషయంలో ఏఏ పద్ధతులని వాడవలెను తెలియజేశారు పాత కేసుల యొక్క విచారణలో ఉన్నటువంటి విషయాలు తెలియపరచి చార్జ్ షీట్ రిపోర్టు కోర్టులలో సమర్పించె వరకు ఫారిన్సిక్ సైన్స్'ను వాడుకునే విధివిధానాలను, కోర్టులో వేసే చార్జ్ షీట్ తయారుచేసి విధివిధానాలను కూడా తెలియజేయడం జరిగింది. ఈ శిక్షణను మూడు రోజులపాటు నిర్వహించడం జరుగుతుందని తదుపరి స్టేషన్ రైట్స్ సంబంధిత పోలీస్టేషన్'లో వెళ్లిన తర్వాత తమ సిబ్బందికి, సంబంధిత అధికారికి ఇట్టి శిక్షణ కాలంలో నేర్చుకుంది సవివరంగా వివరించి తెలియజేయాలని తెలియజేశారు. మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా కేసులలో పరిపక్వతను సాధించాలని శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న సిబ్బందికి అన్ని రకాలుగా శిక్షణ అందజేసి నిష్ణాతులను చేయడం జరుగుతుందని సూచించారు. జిల్లా పోలీసు కార్యాలయంలో నిష్ణాతులైన సిబ్బందిచే ప్రత్యేకంగా శిక్షణను అందజేయడం జరుగుతుందని సూచించారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకుని కేసు ల దర్యాప్తును త్వరగా పూర్తి చేయాలని ఎస్పీ అన్నారు. ఈ కార్యక్రమంలో డిసిఆర్బి ఎస్సై, తిరుపతిరెడ్డి, స్పెషల్ బ్రాంచ్ ఎస్సై, ఐటీ కోర్ టెక్నికల్ టీం సిబ్బంది, గోవింద్, రవీందర్ బాబు, పోలీసు సిబ్బంది మహిళా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు హర్షణీయం

■ రాష్ట్ర బీసీ నాయకులు జర్నలిస్టు తెల్ల హరికృష్ణ



తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్: స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ రాష్ట్ర మంత్రిమండలి తీర్మానించడంపై హర్షం వ్యక్తం చేస్తూ తెలంగాణ రాష్ట్ర బీసీ నాయకులు జర్నలిస్టు తెల్ల హరికృష్ణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలియజేశారు. రాజ్యసభ సభ్యుడు, బీసీ సంక్షేమ సంఘాల జాతీయ అధ్యక్షుడు ఆర్ కృష్ణయ్య నేతృత్వంలో వివిధ సంఘాల బీసీ నాయకులు కలిసి చేసిన పోరాట ఫలితమే అని కోనియాడుతూ సంబంధిత చట్ట సవరణకు ఆర్డినెన్స్ జారీ చేసి బీసీలకు స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్ణయంపై తెల్ల హరికృష్ణ ధన్యవాదాలు తెలియజేశారు.

# బీరువాను విరాళంగా అందజేసిన ఉపాధ్యాయురాలు



మంచిర్యాల జిల్లా :జన్నారం మండలంలోని తపాలాపూర్ జడ్పీ ఉన్నత పాఠశాలకు ఆ పాఠశాల ఉపాధ్యాయురాలు వజ్రమాల బీరువాను విరాళంగా అందజేశారు. ఆ పాఠశాలలో ఉపాధ్యాయురాలిగా పనిచేసి వజ్రమాల బదిలీపై వెళ్తున్నారు. పాఠశాలలో ఉన్న రికార్డులను భద్రపరిచేందుకు ఆమె బీరువాను విరాళంగా అందజేశారు. అనంతరం బీరువాను అందజేసిన ఉపాధ్యాయురాలు వజ్రమాలను ఉపాధ్యాయులు శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం మురళీధర్, పిఈటి షరీష్మ, తిరుపతి, చంద్రిక, రాజేందర్, గోపాల్, రామారావు, శ్రీనివాస్, సాయన్న తదితరులు పాల్గొన్నారు.

# రైల్ కళారాంగ్ లో 16 వ రోజ్ గారి మేళా

■ నియామక పత్రాలను అందించిన కేంద్ర మంత్ర కిషన్ రెడ్డి, రైల్వే జీఎం నీరజ్ అగర్వాల్













సికింద్రాబాద్/కంటోన్మెంట్ జూలై 12తెలంగాణ పత్రిక : రోజ్ గారి మేళా లో అపాయింట్మెంట్ లెటర్స్ అందుకుంటున్న వారికి,వారి తల్లిదండ్రులకు, కుటుంబ సభ్యులకు హార్దిక శుభాకాంక్షలు కిషన్ రెడ్డి తెలియజేశారు.రైల్ కళారాంగ్ లో రోజ్ గార్ మేళా ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి,దక్షిణ మధ్య రైల్వే అదనపు జనరల్ మేనేజర్ నీరజ్ అగర్వాల్, దక్షిణ మధ్య రైల్వే ప్రిన్సిపల్ చీఫ్ పర్సనల్ ఆఫీసర్ సిద్ధార్థ్ కటి, సికింద్రాబాద్ డివిజన్ డివిజనల్ రైల్వే మేనేజర్ భరతేష్ కుమార్ జైన్ పాల్గొన్నారు. అనంతరం16వ రోజ్‌గార్ మేళాను ప్రారంభించిన ప్రధాన మంత్రినరేంద్ర మోదీ దేశవ్యాప్తంగా 47 ప్రదేశాలలో జరిగిన కార్యక్రమాలలో ఎంపికైన 51,000 పైగా అభ్యర్థులకు నియామక పత్రాల అందజేశారు.రోజ్‌గార్ మేళాలో భాగంగా 16 వ రోజ్‌గార్ మేళాలో భాగంగా కేంద్ర ప్రభుత్వ మంత్రిత్వ శాఖలకు కొత్తగా ఎంపికైన 114 మందికి కేంద్ర బొగ్గు గనులశాఖల మంత్రి జి.కిషన్ రెడ్డి చేతులమీదుగా నూతనంగా ఎంపికకా బడిన కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు నియామక పత్రాలను శనివారం సికింద్రాబాద్, బోయగూడ లోని రైల్ కళారంగ్‌లో జరిగిన కార్యక్రమంలో ఇతర ప్రముఖుల సమక్షంలో అందజేశారు.ఈ కార్యక్రమంలో భాగంగా కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దక్షిణ మధ్య రైల్వే పరిధిలోని సికింద్రాబాద్, గుంతకల్లు,గుంటూరుతో సహా జాతీయ స్థాయిలో47 ప్రదేశాలలో వీడియో కాన్ఫరెన్సింగ్ ద్వారా 16 వ రోజ్‌గార్ మేళాను ప్రారంభించారు.ఈ సందర్భంగా కేంద్రమంత్రి కిషన్ రెడ్డి మాట్లాడుతూ మీ అందరి మధ్యకు రావడం, మీతో మాట్లాడం చాలా సంతోషంగా ఉంది.ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్వప్నమైన వికసిత్ భారత్ 2047 లక్ష్యాలను చేరుకోవడంలో మీ పాత్ర కీలకం,ఇవాళ ఉద్యోగాల్లోకి వచ్చే మీరు వచ్చే 25 ఏళ్లపాటు దేశ ప్రగతిలో ప్రధానమైన భాగస్వాములుగా ఉండబోతున్నారు.ఇప్పటివరకు జరిగిన 15 విడతల రోజ్ గార్ మేళాలోదేశవ్యాప్తంగా 10 లక్షల 50 వేల మందికి నియామక పత్రాలు అందజేశాం.ఈ విడతలో మరో 51వేల మందికి అపాయింట్మెంట్ ఇస్తున్నాం.ప్రపంచంలోనే అత్యధిక యువ జనాభా (సగటున 30 ఏళ్లు) ఉండటం మన బలం.ఇది దేశం పట్ల మన బాధ్యతను మరింతగా పెంచడంతోపాటుగా విస్తృతమైన అవకాశాలకు బాటలు వేసింది.ఈ యువశక్తి సామర్థ్యం కారణంగానే ఇవాళ మనం ప్రపంచంలోనే నాలుగో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఉన్నాం.గత 11 ఏళ్లుగా మోదీ నేతృత్వంలో దేశంలో వస్తున్న మార్పులకు, యువత శక్తి, సామర్థ్యాలు తోడవుతుండటం కారణంగాత్వరలోనే మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించబోతున్నాం.మోదీ నేతృత్వంలో కేవలం ఉద్యోగాల కల్పనతో పాటుగా యువతే కొత్త అవకాశాలను సృష్టించేలా సంపూర్ణమైన సహకారాన్ని అందిస్తున్నాం.తద్వారా అన్నిరంగాల్లో దేశాభివృద్ధిలో యువతను భాగస్వాములను చేస్తున్నాం.ఉద్యోగాల కోసం వేచి చూడటం కంటే.. ఉద్యోగాలను సృష్టించేలా యువతను ప్రోత్సహించాలన్నది మోదీ ఆలోచన.జాబ్ సీకర్ నుంచి జాబ్ క్రియేటర్స్ యువత ఉద్యోగాల కోసం వేచి చూసే పాత పద్ధతికి స్వస్తి పలికి వారికి స్టార్టప్స్,స్కిల్లింగ్ వంటి వాటి ద్వారా సాధికారత కల్పిస్తూ ఓ బలమైన వ్యవస్థను నిర్మించే దిశగా ప్రధాని పనిచేస్తున్నారు.ఏ రంగంలో మీరు పని చేస్తున్నా ఆయా రంగానికి దేశానికి సేవచేయాలని కోరుకుంటున్నారు.మరోవైపు కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలకు.. యువత చిత్తశుద్ధి, అంకితభావం తోడైతే.. భారతదేశ ప్రగతిని అడ్డుకునే శక్తి ఎవరికీ లేదు.అందుకే మీ అందరి సహకారంతో, మీకు అండగా నిలుస్తూ ముందుకు నడిచేందుకు మోదీ సర్కారు సిద్ధంగా ఉంది.రండి కలిసి నడుద్దాం.ప్రపంచం మనవైపు తలెత్తి చూసేలా నవభారతాన్ని నిర్మిద్దాం.మీ అందరికీ మరోసారి హార్దిక శుభాకాంక్షలు అన్ని కిషన్ రెడ్డి తెలియజేశారు.దక్షిణ మధ్య రైల్వే అదనపు జనరల్ మేనేజర్ నీరజ్ అగ్ర వాల్ స్వాగత ప్రసంగం చేశారు.సికింద్రాబాద్ డివిజన్ డివిజనల్ రైల్వే మేనేజర్ భరతేష్ కుమార్ జైన్ ధన్యవాదాలను సమర్పించారు.
ఈ కార్యక్రమంలో రైల్వేలు,ఇతర కేంద్ర ప్రభుత్వ మంత్రిత్వ శాఖలకు సంబంధించిన అధికారులు, మహంకాళి
జిల్లా అధ్యక్షుడు బిజెపి భరత్ గౌడ్,
కొంతం దీపిక నరేష్,మేకల సారంగపాణి,శ్యామ్ సుందర్ గౌడ్, మర్రి శశిధర్ రెడ్డి, పి.ఎల్ శ్రీనివాస్,కొల్లి నాగేశ్వర రావు,కాసం వెంకటేష్ , కే.సత్యనారాయణ రెడ్డి,విద్యార్థుల తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు..

# తెలుగు వెలుగు మహానంది పురస్కారం అందుకున్న మల్లేశం యాదవ్ సంతోష్ చారి





గంభీరావుపేట తెలంగాణ పత్రిక జులై 12 :రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం నర్మాలగ్రామానికి చెందిన బొంగు మల్లేశం యాదవ్ సేంద్రియ వ్యవసాయ రంగంలో గత కొన్ని సంవత్సరాలుగా ఆధునిక పద్ధతులతో రాణిస్తున్నందుకు, మండల కేంద్రానికి చెందిన చేపూరి సంతోష్ చారి వడ్రంగి శిల్ప కళా రంగంలో తన నైపుణ్యానికి గుర్తింపుగా తెలుగు వెలుగు జాతీయ సాహితీ వేదిక ఆధ్వర్యంలో మహానంది పురస్కారాలు శనివారం అందుకున్నారు. హైదరాబాద్ లో త్యాగరాయ గాన కల నిలయంలో ఈ పురస్కారాలను తెలుగు వెలుగు జాతీయ సంస్థ చైర్మన్ పోలోజు రాజకుమార్, బతుకమ్మ తల్లి గ్రంథకర్త ప్రపంచ గిన్నిస్ బుక్ రికార్డు విజేత, బ్రహ్మశ్రీ డాక్టర్ వంగాల శాంతి కృష్ణ ఆచార్య, తెలుగు వెలుగు సాహితీ వేదిక జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్ వలబోజు మోహన్ రావు, కవి పండితుడు దైవాజ్ఞ శర్మ చేతుల మీదుగా పురస్కారం అందుకున్నారు. మహానంది పురస్కారం పొందడం చాలా ఆనందంగా ఉందని అవార్డు గ్రహీతలు మల్లేశం యాదవ్ చేపూరి సంతోష్ చారి లు పేర్కొన్నారు. వీరికి ఈ అవార్డు రావడం పట్ల గ్రామస్థులు స్నేహితులు పలువురు శుభాకాంక్షలు తెలుపుతూ అభినందిస్తున్నారు

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా విజన్


## ప్రతి కేసులో నాణ్యమైన ధర్యాప్తును త్వరితగతిన పూర్తి చేయాలి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ సూచన

- సక్రమంగా దర్యాప్తు నిర్వహించి నేరస్థులకు శిక్షలు పడేవిధంగా కృషి చేయాలి
- ప్రతి ఒక్క కేసుపై సీఐ అధికారి పర్యవేక్షణ తప్పనిసరిగా ఉండాలి
- లాంగ్ పెండింగ్ కేసుల ఛేదనకు ప్రత్యేక ప్లాన్ ఆఫ్ యాక్షన్ ఉండాలి





**తెలంగాణ పత్రిక వనపర్తి జిల్లా ప్రతినిధి జూలై 12:** వనపర్తి జిల్లాలో నమోదైన ప్రతి ఒక్క కేసులో నిందితులు ఎట్టి పరిస్థితుల్లో తప్పించుకోకుండా దర్యాప్తు పురోగతిపై పూర్తి క్షుణ్ణంగా పర్యవేక్షించాలని జిల్లా ఎస్పీరావుల గిరిధర్ అన్నారు. పోలీసు కార్యాలయంలో జిల్లాలోని పోలీసు అధికారులతో జిల్లా ఎస్పీ పెండింగ్ కేసులపై దృశ్య సమీక్షా సమావేశం నిర్వహించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ అండర్ ఇన్వెస్టిగేషన్ లో ఉన్న గ్రేవ్, నాన్ గ్రేవ్, మిస్సింగ్ కేసుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రతి కేసులో నాణ్యమైన దర్యాప్తును త్వరితగతిన పూర్తి చేసి బాధితులకు అండగా ఉండాలని, అండర్ ఇన్వెస్టిగేషన్ కేసులు పరిమితిలిమిట్లో ఉండాలని. ఫోక్సో, ఎస్సీ ఎస్టీ, గ్రేవ్ కేసుల్లో త్వరితగతిన ఇన్వెస్టిగేషన్ పూర్తి చేసి, 60 రోజుల్లో కోర్టులో చార్జిషీట్ దాఖలు చేయాలి. ప్రతి అధికారికి పూర్తి ఇన్వెస్టిగేషన్, స్టేషన్ మేనేజ్మెంట్ తెలిసి ఉండాలని, ప్రతిరోజు కేసులను ఆన్లైన్లో నమోదు చేయాలని సూచించారు. కేసులను అన్ని కోణాలలో ఇన్వెస్టిగేషన్ చేసి కేసు ఫైనల్ చేయాలని సూచించారు. లాంగ్ పెండింగ్ కేసులు త్వరగా చేదించాలి అని తెలిపారు. లాంగ్ పెండింగ్ కేసుల ఛేదనకు ప్రత్యేక ప్లాన్ ఆఫ్ యాక్షన్ ఉండాలని సీఐ లకు సూచించారు. పోక్సో, అత్యాచార కేసులలో జిల్లా భరోసా సేవలను వినియోగించుకొని, బాధితులకు మెడికో, లీగల్ సేవలను అందిస్తూ, వీలైనంత త్వరగా ఇన్వెస్టిగేషన్ పూర్తి చేయాలని, దోషులను న్యాయస్థానం ముందు ప్రవేశపెట్టాలని అన్నారు. ఆన్లైన్ బెట్టింగ్స్, బెట్టింగ్ యాప్స్, ఆన్లైన్ మోసాలు, డ్రగ్ దుర్వినియోగం మరియు ట్రాఫిక్ రూల్స్ పై జిల్లా ప్రజలలో, విద్యాసంస్థలలో కమ్యూనిటీ పోలిసింగ్ ద్వారా అవగాహన కల్పిస్తూ ప్రజలను అప్రమత్తం చేయాలని అధికారులకు సూచించారు. ఈ సమీక్షా సమావేశంలో డిసిఆర్బి ఎస్సై, తిరుపతి రెడ్డి, ఐటి కోర్, డిసిఆర్బి, కమ్యూనికేషన్ పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బీసీ రిజర్వేషన్లపై క్యాబినెట్ తీర్మానాన్ని స్వాగతిస్తున్నా

- సాప శివరాములు,నీల నాగరాజు
- బీసీ సంక్షేమ సంఘం,విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు



**కామారెడ్డి జూలై 12,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) :** కామరెడ్డి బీసీ డిక్లరేషన్ లో హామీ ఇచ్చిన విధంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు పెంచాలని నిర్ణయించిన సిఎం కు,పిసిసి ఛీఫ్,బిసి మంత్రులకు,బీసీ ప్రభుత్వ సలహాదారు లకు ధన్యవాదాలు అన్నారు.బీసీ బిల్లు ఆమోదించాలని మూడు నెలలు ఎదురుచూసిన కేంద్ర%శీ% బీసీలకు నిరాశే మిగిల్చింది.తప్పని పరిస్థితిలోనే చివరికి రాష్ట్ర ప్రభుత్వం ఆర్డినెన్స్ ద్వారా బీసీ రిజర్వేషన్లు పెంచాలని నిర్ణయించడం అభినందనీయం అని బీసీ సంక్షేమ సంఘం జిల్లా నాయకులు సాంబశివరావు నాగరాజు శనివారం కామారెడ్డి జిల్లా కేంద్రంలోని రోడ్డు భవనాల శాఖ అతిథి గృహంలో వారు విలేకరులతో మాట్లాడుతూబీసీ రిజర్వేషన్లపై అఖిలపక్ష పార్టీలు రాజకీయం చేయొద్దని కోరుతున్నాం అన్నారు.బీసీ రిజర్వేషన్లను ఎవరు అడ్డుకోవాలని చూసిన వారిని వదిలిపెట్టే ప్రసక్తి లేదన్నారు.అగ్రకులాలు బీసీ రిజర్వేషన్ల పెంపుకు సహకరించాలని లేదంటే ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ల రద్దు కోసం రోడ్డెక్కాల్సి వస్తుందన్నారు. న్యాయస్థానాలను అడ్డుపెట్టుకొని బీసీల అవకాశాలను కాలరాస్తే,వారి మూలాలను పెకిలించి బీసీ ద్రోహులుగా ప్రకటిస్తాం,బీసీ రిజర్వేషన్ల విషయంలో కొన్ని పార్టీల వైఖరి అమ్మ పెట్టదు-అడుక్కోని ఇవ్వదన్న చందంగా వ్యవహరిస్తున్నాయి.
క్యాబినెట్ తీర్మానం ముమ్మాటికి ఇది బీసీల నాయకుడు జాజుల శ్రీనివాస్ గౌడ్,బీసీ సంఘం నాయకుల పోరాట విజయమే అని అన్నారు.2018 పంచాయతీరాజ్ చట్టాన్ని సవరించి బీసీలకు ఆర్డినెన్స్ ద్వారా రిజర్వేషన్లు అమలు చేయాలని ప్రభుత్వం నిర్ణయించడం అభినందనీయం అని,స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లు 42 శాతం పెంచాలని గత 18 నెలలుగా అనేక రూపాల్లో రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి పెంచడానికి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహించామని గల్లీ నుండి ఢిల్లీ వరకు నిర్వహించిన పోరాట ఫలితమే ఈ 42 శాతం రిజర్వేషన్ల ప్రకటన,ఇది ముమ్మాటికి బీసీల విజయంగా భావిస్తున్నా మన్నారు, కామారెడ్డి డిక్లరేషన్ అమలు కోసం మొదటగా తెలంగాణ రాష్ట్రంలో సమగ్ర కులగనన చేపట్టాలని, ఆ తర్వాత బీసీ రిజర్వేషన్లు 42 శాతం పెంచుతూ రాష్ట్ర అసెంబ్లీలో బిల్లు పెట్టి కేంద్ర ప్రభుత్వానికి పంపించాలని డిమాండ్ చేశామని తమ డిమాండ్ ను గౌరవించి తెలంగాణ ప్రభుత్వం అసెంబ్లీలో చేసిన బిల్లును రాష్ట్ర గవర్నర్ ద్వారా గత ఏప్రిల్ 11వ తేదీన రాష్ట్రపతికి పంపించడం జరిగిందని,రాష్ట్రం ప్రభుత్వం పంపించిన బిల్లు ఈరోజు జూలై 11 నాటికి మూడు నెలలు పూర్తయిందని అయినప్పటికీ కేంద్ర ప్రభుత్వం బీసీ రిజర్వేషన్ల విషయంలో కనీసం స్పందించలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.ఒకవైపు సెప్టెంబర్ 30వ తేదీ లోపు స్థానిక సంస్థల ఎన్నికలు ముగించాలని కోర్టు తీర్పులు ఇంకొక వైపు కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వం పంపించిన బీసీ బిల్లును కనీసం పరిగణలోకి తీసుకోకపోవడంతో ప్రత్యామ్నాయంగా రాష్ట్ర ప్రభుత్వం తనకున్నటువంటి సర్వ అధికారాలు ఉపయోగించి గత ప్రభుత్వం చేసిన పంచాయతీరాజ్ చట్టాన్ని సవరించి ప్రత్యేక పరిస్థితుల దృశ్య బీసీ రిజర్వేషన్ల 42 శాతం పెంచడానికి ఒక ఆర్డినెన్స్ తీసుకువచ్చి గవర్నర్ ద్వారా ఆమోదించుకొని బీసీ రిజర్వేషన్లు కచ్చితంగా 42 శాతం అమలు చేస్తామని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నదని ఇలాంటి సమయంలో రాజకీయ పార్టీలు బీసీల రాజకీయ ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని బీసీ రిజర్వేషన్లను రాజకీయంగా బలిపీఠం ఎక్కించకుండా బీసీ రిజర్వేషన్ల పెంపుకు అన్ని పార్టీలు సహకరించాలని కోరారు.రాజకీయ పార్టీలు బీసీ రిజర్వేషన్లను ఆట కేక్కించాలని చూస్తే ఎవరిని కూడా వదిలిపెట్టే ప్రసక్తే లేదని న్యాయస్థానాలను అడ్డుపెట్టుకొని కొంతమంది కోవర్టుల ద్వారా లేనిపోని న్యాయపరమైన చికాకులు పెట్టి పబ్బం గడుపుకోవాలని చూస్తే కచ్చితంగా వారికి తగిన బుద్ధి చెప్తామని ఆయన తీవ్రంగా హెచ్చరించారు బీసీ రిజర్వేషన్ల బిల్లుకు అగ్రకుల సమాజం సంపూర్ణంగా మద్దతు ఇవ్వాల్సిన సమయం ఆసన్నమైందని, గత ప్రభుత్వంలో బీసీ రిజర్వేషన్లు అడ్డుకోవడానికి కోర్టులను వేదికలుగా చేసుకొని అగ్రకులాలు 34% అమలు కాకుండా అడ్డుకున్నారని ఇప్పుడు కూడా అదే వైఖరితో వ్యవహరిస్తే బీసీలు కూడా అగ్రవర్ణాలకు కల్పిస్తున్న ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు రద్దు చేయించాలని రోడ్లపైకి రావలసి వస్తుందని రద్దు చేసే వరకు కచ్చితంగా సమరశీలమైన పోరాటాలు చేయాల్సి వస్తుందని ఆయన సున్నితంగా హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు సాప శివరాములు,విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు నీల నాగరాజు,రాష్ట్ర కార్యదర్శి ఉప్పునూతల నాగరాజ్ గౌడ్,జిల్లా ఉపాధ్యక్షులు మారోజు మోహణాచారి,నాగోజి నారాయణ రావ్,అబ్దుల్ అజీజ్,అంబెద్కర్ సంఘం అధ్యక్షులు కొత్తపల్లి మల్లన్న తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వంలో ఒక్క ఆలయానికి కూడా నిధులు ఇవ్వలేదు

- గత ప్రభుత్వంలో ఆమోదం పొందినా మంజూరు చేయలేదు
- ప్రభుత్వం పై ఒత్తిడి తెచ్చి మంజూరు పత్రాలు తెచ్చాం
- నాలుగు దేవాలయాలకు 1.48 కోట్లు మంజూరు
- మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు



**నంగునూరు, జూలై 12 (తెలంగాణ పత్రిక):** కాంగ్రెస్ ప్రభుత్వంలో ఒక్క ఆలయానికి కూడా నిధులను మంజూరు చేయలేదని, కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు సిద్దిపేట నియోజకవర్గంలో అనేక దేవాలయాల అభివృద్ధి జరిగిందని మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. ప్రస్తుతం సిద్దిపేట నియోజకవర్గంలోని నాలుగు దేవాలయాలకు రూ.1.48 కోట్లు మంజూరు అయినట్లు చెప్పారు. సిద్దిపేటలోని క్యాంపు కార్యాలయంలో శనివారం మంజూరు పత్రాలను ఆయా గ్రామాల దేవాలయాల ప్రతినిధులకు అందజేశారు. ఈ సందర్భంగా హరీశ్ రావు మాట్లాడుతూ గత బి ఆర్ ఎస్ ప్రభుత్వంలో నియోజకవర్గంలో అనేక దేవాలయాలకు నిధులు మంజూరు చేశామని చెప్పారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలోనే ఆలయ అభివృద్ధికి పంపిన ప్రతిపాదనలు ఆమోదం పొందాయని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత వాటిని నిలిపి వేసిందని అన్నారు. రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రిపై ఒత్తిడి తెచ్చి మంజూరు చేయించామని చెప్పారు. గత ప్రభుత్వంలో ఆలయాలకు పూర్వ వైభవం తెచ్చామని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 20 నెలలు అయినప్పటికీ ఒక్క కొత్త ఆలయానికి నిధులు ఇచ్చిన పాపాన పోలేదన్నారు. సిద్దిపేట నియోజకవర్గంలో రాజగోపాలపేట శివాలయ అభివృద్ధికి రూ.35లక్షలు, అనంత సాగర్ లో బీరప్ప దేవాలయానికి రూ. 32 లక్షలు, రాఘవాపూర్ లో సీతారామ చంద్ర స్వామి ఆలయానికి రూ.36 లక్షలు, రావూరూకులలోని శ్రీవెంకటేశ్వర స్వామి దేవాలయానికి రూ.50 లక్షలు కలిపి మొత్తం రూ.1.48 కోట్లు మంజూరు చేయించినట్లు చెప్పారు. త్వరలోనే టెండర్లు పూర్తి చేసి పనులు ప్రారంభం చేసేలా కృషి చేస్తానని వివరించారు.

## మొగిలిగిద్దకు మైనారిటీ హాల్ మంజూరు ఎమ్మెల్యే శంకర్ కృషికి ఫలితం

- 50 లక్షల రూపాయల అంచనాతో కమ్యూనిటీ హాల్‌కు ప్రొసీడింగ్ అందజేత
- మంత్రివర్యుల ముందు విజ్ఞప్తి చేసి మంజూరు పొందించిన ఎమ్మెల్యేను మైనారిటీ నాయకుల సన్మానం




**షాద్ నగర్, జూలై 12 (తెలంగాణ పత్రిక):** ఫరూఖ్‌నగర్ మండలం మొగిలిగిద్ద గ్రామానికి మైనారిటీ కమ్యూనిటీ హాల్ మంజూరు కావడం పట్ల గ్రామస్థులు ఆనందం వ్యక్తం చేశారు. పలు అభివృద్ధి పనుల శంకుస్థాపన కార్యక్రమంలో భాగంగా జరిగిన బహిరంగ సభలో ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి, కలిసిన షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మొగిలిగిద్ద గ్రామంలో మైనారిటీ జనాభా అధికంగా ఉన్న నేపథ్యంలో షాదీఖానా అవసరం ఉందని ఆయన దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే స్పందించిన ముఖ్యమంత్రి కమ్యూనిటీ హాల్ మంజూరుకు హామీ ఇచ్చారు. ప్రభుత్వ విభాగాల నుండి 50 లక్షల రూపాయల నిధులతో హాల్ నిర్మాణానికి అనుమతి లభించడంతో, తాజాగా ప్రొసీడింగ్‌ను గ్రామానికి అందజేశారు. ఈ సందర్భంగా మొగిలిగిద్ద గ్రామ మైనారిటీ నాయకులు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌కు శాలువాతో సన్మానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఫరూఖ్‌నగర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాల్రాజ్ గౌడ్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ ఖాన్, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు అంబటి రాజు, మైనారిటీ నాయకులు మాలిభాయ్, రావుఫ్ బాయ్, పాషా బాయ్, హజీ బాయ్, లతీఫ్ బాయ్, ఖలీల్, బబ్లు, షాబీర్, ఫాజిల్, అమీర్, సమీర్, తబ్రేజ్, అంబటి రంజిత్, భరత్, కుమార్, లడ్డు తదితరులు పాల్గొన్నారు. గ్రామానికి మంజూరైన ఈ కమ్యూనిటీ హాల్‌తో మైనారిటీ సమాజానికి అవసరమైన కార్యక్రమాల నిర్వహణకు సౌకర్యం కలుగుతుందని నాయకులు పేర్కొన్నారు.

## వీర్యా నాయక్ ను పరామర్శించిన హరీశ్ రావు





**నంగునూరు, జూలై 12 (తెలంగాణ పత్రిక):** సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం గట్ల మల్యాల గ్రామానికి చెందిన బీ ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు వీర్యా నాయక్ తల్లి, గట్లమల్యాల మాజీ సర్పంచి బుగ్గాలవ్వ అనారోగ్యంతో ఇటీవల మృతి చెందింది. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు శనివారం గట్ల మల్యాల పరిధిలోని సీతారాం తాండాలో బుగ్గాలవ్వ ఇంటికి వెళ్లి ఆమె కుమారుడు బీ ఆర్ ఎస్ నాయకుడు వీర్యా నాయక్ ను పరామర్శించారు. ఈ సందర్భంగా బుగ్గాలవ్వ చిత్ర పటానికి నివాళులు అర్పించారు. వారి కుటుంబాన్ని పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. వీర్యా నాయక్ ను ఓదార్చి ధైర్యం చెప్పారు. ఆయన వెంట మండల బీఆర్ఎస్ నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు ఉన్నారు.

## చదువు మనిషి దిశ దశ మారుస్తుంది

- రాజగోపాల్ పేట ఎస్సై వివేక్



**నంగునూరు, జూలై 12 (తెలంగాణ పత్రిక):** చదువు ఒక్కటే మనిషి దశ దిశను మారుస్తుందని రాజగోపాలపేట ఎస్ఐ వివేక్ అన్నారు. సిద్దిపేట జిల్లా నంగునూరు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థులకు మహిళల రక్షణకు ఉన్న చట్టాలు, షీ టీమ్ నిర్వహించే విధులు, షీ టీమ్ ద్వారా రక్షణ పొందడం, ర్యాగింగ్ ఈవ్ టీజింగ్, పోక్సో, యాంటీ హ్యూమెన్ ట్రాఫికింగ్, సైబర్ నేరాలు, నూతన చట్టాలపై శుక్రవారం అవగాహన కల్పించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు గొట్టిపర్తి రామస్వామి గౌడ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎస్సై వివేక్ మాట్లాడుతూ అపరిచిత వ్యక్తుల మాటలు నమ్మి మోసపోవద్దని చెప్పారు. అపరిచిత వ్యక్తుల యొక్క ఫోన్ కాల్స్, మాటలు నమ్మవద్దని అన్నారు. సోషల్ మీడియా పట్ల అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. సోషల్ మీడియాకు ఎంత దూరం ఉంటే భవిష్యత్ అంత మంచిగా ఉంటుందని వివరించారు. చదువుకునే సమయములో చెడు అలవాట్లకు బానిస కావద్దని చెప్పారు. విద్యార్థులంతా చదువుపై దృష్టి సారించాలని తెలిపారు. డ్రగ్స్, ఇతర మత్తు పదార్థాలపై అప్రమత్తంగా ఉండాలన్నారు. చదువుకోవడం వలన భవిష్యత్తు ఉన్నతంగా ఉంటుందని తెలిపారు. పిల్లల చదువు కోసం తల్లిదండ్రులు చేస్తున్న కష్టాన్ని మనసులో పెట్టుకొని చదువుపై శ్రద్ధ వహించాలని సూచించారు. సామాజిక రుగ్మతలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం రాజగోపాలపేట ఎస్ఐ వివేక్ తో పాటు ఉపాధ్యాయులు దుబ్బుడు రవీందర్ రెడ్డి, కన్యాలాల్, కొత్తపల్లి రవి, సిద్దిపేట షీటీమ్ బృందం ఏఎస్ఐ కిషన్, కానిస్టేబులు రజని, లక్ష్మీనారాయణ, ప్రవీణ్, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## పాల్వంచ లోని విద్యా సంస్థల అధినేత కే ఎల్ ఆర్ చిరస్మరణీయుడు

- రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల



**కొత్తగూడెం ఆర్ సి జిల్లా 12 (తెలంగాణ పత్రిక ) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండల కేంద్రంలోని. ప్రముఖ విద్యావేత్త కేఎల్ఆర్ మరణించినా, వేలాదిమంది విద్యార్థుల్లో చిరస్మరణీయుడని రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, అన్నారు. కేఎల్ఆర్ విద్యాసంస్థల,ఫౌండర్, చైర్మన్ డాక్టర్ కాటిరెడ్డి లక్ష్మారెడ్డి 14వ వర్ధంతిలి సందర్భంగా కాంట్రాక్టర్స్ కాలనీలోని ఫార్మసీ కళాశాలలో కె ఎల్ ఆర్ విగ్రహానికి,కొత్వాల పూలమాల వేసి నివాళులర్పించారు.
కేఎల్ఆర్ సతీమణి నాగమణి, కుమారుడు సిద్ధార్థ, కుమార్తె సింధు, మేనల్లుడు మధుసూదన్ రెడ్డి, సోదరులు శంకర్ రెడ్డి, గోవిందరెడ్డి, లను పరామర్శించారు. ఈ సందర్భంగా,కొత్వాల మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలోని వేలాదిమంది విద్యార్థులను మేధావులుగా తీర్చిదిద్దిన వ్యక్తి,కె ఎల్ ఆర్,అని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కె షాబీర్ పాషా, పాల్వంచ మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న, కాల్వ భాస్కరరావు, కాల్వ ప్రకాష్ రావు, రియాల్టర్ మురళి, తదితరులు పాల్గొన్నారు.

## ప్రస్తుత రాజ్యసభ సభ్యురాలు శ్రీమతి రేణుక చౌదరి ని మర్యాదపూర్వకంగా కలిసి

- వినతి పత్రం అందజేసిన ,మాల మహానాడు జిల్లా నాయకులు. భూపతి అశోక్



**కొత్తగూడెం ఆర్ సి జూలై 12 (తెలంగాణ పత్రిక) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. కొత్తగూడెం నియోజకవర్గ పరిధిలోని. కొత్తగూడెంలో తలపెట్టిన. పలు అభివృద్ధి పనులు పనులు భాగంగా. విచ్చేసిన ఫైర్ బ్యాండ్ , రాజ్యసభ సభ్యురాలు ముక్కుసూటి మనసత్వము. ఎవరినైనా ఎదిరించే గుండె ధైర్యము మా రేణుక చౌదరి మేడం. కలిసి వినతి పత్రం అందజేసిన . పలు సమస్యలపై. మేడం దృష్టికి తీసుకోవడం జరిగింది. ఆమె స్పందిస్తూ. త్వరలోనే నీ సమస్యకు పరిష్కారం తెలుపుతానని. ఎవరైతే అవినీతికి పాల్పడ్డారు. వారు ఎంతటి వారైనా విడిచి పెట్టేది లేదని. ఆమె ఆమెయడం జరిగింది. రేణుక చౌదరి మేడానికి. ధన్యవాదాలు తెలుపుకుంటూ. సారయ్య కాలనీలోని. గొలుసుల మల్లయ్య చెరువు అనే కుంట కబ్జా కి గురైందని చెప్పి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. సాంబశివరావు . ఇది మా పంచాయతీ కి కింద వస్తుందని చెప్పడం జరిగింది. చూసుకోండి. ప్రజలకు సంబంధించిన విషయం కదా అని చెప్పి చెప్పడం జరిగింది. స్థానికులంగా స్పందించిన. రేణుక చౌదరి మేడం కి. సారయ్యకాలనీ ప్రజల తరపున హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుకుంటూ. ఈ భూపతి ఆశన్న

## సుజాతనగర్ మండలం లో పలు కుటుంబాలను,మర్యాదపూర్వకంగా కలిసి నూతనగా పెళ్లయిన దంపతులకు పట్టు వస్త్రాలు సమర్పించిన

■ బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు వనమా రాఘవేంద్రరావు




**కొత్తగూడెం ఆర్ సి జూలై 12 (తెలంగాణ పత్రిక ) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చుంచుపల్లి మండల కేంద్రంలోని. సర్వారం గ్రామపంచాయతీ సర్పంచ్ శారద, రాము కుమారుడు దంపతులను ఆశీర్వదించడం జరిగింది,సర్వారం బి ఆర్ ఎస్ నాయకులు జరుపుల కుమార్ కుటుంబ సభ్యులకు మర్యాదపూర్వకంగా కలిసి నూతన వస్త్రాలు అందించారు, సింగభూపాలెం సర్పంచ్ కృష్ణ చైతన్య కుటుంబ సభ్యులను దంపతులకు శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది, కార్యక్రమంలో మండలంలో నూతనగా పెళ్లయిన దంపతులకు అదేవిధంగా బిఆర్ఎస్ కార్యకర్తలను కుటుంబాలను పమర్శించి యోగక్షేమం తెలుసుకున్నారు వారితో పాటుగా కొత్తగూడెం డివిజన్ ఆత్మ కమిటీ చైర్మన్ బత్తుల వీరయ్య, మాజీ ఉర్దూగర్ చైర్మన్ అన్వర్ పాషా, పాల్వంచ మహిళా అధ్యక్షురాలు మంజుల, కొత్తగూడెం కౌన్సిలర్ అంబుల వేణు, సర్పంచ్ బానోతు లక్ష్మణ్,నున్న వెంకన్న ,మామిడాల సాంబశివరావు, గాజుల కృష్ణ, ఆవాల కార్తీక్,కత్తి బాలకృష్ణ, బూరుగు ఇస్తారయ్య,మాసిన శ్రీకాంత్, గరిక వెంకటనారాయణ, బాలాజీ నాయక్,భీముడు కుమార్, కరాటే శ్రీనివాస్, బొందుల శ్రీధర్, హైమత్ శ్యాంసుందర్ రెడ్డి, ఉబనపల్లి ప్రసాద్, చిట్లూరు సుధీర్ కుమార్,తదితరులు పాల్గొన్నారు.

## రోషన్ గుప్తాకి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన మద్దిశెట్టి సామేలు



**సత్తుపల్లి, జూలై 12 (తెలంగాణ పత్రిక) :**భారతీయ యువ సేవా సంగ్ నేషనల్ వైస్ ప్రెసిడెంట్, రాష్ట్రీయ స్వయం సేవక్ (ఆర్ ఎస్ ఎస్) నాయకులు రోషన్ గుప్తా కి హృదయ పూర్వక పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తున్నట్లు భారతీయ యువ సేవా సంఘ్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మద్దిశెట్టి సామేలు ఒక ప్రకటనలో తెలిపారు. రోషన్ జీ యువతకు, మన దేశానికి సేవ చేయడంలో మీ అంకితభావం, అవిశ్రాంత ప్రయత్నాలు నిజంగా స్ఫూర్తిదాయకం అన్నారు. సంఘ్‌లో మీ నాయకత్వం, మా ఉమ్మడి లక్ష్యాల పట్ల మీ అచంచలమైన నిబద్ధత పట్ల మేము చాలా గర్వపడుతున్నాము అన్నారు. ఈ ప్రత్యేక రోజు మీకు అపారమైన ఆనందం, మంచి ఆరోగ్యం, మీ అన్ని ప్రయత్నాలలో నిరంతర విజయాన్ని తీసుకురావాలని కోరుకుంటున్నాను అన్నారు. మీ మార్గదర్శకత్వంలో కలిసి మరిన్ని గొప్ప మైలురాళ్లను సాధించాలని మేము ఎదురుచూస్తున్నాము అన్నారు.

## జాతీయ మానవ హక్కుల సంఘం జిల్లా జనరల్ సెక్రెటరీగా రుస్తుం విఠల్ రావు



**కామారెడ్డి, జూలై 12,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) :**కామారెడ్డి జిల్లా సదాశివ నగర్ మండల్ భూంపల్లి గ్రామానికి చెందిన రుస్తుం విట్టల్ రావు దిల్సుఖ్నగర్ జూలై 11 శుక్రవారం నాడు నేషనల్ హ్యూమన్ రైట్స్ సోషల్ జస్టిస్ సోషల్ సర్వీస్ ఫర్ చేంజ్ ఆఫ్ ఇండియా సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన మండల కమిటీ సమావేశంలో సంస్థ స్థాపకులు మరియు జాతీయ అధ్యక్షులు మంగళంపల్లి హుస్సేన్ మాట్లాడుతూ మానవ హక్కుల ఉల్లంఘనలు, విధివిధానాలు, సామాజిక సేవ హక్కుల పరిరక్షణ గురించి అవగాహన కల్పిస్తూ ఎంపికైన కమిటీ మెంబర్లకు వారి సేవ పట్ల హర్షం వ్యక్తం చేస్తూ కమిటీ సభ్యులకు సమాజసేవలో హక్కుల పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని పలు సూచనలు చేశారు. అలాగే సమాజంలో మానవ హక్కుల ఉల్లంఘన లో సంస్థ ఎల్లవేళలా ప్రతి సామాన్యుడికి అందుబాటులో ఉండి తమ వంతు బాధ్యత నిర్వర్తిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రుస్తుం. విఠల్ రావు ని కామారెడ్డి జిల్లా జనరల్ సెక్రటరీగా సంస్థ అధ్యక్షులు నియమిస్తూ నియామక పత్రాలు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రుస్తుం.విఠల్ రావు మాట్లాడుతూ సమాజ సేవలో ప్రతి ఒక్కరికి తన వంతు బాధ్యత నిర్వహిస్తానని సంస్థ పట్ల అంకితభావంతో తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చినారు.

ఈ కార్యక్రమంలో గిరిజ రాణి ,ఉప్పల్ మహిళా ప్రొటెక్షన్ సెల్ మెంబర్ నాగపూరి. అశ్విని , వినోద్, ఆనంద్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## రైతుల పంట పొలాలకు తక్షణమే నీరు అందిస్తాం ఎమ్మెల్యే డాక్టర్ మట్టా దంపతులు



**కల్లూరు, జులై 12 (తెలంగాణ పత్రిక) :**కల్లూరు మండల రైతుల పంట పొలాలకు తక్షణమే నీరు అందిస్తాం అని ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ అన్నారు. శనివారం సత్తుపల్లి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం లో కల్లూరు మండలం కు చెందిన రైతు సోదరులు సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ ని, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ ని కలిసి పంట పొలాలకు సాగర్ కాలువ నుండి నీరు విడుదల చెయ్యాలి అని కోరగా వెంటనే స్పందించిన ఎమ్మెల్యే రాగమయి దయానంద్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు కి, ఇరిగేషన్ ఎస్ ఈతో రైతు పంట పొలాల ప్రస్తుత పరిస్థితి వివరించగా సోమవారం సాగర్ కాలువ నుండి కల్లూరు మండలం రైతుల పంట పొలాలకు నీరు విడుదల చేస్తాము అని హామీ ఇచ్చారు. రైతుల సమస్యలు కోసం వెంటనే స్పందించి పరిష్కారం చూపిన స్థానిక సత్తుపల్లి నియోజకవర్గం శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ కి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ కి ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు కల్లూరు మండలం రైతు సోదరులు. ఈ కార్యక్రమం లో కల్లూరు ఎఎంసి చైర్మన్ బాగం నీరజ ప్రభాకర్ చౌదరి, కల్లూరు మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆళ్లకుంట నరసింహారావు, కల్లూరు పట్టణ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, రైతు సోదరులు పాల్గొన్నారు.

# బీసీలకు స్థానిక ఎన్నికల్లో 42% హర్షణీయం

■ కాంగ్రెస్ ప్రభుత్వం చారిత్రాత్మక నిర్ణయం
■ జిల్లా కాంగ్రెస్ నాయకులు నాగరాజ్ గౌడ్



**కామారెడ్డి,జులై 12, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) :**తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కేబినేట్ సమావేశంలో స్థానిక సంస్థల ఎన్నికలల్లో బీసీలకు 42% రిజర్వేషన్ అమలుపై కాంగ్రెస్ పార్టీ నిర్ణయం సాహసోపేతమైనదని జిల్లా కాంగ్రెస్ నాయకులు అంకన్నగారి నాగరాజ్ గౌడ్ హర్షం వ్యక్తం చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 42 శాతం బీసీ రిజర్వేషన్లతో స్థానిక సంస్థల ఎన్నికల వైపు అడుగుపెట్టడం ఒక విప్లవాత్మక నిర్ణయమని ఆయన అన్నారు.కామారెడ్డి లో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారంలో హామీ ఇచ్చిన మేరకు బీసీ డిక్లరేషన్ కట్టుబడి కులగణన చేసిందని క్యాబినెట్ సమావేశంలో బీసీ రిజర్వేషన్ల అమలుకు అవసరమైన ఆర్డినెన్స్ తీసుకురావాలని కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం యావత్ బీసీలు స్వాగతించే అంశమన్నారు 2018 చట్టాన్ని సవరించి బీసీలకు న్యాయం చేసే దిశగా తెలంగాణ ప్రజా ప్రభుత్వం చేసిన ప్రకటనను ఆయన సామాజిక విప్లవానికి నాంది”గా కొనియాడారు.బీసీ వర్గాల అభ్యున్నతి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని ఇదే నిదర్శనమన్నారు ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్రలో చేసిన “జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు పెంచాలి” అన్న డిమాండ్‌ను దేశంలో తొలిసారిగా తెలంగాణ రాష్ట్రంలోనే ప్రజా పాలనలో అమలు చేస్తున్నందుకు గర్వంగా ఉందన్నారు తెలంగాణ సమాజం, ముఖ్యంగా బీసీ సామాజిక వర్గం, సామజిక న్యాయం కోసం పోరాడుతున్న కాంగ్రెస్ పార్టీకి స్థానిక సంస్థల ఎన్నికల్లో అండగా నిలవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు ఈ చారిత్రాత్మక నిర్ణయాన్ని అమలు పరచేందుకు కృషి చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క,మంత్రివర్గానికి, ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీకి, టి పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ లకు ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు

# బీసీలకు 42% రిజర్వేషన్లు చారిత్రాత్మక నిర్ణయం

■ బీసీ మహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మానపాటి ప్రదీప్ కుమార్
■ క్యాసెట్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో షాద్ నగర్ లో బీసీ మహాసభ విజయోత్సవాలు




**షాద్ నగర్, జూలై 12 (తెలంగాణ పత్రిక):**తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీసుకున్న నిర్ణయం చరిత్రలో నిలిచిపోయే నిర్ణయమని బీసీ మహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మానపాటి ప్రదీప్ కుమార్ అన్నారు. శనివారం షాద్ నగర్ పట్టణంలోని బ్లాక్ ఆఫీస్ సమీపంలో మహాత్మ జ్యోతిబా పూలే విగ్రహానికి పూలమాలలు వేసి, బీసీ మహాసభ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు క్యాసెట్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో విజయోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రదీప్ కుమార్ మాట్లాడుతూ %-% “బీసీలకు రాజకీయ ప్రాధాన్యత లభించేలా, స్థానిక సంస్థల ఎన్నికల్లో తమ హక్కులు వాస్తవికమయ్యేలా ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం బీసీ వర్గాలకు పెద్ద ఆపన్నహస్తంగా నిలుస్తుంది. ఇది బీసీ వర్గాల అభ్యున్నతికి దారి చూపే దిశగా ఎంతో కీలకమైన అడుగు” అని వ్యాఖ్యానించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌కు, షాద్ నగర్ ఏమ్మెల్యే,ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్‌కు ధన్యవాదాలు తెలిపారు.ఈ సందర్భంగా బీసీ మహాసభ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు క్యాసెట్ శ్రీనివాస్ మాట్లాడుతూ “చిరకాలంగా తాము ఎదురుచూస్తున్న రాజకీయ న్యాయం ఇప్పుడు జరిగిందన్న సంతృప్తి బీసీ వర్గాల్లో ఉంది. ప్రభుత్వానికి తమ నిద్రలేని పోరాటం తెలిసి, ఈ నిర్ణయం తీసుకోవడం ఆనందదాయకం. బీసీలకు ప్రాతినిధ్యం లభించడం వలన పాలనలో వారి పాత్ర మరింత బలపడుతుంది” అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ మహాసభ రాష్ట్ర కార్మిక విభాగం అధ్యక్షుడు కే. కృష్ణాజి, రంగా రెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి కోడిచర్ల యాదయ్య, జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి చల్లా భరత్, మాధవాచారి, వేణుగోపాల్, హైదరాబాద్ జిల్లాకు చెందిన జగన్ గౌడ్, నరేష్, నరసింహ తదితరులు పాల్గొన్నారు. జ్యోతిబా పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం బీసీ వర్గాల్లో ఉత్సాహాన్ని నింపిందని, రానున్న రోజుల్లో బీసీ యువత రాజకీయంగా ముందుకు రావడానికి ఇది దిక్సూచి అవుతుందని నాయకులు అభిప్రాయపడ్డారు.

# పెండింగ్ బిల్లుల చెల్లింపులకు గత కేబినెట్ లో తీర్మానించిన విధంగా ప్రతి నెల 700 కోట్ల నిధులు విడుదల చెయ్యాలి




**కామారెడ్డి ,జులై 12,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) :** రాష్ట్ర ప్రభుత్వం గత క్యాబినెట్లో తీర్మానించిన విధంగా పెండింగ్ బిల్లుల చెల్లింపులకు ప్రతినెల 700 కోట్ల నిధులు విడుదల చేయాలి వెంటనే ప్రకటించాలని టిపిటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు సకినాల అనిల్ కుమార్ డిమాండ్ చేశారు ఈ మేరకు ఆయన విలేకరులతో మాట్లాడుతూ కామారెడ్డి జిల్లా సదాశివ నగర్ మండల్ పిఎస్ హెచ్ఎం పోస్టులు ప్రాథమిక పాఠశాలలకు కేటాయించి బీఈడీ టిటిసి అర్హతల గల ఇద్దరికీ పదోన్నతులు కల్పించాలని తెలంగాణ ప్రోగ్రెస్సివ్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు చకినాలా అనిల్ కుమార్ డిమాండ్ చేశారు. టి.పి.టి.ఎఫ్ కామారెడ్డి జిల్లా అధ్యక్షులు చింతల లింగం అధ్యక్షతన జరిగిన జిల్లా కార్యవర్గ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ఉపాధ్యాయుల పనితీరును పర్యవేక్షించడానికి ఉపాధ్యాయులనే నియమించడం మానుకొని, పర్యవేక్షణ పోస్టులు మంజూరు చేసి, పర్యవేక్షణ అధికారుల నియామకం చేయాలని డిమాండ్ చేశారు. విద్యను విధ్వంసం చేసే విధానాలను మానుకొని, అందరికీ సమాన విద్యను ప్రభుత్వమే అందించాలని అన్నారు. రెండు సంవత్సరాలుగా పెండింగులో ఉన్న అన్ని రకాల బిల్లులను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఉద్యోగుల కాంట్రిబ్యూషన్ లేకుండా ఉచితంగా వైద్య సేవలు అందించకుండా, ఉద్యోగుల నుండి అమౌంట్ సేకరించడం ఇదోరకమైన మోసం అని అన్నారు. జిల్లాలో జరుగుతున్న ఉపాధ్యాయుల సర్దుబాటులో నిబంధనలకు విరుద్ధంగా ఉపాధ్యాయులను మారుమూల గ్రామాల నుండి జిల్లా హెడ్ క్వార్టర్ కు బదిలీ చేయడం నిబంధనలకు విరుద్ధం కావున వాటిని వెంటనే విరమించుకోవాలి, ఉద్యోగులు పొదుపుచేసుకున్న జిపీఫ్, టీజిఎలైసి మొత్తాల నుండి ఇవ్వాళ లోనులు పార్టీ ఫైనల్స్ పొందలేని పరిస్థితులున్నాయని అన్నారు. వెంటనే ప్రభుత్వం పి ఆర్ ఎస్ ని ప్రకటించాలని ఆయన డిమాండ్ చేశారు కేజీబీవీ ఉపాధ్యాయుల పెండింగ్ జీతాలు వెంటనే చెల్లించాలని, వారిని తక్షణమే రి ఆర్గనైజ్ చేయాలని వారు డిమాండ్ చేశారు సమాజంలో ఉపాధ్యాయులు సింహ భాగంగా పనిచేయాలి, అంతరాలు లేని సమాజం కోసం ఫెడరేషన్ కార్యకర్తలు విధులు నిర్వహించాలి. అందరికీ సమాన విద్యను అందించేందుకు ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని అన్నారు. విద్యారంగానికి 15 శాతం నిధులు కేటాయిస్తేనే అన్ని స్కూల్లు బాగుపడుతాయని అన్నారు. ప్రభుత్వాలు విద్యారంగాన్ని విస్మరిస్తే, ఉపాధ్యాయులు ఉద్యమాల్లో ఉంటారని అన్నారు. విద్యారంగా సమస్యలు పరిష్కరించాలంటే ఉద్యమం ఒక్కటే మార్గమని పిలుపునిచ్చారు. ఒక వర్గానికి అనుగుణంగా ఉండే విధంగా తయారుచేస్తున్న విద్యా ప్రణాళికలను నిలిపివేసి, అన్ని జాతుల అభివృద్ధి కోసమా ఉపయోగపడే విద్యను ప్రభుత్వాలు అందించాలని అన్నారు. ప్రయివేట్ స్కూల్లలో ఎలాంటి పర్యవేక్షణ చేయకుండా, ప్రభుత్వ పాఠశాలలను ఉపాధ్యాయులతో పర్యవేక్షణ చేయించడం సరైన విధానం కాదని అన్నారు.జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు చింతల లింగం ,చింతల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం వెంటనే 10 వేల ప్రాథమిక పాఠశాలలకు ప్రధానోపాధ్యాయుల పోస్టులు మంజూరు చేసి, యస్ జీ టీలకు పదోన్నతులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. రెండేండ్లలుగా పెండింగులో ఉన్న వేతన సవరణను అమలు చేయాలని డిమాండ్ చేశారు. సమగ్ర కుటుంబ సర్వేలో విధులు నిర్వహించిన వారికి సర్వే అమౌంట్ చెల్లించాలని డిమాండ్ చేశారు. సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ పునరుద్ధరించాలని , 2004 సెప్టెంబర్ కు ముందు నోటిఫికేషన్ల ద్వారా నియమించబడ్డ డీఎస్సీ2003 ఉపాధ్యాయులకు మెమో 57 ను అమలు చేసి ఓ పిఎస్ పరిధిలోకి తేవాలని డిమాండ్ చేశారు.కేజిబీవి సిబ్బందికి చైల్డ్ కేర్ లీవులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. నైట్ డ్యూటీ చేసిన సిబ్బందిని ఉదయం 7 గంటలకు రిలీవ్ చెయ్యాలని అన్నారు. వేతనంతో కూడిన మెడికల్ లీవులు ఇవ్వాలని, సమ్మెకలపు వేతనం వెంటనే విడుదల చెయ్యాలని అన్నారు. ఉపాధ్యాయుల సర్దుబాటు ప్రక్రియ శాస్త్రియంగా చేపట్టి, అవసరమున్న పాఠశాలలకు మాత్రమే ఉపాధ్యాయులను కేటాయించాలని డిమాండ్ చేశారు. అన్ని రెసిడెన్షియల్ పాఠశాలల్లో విద్యార్థులకు ఉపాధ్యాయులకు అనుకూలంగా ఉన్న టైమ్ టేబుల్ సమస్యను పరిష్కరించాలని కోరారు.ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షులు చింతల లింగం, జిల్లా ప్రధాన కార్యదర్శి చింతల శ్రీనివాస్ రెడ్డి, ముఖ్య అతిథిగా రాష్ట్ర అధ్యక్షులు సిహెచ్ అనిల్ కుమార్ గారు, జిల్లా కార్యదర్శులు ప్రకాష్, సోలేటి నారాయణ, కె.నరేందర్, కృష్ణ, కృష్ణమూర్తి, రాజశేఖర్ కృష్ణ, శ్రీధర్ రెడ్డి, మద్దూర్ మండల అధ్యక్షులు బి. బాబయ్య, మాచరెడ్డి మండల ప్రధాన కార్యదర్శి వెంకటేష్ లు పాల్గొన్నారు.

# బీసీ రిజర్వేషన్లు తెస్తే కవిత రంగులు పూసుకొని తీన్మార్ డ్యాన్సులు

■ కవిత తీరును చూసి ప్రజలు నవ్వుకుంటున్నారు..
■ రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్ట దయానంద్ విజయ్ కుమార్ సెటైర్లు
■ బీఆర్ఎస్‌లో దెయ్యాలు ఉన్నాయని చెప్పిన కవిత వారి పేర్లు ఎందుకు చెప్పడం లేదు
■ రంగులు, వేషాలు మార్చినంత మాత్రాన పిల్లి, పులి కాలేదు



**సత్తుపల్లి జూలై 12 (తెలంగాణ పత్రిక) :**బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితపై రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కవిత ఏ పార్టీలో ఉందో అర్థం కావడం లేదని ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్‌లో దెయ్యాలు ఉన్నాయని చెప్పిన కవిత వారి పేర్లు ఎందుకు చెప్పడం లేదని ప్రశ్నించారు. ఇవాళ(శనివారం) సత్తుపల్లి క్యాంపు కార్యాలయంలో మట్టా దయానంద్ విజయ్ కుమార్ మీడియాతో మాట్లాడారు. బీఆర్ఎస్ నుంచి దెయ్యాలు పోయాయా? ఉన్నాయా చెప్పాలని నిలదీశారు. తాము బీసీ రిజర్వేషన్లు తెస్తే కవిత రంగులు పూసుకొని తీన్మార్ డ్యాన్సులు చేస్తోందని సెటైర్లు గుప్పించారు. బీఆర్ఎస్ హయాంలో సామాజిక తెలంగాణ రాలేదన్న కవిత ఆ పార్టీకి రాజీనామా ఎందుకు చేయడం లేదని ప్రశ్నించారు. కవిత తీరును చూసి ప్రజలు నవ్వుకుంటున్నారని ఎద్దేవా చేశారు. రంగులు, వేషాలు మార్చినంత మాత్రాన పిల్లి, పులి కాలేదని దెప్పిపొడిచారు మట్టా దయానంద్ విజయ్ కుమార్ బీసీ రిజర్వేషన్లపై కవిత సంబరాలు చేసుకోవడం హాస్యాస్పదంగా ఉందని సెటైర్లు గుప్పించారు. కాంగ్రెస్ 42 శాతం రిజర్వేషన్లు చేసినప్పుడు కవితా లిక్కర్ స్కాంలో ఊసలు లెక్కపెడుతున్నారని ఎద్దేవా చేశారు. తెలంగాణ బీజేపీ అధ్యక్ష పదవి ఎవరికి కట్టబెట్టారని ప్రశ్నించారు. బీసీలపై బీజేపీ చిత్త శుద్ధి ఏంటో తేలిపోయిందని విమర్శించారు. తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికలు జరిగితే బీసీలకి రిజర్వేషన్లు ఇవ్వాల్సిందే అని తాము పదే పదే ఏఐసీసీ హై కమాండ్ దగ్గర పట్టుబట్టడం జరిగిందని గుర్తుచేశారు. తమ కోరికను, రాహుల్‌గాంధీ ఆశయాన్ని నెరవేర్చిన ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, సీఎం రేవంత్ రెడ్డికి, మంత్రులకు, ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రంలో ఎవరూ దొంగలు..?, హీరోలు..? అన్నది తెలంగాణ ప్రజలు గమనిస్తున్నారని చెప్పుకొచ్చారు. బీసీ రిజర్వేషన్లు కాంగ్రెస్‌తోనే సాధ్యమని నొక్కిచెప్పారు. బీసీలకు చాంపియన్ కాంగ్రెస్... తమ హీరో రాహుల్ గాంధీ.. సీఎం రేవంత్‌రెడ్డి, తాము రాహుల్‌గాంధీ సైనికులమని ఉద్ఘాటించారు మట్టా దయానంద్ విజయ్ కుమార్.42 శాతం రిజర్వేషన్లు ఇస్తూ తెలంగాణ ప్రభుత్వం తీసుకువచ్చే ఆర్డినెన్సు చారిత్రాత్మక నిర్ణయమని తెలిపారు. సామాజిక విప్లవానికి నాంది పలికి, చారిత్రాత్మక ఆవిష్కరణ సందర్భంగా రాష్ట్ర కాంగ్రెస్ నాయకులుగా ఉండటం తన జీవితంలో చేసుకున్న అదృష్టమని ఉద్గాటించారు. బీసీ రిజర్వేషన్లపై తమకు కితాబు ఇవ్వకపోయినా ఫరవాలేదు కానీ కనీసం స్పందించే స్థితిలో లేకపోవడం దౌర్భాగ్యమని మండిపడ్డారు. కేంద్రంలోని బీజేపీకి అన్ని బిల్లులకు వాళ్ల హయాంలో బీఆర్ఎస్ మద్దతు ప్రకటించిందని గుర్తుచేశారు. బీసీలపై బీఆర్ఎస్‌కి చిత్తశుద్ధి లేదని ఫైర్ అయ్యారు. బీసీలు వారి వాట వారు అడిగే స్థితికి వచ్చారని అన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన మాటకి కట్టుబడి ఉందని నొక్కిచెప్పారు. బీసీ రిజర్వేషన్లు తెచ్చింది కాంగ్రెస్ పార్టీనే అని రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ పేర్కొన్నారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY తెలుగు దిన పత్రిక
నిజం మా విజన్
Epaper.Telanganapatrika.in



# నవోదయ లో 3 సీట్లు సాధించిన సాయి ఎక్సలెంట్ విద్యార్థులు

- అభినందించిన ఎంఈఓ జుంకీలాల్



**కొత్తగూడెం ఆర్ సి జూలై 12 (తెలంగాణ పత్రిక ) :**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు మండల కేంద్రంలో పాపకొల్లు రోడ్డులో గల సాయి ఎక్స్ లెంట్ స్కూల్ విద్యార్థులు నవోదయలో 3సీట్లు సాధించినందుకు శనివారం జూలూరుపాడు మండల విద్యాధికారి జుంకీలాల్ ప్రవేశ పరీక్ష లో విజయం సాధించిన విద్యార్థులను తన కార్యాలయంలో అభినందించారు . నవోదయలో అర్హత సాధించిన వారిలో 1).భరత్ కార్తికేయ,తండ్రి నరసింహారావు ,2)నంద్రు విశ్వ సన్నిధ్, తండ్రి. గురుమూర్తి, 3) కొలిపోక యశ్వంత్,తండ్రి సురేష్ లు ఉన్నారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ విద్యార్థుల్లో ప్రతిభను బయటకు తీసుకువచ్చి నవోదయ ప్రవేశ పరీక్షలో విజయం పొందేందుకు సాయి ఎక్స్ లెంట్ ఉపాధ్యాయుల ప్రతిభ ఎంతో గొప్పదని ఆయన అభినందించారు .భవిష్యత్తులో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యార్థుల కోసం నిర్వహించే పోటీ పరీక్ష లో మరిన్ని విద్యాలయాల్లో సీట్లు సాధించేందుకు సాయి ఎక్స్ లెంట్ ఉపాధ్యాయులు,విద్యార్థులకు మరింత సాధన అందించి ఉత్తమ విద్యార్థులను మరింత మందిని తయారు చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు. స్కూల్ కరస్పాండెంట్ కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ పేద విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి విద్యను అందిస్తూ కాంపిటేటివ్ ఎగ్జామ్స్ ఏదైనా విద్యార్థులతో విజయం సాధిస్తూ సాయి ఎక్స్ లెంట్ స్కూల్ ను జిల్లా స్థాయిలో రాణిస్తున్నందుకు ఉపాధ్యాయులకు మరియు తల్లిదండ్రులకు మండల ప్రజలకు ప్రత్యేకమైన అభినందనలు కృతజ్ఞతలు తెలియజేశారు. అదేవిధంగా సాయి ఎక్స్లెంట్ స్కూల్ కు పిల్లలను పంపిన తల్లిదండ్రుల నమ్మకాన్ని మరియు శ్రమతో పిల్లలకు అందుబాటులో ఉండి చదువు పట్ల శ్రద్ధ చూపించి వారి విలువైన సమయాన్ని విద్యార్థులకు కేటాయిస్తూ తోటి ఉపాధ్యాయుల సహకారంతో ఎంత విజయాన్ని సాధించామని అన్నారు ఈ కార్యక్రమంలో డైరెక్టర్ హుస్సేన్, నాగరాజు, బండ్ల మధుసూదన్ రావు. కొలిపాక వెంకటేశ్వర్లు, బండ్ల నరసింహారావు, కొలిపాకసురేష్, హలవత్ నరసింహారావు, గురుమూర్తి, తదితరులు పాల్గొన్నారు

# బీసీలకు స్థానిక ఎన్నికల్లో 42% హర్షణీయం

- కాంగ్రెస్ ప్రభుత్వం చారిత్రాత్మక నిర్ణయం
- మండల కాంగ్రెస్ పార్టీ యూత్ ప్రెసిడెంట్ విదర్శన్ రెడ్డి



**రాయికోడ్,జులై 12, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కేబినేట్ సమావేశంలో స్థానిక సంస్థల ఎన్నికలల్లో బీసీలకు 42% రిజర్వేషన్ అమలుపై కాంగ్రెస్ పార్టీ నిర్ణయం సాహసోపేతమైనదని మండల కాంగ్రెస్ పార్టీ యూత్ ప్రెసిడెంట్ విదర్శన్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 42 శాతం బీసీ రిజర్వేషన్లతో స్థానిక సంస్థల ఎన్నికల వైపు అడుగుపెట్టడం ఒక విప్లవాత్మక నిర్ణయమని ఆయన అన్నారు.కామారెడ్డి లో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారంలో హామీ ఇచ్చిన మేరకు బీసీ డిక్లరేషన్ కట్టుబడి కులగణన చేసిందని క్యాబినెట్ సమావేశంలో బీసీ రిజర్వేషన్ల అమలుకు అవసరమైన ఆర్డినెన్స్ తీసుకురావాలని కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం యావత్ బీసీలు స్వాగతించే అంశమన్నారు 2018 చట్టాన్ని సవరించి బీసీలకు న్యాయం చేసే దిశగా తెలంగాణ ప్రజా ప్రభుత్వం చేసిన ప్రకటనను ఆయన సామాజిక విప్లవానికి నాంది”గా కొనియాడారు.బీసీ వర్గాల అభ్యున్నతి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని ఇదే నిదర్శనమన్నారు ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్రలో చేసిన “జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు పెంచాలి” అన్న డిమాండ్‌ను దేశంలో తొలిసారిగా తెలంగాణ రాష్ట్రంలోనే ప్రజా పాలనలో అమలు చేస్తున్నందుకు గర్వంగా ఉందన్నారు తెలంగాణ సమాజం, ముఖ్యంగా బీసీ సామాజిక వర్గం, సామజిక న్యాయం కోసం పోరాడుతున్న కాంగ్రెస్ పార్టీకి స్థానిక సంస్థల ఎన్నికల్లో అండగా నిలవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు ఈ చారిత్రాత్మక నిర్ణయాన్ని అమలు పరచేందుకు కృషి చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,. మంత్రి దామోదర్ రాజనర్సింహ లకు ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు

# స్థానిక ఎన్నికల్లో సత్తా చాటుతాం

- సిద్ధాంతాల కోసం కట్టుబడి ఉన్న వ్యక్తికే పట్టం కట్టిం
- కోట్ల రూపాయలు పెట్టి పదవి పొందలేదు
- పార్టీని నమ్ముకుని ఉన్న నిఖార్సైన నాయకులు రామచంద్ర రావు
- మోడి పరిపాలనను ప్రజలు హర్షిస్తున్నారు
- బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి బిజెపి జిల్లా అధ్యక్షులు



**మణుగూరు జూలై 12 (తెలంగాణ పత్రిక) :** మణుగూరు: భారత ప్రధాని మోదీ అందిస్తున్న పరిపాలనను మద్యతరగతి, పేద ప్రజలు మెచ్చుకుంటున్నారని, త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ తరఫున అభ్యర్థులు బరిలో ఉంటారని, ఆద్యారా ప్రజల ఆశీర్వాదంతో భారీ మెజారిటీతో గెలుస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిజెపి అధ్యక్షులుగా కొత్తగా ఎన్నికైన సందర్భంగా బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి, శనివారం స్నేహ గార్డెన్లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆయన మాట్లాడుతూ ,పినపాక నియోజకవర్గంలోని ఇందిరమ్మ ఇండ్ల పేరుతో అసలైన లబ్ధిదారులకు ఇవ్వకుండా, పైరవీ లు చేసే కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు కట్టబెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్న ఇందిరమ్మ ఇండ్లల్లో కేంద్ర ప్రభుత్వం వాటా వున్న, 40% కోటా మాత్రమే ఎంపిడివో లకు కేటాయించగా పూర్తి గా వారి కనుసన్నల్లోనే లబ్ధిదారులను ఎంపిక చేసుకుంటున్నారని అన్నారు. అదేవిధంగా ఇసుక మాఫియా ట్రైబల్ సొసైటీ లోని సభ్యులను మోసం చేస్తూ, వారి అభివృద్ధికి అడ్డుకట్ట వేస్తున్న రైజింగ్ కాంట్రాక్టర్లు, వారికి వత్తాసు పలికే, అధికారుల అక్రమాలపై త్వరలో జాతీయ ట్రైబల్ కమిషన్ పిర్యాదు చేస్తామన్నారు. ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, బీజేపీ రాష్ట్ర నూతన అధ్యక్షుడు ఎన్ రామచందర్ రావు పై చేసిన అనుచిత వ్యాఖ్యల పై మాట్లాడుతూ బీజేపీ పార్టీ, కాంగ్రెస్ ల కుటుంబ పార్టీ కాదు, కోట్లాది రూపాయలు ఇచ్చి పార్టీలో పదవులు కొనుక్కోవాల్సిన అవసరంలేదు. రాష్ట్ర అధ్యక్షులు రామచందర్ రావు అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ నుండి కష్టపడి, న్యాయవాది వృత్తిలో ఉన్నత శిఖరాలు అధిరోహించి బీజేపీ పార్టీ సిద్ధాంత పరంగా బూత్ అధ్యక్షుడి నుండి జాతీయ అధ్యక్షుని వరకు ఒకే రకమైన ఎన్నిక ద్వారా నియామకం జరుగుతుంది కానీ, తండ్రుల వారసత్వ రాజకీయాలను అడ్డుపెట్టుకొని పైకి వచ్చిన వ్యక్తి కాదు. అనుచిత వ్యాఖ్యలన వెనక్కు తీసుకోవాలని హెచ్చరించారు. ఈ మీడియా సమావేశంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జంపన సీతారామరాజు, మండల అధ్యక్షులు పట్వా భిక్షపతి, ఈసాల వెంకటేశ్వర్లు, శివప్రసాద్, సాయి, జిల్లా నాయకులు కామసాని వీర మధుసూదన్, కుంజా రామకృష్ణ, మీసాల దుర్గరావు, బోగే చందర్ రావు, ముత్యాల వెంకటేశ్వర్లు,లింగంపల్లి రమేష్, కంపెల్ల సాంబశివరావు, పల్లపు కిషోర్ బాబు ఏనిక రామచంద్రయ్య పాల్గొన్నారు.

# ఏఐసీసీ చల్లా వంశి చందర్ రెడ్డి కలిసిన ఆర్యవైశ్య నాయకులు

- వైరా పట్టణ పార్టీ అధ్యక్ష పదవి ఆర్యవైశ్యులకు కేటాయించాలి



**తెలంగాణ పత్రిక, జులై 12 ఖమ్మం స్టాపర్/ వైరా:**తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సభ్యులు ఏ ఐ సి సి కార్యదర్శి ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చల్లా వంశీ చందర్ రెడ్డిని ఖమ్మం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వైరా శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పువ్వాళ దుర్గాప్రసాద్ సమక్షంలో శనివారం ఆర్యవైశ్య సంఘ ప్రముఖ నాయకులు కలిసి ఇన్చార్జి బాధ్యతలు తీసుకున్న చందా వంశీ చందర్ రెడ్డిని కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు ఈ సందర్భంగా పట్టణ ఆర్యవైశ్య సంఘం నాయకులు కలిసి వినతి పత్రాన్ని అందజేశారు ఆర్యవైశ్య సంఘం నాయకులు దశాబ్దాలుగా కాంగ్రెస్ పార్టీకి అండదండగా ఉంటూ స్థానిక సంస్థల్లోను చురుగ్గా పాల్గొంటు పార్టీకి అండదండగా ఉన్నారని గత అసెంబ్లీ ఎన్నికల్లో గెలుపులో మా కమ్యూనిటీ పాత్ర కూడా ఎంతో ప్రాముఖ్యత చెందిందని మెజార్టీ వర్గంగా ఉన్న మాకు వైరా పట్టణ పార్టీ అధ్యక్షులుగా ఆర్యవైశ్యులకు కేటాయించాలని వినతి పత్రంలో కోరారు గతంలో కూడా పట్టణ పార్టీ అధ్యక్ష పదవిని ఆర్యవైశ్యులకు కేటాయించారని వైరా మండల పరిధిలో మెజార్టీకమ్యూనిటీపర మైన మాకు పట్టణ పార్టీ అధ్యక్ష పదవికేటాయించాలని వినతి పత్రంలో పేర్కొన్నారు వైరాలో ఆర్యవైశ్య కుటుంబాలకి చెందిన అనేక మంది కార్యకర్తలు నిజాయితీ గా పార్టీలో ఉంటూ ఇప్పటికీ పార్టీ నియమ నిబంధనలు కనుగుణంగా నడుచుకుంటున్నారని మా కమ్యూనిటీ పరంగా మెజారిటీ కుటుంబాలు కూడా కాంగ్రెస్ పార్టీ బాటలో నడుస్తున్నాయని ఈ సందర్భంగా వారికి విన్నవించారు కావున జిల్లా కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ అయిన తమరు కాంగ్రెస్ పట్టణ పార్టీ అధ్యక్ష పదవిని మా కమ్యూనిటీకి కేటాయించేలా చూడాలని విన్నవించారు అనంతరం జిల్లా కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బాధ్యతలు తీసుకున్న వంశి చందర్ రెడ్డిని ఆర్యవైశ్య సంఘ నాయకులు ఘనంగా దుశ్శాలవతో సన్మానించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మిట్టపల్లి నాగేశ్వరరావు (నాగి) కోదండ రామాలయం మాజీ చైర్మన్ మిట్టపల్లి శ్రీనివాసరావు అను మో లు భాస్కర్ రావు రాష్ట్ర కల్ప సుజాత అభిమాన సంఘం నాయకులు గ్రంధి ప్రవీణ్ కుమార్ వైరా మండల కాంగ్రెస్ సేవ దళ్ అధ్యక్షులు జీవిని రవికుమార్ సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తాటికొండ రాము బందారు కృష్ణారావు మైలవరపు శ్రీనివాసరావు కొణతం రాజా చిన్ని నరేష్ వంశీ చందర్ రెడ్డి కలిసి వినతి పత్రం అందించిన వారిలో ఉన్నారు

# రానున్న స్థానిక సంస్థ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేయాలి

- పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలను అందిస్తున్నాం
- గీసుగొండ మండలం కొనాయమాకుల రైతు వేదిక యందు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పంపిణీ చేసిన పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి





**పరకాల నియోజకవర్గం జూలై 12 తెలంగాణ పత్రిక :**గీసుగొండ మండలం కోనాయ మాకుల రైతు వేదిక యందు 15వ,16 వ డివిజన్ గీసుగొండ మండలాలకు చెందిన లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... సీఎంఆర్ఎఫ్, కళ్యాణ లక్ష్మి ద్వారా ఇప్పటివరకు 4030 మంది లబ్ధిదారులకు 27 కోట్ల 63 లక్షల 72 వేల 700 రూపాయలు పంపిణీ చేసామన్నారు. పేద ప్రజలకు అండగా ముఖ్యమంత్రి సహాయనిధి పథకం నిలుస్తుందని, అన్ని వర్గాల అభివృద్ధి లక్ష్యంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కృషి చేస్తోందని అన్నారు. ఇప్పటివరకు 14 విడతలుగా పంపిణీ చేశామని, గత టీఆర్ఎస్ ప్రభుత్వంలో కాంగ్రెస్ వాళ్లు అంటేనే సీఎంఆర్ఎఫ్ %౦% కళ్యాణ లక్ష్మి పక్కన పెట్టే వారిని, కాంగ్రెస్ ప్రభుత్వం లో పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందిస్తున్నామన్నారు. గత ప్రభుత్వానికి ప్రస్తుత ప్రభుత్వానికి తేడా గుర్తించాలని, గత ఉమ్మడి ఆంధ్ర పాలకుల కంటే ఎక్కువగా కల్వకుంట్ల ఫ్యామిలీ దోచుకున్నారన్నారు. టీఆర్ఎస్ నాయకులు బోగస్ మాటలతో నమ్మించే ప్రయత్నం చేస్తున్నారని, బిఆర్ఎస్ కుటుంబం రాబందుల కుటుంబమని, రానున్న స్థానిక సంస్థ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సత్తా చాటాలన్నారు. సోషల్ మీడియా వేదిక ద్వారా బిఆర్ఎస్, బిజెపి నాయకులు అసత్య ప్రచారాలను త్రిప్పి కొట్టాలని అన్నారు

# కారంచేడు, చుండూరు, కంచికచర్ల లక్ష్మి పేట అమానుషమైన దాడులు జరిగి

- 40.సం.ల కావస్తున్నా
- దళిత వర్గాలు ఎన్ని పోరాటాలు చేసినా. అగ్రకులాలలో మార్పు రావటం లేదు.
- ఇకనైనా మార్పు దిశగా కలిసికట్టుగా పోరాటాల చేయాలని పిలుపునిచ్చిన.
- మాల మహానాడు రాష్ట్ర నాయకులు. కాకెల్లి సైమన్



**కొత్తగూడెం ఆర్ సి జూలై 12 (తెలంగాణ పత్రిక ) :**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా.దళిత వర్గాల పైన ఎన్నో,ఒక కారణంతో అమానుషమైన దాడులు జరుగుతూనే ఉన్నాయి.దళిత వర్గాలు ఎన్ని పోరాటాలు చేసిన అగ్రకులాలలో మార్పు రావడం లేదు.ఎందుకంటే మన ఓట్లను వాళ్లకేసి అధికారం వాళ్ల చేతుల్లో పెట్టాడం ,వలన దాడులు చేస్తున్నారు.కారంచేడులో మాదిగల ను కమ్మ కులస్తులు చంపితే.చుండూరు లో మాలలను రెడ్లు చంపితే.శ్రీకాకుళ లక్ష్మి పేట లో, కాపులు మాలలను చంపారు.అందుకే రాజ్యాధికారం ఉన్న వర్గాల చేతుల్లో అన్ని వ్యవస్థలు ఉంటాయి.అందుకే ఈ దాడులు.అదే అధికారం మన చేతుల్లో ఉంటే ఈ దాడులు జరగవు.ఆత్మ గౌరవం తో జీవిస్తాం.అగ్రకులాల చేతిలో చనిపోయిన మాల, మాదిగల సమాధుల వద్ద.ఎన్నో శపథాలు చేసినాం.వాళ్ళను అరెస్టులు చేయించే దాకా పోరాటాలు చేసినసం ,గాని రాజ్యాధికారం మనం తెచ్చుకోలేకపోయినందుకు చింతిస్తూ.ఆరోజులను జ్ఞాపకం చేసుకుంటూ, రెండు తెలుగు రాష్ట్రాల లో వర్ధంతి సభలను జరపాలని కోరుకుంటూ.విశాఖపట్నం జిల్లా అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య నాయ యకులు నిర్వఖిస్తు ఈ వర్ధంతి ఉత్సవాలను జరుపుతు న్నందుకు.కృతజ్ఞతలు తెలుపుతూ.వర్గ పోరాటాలకు వర్గ పోరాటాలనుమిలితతం చేసి ఆర్థిక పోరాటాల వైపు పయనించాలని, అన్ని విప్లవ పార్టీ లను కోరుకుంటూ.ఆరోజుల లో ఫోటోలను పెట్టడం జరుగుతుంది.కాకెళ్ళి. సైమన్అంబేద్కర్ మార్గ్ యిస్టు. అభ్యుదయవాది. తదితరులు పాల్గొన్నారు.

# జింక పిల్ల అటవీశాఖ అధికారులకు అప్పగింత



**కోటగిరి తెలంగాణ పత్రిక జూలై 12 :** కోటగిరి మండలంలోని యాద్గర్పూర్ గ్రామంలో జింక పిల్ల పొలంలో లభ్యమైందని గ్రామ మాజీ ఉపసర్పంచ్ అంజనేయులు బోధన్ ఆనంద్ అటవీ శాఖ అధికారులకు సమాచారం అందించడంతో, జింక పిల్ల కుక్కల భయానికి పొలంలో చెట్టు కింద పడుకొని ఉండగా జింక పిల్లను గ్రామంలోని తీసుకొని వచ్చి కోటగిరి పశు వైద్య ఆసుపత్రికి జింక పిల్లను తీసుకొని రావడంతో డాక్టర్ సురేష్ కుమార్ తో వైద్యం చేసిన అనంతరం జింక పిల్లను డాక్టర్ తో పాటు అంజనేయులు బోధన్ ఆనంద్ కలిసి వర్ని అటవీశాఖ సెక్షన్ ఆఫీసర్ సురేష్ జింక పిల్లను అప్పజెప్పారు. ఈ కార్యక్రమంలో సాయికుమార్ పశువైద్య సహాయకులు సుధీర్ గౌడ్ గ్రామ యువకులు తదితరులు ఉన్నారు.

# నూతన గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి భూమి పూజ

- కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు



**మల్లాపూర్ జూలై 12 (తెలంగాణ పత్రిక) :**మల్లాపూర్ మండలం లోని రాఘవపేట గ్రామంలో నూతన గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి శనివారం కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు భూమి పూజ చేశారు. అనంతరం జువ్వాడి నర్సింగరావు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అంటేనే ప్రజా ప్రభుత్వం అని అందుకే ప్రజల సౌకర్యార్థం నూతన గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయడం జరిగిందని అందులో భాగంగా శనివారం నూతన భవన నిర్మాణానికి భూమి పూజ్జశారు ఈ కార్యక్రమంలో జువ్వాడి నర్సింగరావు తో పాటు కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# బీసీలకు 42% రిజర్వేషన్ ఆర్డినెన్స్

- బీసీ కమిషన్ ఛైర్మన్ జి. నిరంజన్



**తెలంగాణ వెనుకబడిన తరగతుల కమిషన్ :**సికింద్రాబాద్/కంటోన్మెంట్ జూలై12 తెలంగాణ పత్రిక : తెలంగాణ రాష్ట్రంలోని స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు 42% రిజర్వేషన్ కల్పించాలని,అందుకు అనుగుణంగా ఒక ఆర్డినెన్స్ ను తీసుకురావాలని రాష్ట్ర మంత్రి మండలి నిర్ణయించిన నేపథ్యంలో ఈ అంశం పై శనివారం తెలంగాణ బీసీ కమిషన్ బీసీ మేధావులతో సమావేశమై వారి అభిప్రాయాలను,సలహాలను,సూచనలను తీసుకుంది.ఖైరతాబాద్‌లోని కమిషన్ కార్యాలయంలో జరిగిన ఈ సమావేశంలో వివిధ మేధావులు 42% రిజర్వేషన్ల అమలు కావడానికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు,ఎదురయ్యే అవాంతరాలు, అందుకు అనుగుణంగా ప్రభుత్వం వ్యవహరించాల్సిన తీరుల గురించి సుదీర్ఘంగా చర్చించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ కమిషన్ ఛైర్మన్ జి.నిరంజన్,సభ్యులు రాపోలు జయప్రకాష్,తిరుమలగిరి సురేందర్,బాలలక్ష్మి రంగు,స్పెషల్ ఆఫీసర్ జి.సతీష్ కుమార్, రీసెర్చ్ఆఫీసర్ జి. లక్ష్మీనారాయణలతో పాటు మేధావులు శ్యాంమోహన్,సి. ఆర్.గౌరిశంకర్ ,రామ్‌నందన్ స్వామి,లక్ష్మణ్ యాదవ్,గంటి చంద్రుడు, కె.వి.గౌడ్,బైర్ శేఖర్,వి. నరేంద్రబాబు పాల్గొన్నారు..

## ప్రారంభానికి సిద్ధమైన నూతన ప్రభుత్వ ఆసుపత్రి భవనం



జూలై 12 (తెలంగాణ పత్రిక)క్షెట్టిపేట :క్షెట్టిపేటలో ప్రభుత్వ ఆసుపత్రి నూతన భవనం ప్రారంభానికి సిద్ధమైంది. లక్షెట్టిపేట, దండేపల్లి, జన్నారం మండలాల ప్రజలకు అన్ని ప్రభుత్వ ఆసుపత్రులను కార్పొరేట్‌కు దీటుగా ఆధునీకరించి రోగులకు మెరుగైన వైద్యసేవలు అందించనున్నట్లు తెలిపారు. మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం నూతన ఆసుపత్రి భవనాన్ని నిర్మించింది. ఆదివారం ఆస్పత్రి భవనాన్ని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు, ప్రారంభించనున్నారు.

## సమ్మెకాలం వేతనం చెల్లించాలి

- కేజీబీవీ, యుఆర్ఎస్, ఎస్ఎస్ఎ ఉద్యోగులు వేతనం చెల్లించాలి
- యుటిఎఫ్ వనపర్తి జిల్లా ప్రధాన కార్యదర్శి డి.కృష్ణయ్య



తెలంగాణ పత్రిక వనపర్తి జిల్లా ప్రతినిధి జులై 12: సమ్మెకాలం వేతనం చెల్లించాలి. కేజీబీవీ, యుఆర్ఎస్, ఎస్ఎస్ఎ ఉద్యోగులు చేసిన సమ్మకాలానికి వేతనం చెల్లించాలని టిఎస్ యుటిఎఫ్ వనపర్తి జిల్లా ప్రధాన కార్యదర్శి డి.కృష్ణయ్య డిమాండ్ చేశారు. వనపర్తి పట్టణంలోని కేజీబీవీ, యుఆర్ఎస్, ట్రైబల్ వెల్ఫేర్ గురుకుల బాలికల పాఠశాలలో యుటిఎఫ్ ఉపాధ్యాయులతో సభ్యత్వ నమోదు చేయించారు. ఎస్ఎస్ఏ ఉద్యోగులు తమకు ఉద్యోగ భద్రత కల్పించి, బేసిక్ పేఇవ్వాలని డిమాండ్ చేస్తూ జనవరిలో 28 రోజులు సమ్మె చేశారని వారి న్యాయమైన సమస్య పరిష్కరిస్తామని హామీ ఇచ్చి సమ్మెను విరమింప చేసిన ప్రభుత్వం 7 నెలలైనా వేతనం ఇవ్వకపోవడం శోచనీ యమన్నారు. కేజీబీల్లో కేర్ టేకర్'ను , నియమించాలని,హెల్త్ కార్డులను మంజూరు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అదేవిధంగా గురుకుల పాఠశాలలో ఏక రూపటైంటేబుల్'ను ప్రకటించి, విద్యార్థులకు సిబ్బంది న్యాయం చేయాలని ఆయన కోరారు. 010 జీతాలు చెల్లించి, హెల్త్ కార్డులను అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి తిమ్మప్ప, కార్యదర్శి ఎండి హమీద్, ఆర్ రాముడు గౌడ్, మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

## బోసిపోతున్న మూలవాగు బ్రిడ్జి



వేములవాడ జూలై 12 తెలంగాణ దినపత్రిక :దక్షిణ కాశీగా పేరుగాంచిన వేములవాడలో మూలవాగు సుందరీకరణలో భాగంగా నిర్మించిన బ్రిడ్జి రాత్రి వేళల్లో అంధకారంలో కనిపిస్తోంది. ఇటీవలే అభివృద్ధి పనుల కింద ఏర్పాటు చేసిన ఈ బ్రిడ్జి రాత్రిళ్లు విద్యుత్ కాంతులు లేక కళావిహీనంగా మారింది. వేములవాడ శైవక్షేత్రం తరచూ వేలాదిమంది భక్తులతో కిటకిటలాడుతుంటుంది. అలాంటి ముఖ్యమైన మార్గంలో సరైన కాంతి లేకపోవడం బాధాకరమని భక్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## భక్తిశ్రద్ధలతో సౌందర్యలహరి స్తోత్రాల పారాయణం



వేములవాడ జూలై 12 తెలంగాణ దినపత్రిక :వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో శనివారం ఆర్యవైశ్య మహిళలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయంలోని శ్రీ మహిషాసురమర్దిని అమ్మవారి ఆలయం ఎదుట సౌందర్య లహరి, శివానందలహరి, శంకరాచార్యుల స్తోత్రాలను భక్తి శ్రద్ధలతో పఠించారు. సౌందర్య లహరి అమ్మవారి అంతర్, బాహ్య సౌందర్యాన్ని గూరించి వివరిస్తుందని తెలిపారు. దీనిని పాటించడం ద్వారా మహిళలకు సౌభాగ్యం లభిస్తుందని వారు తెలిపారు.

## పెద్దమ్మ తల్లి దేవాలయ నిర్మాణం కొరకు ప్రణవ్ బాబుని కలిసిన ముదిరాజ్ కులస్తులు

వీణవంక ప్రతినిధి, జులై 12( తెలంగాణ పత్రిక) :వీణవంక మండలం కొండపాక గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న పెద్దమ్మ తల్లి దేవాలయం నిర్మాణం ముదిరాజ్ కులస్తులు కొంత వరకు సొంత ఖర్చులతో నిర్మాణం చేసుకున్నారు. శ్రావణమాసంలో జరిగే పెద్దమ్మ తల్లి జాతర కోసం గుడి పూర్తి నిర్మాణం కొరకై హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ బాబులు కలవగా, ఆయన సానుకూలంగా స్పందించి గుడి నిర్మాణానికి అయ్యే ఖర్చు లో తమ వంతుగా సహాయం చేస్తానన్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ మాదాసు సునీల్, గ్రామ శాఖ కార్యదర్శి మ్యాడగొని శ్రీనివాస్, యూత్ కాంగ్రెస్ నాయకులు ఆవాల రామకృష్ణ,కలవేని సంపత్, రవి కుమార్,గోపి, సమ్మయ్య,సారయ్య, శ్రీనివాస్, సుక్కయ్య, రాజయ్య, కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న రోడ్ల విస్తరణ



వేములవాడ జూలై 12 తెలంగాణ పత్రిక :వేములవాడలో ఆలయ అభివృద్ధి కోసం రోడ్ల విస్తరణ పనులు కొనసాగుతున్నాయి. మూల వాగు వంతెన నుంచి శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవాలయం వరకు రహదారిని 80 అడుగుల వెడల్పుతో విస్తరించడానికి అధికారులు ప్రణాళికలు సిద్ధం చేశారు. ఈ పనుల్లో భాగంగా కొన్ని నిర్మాణాల కూల్చివేతలు కోర్ట్ స్టే కారణంగా నిలిచిపోయాయి. స్టే ఉత్తర్వులు ముగిసిన నిర్మాణాలను కూల్చివేశారు.

## ప్రభుత్వ పథకాల పేరుతో వాట్సప్ లింకులు ఓపెన్ చేస్తే ఇక అంతే సంగతులు

- మోసపూరిత వాట్సప్ లింకులతో జాగ్రత్తా
- జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్ ఐపీఎస్



తెలంగాణ పత్రిక,నల్లగొండ జూలై 12:ఈ మధ్య కాలంలో ప్రధానమంత్రి కిసాన్ యోజన, ఎస్బిఐ బ్యాంకు రివార్డ్స్ వంటి నకిలీ మొబైల్ అప్లికేషన్లను వాట్సాప్ ఇన్స్టాగ్రామ్ సోషల్ మీడియా ద్వారా పంపే లింకులతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వాటిని క్లిక్ చేసి మోసపోవద్దని జిల్లా ఎస్పీ ప్రకటనలో తెలిపారు. ఈ మధ్య కాలంలో కొంత మంది సైబర్ నేరగాళ్లు పిఎం కిసాన్, సీబీఐ రివార్డ్ అనే ఏ.పి.కె ఫైల్స్ సోషల్ మీడియా ద్వారా పంపిస్తున్నారు. పొరపాటున ఇలాంటి లింక్స్ క్లిక్ చేసి అప్లికేషన్ ఇన్స్టాల్ చేశారంటే మీ ఫోన్ హ్యాక్ అయి వినియోగదారుడి ఫోన్ లో గల ఓటిపి లు, బ్యాంక్ వివరాలు వ్యక్తిగత వివరాలు చోరీ వారి అధీనంలోకి వెళ్తాయి అన్నారు. ఆపై బాధితుడి వాట్సాప్ ఖాతాను హైజాక్ చేసి, అదే నకిలీ లింక్ ను అతని ఫోన్ లో ఉన్న కాంటాక్ట్స్ లకు ఆటోమేటిక్ గా పంపిస్తుందనీ,ఈ మోసాలకు సంబందించి ఇప్పటికే పలు కంప్లైంట్స్ నమోదయ్యాయి అన్నారు.ఈ మోసాల ద్వారా బాధితులు ఆర్థిక నష్టాలు,అక్రమ లావాదేవీలు డేటా గోప్యతా ఉల్లంఘనలను ఎదుర్కొన్నారు.ఇలాంటి నకిలీ ఏపీకె ఫైల్స్ మోసాల బారిన పడకుండ ఉండాలంటే ప్రజలు వాట్సాప్ లో అనుమానస్పద లింక్ లను క్లిక్ చేయరాదని, ఇలాంటి వాటిని వెంటనే తొలగించాలని పేర్కొన్నారు. మీ వ్యక్తిగత సమాచారం,బ్యాంక్ వివరాలు లేదా ఓటిపిలు ఎవరితోనూ షేర్ చేయకుండా ఉండాలని తెలిపారు. ఈలాంటి సమాచారం ప్రభుత్వ సంస్థలు అడగవు. ఇలాంటి సంఘటనలు జరిగిన వెంటనే సైబర్ క్రైమ్ ని %www.cybercrime.gov.in% నందు లేదా 1930 టోల్ ఫ్రీ నంబరు కు కాల్ చేసి రిపోర్ట్ చేయగలరని తెలిపారు.

## పార్టీ లకు అతీతంగా అర్హులకే ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపు జరిగినది

తెలంగాణ పత్రిక జులై 12 ( ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో) : కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక తమ ఉనికి కాపాడుకోవడం కోసం ప్రతిపక్ష పార్టీలు ఆడుతున్న నాటకం మీ స్వార్థం కోసం పేద ప్రజల ఇళ్లను అడ్డుకోవాలని చూస్తే ప్రజలే మీకు తగిన గుణపాఠం చెబుతారు మువ్వా వెంకయ్య బాబు సుదీర్ఘకాలంగా భట్టి విక్రమార్క దగ్గర కాంగ్రెస్ పార్టీలో క్రమశిక్షణ కలిగిన నాయకుడు సూరం శెట్టి కిషోర్బిఈరోజు మధిర పట్టణంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు ఖమ్మంపాడు ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సూరంశెట్టి కిషోర్ ని కలిసి మమ్ములను ఎవరు డబ్బులు అడగలేదని మేము ఎవరికీ డబ్బులు ఇవ్వలేదని అర్హులమైన మాకు ఇళ్ల కేటాయింపులు జరిగిందని తెలియజేశారు... ఈ సందర్భంగా మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సూరంశెట్టి కిషోర్ మాట్లాడుతూ.ఖమ్మంపాడు గ్రామంలో అర్హులైన నిరుపేదలకే పార్టీలకు అతీతంగా ఇందిరమ్మ ఇళ్ళు కేటాయించడం జరిగిందని అందుకు ఇక్కడికి వచ్చిన మహిళలే నిదర్శనం అని అన్నారు.. కొన్ని ప్రతిపక్ష పార్టీలు తమ మనుగడ కాపాడుకోవడం కోసం తమ ఉనికి ఎక్కడ కోల్పోతాము అని భయపడి కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, పేదలకు ఇస్తున్న ఇళ్ళను చూసి ఓర్వలేక వాటిని అడ్డుకోవడం కోసం, వాళ్ల పబ్లిసిటీ కోసం ఆడుతున్న నాటకం అని అన్నారు. నిన్న దేందుకూరు గ్రామంలో మహిళకు అన్యాయం జరిగిందని ఇంటి



స్థలం కూడా లేని మహిళను తీసుకొని వచ్చి తహసిల్దార్ కార్యాలయం ముందు కూర్చోబెట్టారని అన్నారు.. గత ప్రభుత్వం పది సంవత్సరాలుగా పేద ప్రజలకు ఒక్క ఇల్లు కూడా ఇవ్వకుండా ఉన్నప్పుడు సిపిఎం పార్టీ నాయకులు ఎందుకు ప్రశ్నించలేదని అన్నారు.. గ్రామాల్లో పది సంవత్సరాల నుంచి ఇళ్ళు లేకపోవడం వలన చాలా గ్రామంలో 100 వరకు ఇళ్ల అవసరం ఉంది. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొని 3500 ఇళ్లు మధిర నియోజకవర్గంలో కేటాయిస్తే స్థానిక శాసనసభ్యులు తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ప్రత్యేక శ్రద్ధ తీసుకొని నియోజకవర్గంలోని గ్రామాల్లో మూడు దఫాలుగా ప్రభుత్వ అధికారులతో సర్వే చేయించి స్పెషలాఫీసర్ల ను పంపి ఎంక్వైరీ చేసి మొదటి విడతగా ఇందిరమ్మ ఇళ్ళు కేటాయిస్తే, ఎలాంటి అవకతవకలు లేకపోయినా పబ్లిసిటీ కోసం, తమ ఉనికి కాపాడుకోవడం కోసం, ప్రతిపక్ష పార్టీలు చేస్తున్నటువంటి దుర్మార్గపు చర్యలను మేము కాంగ్రెస్ పార్టీ తరపున ఖండిస్తున్నాం అని అన్నారు... కాంగ్రెస్ పార్టీ నాయకులకు ఇల్లు కేటాయించారని మాట్లాడటం సబబు కాదు అన్నారు, గ్రామాల్లో పార్టీలకతీతంగా అన్ని పార్టీల వారికి ఇందిరమ్మ ఇల్లు కేటాయించడం జరిగిందని అన్నారు, ఇందులో అధికారం పార్టీ నాయకుల ప్రమేయం లేదు అని పేద ప్రజలకు ఏ గ్రామంలో ఏ పార్టీవారికీ ఎన్ని ఇల్లు కేటాయించింది చెప్పటానికి మేము సిద్ధంగా ఉన్నామని అన్నారు.. నిరుపేద ప్రజలకు కేటాయించిన ఇళ్ళు అడ్డుకోవాలని చూస్తే చూస్తూ ఊరుకునే ప్రసక్తే లేదని అన్నారు.. మువ్వా వెంకయ్య బాబు సుదీర్ఘకాలంగా భట్టి విక్రమార్క దగ్గర కాంగ్రెస్ పార్టీలో క్రమశిక్షణ కలిగిన నాయకుడిగా ఉన్న వ్యక్తి. వెంకయ్య బాబు గురించి మండలంలో తెలియని వ్యక్తులు లేరు వెంకయ్య బాబు డబ్బులు తీసుకున్నారు అంటే ఎవరు నమ్మే స్థితిలో లేరు అని అన్నారు.. వ్యక్తిగత ద్వేషాలు కారణాలతో మీ స్వార్థం కోసం పేద ప్రజల ఇళ్ళను అడ్డుకోవాలని చూస్తే

ప్రజలే మీకు తగిన గుణపాఠం నేర్పుతారని ఈ సందర్భంగా తెలియజేశారు మార్కెట్ కమిటీ డైరెక్టర్ అద్దంకి రవికుమార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు లిమువ్వా వెంకయ్య బాబు, నిడమనూరు వంశీకృష్ణ మరియు ఖమ్మంపాడు గ్రామ ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు పాల్గొన్నారు

## బీసీ బిల్లు ఆమోదం పొందడం చారిత్రాత్మకం

- ఇచ్చిన మాట ప్రకారం బీసీలకు 42శాతం రిజర్వేషన్ అమలు..
- వీణవంక మండల కాంగ్రెస్ పార్టీ పక్షాన ముఖ్యమంత్రి,మంత్రులకు కృతజ్ఞతలు

వీణవంక ప్రతినిధి, జులై 12( తెలంగాణ పత్రిక) :తెలంగాణ క్యాబినెట్ సమావేశంలో గురువారం జరిగిన బీసీ బిల్లుకు 42 శాతం మద్దతుగా తీర్మానం చేయడాన్ని స్వాగతించారు.వీణవంక మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎక్కటి రఘుపాల్ రెడ్డి. మాజీ అధ్యక్షులు ఎండీ సాహెబ్ హుస్సేన్ లు ఈ సందర్భంగా వీణవంక మండల కేంద్రంలో బాణాసంచా కాలుస్తూ, మిఠాయిలు పంచుకుని సంబరాలుజరుపుకున్నారు.అనంతరం



మాట్లాడుతూ...దేశంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం చారిత్రాత్మక నిర్ణయం తీసుకుందని,ఎన్నికల ముందు ఏఐసీసీ మాజీ అధ్యక్షులు రాహుల్ గాంధీ ఇచ్చిన మాట కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ లకు 42 శాతం అమలు చేస్తుందని,బీసీ అభివృద్ధికి,వారి సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధి ఉందని అన్నారు. ఈ బిల్లుకు కృషి చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,మంత్రివర్గానికి, బీసీ మంత్రులు పొన్నం ప్రభాకర్,శ్రీహరి,పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, నియోజకవర్గం ఇంచార్జ్ వొడితల ప్రణవ్ బాబుకు వీణవంక మండల కాంగ్రెస్ పార్టీ పక్షాన కృతజ్ఞతలు తెలిపారు.ఈ నిర్ణయాల్లో రాజకీయ,విద్య,ఉద్యోగాల్లో మంచి అవకాశాలు లభిస్తాయని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కర్ర భగవాన్ రెడ్డి,గంగాడి రాజి రెడ్డి,గంగాడి తిరుపతి రెడ్డి, ధర్మకర్త జున్ను తుల మధుకర్, రెడ్డి చదువు జైపాల్ రెడ్డి, ఈదునూరి పైడి కుమార్, పంజాల సతీష్, బిక్షపతి ఒరెం శ్రీనివాస్,ముసిపట్ల శశిధర్ రెడ్డి, మోటం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఐఐటీ సీట్లు పొందిన విద్యార్థులకు లయన్స్ క్లబ్ ఘన సన్మానం

నేరేడుచర్ల:బిజూలై 12 తెలంగాణ పత్రిక :లయన్స్ క్లబ్ నేరేడుచర్ల ఆధ్వర్యంలో ఇటీవల జేఈఈ అడ్వాన్స్డ్ పరీక్షలో అద్భుత విజయాలు సాధించిన విద్యార్థులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఐఐటీ ఖరగ్‌పూర్‌లో సిఎస్ఇ సీటు పొందిన బట్టు ఆశ్రితవల్లి, ఐఐటీ మద్రాస్‌లో మెకానికల్ ఇంజినీరింగ్ సీటు పొందిన రమావతి సుకుమార్, బాసర సీటు పొందిన జడ్పీహెచ్ఎస్ పెంచిపెంచికల్‌దిన్న పాఠశాలకు చెందిన సద్దల గీతిక లను ప్రత్యేకంగా అభినందించారు.ఈ సందర్భంగా నిరుపేద కుటుంబానికి చెందిన గీతికకు లయన్స్ క్లబ్ తరఫున రూ. 8000 ఆర్థిక సహాయాన్ని అందించడం జరిగింది .క్లబ్




అధ్యక్షులు లయన్ గుండ్రెడ్డి సైదిరెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, “లయన్స్ క్లబ్ ఎప్పుడూ సేవా ధోరణితో ముందుంటుంది. ముఖ్యంగా ప్రతిభను ప్రోత్సహించేందుకు, ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థులకు మద్దతుగా నిలవడమే మా లక్ష్యం,” అని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా చైర్పర్సన్ మధు,ప్రభాకర్ రెడ్డి, జడ్పీహెచ్ఎస్ పెంచికల్ దిన్నే ప్రధానోపాధ్యాయులు ఎల్ శ్రీనివాసరావు, క్లబ్ కార్యదర్శి షేక్ యూసుఫ్, కోశాధికారి నాగేశ్వరరావు సరికొప్పుల, సీనియర్
సభ్యులు శ్రీరామ్ రెడ్డి, కందిబండ శ్రీనివాస్ రావు, , గుండా సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు..

## దేశానికి దిశా నిర్దేశం చేయనున్న తెలంగాణ

- బీసీలకు 42 శాతం రాజకీయ రిజర్వేషన్లు చారిత్రాత్మక నిర్ణయం
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర మంత్రి వర్గానికి ప్రత్యేక ధన్యవాదాలు
- బోథ్ నియోజకవర్గ కేంద్రంలో ఘనంగా సంబరాలు

బోథ్, జులై 13,తెలంగాణ పత్రిక : బోథ్ నియోజకవర్గ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర మంత్రి మండలి బీసీలకు 42% విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాలలో రిజర్వేషన్లు కల్పించడానికి ఆర్డినెన్స్ తీసుకువస్తామని తీసుకున్న నిర్ణయాన్ని హర్షిస్తూ టపాసులు కాల్చి, మిఠాయిలు తినిపించుకొని కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సంబరాలు నిర్వహించారు.
ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి డిక్లరేషన్, ఎన్నికల హామీ ప్రకారం దేశ పార్లమెంట్లో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఆలోచన మేరకు జనాభా ధమాషా ప్రకారం ఎవరు ఎంత శాతం ఉంటే వారికి అంత శాతం రిజర్వేషన్లు కల్పించాలన్న ఉద్దేశాన్ని ఆర్డినెన్స్ రూపంలో తీసుకురావడంచారిత్రాత్మక నిర్ణయం అని, ఇది దేశ రాజకీయాలకు దిశా నిర్దేశం చేస్తుందని వారు పేర్కొన్నారు.
బిజెపి బిఆర్ఎస్ నేతలు తమ పార్టీలలో కూడా బీసీలకు రిజర్వేషన్లు ప్రకటించాలని, చట్టసభల్లో బీసీ స్థానాలు పెంచే విధంగా దోహదపడాలని పిలుపునిచ్చారు




ఈ కార్యక్రమంలో బోథ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ భోడ్డు గంగారెడ్డి, బోథ్ బ్లాక్ ఆత్మ చైర్మన్ గొర్ల రాజు యాదవ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార
ప్రతినిధి పసుల చంటి, మాజీ ఎంపిటిసిలు చట్ల ఉమేష్, షేక్ రజియా బేగం నాజర్ అహ్మద్, యల్ల ఇంద్రారెడ్డి, సుద్దుల అరుణ్ రెడ్డి, చెట్లపల్లి అనిల్, కసిరే పోతన్న, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు మహమ్మద్ అబ్రాహం, షేక్ షాకీర్, దయాకర్, భోజన్న, రాజశేఖర్, హసిబ్, మహమ్మద్
అబుద్, రహీముద్దీన్ ,సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ బత్తుల రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు



**తెలంగాణ పత్రిక జులై 12 (ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో ):** వికలాంగులకు 6000 రూపాయలు పెన్షన్ పెంచాలని, వృద్ధులు, వితంతువులకు, 4వేల రూపాయలు పెన్షన్ పెంచాలని, ఆసరా, చేయూతదారుల పెన్షన్ తక్షణమే పెంచాలని ప్రధాన డిమాండ్తో.వేదిక: %ఙీ+ఙా% ఫంక్షన్ హాలు ఖమ్మం జిల్లా కేంద్రం ముఖ్యఅతిథి: వికలాంగుల ఆత్మబంధువు ఆసరా పెన్షన్ పెంపు ప్రదాత పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదివారం సమయం: ఉదయం 10 గంటలకు ఈరోజు వికలాంగులకు, వృద్ధులకు, వితంతువులకు, ఆసరా పెన్షన్ దారులకు, చేయూత పెన్షన్ దారులకు తక్షణమే పెన్షన్ పెంచాలని.విహెచ్పిఎస్ జాతీయ మహిళా అధ్యక్షురాలు సామినేని భవాని చౌదరి . వీ హెచ్ పి ఎస్ జిల్లా అధ్యక్షులు బొజ్జ జీవరత్నం మాదిగ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో భాగంగా. తమ డిమాండ్లను తక్షణ పరిష్కారం కోసం పూర్తి మద్దతు ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పువ్వాల దుర్గాప్రసాద్ కి, జిల్లా పరిశీలకులు వంశీచంద్ రెడ్డి కి, సత్తుపల్లి ఎమ్మెల్యే మట్ట రాఘవయ్య కి మెమోరండం అందజేశారు.. అదేవిధంగా బిజెపి పార్టీ జిల్లా అధ్యక్షులు నల్లమోతు కోటేశ్వరరావు కి మెమోరండం అందజేశారు అదేవిధంగా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి నాన్న నాగేశ్వరరావు ని తమ ఆఫీసులో మెమోరండం అందజేస్తూ మద్దతు కోరారు. ఈ మెమో రాండం కార్యక్రమంలో మహాజన సోషలిస్టు పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు తూరు గంటి అంజయ్యమాదిగ ఖమ్మం జిల్లా సీనియర్ నాయకులు గాజుల నరసింహారావు, ఖమ్మం నగర అధ్యక్షులు రాము, ఖమ్మం నగర అధ్యక్షులు బాకీ శ్రీను మాదిగ, జిల్లా ప్రధాన కార్యదర్శి గుడిబండ్ల సురేష్, రేళ్ళ పుల్లమ్మ ముదిరాజ్, ఉపేందర్, భూలక్ష్మి, విహెచ్పిఎస్ విద్యార్థి విభాగం అధ్యక్షులు చెరుకుపల్లి శ్రీను, చిలుముల వెంకట్, తదితరులు పాల్గొన్నారు.

# అన్నదాతలకు బాసటగా మంత్రి “తుమ్మల”

- ఉమ్మడి ఖమ్మం జిల్లాలో గోదావరి జలాల పరవళ్ళు.
- సీతారామ ప్రాజెక్టు నుంచి
- నీరు విడుదలకు మంత్రి ఆదేశం
- మంత్రి ఉత్తమ్ తో మాట్లాడిన మంత్రి తుమ్మల
- రెండు జిల్లాల కలెక్టర్లకు నీటి విడుదలకు కీలక ఆదేశాలు.



**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి జూలై 12 (తెలంగాణ పత్రిక) :** కొత్తగూడెం : రాష్ట్ర వ్యవసాయ శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు అన్నదాతలకు బాసటగా నిలుస్తున్నారు. శనివారం ఉమ్మడి ఖమ్మం జిల్లా సీతారామ ప్రాజెక్ట్ ద్వారా బిజీ కొత్తూరు వద్ద మొదటి పంపు నుంచి సాగర్ ఆయకట్టుకు నీరు విడుదల చేయించారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో సాగునీరు అందక నారుమళ్లు, పొలాలకు ఎండిపోతున్న తరుణంలో పంటలకు గోదావరి నీరు విడుదల చేయించి రైతన్నలకు కొండంత భరోసాగా నిలిచారు. రైతుల మరియు ప్రజాప్రతినిధుల విజ్ఞప్తితో. జిల్లాలో వర్షాలు సకాలం లో పడక సాగు నీరు లేక పంటలు ఎండి పోతున్నాయని రైతులు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు దృష్టికి తీసుకెళ్లారు. రైతుల విజ్ఞప్తితో రంగంలోకి దిగిన మంత్రి తుమ్మల రైతాంగాన్ని ఆదుకునేందుకు గోదావరి జలాలు విడుదల చేయాలని నిర్ణయించారు. నిర్ణయమే తరువాయిగా సీతారామ ప్రాజెక్టు నుంచి నీటినీ ఉమ్మడి ఖమ్మంలోని జిల్లా నాగార్జునసాగర్ ఆయకట్టుకు విడుదలపై నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తముమార్ రెడ్డి, కలెక్టర్లతో తుమ్మల మాట్లాడారు. ప్రస్తుతం వర్షాలు లేక, సాగర్ నీరు రాక వరి నారుమళ్ళు, పొలాలు ఎండిపోతున్నాయని నాగార్జున సాగర్ నుంచి నీటి విడుదల ఆలస్యమవుతోందని, సీతారామ ప్రాజెక్టు నుంచి విడుదలకు నిర్ణయం తీసుకోవాలని మంత్రి ఉత్తమ్ కుమార్ కు మంత్రి తుమ్మల సూచించారు. వెనువెంటనే విద్యుత్ శాఖ అధికారులు, ఖమ్మం, భద్రాద్రి జిల్లా కలెక్టర్లతోనూ మంత్రి తుమ్మల మాట్లాడారు. రైతంగ అవసరాలు దృష్ట్యా రైతులను ఆదుకునేందుకు తక్షణమే నీటి విడుదలకు కాంగ్రెస్ సర్కార్ నిర్ణయం తీసుకుంది.పంటలకు ఊపిరి పోసిన మంత్రి తుమ్మల.ఉమ్మడి ఖమ్మం జిల్లాలో నాగార్జున సాగర్ ఆయకట్టు పరిధిలో వైరా, సత్తుపల్లి,వర్ధారం మీద ఆధారపడిన అశ్వరావుపేట, కొత్తగూడెం ,పినపాక నియోజకవర్గాల పరిధిలోని లక్షలాది ఎకరాలకు గోదావరి జలాలు అందించి రైతులకు మంత్రి తుమ్మల ఊపిరి పోశారు. లక్షలాది ఎకరాలలో పంటలు సాగు చేసి, నారుమల్లు పోసి వర్షాలు, సాగర జలాల కోసం చూస్తున్న రైతులకు సాగర్ నీరు కొంత ఆలస్యం అయ్యే అవకాశం ఉన్న నేపద్యంలో రైతులు ఆందోళన చెందారు. మంత్రి తుమ్మలకు సమస్యను వివరించారు. నీరు లేకుంటే పంటలు నిలువునా ఎండిపోతాయని తమ ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే స్పందించిన మంత్రి తుమ్మల ఆయకట్టు పరిధిలో రైతులకు నీరు అందించి ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. చెప్పిన వెంటనే ప్రభుత్వ పెద్దలతో మాట్లాడి నీరు విడుదల చేయించి... రైతన్నల ఆప్తమిత్రుడిగా చెరగని ముద్ర వేశారు. మంత్రి తుమ్మల అనూహ్య నిర్ణయంతో అన్నదాతలు ఊపిరి పీల్చుకున్నారు. మంత్రి చేసిన కృషికి మంత్రి తుమ్మలకు రైతన్నలు జేజేలు పలుకుతున్నారు.జిల్లా సస్యశ్యామలమే తుమ్మల లక్ష్యం.ఉమ్మడి ఖమ్మం జిల్లాను సస్యశ్యామలం చేయడమే లక్ష్యంగా మంత్రి తుమ్మల కీలక అడుగులు వేస్తున్నారు. సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ , సీతమ్మ సాగర్ లతో ఉమ్మడి ఖమ్మం జిల్లాలో గోదావరి జలాలు తీసుకొచ్చేందుకు విశేష కృషి చేశారు. సీతారామ ప్రాజెక్టు ఆది నుంచి పూర్తి చేసేలా అహర్నిశలు శ్రమించారు. అన్నదాతలు ఇబ్బందుల్లో ఉన్నారనే మాట వినగానే ప్రభుత్వం యంత్రాంగాన్ని మొత్తం కదిలించి రైతులకు నిరంధించేలా చొరవ చూపారు.

ఈ కార్యక్రమంలో వైరా శాసనసభ్యులు రాందాస్ నాయక్, గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, జిల్లా ఎస్పీ రోహిత్ రాజు, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, సీతారామ ప్రాజెక్టు ఎస్ ఈ శ్రీనివాస్ రెడ్డి, ఎన్ పి డీసీఎల్ ఎస్సీ మహేందర్, జిల్లా వ్యవసాయ అధికారి బాబురావు, ఆర్ అండ్ బి ఈఈ వెంకటేశ్వరరావు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని జయలక్ష్మి, సిపిఓ సంజీవరావు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర వ్యాప్తంగా గిరిజన తండాల్లో ఒకే రోజు సీత్లా భవాని పండుగ జరుపుకోవాలి లావుడియా .అనసూయ గోపాల్. కోరారు

**అక్కన్నపేట్ మండల్. జూలై.12.(తెలంగాణ పత్రిక) :** చాందినీ రాత్ రోజున రాష్ట్ర వ్యాప్తంగా తండాలలో మంగళవారం ఒకే రోజు సీత్ల భవాని( గోర్ల దాటుడు) పండుగ జరుపుకోవాలని పంటలలో గిరిజనులు చేసే వ్యాపారంలో లాభకారంగా ఉండాలని ఈ యొక్క శీతల భవాని పండగను జరుపుకుంటారనీ. అనసూయ గోపాల్ నాయక్..రారు. లంబాడీలు జరుపుకోనే మొదటి పండుగ,ఏడు గురు అమ్మవార్లను సీత్ల మాత ఆధ్వర్యంలో కొలువు దీర్చి పంట పైరు బాగుండాలని,గోసంపద బాగుండాలని, తండాలో ఎలాంటి అంటూ రోగాలు రాకుండా, రాష్ట్ర వ్యాప్తంగ ఆషాఢ మాసంలో శుక్ల పక్షంలో మొదటి మంగళవారం కానీ రెండవ మంగళ వారం కానీ ప్రపంచ బంజారాలు జరుపుకునే పండగ సీత్ల



భవాని పండుగని లంబాడీల ఆరాధ్య దైవాలు అయిన కంకాళీ (కాళిక మాత) యాడీ, తోల్జా (తులజ భవాని) యాడీ, మ్యారామ (జగదాంబ మాత) యాడీ, సీత్ల యాడీ(సీతమ్మ మాత), మంత్రాల్(మంత్రాల్ మాత) యాడీ, హింగ్లాజ్ యాడీ(హింగ్లాజ్ మాత), ద్వాల్ అంగల్ యాడీ ఇలా ఏడు అమ్మ వార్లను కొలిచే పండుగ సీత్ల భవాని పూజ. రాష్ట్రంలో ప్రతి తండా నాయకుల,జాతి పెద్దల, కుల పెద్దల,కుల సంఘాల నాయకులను సంప్రదించి ఈ సారి రాష్ట్రం మొత్తం మీద ఒకే రోజున చేయడానికి రాష్ట్ర లంబాడీ నాయకులు నిశ్చయించడము జరిగిందని,కావున రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 50 లక్షలపై చిలుకు జనాభా ఉన్న లంబాడీలు ఒకే రోజు జరిపి యూనిటీని అన్ నిరూపించాలని,రాష్ట్ర ప్రభుత్వం ఆ రోజు సెలవు ప్రకటించాలని. కోరారు లావుడియా. అనసూయ గోపాల్

## చైర్మన్ రాజయ్యకు మర్యాదపూర్వకంగా కలిసిన బాబురావు

- ఫైనాన్స్ చైర్మన్ రాజయ్యకు పుష్పగుచ్ఛం అందిస్తున్న బాబురావు
- తెలంగాణ రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ రాజయ్యను మర్యాదపూర్వకంగా కలిసిన బాబురావు





**తెలంగాణ పత్రిక జులై 12 (ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో) :** తెలంగాణ రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ చైర్మన్,మాజీ సీనియర్ పార్లమెంటు సభ్యులు సిరిసిల్ల రాజయ్యను హైదరాబాదులోని సోమాజిగూడ లో ఫైనాన్స్ కమిషన్ కార్యాలయంలో వారు చాంబర్లో శనివారం ప్రముఖ సీనియర్ జర్నలిస్ట్,హెచ్ ఆర్ సి సి ఐ మానవ హక్కుల పరిరక్షణ సంస్థ తెలంగాణ జాయింట్ సెక్రెటరీ మోటపోతుల బాబురావువారిని మర్యాదపూర్వకంగా కలుసుకొని శుభాకాంక్షలు తెలిపారు.తొలుత వారి చాంబర్లో శ్రీ ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ రాజయ్యను మర్యాదపూర్వకంగా కలుసుకొని వారికి శుభాకాంక్షలు చెప్పారు.అనంతరం జరిగిన కార్యక్రమంలో వారికి ప్రముఖుల సమక్షంలో పుష్పగుచ్ఛం అందించి ప్రత్యేక శుభాభివందనాలు తెలిపారు.ఈ సందర్భంగా మానవ హక్కుల పరిరక్షణ సంస్థ జాతీయ అధ్యక్షులు శ్రీ సింగమలై వెంకట రమణయ్య,తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు శ్రీ దొబ్బేటి శ్రీనివాసరావు ఆదేశాలు సూచనలతో మానవ హక్కుల పరిరక్షణ సంస్థ అనేక కార్యక్రమాలు చేస్తూ ముందుకు సాగుతున్న విషయాన్ని వారికి తెలియజేశారు.అనేకమైనటువంటి స్వచ్ఛంద సేవ కార్యక్రమాలు చేపడుతూ సమస్త అనేకమంది సభ్యులతో ముందుకు సాగుతుందని వారికి తెలియజేశారు.మీ సహాయ సహకారాలు తమ సంస్థకు అందించాలని ఈ సందర్భంగా బాబురావు వారిని కోరారు.సానుకూలంగా స్పందించిన చైర్మన్ రాజయ్య తప్పకుండా సహాయ సహకారాలు అందిస్తామని మీరు ఎటువంటి మంచి కార్యక్రమాలు చేసిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సపోర్ట్ తో పాటు మా మద్దతు కూడా ఉంటుందని వారు తెలియజేసినట్టు బాబురావు చెప్పారు.ఈ కార్యక్రమంలో ప్రముఖులు బిషప్ కే లాజరస్ వారి సతీమణి సుధా సుందర్ అనిహారెడ్డి విజయలక్ష్మి తదితర ప్రముఖులు ఉన్నారు.

# బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు హర్షణీయం

- కాంగ్రెస్ ప్రభుత్వం చారిత్రాత్మక నిర్ణయం
- కాంగ్రెస్ మండల యువజన నాయకులు దేశెట్టి రాజశేఖర్



**గంభీరావుపేట తెలంగాణ పత్రిక జూలై 12 :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కేబినేట్ సమావేశంలో స్థానిక సంస్థల ఎన్నికలల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలుపై కాంగ్రెస్ పార్టీ నిర్ణయం సాహసోపేతమైనదని మండల యువజన నాయకులు దేశెట్టి రాజశేఖర్ హర్షం వ్యక్తం చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 42 శాతం బీసీ రిజర్వేషన్లతో స్థానిక సంస్థల ఎన్నికల వైపు అడుగుపెట్టడం ఒక విప్లవాత్మక నిర్ణయమని ఆయన అన్నారు.కామారెడ్డి లో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారంలో హామీ ఇచ్చిన మేరకు బీసీ డిక్లరేషన్ కట్టుబడి కులగణన చేసిందని క్యాబినెట్ సమావేశంలో బీసీ రిజర్వేషన్ల అమలుకు అవసరమైన ఆర్డినెన్స్ తీసుకురావాలని కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం యావత్ బీసీలు స్వాగతించే అంశమన్నారు 2018 చట్టాన్ని సవరించి బీసీలకు న్యాయం చేసే దిశగా రేవంత్ సర్కార్ తెలంగాణ ప్రజా ప్రభుత్వం చేసిన ప్రకటనను ఆయన సామాజిక విప్లవానికి నాంది”గా కొనియాడారు.బీసీ వర్గాల అభ్యున్నతి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని ఇదే నిదర్శనమన్నారు ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్రలో చేసిన “జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు పెంచాలి” అన్న డిమాండ్ను దేశంలో తొలిసారిగా తెలంగాణ రాష్ట్రంలోనే ప్రజా పాలనలో అమలు చేస్తున్నందుకు గర్వంగా ఉందన్నారు తెలంగాణ సమాజం, ముఖ్యంగా బీసీ సామాజిక వర్గం, సామాజిక న్యాయం కోసం పోరాడుతున్న కాంగ్రెస్ పార్టీకి స్థానిక సంస్థల ఎన్నికల్లో అండగా నిలవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు ఈ చారిత్రాత్మక నిర్ణయాన్ని అమలు పరచేందుకు కృషి చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు

## గాంధీ భవనంలో ప్రజల అర్జీలను స్వీకరించిన ఖానాపూర్ ఎమ్మెల్యే







**హైదరాబాద:** నేడు హైదరాబాదులోని గాంధీ భవనంలో టీపీసీసీ చీఫ్, ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ సూచనల మేరకు అంద ుబాటులో ప్రజా ప్రతినిధులు కార్యక్రమంలో ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ప్రజల నుండి వచ్చిన వినతులను స్వీకరించి, సమస్యలను త్వరగా పరిష్కరించేలా సంబంధిత శాఖ అధికారులు చర్యలు చేపట్టాలని కోరారు. పేదల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని పేర్కొన్నారు.సమస్యలను పరిష్కరించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## వేములవాడ రాజన్న భక్తులపై ఎగబడిన కోతులు



**వేములవాడ జూలై 12 తెలంగాణ దినపత్రిక :** దక్షిణ కాశీగా పేరుగాంచిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో కోతుల బెడదతో భక్తులు ఇబ్బందులు ఎదుర్కొం టున్నారు. దర్శనానికి వచ్చిన భక్తులపైకి కోతులు ఎగబడి భయభ్రాంతులకు గురి చేశాయి. అక్కడే ఉన్న ఎస్పీఎఫ్ సిబ్బంది అప్రమత్తమై కోతులను తరిమేశారు. కోతుల బెడద నుంచి తమను రక్షించాలని భక్తులు సిబ్బందిని కోరుతున్నారు.

## రాజన్న ఆలయ పరిసరాల్లో ప్రత్యక్షమైన పాము



**వేములవాడ జులై 12 తెలంగాణదినపత్రిక :** వేములవాడ రాజన్న ఆలయ దక్షిణ ద్వారం రోడ్డు వద్ద పాము ప్రత్యక్షం అయింది. ఎక్కడి నుండి వచ్చిందో కానీ, జనారణ్యం లో దాదాపు 7 అడుగుల జెర్రిపోతు రోడ్డుపైకి రావడంతో భయాందోళనలతో భక్తులు, స్థానికులు పరుగులు తీశారు. అక్కడే ఉన్న దుకాణదారులు స్నేక్ స్నాచర్ కు సమాచారం ఇవ్వడంతో పామును పట్టుకొని పట్టణ పొలిమేరలోని నిర్జన ప్రాంతంలో స్నేక్ స్నాచర్ వదిలిపెట్టడంతో ఊపిరి పీల్చుకున్నారు

## తిరుమలాయపాలెం పోలీస్ స్టేషన్ ను సందర్శించిన అడిషనల్ డీసీపీ లాఆర్డర్






**తెలంగాణ పత్రిక జులై 12 ( ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో) :** తిరుమలాయపాలెం పోలీస్ స్టేషన్ ను అడిషనల్ డీసీపీ లాఆర్డర్ ప్రసాదరావు అకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు. శనివారం పోలీస్ స్టేషన్ కు చేరుకున్న ఆయన పోలీస్ స్టేషన్ నిర్వహణ, పోలీసుల పనితీరు, సెక్టార్ అధికారుల విచారణ నివేదికలు, విచార ణలో వున్న కేసులు, చార్జిషీట్, ఫంక్షనల్ వర్టికల్స్, 5 అమలు, జనరల్ డైరీ రికార్డులు, హిస్టరీ షీట్స్, కేసుల్లో వున్న వాహనా లను పరిశీలించారు. రిసెప్షన్, పిటిషన్ విచారణలకు సంబంధించి సిబ్బందితో మాట్లాడారు. స్టేషన్ హౌస్ మేనే జ్మెంట్, పోలీస్ స్టేషన్ సెక్టార్ ఆఫీసర్ల భాధ్యతలు తదితర అంశాలను పరిశీ లించారు. అదేవిధంగా అక్రమ రవాణా కట్టడికి విధిగా స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలని, రోడ్డు ప్రమాదాల నివారణ కు డ్రంకన్ అండ్ డ్రైవ్ తనిఖీలు ముమ్మరం చేయాలని ఆదేశించారు. పోలీస్ స్టేషన్ పరిసరాలలో పరిశుభ్రత పాటించాలని సూచించారు.

## బక్కని నరసింహులు పర్యటనను విజయవంతం చేయాలి



**మఠంపల్లి, జూలై 12(తెలంగాణ పత్రిక) :** టి డి పి తెలంగాణ రాష్ట్ర పొలిట్ బ్యూరో సభ్యులు బక్కని నరసింహులు పర్యటన ను జయప్రదం చేయాలని మఠంపల్లి మండల టి డి పి అధ్యక్షులు బానోతు నాగేశ్వరావు ప్రజలకు పిలుపు నిచ్చారు. శనివారం మఠంపల్లి మండల కేంద్రంలో తెదేపా మండల ముఖ్య నాయకుల సమావేశం జరిగింది.ఈ సందర్భంగా మండల అధ్యక్షులు బానోతు నాగేశ్వరావు నాయక్ మాట్లాడుతూ ఈనెల 21న ప్రజా గళం సైకిల్ యాత్ర ప్రారంభోత్సవానికి విచ్చేయుచున్న బక్కను నరసింహులు పోలిట్ బ్యూరో సభ్యులు పర్యటన విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో చౌట పల్లి, గ్రామ శాఖ అధ్యక్షులుభాష్యం నవీన్, టిడిపి సీనియర్ నాయకులు, కొర్లపాటి అమరయ్య, మంచియ తండ గ్రామ శాఖ అధ్యక్షులు జరపలా బాబు నాయక్, కాలవ పల్లి తండ, ప్రధాన కార్యదర్శి భూక్య హుస్సేన్ నాయక్, శ్రీను నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# డిప్యూటీ సీఎం పర్యటన స్థలం పరిశీలన



**దండేపల్లి :** మండలంలోని రెబ్బెనపల్లి గ్రామంలో ఈ నెల 13న ఆదివారం డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రి జూపల్లి కృష్ణారావు, మంత్రులు, పర్యటన ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు, డీసీపీ భాస్కర్ పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ అధికారులు వారికి కేటాయించిన విధులను సమర్థవంతంగా నిర్వహించి పర్యటనను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ తెలిపారు....

# నియోజకవర్గ ప్రజలకు ఎల్లవేళలా అండగా ఉంటా

- అభివృద్ధే మా లక్ష్యం
- తులం బంగారం ఏమైంది..
- హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి





**హుజూరాబాద్ జులై 12 (తెలంగాణ పత్రిక) :**నియోజకవర్గ అభివృద్ధే తన ధ్యేయమని, ప్రజల సమస్యల పరిష్కారమే తన ప్రధాన బాధ్యతగా భావిస్తున్నానని హుజూరాబాద్ ఎమ్మెల్యే శ్రీ పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. శనివారం ఇంటింటికీ మన కౌశిక్ అన్న కార్యక్రమం ద్వారా సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ సందర్భంగా ఆయన మాట్లాడారు.నియోజకవర్గ ప్రజలకు ఎల్లప్పుడూ అండగా నిలవాలని, ఎవరికైనా సమస్య ఉంటే అది నా దృష్టికి తీసుకొస్తే వెంటనే పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇస్తున్నాను,అని ఎమ్మెల్యే తెలిపారు. సీఎంఆర్ఎఫ్ ద్వారా లబ్ధిదారులకు కొంత ఆర్థిక ఉపశమనం కలుగుతుందని అన్నారు.కార్యకర్తలతో నిండిన బలమైన పార్టీ %-% బీఆర్ఎస్ "బీఆర్ఎస్ కార్యకర్తలు ఎక్కడైనా కష్టాల్లో ఉంటే, వెంటనే అండగా నిలుస్తాం. పార్టీ కార్యకర్తలు మాత్రమే కాదు, వారి కుటుంబ సభ్యులు కూడా మాకు సమానంగా ముఖ్యమైనవారే," అని ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి చెప్పారు. ఈ సందర్భంగా జమ్మికుంట మండలం మడిపెల్లి గ్రామానికి చెందిన వొల్లల రవి కుటుంబానికి బీఆర్ఎస్ పార్టీ 2లక్షల ఇన్సూరెన్స్ చెక్కును అందజేశారు.ప్రమాదవశాత్తు మృతి చెందిన కార్యకర్త కుటుంబానికి తన పూర్తి మద్దతు ఎల్లవేళలా ఉంటుందని తెలిపారు.వివిధ ప్రాంతాల్లో చెక్కుల పంపిణీ వివరాలు ఈ కార్యక్రమంలో హుజూరాబాద్ నియోజకవర్గంలోని జమ్మికుంట పట్టణం, మండలంలో మాచనపల్లి, జగ్గయ్యపల్లి, అంకుశాపూర్, కోరపల్లి, బిజ్జిగిరి షరీఫ్, వావిలాల, నగురం, నాగారం ఇల్లందకుంట మండలంలో రాచపల్లి, టేకుర్తి, మల్లివానిపల్లి, మల్యాల, లక్ష్మాజీపల్లి, కనగర్తి, ఇల్లంతకుంట గ్రామములలో సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు.జమ్మికుంట టౌన్ ?6,20,000 విలువైన 19 చెక్కులు,జమ్మికుంట రూరల్ ?2,77,000 విలువైన 13 చెక్కులు,ఇల్లంతకుంట మండలం ?2,31,000 విలువైన 13 చెక్కులు,తులం బంగారం ఏమైంది..? కాంగ్రెస్‌పై కౌశిక్ రెడ్డి ధ్వజమెత్తుకాంగ్రెస్ పార్టీ హామీలను అమలు చేయడంలో విఫలమైందని విమర్శించిన ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి గారు: తులం బంగారం ఇస్తామన్నారు, కానీ అమలు కాలేదు.""కాళేశ్వరం ప్రాజెక్టును నిలిపివేయడం వల్ల రైతులు సాగునీటి కొరతతో బాధపడుతున్నారు.""రైతు భరోసా అందరికి చేరటం లేదు.""ఉచిత బస్సుపై ప్రకటనలు చేశారుగానీ, బస్సుల సంఖ్య పెంచకపోవడంతో ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు.""ప్రజల సమస్యలపై మాట్లాడితే కేసులు, అరెస్టులు చేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పోరాటాల్ని అణచాలని చూస్తోంది. ప్రజలంతా మళ్లీ కేసీఆర్ నాయకత్వాన్ని కోరుకుంటున్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ప్రజలు గట్టి బుద్ధి చెబుతారు."ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు తక్కళ్లపెల్లి రాజేశ్వర్ రావు,పింగిళి రమేష్ ,సత్య నారాయణ రావు మనోహర్ రావు ,పొనగంటి సంపత్ ,తోట లక్ష్మణ్ ,తిరుపతి రావు పర్లపల్లి రమేష్ ఇల్లందకుంట మండ లంలో సరిగొమ్ముల వెంకటేష్ ,చుక్క రంజిత్ ,పోడేటి రామ స్వామి కొమురెల్లి ,కుమార్ ,అశోక్ ,మొ గిలి, దిలీప్ రెడ్డి ,రాజు ,మహేందర్ రాకేష్ ,
ఐలయ్య ,రామ్ స్వర ణ్ రెడ్డి జమ్మి కుంట మాజీ కౌన్సిలర్లు దిలీప్ ,భాస్కర్ ,రమేష్ ప్రజా( పతినిధులు, కార్యకర్తలు, లబ్ధిదారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కోడిచర్లలో అక్రమ ఇసుక నిల్వలు సీజ్

**పోతంగల్ తెలంగాణ పత్రిక జులై 12 :** పోతంగల్ మండలంలోని కొడిచర్ల గ్రామ శివారులోని మంజీర నది నుండి ఎటువంటి అనుమతులు లేకుండా అక్రమ ఇసుక రవాణాను చేస్తూ గ్రామంలో అక్రమ ఇసుక నిల్వలను



వేస్తూ బయట గ్రామాలకు అధిక ధరలతో విక్రయిస్తున్నారని సమాచారం మేరకు గ్రామంలోని ఉన్న ఇసుక నిల్వలను సీజ్ చేసి రెవిన్యూ శాఖ సిబ్బందికి అప్పగించామని కోటగిరి ఎస్సై సునీల్ పాత్రికేయులతో తెలిపారు .ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమ ఇసుక రవాణా చేసిన ట్రాక్టర్ యజమానులపై డ్రైవర్లపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## సౌజన్యచరితార్థుడుజి చిక్క రామదాసు



**డా.పాండాల**

చిక్కవంశాబ్ధిలో సిరులొల్కె చంద్రుడై
రామదాసుగ దండి రాతనేర్చి!
పద్మ బ్రాహ్మణకులం ప్రతిభ సంపన్నుడై
బట్టలమ్మెడి వృత్తి పొట్టకొరకు!
మర్యాల గ్రామాన మానవీయుడిగాను
బంధసుగంధాల బాధ్యతెర్గి!
గళగళా పారెడి గంగమ్మ తననోట
గమకాలు కూర్చెనో గరిమ నెంచ!
చల్లని హృదయాన మల్లెల మాటల
వరవళ్ళ వరమిచ్చె వాణితాను!
ఆనంద పరవళ్ళ యాత్మీయ బంధువై
ఆహ్లాదమునుపంచు అనఘుడితడు!
చిరునవ్వు హాస్యోక్తి చిన్మయాలోలుడై
చిత్తమే బహుచిత్త చిద్విలాసి!
తెలుగుసాహితి కళా వెలుగు పీఠమును తా
భాగ్యనగరమందు భవ్యమొప్పు!
సృజనశీలురుకది విజనిచ్చె సంస్థగా
దేదీప్యమానమౌ దివ్యమొప్పు!
సౌజన్యసౌశీల్య సద్భక్తి సంయుక్తి
తెలుగు తల్లికి వెల్గు జిలుగునద్ది
సభల నిర్వాహణం సత్సంప్రదాయమౌ
తరతరాలకువెల్గు తపననద్ది!
డోలాయ మానంగ ఓలలాడించెడి
నవ్యకవులకు దారి భవ్యమయము!
పల్లెలో రత్నమై పట్నాన వజ్రమై
తెలుగుతల్లికి సేవ తేజమొప్పు!
జ్ఞానసౌభాగ్యాల సంపన్న ధీయుక్తి
ధార్మికా సుగుణాల తాపసతడు!
కొంగ్రొత్త లోచనం కూర్మైన వర్తనం
ఉల్లమురంజింపు ఉత్సవంబు!
లోతైన విషయాల్ని లోకోక్తిగామార్చె
జిజ్ఞాస పరతత్వ జీనియస్సు!
సేవతో చేవనింపుతూ త్రోవజూపు
తెలుగు దిక్సూచి వాగ్ధాటి వెలుగు లీను!
కంఠ స్వరవీణ సరిగమై
గానమొల్కు
భావపరిమళం వినసొంపు ప్రగతి గూర్చు!
డా.పాండాల మహేశ్వర్
గోసుకొండ పోచంపల్లి యాదాద్రి భువనగిరి

# బీమా డబ్బుల కోసం అత్తను హత్య చేయించిన అల్లుడు

- రోడ్డు ప్రమాదంగా చిత్రీకరణ
- అల్లుడితో పాటు హత్యకు సహకరించిన వ్యక్తి అరెస్ట్
- వాడిన రెండు వాహనాలు సీజ్
- కేసును ఛేదించిన పోలీసులకు రివార్డు





**సిద్ధిపేట జిల్లా ప్రతినిధి, జులై 12(తెలంగాణ పత్రిక):**బీమా డబ్బుల కోసం సొంత అత్తను హత్య చేయించి, రోడ్డు ప్రమాదంగా చిత్రీకరించిన అల్లుడితో పాటు హత్య చేసిన వ్యక్తిని సిద్ధిపేట జిల్లా తొగుట పోలీసులు అరెస్టు చేశారని సిద్ధిపేట పోలీస్ కమిషనర్ ర్ డాక్టర్ బి.అనురాధ తెలిపారు. సిద్ధిపేట పోలీస్ కమిషనర్ డాక్టర్ బి.అనురాధ శనివారం వెల్లడించిన వివరాలు ఇలా ఉన్నాయి. సిద్ధిపేట జిల్లా తొగుట మండలం తుక్కాపూర్ వద్ద రహదారిపై సిద్ధిపేటకు చెందిన తాటికొండ రామవ్వ ఈ నెల ఏడవ తేదీన కారు ఢీకొట్టడంతో చనిపోయింది. గుర్తు తెలియని వాహనం ఢీకొట్టడంతో రామవ్వ చనిపోయిందని పెద్దమాసాన్ పల్లికి చెందిన ఆమె అల్లుడు తాళ్ళ వెంకటేశ్ తొగుట పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న తొగుట ఎస్సై రవి కాంత రావు తన సిబ్బందితో రెండు బృందాలను ఏర్పాటు చేసి దర్యాప్తు ప్రారంభించారు. దర్యాప్తులో భాగంగా సీసీ కెమెరాలను, టెక్నాలజీ ఉపయోగించి రామవ్వ రోడ్డు ప్రమాదంలో మరణించ లేదని, కారుతో కావాలని గుద్ది చంపారని నిర్ధారించుకున్నారు. ఆమె అల్లుడైన తాళ్ల వెంకటేశ్ ను పోలీస్ స్టేషన్ పిలిచి విచారించారు. విచారణలో రామవ్వ గుర్తుతెలియని వాహనం ఢీకొనడం వల్ల చనిపోలేదని, బీమా డబ్బుల కోసం హత్య చేయించినట్లు వెంకటేశ్ అంగీకరించాడు. వెంకటేశ్ పెద్ద మాసాన్ పల్లికి చెందిన తన స్నేహితుడైన తాళ్ళ కరుణాకర్ కు రూ.1,30,000ల అప్పుగా ఇచ్చాడు. కోళ్ల ఫారం నిర్వహించడం, వ్యవసాయంలో రూ.22 లక్షల వరకు నష్టం వచ్చింది. గత మార్చి నెలలో దివ్యాంగురాలు అయిన తన అత్తమ్మ తాటికొండ రామవ్వ(50), పేరిట పోస్ట్ ఆఫీస్ లో సంవత్సరానికి రూ.755ల ప్రీమియంతో 15 లక్షల భీమా, ఎస్బీఐ బ్యాంకు లో సంవత్సరానికి రూ.2000ల ప్రీమియంతో రూ.40 లక్షల ప్రమాద బీమా చేయించాడు. రైతు బీమా కింద రూ 5 లక్షలు రూపాయలు వస్తాయని కరుణాకర్ తండ్రి పేరు మీద ఉన్న 28 గుంటల భూమిని రామవ్వ పేరిట రిజిస్ట్రేషన్ చేయించారు. ఏదైనా వాహనంతో తన అత్తమ్మ అయిన రామవ్వ గుద్ది చంపేసి ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాదంలో మరణించిందని నమ్మించి భీమా డబ్బులు తీసుకోవాలని పథకం వేసుకున్నాడు. ఇందుకోసం తన వద్ద రూ.1,30,000లు అప్పు తీసుకున్న తాళ్ల కరుణాకర్ సహాయాన్ని తాళ్ల వెంకటేశ్ తీసుకున్నాడు. తన అత్తమ్మ రామవ్వను కారుతో గుద్ది చంపితే అప్పుగా తీసుకున్న రూ.1,30,000లను మాఫీ చేయడంతో పాటు రామవ్వ ఈ బీమా డబ్బులను చెరిసగం తీసుకుందామని కరుణాకర్ ను ఒప్పించాడు. పథకంలో భాగంగా ఈనెల ఏడవ తేదీన తాళ్ల వెంకటేశ్ తన అత్తమ్మ అయిన తాటికొండ రామవ్వను పెద్ద మాసానుపల్లికి తీసుకువస్తానని వాట్సాప్ కాల్ చేసి కరుణాకర్ కు తెలిపాడు. తుక్కాపూర్ వద్ద కారుతో ఢీ కొట్టి చంపాలని చెప్పాడు. దీంతో కరుణాకర్ సిద్ధిపేటలోని కార్ డ్రైవింగ్ నేర్పించే వారి వద్ద టీఎస్18జీ 2277 నంబరు గల తార్(టీహెచ్ఏఆర్) అనే జీపును డ్రైవర్ లేకుండా తానే నడిపేవిధంగా రోజుకు రూ.2500 కిరాయికి తీసుకున్నాడు. జీపు నెంబర్ కనిపించకుండా టీఆర్ స్టిక్కర్ అతికించాడు. అనుకున్న సమయానికి కరుణాకర్ తాను కిరాయికి తీసుకున్న జీపులో వెళ్ళి తుక్కాపూర్ సమీపంలో వెంకటేశ్ కోసం కోసం ఆగాడు. పది నిమిషాల తరువాత తాళ్ళ వెంకటేశ్ టీవీఎస్ ఎక్స్ఎల్ వాహనంపై తన అత్తమ్మ రామవ్వను తీసుకుని వచ్చాడు. వాహనాన్ని రోడ్డుపై ఆపి రామవ్వను అక్కడ కూర్చోబెట్టాడు. అనంతరం వెంకటేశ్ పొలంలోకి వెళ్ళాడు. పొలంలో నుంచి తన అత్తమ్మ ను రోడ్డుపై కూర్చోపెట్టిన విషయాన్ని వాట్సాప్ కాల్ ద్వారా కరుణాకర్ కు తెలియజేశాడు. దీంతో కరుణాకర్ తాను కిరాయికి తెచ్చిన జీపుతో వచ్చి రామవ్వను ఢీ కొట్టి వేగంగా వెళ్లిపోయాడు. వేగంగా వెళ్ళిపోయిన కరుణాకర్ ఖమ్మంపల్లి రోడ్డు వద్ద ఆగి రామవ్వను ఢీ కొట్టిన విషయాన్ని వెంకటేశ్ కు వాట్సాప్ కాల్ ద్వారా తెలియజేశాడు. అక్కడే నంబర్ ప్లేట్ పై అతికించిన టీఆర్ స్టిక్కర్ తొలగించి వేసి సిద్ధిపేటకు వెళ్లి కిరాయికి తెచ్చిన చోట జీపు అప్పగించాడు.రామవ్వను భీమా డబ్బుల కోసం జీపుతో ఢీ కొట్టించి హత్య చేయించిన అల్లుడు వెంకటేశ్ తో పాటు, కారుతో ఢీ కొట్టిన కరుణాకర్ ను పోలీసులు అరెస్టు చేసి రిమాండ్ కు పంపారు. జీపుతో పాటు, టీ వీ ఎస్ ఎక్స్ఎల్ ను సీజ్ చేశారు. కీలకమైన
ఈ కేసును ఛేదించిన తొగుట సిఐ లతీఫ్, ఎస్సై రవికాంత్ రావు, పోలీస్ సిబ్బందిని పోలీస్ కమిషనర్ డాక్టర్ బి.అనురాధ అభినందించి రివార్డ్ అందజేశారు.

# దేవాలయాల నిర్మాణానికి రూ.1.5 లక్షల విరాళం ఇచ్చిన హరీశ్ రావు

**నంగునూరు, జులై 12 (తెలంగాణ పత్రిక):**సిద్ధిపేట జిల్లా నంగునూరు మండల కేంద్రంలో నిర్మిస్తున్న దేవాలయాల నిర్మాణానికి మాజీమంత్రి సిద్ధిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు రూ.1.5 లక్షల విరాళం అందించారు. నంగునూరులో రెడ్డి సంఘం ఆధ్వర్యంలో నిర్మిస్తున్న శ్రీ మహంకాళి అమ్మవారి దేవాలయ నిర్మాణానికి రూ.ఒక లక్ష రూపాయలు విరాళం అందజేశారు. రెడ్డి సంఘం సభ్యులు ఇటీవల హరీష్ రావు గారిని కలిసి అమ్మవారి దేవాలయానికి హరీశ్ రావు సహాయం కావాలని కోరారు. ఈ మేరకు రెడ్డి సంఘం నాయకులకు శనివారం సిద్ధిపేటలోని క్యాంప్ కార్యాలయంలో రూ.ఒక లక్ష అందించారు. భవిష్యత్ లో దేవాలయ అభివృద్ధికి మరింత సహాయం అందిస్తానని రెడ్డి సంఘం ప్రతినిధులకు చెప్పారు. నంగునూరు మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలోని ఎల్లమ్మ దేవాలయం నిర్మాణానికి ఆర్థిక సహాయం చేయాలని ఇటీవల ఎస్సీ సంఘం సభ్యులు ఇటీవల హరీశ్ రావుని కలిసి కోరారు. ఈ మేరకు ఈ వారం సిద్ధిపేటలోని క్యాంప్ కార్యాలయంలో ఎస్సీ సంఘం సభ్యులకు ఎల్లమ్మ దేవాలయం నిర్మాణానికి రూ.50 వేలు అందజేశారు. ఈ సందర్భంగా రెడ్డి సంఘం,





ఎస్సీ సంఘం నాయకులు మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావుకు కృతజ్ఞతలు తెలిపారు

# బోయినిపల్లి మండలం లో తడి చెత్త పొడి చెత్త నిర్వహణ కార్యక్రమం





**బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, జులై, 12) :**రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలంలో ఎస్ బి ఎం జిల్లా కోఆర్డినేటర్ సురేష్ కేంద్ర బృందం సభ్యులు అనూష శిరీష స్వచ్ఛ సర్వేక్షన్ టీం కేంద్ర బృందం అధికారులు ఆధ్వర్యంలో బోయినిపల్లి మండలం లో ఉన్న 23 గ్రామాలకు గాను మూడు గ్రామములు అయిన గ్రామ పంచాయతి కోరేం, రామన్న పేట స్తంభంపల్లి గ్రామాలను ఎంపిక చేసిన గ్రామములో మరుగుదొడ్ల నిర్మాణము దాని యొక్క వాడకము పాఠశాలలోనీ కమ్యూనిటీ టాయిలెట్స్ నిర్వహణ వాడకము పాఠశాలలో వినియోగిస్తున్న ఇంకుడు గుంతల నిర్మాణము వాటి పని తీరు పాఠశాలలో గ్రే వాటర్ మేనేజ్మెంట్ లో భాగంగా కిచెన్ గార్డెన్ పని తీరు అలాగే అంగన్వాడి కేంద్రములు ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రము నిర్వహణ గ్రామంలో డ్రైన్ ఎండ్ పాయింట్ లో వినియోగిస్తున్న ఇంకుడు గుంతల నిర్మాణము పని తీరును అలాగే గ్రామపంచాయతీ ట్రాక్టర్ ప్రతి రోజు చెత్త సేకరించే విధానము తడి చెత్త పొడి చెత్త నిర్వహణ తీరు పై , గ్రామంలో ఉన్నటువంటి కంపోస్ట్ షెడ్ నిర్వహణ పని తీరు గ్రామంలోని ఎస్సీ, ఎస్టీ ఇతత్ర గృహములను పరిసర ప్రాంతములను శనివారం పరిశీలించినారు. డ్రైనేజీ ఇతర పనులను పరిశీలించారు . ఈ కార్యక్రమంలో మండల ఎంపీడీవో బీమ జయశీల , మండల పంచాయతీ అధికారి ఏ శ్రీధర్ ఆయా గ్రామల పంచాయతి కార్యదర్శి ఇతర గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# బీసీల సంక్షేమానికి నాంది 42 శాతం బీసీ రిజర్వేషన్లు



- స్వాగతిస్తూ సంతోషం వ్యక్తం చేసిన చిలికేశ్వరం శంకర్ ముదిరాజ్

**తెలంగాణ పత్రిక చారకొండ :** స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయడానికి కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మరియు రాష్ట్ర మంత్రివర్గం అంతా కలిసి రాష్ట్ర క్యాబినెట్ తీసుకున్న నిర్ణయం చారి( తాత్మకమ నిర్ణయం అని, భవిష్యత్తులో సామాజిక విప్లవానికి నాంది పలుకుతుందని ముదిరాజ్ సంఘం . ప్రత్యేక ఆర్డినెన్స్ ద్వారా స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లను అమలు చేయడానికి రాష్ట్ర క్యాబినెట్ తీసుకున్న నిర్ణయం ద్వారా తెలంగాణ ప్రాంతాల్లో బీసీలు రాజకీయంగా రాణించడానికి అవకాశం ఏర్పడుతుందని అన్నారు. ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయాన్ని తెలంగాణ బీసీ సామాజిక వర్గం స్వాగతిస్తుందని, దీన్ని ఖచ్చితంగా అమలు చేసి చరిత్ర పుటల్లో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నిలుస్తారని చిలికేశ్వరం శంకర్ ముదిరాజ్ సంతోషం వ్యక్తం చేశారు.

# ఇందిరమ్మ నమూనా గృహం ప్రారంభం





- వీర్నపల్లిలో పలు పనుల పరిశీలించిన కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

**రాజన్న సిరిసిల్ల జిల్లా :**ఆర్ సి తెలంగాణ పత్రిక జులై 12:రాజన్న సిరిసిల్ల జిల్లా వీర్నపల్లి మండల కేంద్రంలో గృహ నిర్మాణ శాఖ ఆధ్వర్యంలో నిర్మించిన ఇందిరమ్మ నమూనా గృహాన్ని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో చేపడుతున్న రహదారి పనుల పరిశీలించారు.
అనంతరం రంగంపేట గ్రామ శివారులోని జంపన్న వాగును సందర్శించి, పూడిక తీసి, నీరు నిలువుండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈజీఎస్ లో భాగంగా అభివృద్ధి చేసి, మౌలిక సదుపాయాలు అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు. అందుబాటులో ఉన్న మైదానాన్ని అభివృద్ధి చేసేందుకు చర్యలు చేపట్టాలని సూచించారు.
ఈ కార్యక్రమంలో కేకే మహేందర్ రెడ్డి, ఎస్పీ మహేష్ బి గితే, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రాములు నాయక్, సెస్ డైరెక్టర్ మల్లేశం, తహశీల్దార్ ముక్తార్ పాషా, మండల ప్రత్యేక అధికారి జిల్లా
యువజన క్రీడల అధికారి రాందాస్, ఎంపీడీవో వాజిద్ తదితరులు పాల్గొన్నారు.

# బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఆమోదం చరిత్రాత్మక నిర్ణయం

- ఏఎంసీ చైర్మన్ బోయిని ఎల్లేష్ యాదవ్



**బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, జులై, 12) :**రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల లో 42 శాతం బీసీ రిజర్వేషన్లు కల్పిస్తూ ఆమోదం జారీ చేయడానికి రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలపడం చారిత్రాత్మక నిర్ణయమని ఏఎంసీ చైర్మన్ బోయిని ఎల్లేష్ యాదవ్ అన్నారు బోయినిపల్లి మండల కేంద్రంలో విలేకరుల సమావేశం లో మాట్లాడుతూ కేబినెట్ సమావేశంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేసిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలకు వెళతామని ప్రభుత్వం ప్రకటించడం పట్ల ఆయన కృతజ్ఞతలు తెలిపారు.ఇందుకోసం 2018లో తెచ్చిన చట్టాన్ని సవరించాలని దేశంలో నే కుల గణన చేపట్టి విజయవంతం చేసుకొని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,పలువురికి ఆదర్శంగా నిలిచిందని ఆయన అన్నారు.ఈ సందర్భంగా చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం తో పాటు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు

## కాంగ్రెస్ ప్రభుత్వం తోనే బీసీలకు న్యాయం జరుగుతుందన్న కూసుమంచి మండలం కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా అధ్యక్షుడు బెజవాడ శ్రీకాంత్



(తెలంగాణ పత్రిక )జూన్12 : బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలుకు ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి హర్షం వ్యక్తం చేశారు సోషల్ మీడియా మండల అధ్యక్షుడు బెజవాడ శ్రీకాంత్ కాంగ్రెస్ ప్రభుత్వం తోనే బీసీలకు న్యాయం జరుగుతుందని ఆయన తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం తో బీసీలకు పదవులు దక్కుతాయని ఆయన తన అభిప్రాయం వ్యక్తం చేశారు. 42 శాతం బీసీ రిజర్వేషన్ అమలుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నందుకు జరిగే సంబరాల్లో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలుపెద్ద ఎత్తున పాల్గొనాలని ఆయన కోరారు.

## సింగరేణి సారథ్యంలో అమ్మవారి సింహద్వారం ఏర్పాటు



మందమర్రి టౌన్ జులై 12 (తెలంగాణ పత్రిక) :మందమర్రి మండలం క్యాతన పెల్లి మున్సిపాలిటీ పరిధిలోని గల గాంధారి మైసవ్వ తల్లి ఆలయ మార్గం దారిలో అమ్మవారి సింహద్వారాన్ని ఈరోజు ఏర్పాటుచేసి ఆవిష్కరించడం జరిగినది. ఈ ద్వారాన్ని సింగరేణి సారథ్యం లో ఏర్పాటు చేయడం జరిగినది. దీనికి ప్రధాన భూమిక పోషించిన వర్క్ షాప్ ఫ్యాబ్రికేషన్ సెక్షన్ కార్మిక సోదరుల కృషి సెక్షన్ మెకానికల్ ఫోర్ మెన్ ములకలపల్లి వెంకన్న, కృషి.అమోఘం, ఈ సింహద్వారం గుర్తింపు సంఘం, ఏఐటీయూసీ యూనియన్ ద్వారా యాజమాన్యాన్ని , యూనియన్ను ఆలయ కమిటీ వారు కోరిన పితప ఈ సింహద్వారం నిర్మాణం జరిగినది. ఈ కార్యక్రమంలో ఏరియా కార్యదర్శి శైలేంద్ర సత్యనారాయణ, ఉపాధ్యక్షులు భీమనాథుని సుదర్శనం, ఏరియా నాయకులు ఏగేటి రాజేశ్వరరావు. టీవీ జీకేఎస్ పిట్ కార్యదర్శి కొండలరావు, వర్క్ షాప్ అధికారులు సదానందం, సత్య గౌడ్, శ్రీనివాస్,వర్క్ షాప్ ఫ్యాబ్రికేషన్ సెక్షన్ సిబ్బంది పాల్గొన్నారు

## బీసీ రిజర్వేషన్ స్థానిక ఎన్నికల్లో అమలు చేసిన శుభ సందర్భంగా



మందమర్రి టౌన్ జూలై 12 (తెలంగాణ పత్రిక) :తెలంగాణా రాష్ట్ర సీఎం రేవంత్ ప్రభుత్వం బీసీ రిజర్వేషన్ స్థానిక ఎన్నికల్లో అమలు చేసిన శుభ సందర్భంగా మందమర్రి మార్కెట్ అంబేద్కర్ విగ్రహం వద్ద కేక్ కట్ చేసి స్వీట్ లు పంపని చేసిన జాతీయ బీసీ సంఘం నాయకులు పట్టణ అధ్యక్షులు సకినాల శంకర్, కూకట్ల తిరుపతి యాదవ్ రామసాని శేఖర్ యాదవ్ పోలు కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రముఖ ఆర్ఎంపీ వైద్యులు మున్నూరు కాపు సంఘ నాయకులు శ్యామల వరప్రసాద్ ని మర్యాదగాపూర్వకంగా కలిసిన

- టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు వనమా రాఘవేంద్రరావు





కొత్తగూడెం ఆర్ సి జూలై 12 (తెలంగాణ పత్రిక ) : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సుజాతనగర్ మండల కేంద్రంలోని. ప్రముఖ డాక్టర్. మున్నూరు కాపు సంఘం నాయకులు. కలిసి మాట్లాడుతూ.హాస్పటల్లో కలిసి వారి బాగోగులు అడిగి తెలుసుకున్న. బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు వనమా రాఘవ వారితో పాటుగా కొత్తగూడెం డివిజన్ ఆత్మ కమిటీ చైర్మన్ బత్తుల వీరయ్య. ఉర్దూగర్ మాజీచైర్మన్ అన్వర్ పాషా ఆర్ఎంపీ వైద్యులు మామిడాల సాంబశివరావు,గాజుల కృష్ణ ఆవాల కార్తీక్, మాసిన శ్రీకాంత్, పురేటి నవీన్,కత్తి బాలకృష్ణ, బాలాజీ నాయక్,బానోతు లక్ష్మణ్, చిట్లూరి సుధీర్ కుమార్,మంజుల అంబుల వేణు, బొంతుగుల శ్రీధర్, హైమద్ శ్రీనివాస్ యాదవ్,గరిక వెంకటనారాయణ,తదితరులు పాల్గొన్నారు.

## మెడిసిటీ లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో కామారెడ్డిలో ఉచిత వైద్య శిబిరం



కామారెడ్డి , జులై 12,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) :మెడిసిటీ హాస్పిటల్, ఘనపూర్, మేడ్చల్ లయన్స్ క్లబ్ ఆఫ్ రామాయంపేట స్నేహబంధు ఆధ్వర్యంలో మెగాఉచిత వైద్య శిభిరం శనివారంకామారెడ్డి లోని బతుకమ్మ కుంట ఉర్దూ భవన్ ఫంక్షన్ హాల్ దగ్గర ఉదయం 09గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది.ఈ వైద్య శిభిరంలో బీపీ, షుగర్ పరీక్షలు మరియు కంటి పరీక్షలతో పాటు చెవి,ముక్కు,గొంతు,వరిబీజము,బీజకుట్టు,గడ్డలు,కనథులు,థైరాయిడ్ గడ్డలు,గర్భసంచికి సంబంధించిన సమస్యలు,కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు,చర్మ సమస్యలు,మోకాళ్ళ నొప్పులు,నడుము నొప్పులు, ఊపిరితిత్తుల సమస్యలపై శిబిరం నిర్వహించడం జరిగింది. ఈ వైద్య శిబిరంలో దాదాపు 387 మంది పాల్గొన్నారు. 80 వేల రూపాయల విలువ గల మందులు ఉచితంగా పంపిణీ చేయటం జరిగింది. 65 మంది కంటి శాస్త్ర చికిత్స (ఆపరేషన్) త్వరలోనే ఉచితంగా చేస్తామని ఆసుపత్రి వారు తెలిపారు

## వాగ్దేవి ఇంగ్లీష్ మీడియం స్కూల్ లో గోరింటాకు సంబరాలు



చందుర్తి మండలం,తెలంగాణ పత్రిక,చందుర్తి జులై 11:చందుర్తి మండలం జోగాపూర్ గ్రామంలో వాగ్దేవి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో శనివారం గోరింటాకు సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ సద్గుణచారి మాట్లాడుతూ,ఆషాడ మాసంలో గోరింటాకు చేతులకు మరియు పాదాలకు పెట్టుకోవడం మూలంగా సూక్ష్మజీవుల నుండి రక్షించుకోవడం జరుగుతుంది. శరీరంలోని వేడిని తగ్గిస్తుంది మరియు శక్తి సామర్థ్యాన్ని పెంచుతుంది. రక్తప్రసరణను కూడా పెంచుతుంది అని ఆయుర్వేద శాస్త్రాలు చెబుతున్నాయని తెలిపారు. పాఠశాల టీచర్స్ దాని ప్రాముఖ్యత గురించి పిల్లలకు వివరిస్తూ గోరింటాకును పిల్లలకు పెట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు...

# వీర్నపల్లి నూతన పోలీసు స్టేషన్ భావన నిర్మాణానికి భూమి పూజ

- ఆధునిక మౌలిక సదుపాయాలతో పోలీస్ శాఖ మరింత పటిష్టం



రాజన్న సిరిసిల్ల జిల్లా: ఆర్ సి తెలంగాణ పత్రిక జూలై 12:రాజన్న సిరిసిల్ల జిల్లా వీర్నపల్లి మండల కేంద్రంలో నూతన పోలీసు స్టేషన్ భావన నిర్మాణానికి జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ఎస్పీ మహేష్ బి గీతే తో కలిసి భూమి పూజ చేసారు. ఈ సందర్భంగా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడుతూ....మండల కేంద్రంలో రెండు ఎకరాలలో నూతన పోలీసు స్టేషన్ భవనం కోసం రెవెన్యూ శాఖ నుండి పోలీసు శాఖకు కేటాయించడం జరిగింది అని అన్నారు.జిల్లా కేంద్రానికి దూరంగా ఉన్న ప్రాంతం వీర్నపల్లి అని, ఈప్రాంతాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేయడం యంత్రాంగం భాధ్యత అని అన్నారు.పేద ప్రజలకు న్యాయం చేకూర్చేలా పోలీసులు బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని కోరారు.

ఎస్ పి మాట్లాడుతూ....ఆధునిక సాంకేతికతను వినియోగించుకోని ప్రజలకు మెరుగైన సేవలు అందించడంలో పోలీసు శాఖ ముందంజలో ఉందన్నారు.పోలీసు వ్యవస్థలో అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పిస్తూ మెరుగైన భద్రత వ్యవస్థను నెలకొల్పడం జరుగుతుందని,శాంతి భద్రతల ఎక్కడ అదుపులో ఉంటాయో అక్కడ అభివృద్ధి సాధ్యమని జిల్లా ఎస్పీ అన్నారు.శాంతిభద్రతలను పర్యవేక్షించడంలో భాగస్వామ్యమై ప్రజలకు మరింత రక్షణగా ఉంటూ వీర్నపల్లి మండల ప్రజలకు పోలీస్ సేవలు మరింత చేరువ చేయాలనే ఉద్దేశ్యంతో మండల కేంద్రంలో నూతన హంగులతో పోలీస్ స్టేషన్ భవనం కోసం రెవెన్యూశాఖ నుండి పోలీస్ శాఖకు కేటాయించిన స్థలంలో భూమి పూజ చేసుకోవడం జరిగిందన్నారు.

ఈ కార్యక్రమంలో కె. కె మహేందర్ రెడ్డి, సి.ఐ శ్రీనివాస్, ఎస్.ఐ లు లక్ష్మణ్,రమాకాంత్, ఎల్లగౌడ్, రాహుల్ రెడ్డి,ఏఎంసీ చైర్మెన్ రాములు నాయక్, సెస్ డైరెక్టర్ మల్లేశం,( పజాప్రతినిధులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయిలో నీట్ ర్యాంక్ సాధించిన అరిగే అవినాష్‌కు ఘన సన్మానం

- గంభీరావుపేట మండల ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో





గంభీరావుపేట తెలంగాణ పత్రిక జూలై 12 :రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రానికి చెందిన అరిగే రమేష్,లత దంపతుల రెండవ కుమారుడు అవినాష్ నీట్ పరీక్షలో రాష్ట్ర స్థాయిలో 1456వ ర్యాంకు సాధించి మండలానికి గర్వకారణంగా నిలిచాడు. ఈ సందర్భంగా గాంభీరావుపేట ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షుడు శత్రబోయిన లక్ష్మణ్ ఆధ్వర్యంలో మండల సంఘం తరపున శనివారం ఘనంగా సన్మానం చేశారు. సంఘం సభ్యులు అవినాష్ కు శుభాకాంక్షలు తెలిపి అభినందించారు కార్యక్రమానికి సంఘ మండల అధ్యక్షులు ఛత్రబోయిన లక్ష్మణ్ ముదిరాజ్ అధ్యక్షత వహించగా సంఘ ప్రతినిధులు, గ్రామ పెద్దలు, విద్యార్థులు హాజరయ్యారు. ముదిరాజ్ సంఘం రాష్ట్ర నాయకులు పర్ష హనుమాన్లు మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షులు లక్ష్మణ్ మాట్లాడుతూ అవినాష్ లాంటి యువత విజయాలు సాధించడం వల్ల సామాజిక సమూహానికి మానసిక బలాన్నిస్తుంది. అతడి సాధన యువతకు ఆదర్శంగా నిలుస్తుంది అని పేర్కొన్నారు.అవినాష్ మాట్లాడుతూ నిరంతర కృషి ఉపాధ్యాయుల మార్గదర్శనం, తల్లిదండ్రుల ప్రోత్సాహం వల్లే ఈ స్థాయికి చేరగలిగాను. నా తదుపరి లక్ష్యం మెడికల్ సీటు పొందడం, వైద్య రంగంలో సేవలందించడం అని తన భావనలు పంచుకున్నాడు.అనంతరం మండల ముదిరాజ్ సంఘం కుల బాంధవులు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి పిట్ల బాబు, ఉపాధ్యక్షులు ముచ్చ ఆనందం, గౌరవ అధ్యక్షులు ఓరుగంటి నర్సింలు, శ్రీగాద గ్రామ శాఖ అధ్యక్షులు పర్ష శ్రీనివాస్, సంఘ సభ్యులు చిరంజీవి, శంకర్, అంబటి దేవయ్య, లింగం, మధు, రంగు మహేష్, శత్రబోయిన బాలయ్య, బత్తిని అంజయ్య, శివంది వెంకటి, గాడిచర్ల రాములు, రమేష్, జంజరి అంజయ్య, పర్ష రవి, పర్ష నర్సింలు, మహిళా సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# ట్రాన్స్ ఫార్మర్ల కాపర్ వైరు దొంగలిస్తున్న అంతర రాష్ట్ర ముఠా గుట్టురట్టు

- నిందితుల వద్ద రూ 3,24,700 నగదు స్వాధీనం
- 272 కిలోల కాపర్ వైరు, మోటార్ సైకిల్ స్వాధీనం
- వివిధ జిల్లాలలో 185 ట్రాన్స్ఫార్మర్ ల కాపర్ వైర్ దొంగలించిన నిందితులు
- ఇద్దరు నిందితుల అరెస్టు, పరారీలో ఉన్న మరో ముగ్గురు నిందితులు



సిద్ధిపేట జిల్లా ప్రతినిధి, జులై 12(తెలంగాణ పత్రిక):కరెంటు ట్రాన్స్ఫార్మర్లను పగలగొట్టి కాపర్ వైర్ దొంగలిస్తున్న అంతర్ రాష్ట్ర ముఠాలోని ఇద్దరు నిందితులను కుకునూరుపల్లి పోలీసులు అరెస్టు చేసినట్లు సిద్దిపేట పోలీస్ కమిషనర్ డాక్టర్ బి.అనురాధ తెలిపారు.ముగ్గురు నిందితులు పరారీలో ఉన్నారని చెప్పారు. అరెస్టు చేసిన నిందితుల నుంచి 272 కిలోల కాపర్ వైరు, రూ 3,24,700ల నగదు, ఒక మోటార్ సైకిల్ స్వాధీనం చేసుకున్నట్లు వివరించారు. పోలీసు కమిషనర్ డాక్టర్ బి.అనురాధ కథనం ప్రకారం... కొండపాక మండల కేంద్రంలో గుర్తు తెలియని దుండగులు కరెంటు ట్రాన్స్ఫార్మర్ పగలగొట్టి కాపర్ వైర్ దొంగలించారని, ఫలితంగా రైతులు ఇబ్బందులకు గురవుతున్నారని కొండపాక ట్రాన్స్ కో ఏఈ గత మే నెల 27 వ తేదీన ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి పోలీసులు పరిశోధన ప్రారంభించారు. సిద్ధిపేట జిల్లాలో మరికొన్ని గ్రామాలలో కూడా కరెంటు ట్రాన్స్ఫార్మర్లు పగలగొట్టి కాపర్ వైర్ దొంగలించిన వారిని పట్టుకునేందుకు గజ్వేల్ ఏసీపీ నరసింహులు ఆధ్వర్యంలో తొగుట సిఐ లతీఫ్, కుకునూరుపల్లి ఎస్ఐ శ్రీనివాస్, బేగంపేట ఎస్ఐ మైపాల్ రెడ్డి, హెడ్ కానిస్టేబుళ్లు మధుసూదన్ రెడ్డి, రమణ, కానిస్టేబుళ్లు రమేశ్, శ్రీకాంత్, భాస్కర్ రెడ్డి, నరేశ్, తిరుపతి, సతీశ్, మజీద్, రత్నాకర్, చంద్రం, స్వప్న, వనిత, ఐటీ కోర్ సిబ్బంది శ్రీకాంత్, రమేశ్ లతో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు. ఈ బృందాలు సీసీ కెమెరాలు, టెక్నాలజీ ఆధారంగా రాజస్థాన్ రాష్ట్రంలోని పీపాలఖేదా భరత్ పూర్ జిల్లా ఝూనతి గ్రామానికి చెందిన జేసీబీ డ్రైవర్ మహమ్మద్ అజారుద్దీన్(27), జేసీబీ ఆపరేటర్ మహమ్మద్ షాకీర్ (28), జేసీబీ డ్రైవర్ తెలీమ్ ఖాన్(19), సలీమ్ అలియాస్ సోహెల్, అక్రమ్ అనే వ్యక్తులు ఈ దొంగతనాలకు పాల్పడుతున్నారని గుర్తించారు. వీరిలో ఇద్దరు నిందితులు మహమ్మద్ అజారుద్దీన్, మహమ్మద్ షాకీర్ లను అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించారు. మిగిలిన ముగ్గురు నిందితులు పరారీలో ఉన్నారు. అరెస్టు చేసిన నిందితులలో మహమ్మద్ అజారుద్దీన్ నాలుగు సంవత్సరాల కిందట కరెంటు ట్రాన్స్ఫార్మర్ పగలగొట్టి కాపర్ వైర్ దొంగలించిన కేసులో శామీర్ పేటలో అరెస్టు అయ్యాడు. ఐదుగురు నిందితులు కలిసి కొన్ని నెలలుగా గ్రామాలలో తిరిగి కరెంటు ట్రాన్స్ ఫార్మర్లు ఎక్కడ ఉన్నాయో గమనించి రాత్రి పూట వాటిని పగలగొట్టి కాపర్ వైర్ దొంగలిస్తున్నారు. ఈ వైరును అమ్మగా వచ్చిన డబ్బులతో జల్సాలు చేస్తున్నారు. ఇప్పటివరకు వీరు సిద్దిపేట జిల్లాలో 26, మెదక్ జిల్లాలో 34, కరీంనగర్ జిల్లాలో 19, వరంగల్ జిల్లాలో 63, రాచకొండ పోలీస్ కమిషనరేట్ పరిధిలో 40, సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో రెండు, పెద్దపల్లి జిల్లాలో ఒకటి కలిపి మొత్తం 185 ట్రాన్స్ఫార్మర్లు పగలగొట్టి కాపర్ వైరు దొంగలించినట్లు విచారణలో తేలింది. నిందితులు అందరూ కలసి జేసీబీ డ్రైవర్లు, ఆపరేటర్లుగా పనిచేస్తున్నారు. వచ్చే డబ్బులు జల్సాలకు సరిపోవడం లేదు. దీంతో వివిధ ప్రదేశాల్లో కరెంటు ట్రాన్స్ఫార్మర్లు పగలగొట్టి కాపర్ వైర్ దొంగతనం చేసి అమ్ముతున్నారు. అలా వచ్చే డబ్బులతో జల్సాలు చేద్దామని నిర్ణయించుకుని ఈ దొంగతనాలకు పాల్పడుతున్నారు. వీరి నుంచి 272 కేజీల కాపర్ వైర్, రూ.3,24,700 నగదు, ఒక మోటార్ సైకిల్ పోలీసులు స్వాధీనం చేసుకుని ఇద్దరు నిందితులను అరెస్టు చేసి రిమాండ్ కు పంపగా, మిగిలిన నిందితులు పరారీలో ఉన్నారు. నిందితులను పట్టుకుని రాష్ట్రంలోని వివిధ జిల్లాలో 185 కేసులను ఛేదించి ప్రాపర్టీ రికవరీ చేసిన విషయంలో కీలక పాత్ర వహించిన తొగుట సిఐ లతీఫ్, కుకునూరుపల్లి ఎస్ఐ శ్రీనివాస్, బేగంపేట ఎస్ఐ మహిపాల్ రెడ్డి, హెడ్ కానిస్టేబుళ్లు మధుసూదన్ రెడ్డి, రమణ, కానిస్టేబుళ్లు రమేశ్, శ్రీకాంత్, భాస్కర్ రెడ్డి, నరేశ్, తిరుపతి, సతీశ్, మజీద్, రత్నాకర్, చంద్రం, స్వప్న, వనిత, ఐటీ కోర్ సిబ్బంది శ్రీకాంత్, రమేశ్ లను పోలీసు కమిషనర్ డాక్టర్ బి. అనురాధ అభినందించి నగదు రివార్డు అందజేశారు.

# మృతుల, క్షతగాత్రుల కుటుంబాలకు పరామర్శ

- ఆపన్న హస్తం అందించిన మేజర్ గూడూరు మాజీ సర్పంచ్ నునావత్ రమేష్ నాయక్



పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- జులై 12. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):- మహబూబాబాద్ జిల్లా, గూడూరు మండల కేంద్రానికి చెందిన, రేషన్ డీలర్ రాయపురం సారయ్య అనారోగ్యంతో ఇటీవల మృతి చెందగా, వారి సహృహానికి వెళ్లి , చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించి, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియపరుస్తూ.. సహాయంగా 50 కేజీల బియ్యాన్ని అందజేశారు. అదేవిధంగా గూడూరు గ్రామపంచాయతీ పరిధిలోని ఎస్సీ కాలనీకి చెందిన కొమ్ముల శ్రీను అనారోగ్యాలతో మృతి చెందగా, అక్కడికి వెళ్లి పార్థివదేహానికి నివాళులు అర్పించి, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, దహన సంస్కారాలకు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. తధానంతరం గూడూరు గ్రామపంచాయతీ పరిధిలోని చంద్రుగూడెం కు చెందిన ఎర్ర యాకూబ్ ,చిట్టిబాబు, కలకత్తా తండా కు చెందిన విజయ్ క్షతగాత్రులను, గూడూరు మేజర్ గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్, మాజీ ఎంపీపీ నూనావత్ రమేష్ నాయక్ వారి స్వగృహాలకు వెళ్లి పరామర్శించారు. వారితో పాటుగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కన్నబోయిన వెంకన్న, కోరే కుమార్ స్వామి, మండల మల్లేష్ యాదవ్, హెచ్. శివ, పెసరి శివ, ఐలబోయిన సమ్మక్క, గోపగాని యాదగిరి గౌడ్, పులి నరసయ్య గౌడ్, నూకల శ్రీనివాస్, భాష పోయిన శ్రీకాంత్, పెసర నాగ స్వామి, గడియల రాజు, బండారి యుగం ధర్, తదితరులు పాల్గొన్నారు.





# ప్రజా సమస్యల పరిష్కారానికై సిపిఐ పోరాటం

■ సిపిఐ జిల్లా కార్యదర్శి కె విజయ రాములు

**వనపర్తి జిల్లా ఆత్మకూర్ తెలంగాణ పత్రిక జూలై 12:** పాలకుల వైఫల్యాలను ఎండగడుతూ ప్రజా సమస్యల పరిష్కారానికి సిపిఐ శ్రేణులు పోరాటం నిర్వహించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి కె విజయ రాములు పిలుపునిచ్చారు. అమరచింత మండల కేంద్రంలోని పద్మశాలి ఫంక్షన్ హాల్ లో జరిగిన సిపిఐ మండల మహాసభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన పార్టీ నిర్మాణం పై కార్యకర్తలతో మాట్లాడారు. గ్రామాల్లో సిపిఐ ఉద్యమాలను బలోపేతం చేసి పార్టీ నిర్మాణానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. మూడు సంవత్సరాలకు ఒకసారి జరిగే మండల మహాసభలో ఆయన పార్టీ నిర్మాణం గురించి సుదీర్ఘంగా ప్రసంగించారు. మిగతా రాజకీయ పార్టీలకు సిపిఐ కి తేడా ఉందని ఓట్ల కోసం రాజకీయం చేసే పార్టీ సిపిఐ కాదని ఆయన అన్నారు. కేంద్ర రాష్ట్ర పరిపాలనలో ప్రజలు ఎదుర్కొంటున్న కష్టాలను గుర్తించి వాటి పరిష్కారానికై సిపిఐ కృషి చేస్తుందని అన్నారు. గ్రామాలలో పార్టీని పటిష్ట చేసేందుకు సమస్యలను గుర్తించి






ఉద్యమాలు చేస్తూ పార్టీ నిర్మాణాన్ని సంస్థాగతంగా పెంచాలని సిపిఐ శ్రేణులకు పిలుపునిచ్చారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారెంటీ ల అమలుకు కృషి చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని డిమాండ్ చేశారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం వచ్చిన ఈ 12 సంవత్సరాల కాలంలో మైనారిటీలకు దళితులకు బీసీలకు రక్షణ లేకుండా పోయిందని ఆరోపించారు. ప్రభుత్వ రంగాన్ని ప్రైవేటుపరం చేసి బిజెపి ప్రభుత్వం విదేశీ కార్పోరేట్లకు అమ్ముడుపోయిందని ఆరోపించారు. ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేస్తుందని అన్నారు. అన్ని ప్రభుత్వ సంస్థలను ప్రైవేట్ రంగానికి అప్పజెప్పి ఈ దేశాన్ని అప్పుల పాలు చేస్తుందని ఆరోపించారు. కార్మికులకు కర్షకులకు మోడీ ప్రభుత్వం తీరని అన్యాయం చేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. నాలుగు లేబర్ కోడ్ల ను తెచ్చి రైతులకు తీరని అన్యాయం చేసిందని అన్నారు. అంతకుముందు సిపిఐ జిల్లా సీనియర్ నాయకులు శ్యాంసుందర్ అరుణ పతాకాన్ని ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి అబ్రహం పట్టణ కార్యదర్శి రవీందర్, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు శ్రీహరి, టౌన్ గోపాలకృష్ణ రమేష్ కార్యదర్శి భాస్కర్ జిల్లా కార్యదర్శి ఎండి కుతుబ్ తదితరులు పాల్గొన్నారు.

# యూరియా కోసం రైతుల తిప్పలు

■ పనులు వదులుకొని బస్తాల కోసమే సహకార సంఘాల సెంటర్ల వద్ద పడిగాపులు

**పరకాల నియోజకవర్గం జులై 12 తెలంగాణ పత్రిక :**గీసుకొండ మండలంలోని ఎల్కుర్తి హవేలీ గ్రామంలోని సహకార సంఘం వద్ద 445 బస్తాలకు దాదాపు 2000 మందికి పైగా రైతులు ఉదయం5 గంటల నుండి పడిగాకులు కాశారు. యూరియా కోసం రైతులు అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు మృగశిర కార్తీకి ముందే పెద్ద వర్షాలు కురవడంతో రైతులు మొక్కజొన్న పత్తి సోయా తదితర విత్తనాలు వేశారు విత్తనాలు మొలకెత్తడంతో పంటలకు వేసేందుకు యూరియా కోసం రైతులు ప్రాథమిక సహకార సంఘాల వద్ద పడి కాపులు కాస్తున్నారు మరోవైపు ఫెర్టిలైజర్స్ షాపుల్లో యూరియా ఉన్న కావాలంటే నానో యూరియా కొంటేనే యూరియా ఇస్తామని షాపు యజమానులు షరతులు పెడుతున్నారని . ఈ విధంగా యూరియా కోసం అవసరం లేని మందులను షాపు యజమానులు కొనిపిస్తున్నారని రైతులు




ఆవేదన చెందుతున్నారు. దీంతో సొసైటీల వద్ద రైతులు యూరియా కోసం రైతులు అష్ట కష్టాలు పడుతున్నారు నిత్యం పిఏసిఎస్ల వద్ద బారులు తీరుతున్నారు ఉదయం నుంచి సాయంత్రం వరకు నిరక్షించిన యూరియా దొరక్క అవస్థలు పడుతు పడిగాపులు కాస్తున్నారు. పంట ప్రారంభ దశలోనే ఇలా కొరత ఏర్పడితే చివరి వరకు పరిస్థితి ఏంటని రైతులు అధికారులను ప్రశ్నిస్తున్నారు. గీసుకొండ మండలంలో పంట సాగయ్యే భూమి 21485 ఎకరాల విస్తీర్ణంలో రైతులు పంటలు సాగు చేస్తున్నారు.ప్రాథమిక సహకార సంఘాలు సబ్ సెంటర్లతో కలిపి 5- 1 అగ్రోస్ ,3 ఒడిసి ఎమ్మెస్ మొత్తం9ఉన్నాయి కానీ ఒడిస్ఎంఎస్ కు ఇప్పటివరకు ఒక్క లోడు కూడా కేటాయించలేదు సహకార సంఘాలకు మాత్రమే 8880 యూరియా బస్తాలు వచ్చాయి ఇవి సరిపోక అరకోర బస్తాలతో రైతులు ఇక్కట్లు పడుతున్నారు.అగ్రికల్చర్ శాస్త్రవేత్తలు చెప్పిన ప్రకారం మొక్కజొన్న ఎకరాకు 4 నుండి 5 బస్తాలు, పత్తికి ఎకరాకు 3 బస్తాలు, పాడికి 2 బస్తాల చొప్పున మండలానికి 56000 బస్తాల యూరియా వస్తనే కానీ ఈ క్రాపుకు సరిపోతుంది. వీటిని సహకార సంఘాల ద్వారా రైతులకు అందిస్తేనే గాని రైతుకు లాభం జరుగుతుంది కానీ ప్రైవేటు డీలర్లకు అప్పగిస్తే యూరియా బస్తాలు నిల్వ ఉంచుకొని లింకుల పేరుతో రైతులకు అవసరం లేని మందులను కొంటేనే యూరియా బస్తా ఇవ్వడం జరుగుతుందని . ఇప్పటికైనా ప్రభుత్వం చొరవ తీసుకొని రైతులకు సరిపోయేంత యూరియాని సహకార సంఘాలే కాకుండా ఒడిస్ఎంఎస్ లకు కూడా దిగుమతి చేసి పంటలకు ఇబ్బంది కాకుండా చూడాలని రైతులు ప్రభుత్వాన్ని కోరారు.

# శ్రీ మహంకాళి అమ్మకు బోనాలు సమర్పించిన పలు సంఘాల కుల బాంధవులు

**గంభీరావుపేట తెలంగాణ పత్రిక జులై 12 :**రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలో శనివారం రోజున రెడ్డి సంక్షేమ సంఘం, గౌడ సంఘం, వాల్మీకి సంఘం కుల బాంధవులు ఆషాడ మాసం పురస్కరించుకొని శ్రీ మహంకాళి దేవికి బోనాలు సమర్పించారు అన్ని సంఘాల కుల బాంధవులు అమ్మవారిని సమృద్ధిగా వర్షాలు కులవాలని పిల్లా, జెల్లా, పాడిపంట, వ్యాపారాలతో పాటు ఆయురారోగ్యాలతో ఉండేలా సల్లంగా చూడాలని కోరుతూ మొక్కులు చెల్లించుకున్నారు ఈరోజు మండల కేంద్రంలో ఒక పండుగ వాతావరణం సంతరించుకుంది శ్రీ మహంకాళి అమ్మ బోనాలు ప్రధాన వీధుల గుండా డప్పు చప్పులతో పోతురాజుల విన్యాసాలతో



శివసత్తుల పూనకాలాతో ఊరేగింపుగా దేవాలయం వరకు చేరుకొని బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు ఈ



కార్యక్రమంలో కుల బాంధవులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# అర్హతకి మించిన వైద్యం చేసిన ఆర్. ఎం. పి క్లినిక్ సీజ్

■ అనధికార వైద్యం ప్రమాదకరం: డి ఎం హెచ్ ఓ. హెచ్చరిక

**బోథ్, జులై 12,తెలంగాణ పత్రిక :**ఈరోజు గౌరవ జిల్లా కలెక్టర్ ఆదేశాను సారంఅదిలాబాద్ జిల్లా బోథ్ మండలంలోని పొచ్చర గ్రామ సబ్‌సెంటర్‌ను జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ నరేందర్ రాథోడ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీలో జిల్లా మలేరియా నివారణ అధికారి డాక్టర్ ఎం. శ్రీధర్, స్థానిక మెడికల్ ఆఫీసర్ డాక్టర్ నవీన్ రెడ్డి పాల్గొన్నారు.సబ్‌సెంటర్‌లో రికార్డులను పరిశీలించిన అధికారులు సిబ్బందికి పలు సూచనలు చేశారు.విధులకు కచ్చితంగా సమయానికి హాజరుకావడం, అన్ని రికార్డులను సరిగ్గా నిర్వహించడం, సీజనల్ వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించడం, ప్రతి శు



క్రవారం డ్రై డే నిర్వహించడం వంటి అంశాల్లో చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఈ సందర్భంగా అధికారులు గ్రామ ప్రజలతో మాట్లాడి, మలేరియా, డెంగ్యూ వంటి సీజనల్ వ్యాధుల నివారణపై వివరించారు. ప్రభుత్వ దవాఖానలను వినియోగించుకోవాలని, అర్హత కలిగిన వైద్యుల వద్దే వైద్యం పొందాలని సూచించారు.తదుపరి, గ్రామంలో అనధికారంగా పనిచేస్తున్న ఓ ఆర్. ఎం. పి క్లినిక్‌ను సీజ్ చేశారు. ఆర్. ఎం. పి అనధికార వైద్యులు ఎక్కువగా నొప్పి ఇంజెక్షన్లు, స్టెరాయిడ్లు, యాంటీబయాటిక్స్ వంటి మందులు వినియోగించటం వల్ల కిడ్నీ ఫెయిల్యూర్ వంటి తీవ్రమైన సమస్యలు వస్తున్నాయి," అని అధికారులు తెలిపారు.ఆర్. ఎం. పి లకు కేవలం ప్రాథమిక వైద్యం (ఫస్ట్ ఎయిడ్) మాత్రమే అనుమతించబడిందని, ఆ దాటితే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు."మీ ఆరోగ్యం మీ బాధ్యత. ప్రభుత్వ ఆసుపత్రులను ఉపయోగించండి. సరైన వైద్యుల దగ్గర మాత్రమే చికిత్స తీసుకుని ఆరోగ్యంగా ఉండండి" అని అధికారులు ప్రజలకు సూచించారు.

# అట్టహాసంగా ఆల్ ఇండియా చెస్ పోటీలు ప్రారంభం

■ 600 మందికి పైగా క్రీడాకారులు హాజరు

**కరీంనగర్ టౌన్,రాపాక శంకర్, జూలై12(తెలంగాణ పత్రిక):** కరీంనగర్ వేదికగా జీనియస్ చెస్ అకాడమీ ఆధ్వర్యంలో డెమొక్రటిక్ చెస్ ఫెడరేషన్ సహకారంతో కరీంనగర్ లోని వీ కన్వెన్షన్ లో శనివారం 3వ ఆల్ ఇండియా జూనియర్, ఓపెన్ చెస్ చాంపియన్షిప్ 2025 పోటీలు అట్టహాసంగా ప్రారంభమయ్యాయి.ఈ పోటీలకు వివిధ ప్రాంతాల నుంచి సుమారు 600 మందికి పైగా క్రీడాకారులు హాజరయ్యారు. హాజరైన క్రీడాకారులకు స్విస్ లీగ్ పద్ధతిలో 8 రౌండ్ల వరకు పోటీలను నిర్వాహకులు ఏర్పాటు చేయగా తొలి రోజున నాలుగు రౌండ్ల వరకు పోటీలను నిర్వహించారు. అంతకుముందు ఈ పోటీలను జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి బి శ్రీనివాస్ గౌడ్, ఉద్యోగుల సంఘం అధ్యక్ష కార్యదర్శులు దారం శ్రీనివాస్ రెడ్డి, సంగం లక్ష్మణ్ , తెలంగాణ ఒలంపిక్ సంఘం సంయుక్త కార్యదర్శి గసిరెడ్డి జనార్దన్ రెడ్డి లు హాజరై జ్యోతి ప్రద్యులను చేసి తొలి ఎత్తును వేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కరీంనగర్ అంటేనే క్రీడా పోటీల నిర్వహణకు, క్రీడాకారులకు నిలయం అని అన్నారు. జాతీయస్థాయి చెస్ పోటీలకు ఆతిథ్యం ఇవ్వడం గర్వంగా ఉందని పోటీలను ఘనంగా నిర్వహిస్తున్న నిర్వాహకులను ఈ సందర్భంగా వారు అభినందించారు. చదరంగం క్రీడ విద్యార్థుల మెదస్సుకు పదను పెడుతుందన్నారు.చెస్ లో రాణించిన విద్యార్థులు అన్ని రంగాల్లో రాణిస్తారు అన్నారు. ప్రస్తుత కాలంలో విద్యార్థులందరూ విశ్వనాథన్ ఆనంద్, గుకేష్, ప్రజ్ఞానంద్,






అర్జున్ ఎరిగేసి, కోనేరు హంపి లాంటి మహోన్నత వ్యక్తులను స్ఫూర్తిగా తీసుకొని ఎదగాలని సూచించారు. పోటీల నిర్వాహకులు జీనియస్ అకాడమీ డైరెక్టర్ కోచ్ కంకటి అనూప్ కుమార్ మాట్లాడుతూ అందరి సహకారంతో కరీంనగర్ లో మూడవసారి ఆల్ ఇండియా స్థాయిలో పోటీలను నిర్వహించినట్లు తెలిపారు. ఉమ్మడి జిల్లాలో చెస్ క్రీడకు క్రేజ్ తెచ్చేందుకే ప్రతి సంవత్సరం పోటీలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ పోటీల్లో విజేతలుగా నిలిచిన క్రీడాకారులకు సుమారు లక్ష రూపాయల పైగా నగదు పురస్కారాలను అందజేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జీనియస్ చెస్ అకాడమీ వ్యవస్థాపకులు కంకటి కనకయ్య, కోఆర్డినేటర్ సృజన్ కుమార్, చీఫ్ ఆర్బిటర్ బొల్లం సంపత్, ఉష టేబుల్ టెన్నిస్ క్రీడా సంఘాల కార్యదర్శులు భార విద్యాసాగర్, దారం గౌతమ్ రెడ్డి, జిల్లా ప్రైవేట్ వ్యాయామ విద్య ఉపాధ్యాయుల సంఘం అధ్యక్షులు శ్రీధర్ గౌడ్ లతోపాటు నూనె సాయి కృష్ణ, తాటిపల్లి సతీష్ బాబు, క్రీడాకారులు, తల్లిదండ్రులు , పీ ఈ టీ లు తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుండి బి జె పి బూతుస్థాయి కమిటీల ఎన్నిక



**మఠంపల్లి, జూలై 12(తెలంగాణ పత్రిక) :**సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండల పరిధిలోగల గ్రామాలలో భారతీయ జనతా పార్టీ బూతుస్థాయి కమిటీల నిర్మాణం జరుగుతుందని పార్టీ మండల ప్రధానకార్యదర్శి రావుల హుస్సేన్ గౌడ్ తెలిపారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ పార్టీలోని వివిధ హోదాల్లో ఉన్న మోర్చా నాయకులు, కార్యకర్తలు, మండల పార్టీ భాద్యులు హాజరుకావాలని కోరారు.

# ఆలయాన్ని మరింత అభివృద్ధి పరచాలి

■ బిజెపి జిల్లా కార్యదర్శి మాజీ కౌన్సిలర్ పొట్టి రాములు,బార్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ, న్యాయవాది పొట్టి శ్రీనివాస్

■ శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో ఘనంగా అన్నదాన కార్యక్రమం



**ఇబ్రహీంపట్నం జూలై 12 (తెలంగాణ పత్రిక):-**ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీలో గల శ్రీ స్వయంభు లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానంలో ప్రతి శనివారం నిర్వహించే అన్నదానంలో భాగంగా శనివారం బిజెపి జిల్లా కార్యదర్శి,మాజీ కౌన్సిలర్ పొట్టి రాములు,బార్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ,ప్రముఖ న్యాయవాదులు పొట్టి శ్రీనివాస్ సోదరుల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా పొట్టి రాములు మాట్లాడుతూ....లక్ష్మీ నరసింహ స్వామి చాలా మహిమాన్వితమైన దేవుడని ప్రతి శనివారం ఒక జాతరల అశేష సంఖ్యలో ప్రజలు భక్తులు స్వామివారి దర్శనాలు చేసుకోవడం నిజంగా సంతోషించదగ్గ విషయమని అన్నారు.భక్తులు ప్రజలందరూ కలిసి ఆలయాన్ని మరింత అభివృద్ధి చేయాలని,అదేవిధంగా భవిష్యత్తులో ఆలయ అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని ఆయన అన్నారు.ఈ యొక్క కార్యక్రమంలో భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# రోజురోజుకు పెరుగుతున్న దొంగతనాలు

■ జమ్మికుంటలో వరుస దొంగతనాల తో భయపడుతున్న ప్రజలు

■ నగల షాపుల చోరీ బంగారం వెండి అపహరణ

■ ఘటన స్థలాన్ని పరిశీలించిన ఎసిపి మాధవి, సిఐ రామకృష్ణ క్లూస్ టీం






**జమ్మికుంట జూలై 12 (తెలంగాణ పత్రిక) :**జమ్మికుంట పట్టణంలోని ధనాల కొండయ్య కాంప్లెక్స్ లో గల బ్రాండ్ కళ్యాణ్ జువెలర్స్ లో శుక్రవారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు గడ్డపారతో షాపు షట్టర్ తొలగించి షాపులో ఉన్న మూడు తులాల బంగారం నాలుగు కేజీల వెండిని అపహరించినట్లు షాప్ యజమాని భోగం వంశీకృష్ణ పోలీసులకు ఫిర్యాదు చేశారు. దొంగతనం జరిగిన స్థలాన్ని కరీంనగర్ క్లూస్ టీం ఇన్స్పెక్టర్ స్వర్ణ జ్యోతి తన సిబ్బందితో కలిసి పరిశీలించారు. ఘటన స్థలానికి డాగ్ స్క్వాడ్ తో పాటు హుజురాబాద్ ఏసిపి వాసంశెట్టి మాధవి పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. అనంతరం సిఐ మాట్లాడుతూ వ్యాపారస్తులు తప్పనిసరిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు.
త్వరలోనే దొంగలను పట్టుకుంటామని అనుమాన స్పదంగా ఎవరైనా వ్యక్తులు కనబడితే పోలీసులకు సమాచారం అందించాలని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు. రాత్రిపూట పట్టణంలో మరింత బందోబస్తు పెంచుతామని తెలిపారు.

# ఈ కాలనీ అంటే పట్టింపు లేదు పట్టించుకోరా

**రంగారెడ్డి జూలై 12 (తెలంగాణ పత్రిక):-** రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్ మెట్ మండలంలోని తుర్కయంజాల్ మున్సిపాలిటీలో ఏవినగర్ 4 లో నివాసముంటున్న కాలనీవాసులు ఎన్నిసార్లు అటు రాజకీయ నాయకులకు,అధికారులకు చెప్పిన గాని రోడ్లు,డ్రైనేజీ పనులను పట్టించుకోవడం లేదంటూ కాలనీలో ఉన్న ఓనర్స్ అందరూ



శనివారం రోజు రోడ్లపై మట్టి పోయించుకొని రోడ్లు మరమ్మతులు చేసుకున్నారు.ఈ సందర్భంగా కాలనీ వాసులు మాట్లాడుతూ రోడ్లు,డ్రైనేజీ మరమ్మత్తుల కోసం ప్రజా ప్రతినిధులు,అధికారుల చుట్టూ తిరిగి ఎన్నిసార్లు విన్నవించుకున్నప్పటికీ ప్రయోజనం లేకపోవడంతో తామే సొంతంగా రోడ్డును బాగు చేసుకుంటున్నట్లు కాలనీవాసులు తెలిపారు.అనంతరం ప్రభుత్వం,అధికారులు తీరుపై అసహనం వ్యక్తం చేశారు.రేపు రాబోయే ఎలక్షన్ లో ఏ రాజకీయ పార్టీ నాయకులు వచ్చినా వాళ్లకు తమ ఏవి నగర్ 4 లోని కాలనీవాసులు తగిన బుద్ధి చెప్తామంటూ వాపోయారు.

# స్నేహితుని కుటుంబానికి ఆర్థిక సహకారాన్ని అందించిన బాల్యమిత్రులు



**మంగపేట జులై 12 (తెలంగాణ పత్రిక) :**పది రోజుల క్రితం అనారోగ్య కారణంగా వేణు మృతి చెందిన విషయం తెలుసుకున్న బాల్యమిత్రులు తన స్నేహితుని కుటుంబానికి తమ వంతు ఏమైనా సహాయం చేయాలి అని అనుకున్నారు. స్నేహమంటే బ్రతికుండగా చటపటలేసుకొని తిరుగడం కాదు స్నేహితులు మరణించిన తర్వాత కూడా తన కుటుంబానికి అండగా ఉండాలని నిర్ణయించుకున్న బాల్యమిత్రులు తమ తో పాటు చదువుకున్న మిత్రులందరిని కలుపుకొని మృతి చెందిన వేణు కుటుంబ సభ్యులకు 20 వేల రూపాయల ఆర్థిక సహకారాన్ని అందించారు. భవిష్యత్తులో కూడా తమ, స్నేహితుని కుటుంబానికి ఏ విషయంలో ఎలాంటి సహకారం కావాలన్నా చేయడానికి మేము సిద్ధంగా ఉన్నారని వారికి మనోధైర్యాన్ని కల్పించారు. ఈ కార్యక్రమంలో యగ్గడి అర్జున్, గంట దేగరాజు, కన్నం సంపత్,
దామా శ్రీను, అల్లె సదనందం, చిలకమర్రి ప్రవీణ్, రాధాకృష్ణ, చిరంజీవి, మల్లయ్య, పూజారి సందీప్, చిలకమర్రి శివ,స రిత, సురేందర్,మాధవి, మీసా ప్రవీణ్, నవీన్, సతీష్, రజిత, ప్రకాష్ పీ సరిత తదితరులు పాల్గొన్నారు.

## దొడ్డ నారాయణ రావు అంతిమ యాత్రలో పాల్గొన్న ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి



**కోదాడ : జూలై 12 :**తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటయోధుడు, మాజీ రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు, సీనియర్ కమ్యూనిస్టు నాయకుడు, ఉమ్మడి నల్లగొండ జిల్లా సిపిఐ మాజీ కార్యదర్శి దొడ్డ నారాయణరావు మృతి బాధాకరమని ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి అన్నారు. చిలుకూరులోని దొడ్డ నారాయణ రావు పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులర్పించి అంతిమ యాత్రలో పాల్గొన్నారు.వారితో పాటు కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకులు మండల కార్యకర్తలు తదితరులు పెద్దలు పాల్గొన్నారు.

RNI No. APTEL/2008/23088
తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా విజన్
Epaper.Telanganapatrika.in



# డ్రై డీఎస్ఆర్ పద్ధతిలో వరి సాగు లాభదాయకం

- డ్రై డీఎస్ఆర్ పద్ధతి భవిష్యత్ సాగు విధానాలకు మార్గదర్శకం
- సాయికుమార్, డాక్టర్ రెడ్డి ఫౌండేషన్ ఏరియా మేనేజర్, సిద్దిపేట జిల్లా





**నంగునూరు, జులై 12 (తెలంగాణ పత్రిక):** భూమిని బురద చేయకుండా నేరుగా దుక్కిలో వరి విత్తనాన్ని వేయడం లాభదాయకమని డాక్టర్ రెడ్డి ఫౌండేషన్ సిద్దిపేట జిల్లా ఏరియా మేనేజర్ సాయికుమార్ తెలిపారు. సిద్దిపేట జిల్లా నంగునూరు మండలంలోని రాంపూర్ గ్రామంలో లింగా రెడ్డి, తిరుపతి రెడ్డిలకు వ్యవసాయ క్షేత్రంలో శనివారం డాక్టర్ రెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో డ్రై డీఎస్ఆర్ పద్ధతిలో మెట్ట వరి సాగు డెమో కార్యక్రమం నిర్వహించారు. ఈ పద్ధతిలో భూమిని బురద చేయకుండా, నేరుగా పొడి దుక్కిలోనే వరి విత్తనంతో పాటు ఎరువుని ఒకేసారి యంత్ర పరికరం ద్వారా వరి సాగు చేశారు. ఈ సందర్భంగా సిద్దిపేట జిల్లా ఏరియా మేనేజర్ సాయికుమార్ మాట్లాడుతూ డ్రై డీఎస్ఆర్ పద్ధతిలో కూలీల ఖర్చు లేకుండా, తక్కువ నీటి వినియోగంతో వరి సాగు చేయవచ్చునని తెలిపారు. సాంప్రదాయ పద్ధతితో పోలిస్తే దొడ్డు రకాలకు 10-12 కిలోలు, సన్న రకాలకు 8-10 కిలోల రకాలకు విత్తన మోతాదు మాత్రమే పడుతుందన్నారు. దీనివల్ల రైతులు ఒక్కో ఎకరానికి రూ.8,000 నుండి రూ.10,000 వరకు ఖర్చు ఆదా చేసుకోవచ్చని చెప్పారు.
ఈ విధానం భవిష్యత్ సాగు విధానాలకు గొప్ప మార్గదర్శకంగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నంగునూరు , కోహెడ మండల కమ్యూనిటీ ఫెసిలిటేటర్ కందికట్ల భార్గవి, పలువురు రైతులు పాల్గొని, ఈ ఆధునిక పద్ధతిపై అవగాహన పొందారు.

# బీసీలకు 42% రిజర్వేషన్ అమలుపై హర్షం వ్యక్తం చేసిన వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాజేంద్ర ప్రసాద్ యాదవ్



**తెలంగాణ పత్రిక శ్రీరంగాపూర్ మండల్ జులై 12:** తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం చారిత్రాత్మకంగా 42 శాతం బీసీ రిజర్వేషన్లతో స్థానిక సంస్థల ఎన్నికల వైపు అడుగుపెట్టడం ఒక విప్లవాత్మక నిర్ణయం అని వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అన్నారు. ఈ చారిత్రాత్మక నిర్ణయాన్ని అమలు పరచేందుకు కృషి చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, అలాగే మంత్రివర్గ వర్గ సభ్యులందరికీ పేరు పేరునా ధన్యవాదాలు తెలియజేశారు. క్యాబినెట్ సమావేశంలో బీసీ రిజర్వేషన్ల అమలుకు అవసరమైన ఆర్డినెన్స్ తీసుకురావాలని ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని ఆయన స్వాగతించారు. 2018 చట్టాన్ని సవరించి బీసీలకు న్యాయం చేసే దిశగా ప్రభుత్వం చేసిన ప్రకటనను ఆయన సామాజిక విప్లవానికి నాందిగా అభివర్ణించారు. ఏఐసీసీ అగ్రనేత శ్రీ రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్రలో చేసిన జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు పెంచాలి అన్న డిమాండ్‌ను దేశంలో తొలిసారిగా తెలంగాణ రాష్ట్రంలోనే అమలు చేస్తున్నందుకు గర్వంగా ఉంది అని రాజేంద్ర ప్రసాద్ యాదవ్ అన్నారు. తెలంగాణ సమాజం, ముఖ్యంగా బీసీ సామాజిక వర్గం, సామజిక న్యాయం కోసం పోరాడుతున్న కాంగ్రెస్ పార్టీకి అండగా నిలవాలని రాజేంద్ర ప్రసాద్ యాదవ్అన్నారు.

# నేడు విద్యుత్ అంతరాయం

**అనంతగిరి : జూలై 12 :**నేడు అనంతగిరి మండలం చనుపల్లి సబ్ స్టేషన్ లో 11 కెవి త్రిపురారం ఫీడర్ మీద చెట్టు కొమ్మలు తొలగించవలసి ఉన్నందున ఉదయం10 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు త్రిపురారం గ్రామానికి మరియు వ్యవసాయ మోటార్లకు విద్యుత్ సరఫరా లో అంతరాయం ఉంటుంది కావున విద్యుత్ వినియోగదారులు సహకరించగలరని అనంతగిరి ఏ ఈ ప్రకటనలో తెలిపారు.

# దశ దిన కార్య క్రమానికి హాజరైన నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి



**నల్లబెల్లి జులై 12 తెలంగాణ పత్రిక :**నల్లబెల్లి మండలం నంది గామ గ్రామానికి చెందిన బిఆర్ ఎస్ పార్టీ నాయకుడు కాను గంటి సుమన్ తండ్రి సమ్మయ్య గుండె పోటు తో మృతి చెందగా శనివారం రోజు వారి దశ దిన కర్మ లో పాల్గొని వారి పోటో కు పూల మాల వేసి నివాళులు అర్పించి తర్వాత ఇటీవల అనారోగ్యం తో మరణించిన నత్తి శ్యామ్ తండ్రి గారైన నత్తి రాజయ్య కుటుంబ సభ్యులను పరామర్శించిన నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి వారి తో పాటు టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు డాక్టర్ బానోత్ సారంగపాణి , ప్యాక్స్ చైర్మన్ చెట్టుపల్లి మురళీధర్ గ్రామ పార్టీ అధ్యక్షులు గండు శ్రీధర్, ప్రధాన కార్యదర్శి మేడిపల్లి శంకరయ్య, మాజీ సర్పంచ్ నాగుల గాని నాగేశ్వరరావు, మాజీ గ్రామ పార్టీ అధ్యక్షుడు కంది కొండ రాములు, ఆర్ఎస్ఎస్ మాజీ కోఆర్డినేటర్ జంగిలి వెంకట్రాజు,
మాజీ ఉపసర్పంచ్ మేడి పల్లి వెంకట్రాజ్యం, క్రీస్తోజు బ్రహ్మచారి, గుగులోతు రఘు, భూక్య సీతారాం, అడ్డరాజు, గాజుల పాటి బిక్షపతి, జంగిలి రాజు, జంగిలి శంకరయ్య, హింగే లింగమూర్తి , సామల మైనర్ బాబు, మోర్తాల నేతాజీ , సంఘ రఘు, అడ్డ బాబు, దూడల రాజేష్, భూక్య వీర, గూగులోతు స్వామి, నమిండ్ల కమలాకర్, నత్తి ఆకాష్, ఆంగోతు కన్నయ్య, గుగులోతు సూరయ్య తదితరులు పాల్గొన్నారు.

# నేడు షబ్బీర్ అలీ దోమకొండకు రాక



**కామారెడ్డి ,జులై 12,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) :**కామారెడ్డి జిల్లా దోమకొండ మండల కేంద్రంలో ప్రతి ఏటా వైభవంగా జరిగే మహంకాళి బోనాల పండుగలో పాల్గొనుటకు ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ ఆదివారం రోజు దోమకొండ మండల కేంద్రానికి వస్తున్నట్లు టౌన్ కాంగ్రెస్ అధ్యక్షులు సీతారాం మధు తెలిపారు ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ టౌన్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు

# పల్లెల్లో పడకేసిన పారిశుధ్యం



**గంగాధర జులై 12 (తెలంగాణ పత్రిక) :** గంగాధర మండలం బూరుగుపల్లి గ్రామంలో మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్ శనివారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా తనూ మాట్లాడుతూకాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డ తర్వాత గ్రామాలన్నీ నిర్వీర్యం అయ్యాయని తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించక గ్రామాల్లో సర్పంచ్ లు లేక గ్రామాల్లో చెత్త చెదారం మురికి కాలవల్లో నిల్వ దోమలు నాట్యం చేసే పరిస్థితి నెలకొన్నది అని అన్నారు.రేవంత్ రెడ్డి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం కారణంగా తెలంగాణ రాష్ట్రం లో పల్లెలు అంధకారం అయ్యాయి అని తెలిపారు. బి ఆర్ఎస్ హాయంలో పల్లె ప్రగతికి, వైకుంఠ ధామలకు పెద్ద పీట వేశారని అన్నారు. గతంలో ఒక మనిషి చనిపోతే భూమి లేని వారు ఎక్కడ కాల్చాలో తెలియని పరిస్థితి కానీ 2014 తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాతతర్వాత ప్రతి గ్రామానికి వైకుంఠ ధామాలు ఏర్పాటు చేసి ప్రతి ఒక్కరి దహన సంస్కారాలు చేసుకునేలా చేసిన ప్రభుత్వం బి ఆర్ ఎస్ ప్రభుత్వం అని అన్నారు. 2014 ముందు తెలంగాణ వ్యాప్తంగా 89 ట్రాక్టర్లు మాత్రమే ఉండేవి అని అన్నారు. హరితహారం పేరుతో రోడ్డుకు ఇరువైపులా చెట్లను నాటి వాటిని కాపాడేందుకు 12,769 ట్రాక్టర్లను కొనుగోలు చేసి చెట్లకు వాటికి నీరు పోసి కాపాడుకున్నామని తెలిపారు. హరితహారం అనేది దేశంలోనే రోల్ మోడల్ గా నిలిచిపోయిందని తెలిపారు మానవ జీవకోటికి ఆధారమైన ప్రాణవాయువును పక్షులకు మనుషులకు జీవకోటికి అందించమని తెలిపారు అలాగే మిషన్ భగీరథ ద్వారా ప్రతి ఇంటికి త్రాగునీరు అందించామని పల్లె దావకానులు ఏర్పాటు చేశామని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయిన తర్వాత 15 వేల రైతుబంధు ఇస్తామని చెప్పి రైతులను మోసం చేశారని అన్నారు. ప్రజాపాలన అని పేరు చెప్పి అందలం ఎక్కిన రేవంత్ రెడ్డి వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ నాయకులు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్రంలో బీసీ సోదరులకు స్థానిక సంస్థల ఎన్నికల 42% రిజర్వేషన్ కల్పించిన సందర్భంగా కాంగ్రెస్ నాయకులకు పాలాభిషేకం

- లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఆశయ సాధనలో భాగంగా తెలంగాణ రాష్ట్రంలో బీసీ సోదరులకు స్థానిక సంస్థల ఎన్నికల 42% రిజర్వేషన్ కల్పిస్తూ ముఖ్యమంత్రి అధ్యక్షతన నిర్వహించిన క్యాబినెట్ సమావేశంలో తీర్మానం చేసిన సందర్భంగా..



**కుత్బుల్లాపూర్/జులై/ 12 ( తెలంగాణ పత్రిక ప్రతినిధి లక్ష్మణ్):**ఈరోజు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి మాజీ టీపీసీసీ ప్రధాన కార్యదర్శి నర్సరెడ్డి భూపతి రెడ్డి ఆదేశాల మేరకు 129 డివిజన్ షాపూర్ నగర్ చౌరస్తా లో డివిజన్ అధ్యక్షులు మరి సంతోష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో ఏఐసీసీ అగ్ర నాయకులు రాహుల్ గాంధీ, అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి, ఉప - ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, టిపిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ చిత్రపటానికి పాలాభిషేకం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు సురేందర్ రెడ్డి, శివకుమార్, గురు, కృష్ణారెడ్డి, ఎల్లారెడ్డి, జబ్బర్ పటేల్, సజ్జు, జయరాజ్, మహేష్, యాదమ్మ, అచ్చమ్మ, అన్నపూర్ణ, రమ్య, లలిత, సీత, ధనలక్ష్మి, వరలక్ష్మి, భారతి, ఈశ్వరి, జ్యోతి, పావని తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడిగా కత్తి కిరణ్ గౌడ్

- వర్కింగ్ ప్రెసిడెంట్లుగా పెండ్యాల మధు ముదిరాజ్,బానోతు రాము



**నర్సంపేట జులై 12 తెలంగాణ పత్రిక :**కాంగ్రెస్ పార్టీ నర్సంపేట మండల కమిటీని శనివారం నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆధ్వర్యంలో ఎంపిక చేశారు. మండల పార్టీ అధ్యక్షులుగా లక్నేపల్లికి చెందిన కత్తి కిరణ్ గౌడ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మండల వర్కింగ్ ప్రెసిడెంట్లుగా కమ్మపెల్లికి చెందిన పెండ్యాల మధు ముదిరాజ్,ఆకుల తండాకు చెందిన బానోతు రాము ఎంపిక య్యారు.మండల పార్టీ ప్రధాన కార్యద ర్శిగా గజ్జి రాజు,మండల ఉపాధ్యక్షులుగా బొజ్జ ఐలయ్య,దౌడు భాస్కర్, కార్యదర్శి దూపటి మల్లయ్య, కార్యదర్శులుగా బానోతు రాజు, ఎర్రనం మోహన్, భూక్య శివ, బానోతు యార్య, ప్రచార కార్యదర్శులు పసునూటి వెంకటేశ్వర్లు,కార్యవర్గ సభ్యులు ఆరెల్లి నరేష్ ముదిగొండ బిక్షపతి, జరుపుల భద్రు, బానోతు రమేష్ ,పోలిపెల్లి బిక్షపతి, ధారావత్ రాజు ఎంపికయ్యారు.

# కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడిగా చుక్క రమేష్ గౌడ్



**నర్సంపేట జులై 12 తెలంగాణ పత్రిక :**దుగ్గొండి మండలం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మల్లంపల్లి గ్రామానికి చెందిన చుక్క రమేష్ గౌడ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే మాధవరెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ మండల కమిటీ ఎన్నిక చేశారు. మండల అధ్యక్షులుగా చుక్క రమేష్ గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్లుగా చెన్నూరి కిరణ్ రెడ్డి, ఒలిగె నరసింగారావు, ఇంగోలి రాజేశ్వర్ రావు, ప్రధాన కార్యదర్శి అజ్మీర రవీందర్ నాయక్, ఉపాధ్యక్షులు కామశోభన్ బాబు, నల్ల వెంకటయ్య, కార్యదర్శి అమ్మ రోహిత్, ప్రచార కార్యదర్శి కూరతోట సురేష్, కోశాధికారి జంగిలి రవి, కార్యవర్గ సభ్యులు హుస్సేన్ పల్లి విరాట్, గిన్నె స్వామి,రేవూరి వెంకట్ రెడ్డి,యార రవి, నల్ల యాదవ రెడ్డి, ఎర్ర ఆదిరెడ్డి, వేములపల్లి ఓదేలు, పుపాల శ్రీను, పరుపాటి ప్రభాకర్ రెడ్డి లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

# కుమ్మరి సంఘం ఆధ్వర్యంలో 71000 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేత

- దాతలు ఎవరైనా కుటుంబాన్ని కి సహాయం చేసి ఆదుకోవాలని విజ్ఞప్తి



**తెలంగాణ పత్రిక వలిగొండ మండలం జులై 12 :** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని లింగరాజు పల్లి గ్రామంలో ఇటీవల గుండెపోటుతో మరణించిన గంగ దారి ఉపేందర్ కుటుంబానికి అండగా లింగరాజు పల్లి కుమ్మరి సంఘం మృతుడు గంగాధరి ఉపేందర్ కి ముగ్గురు చిన్న పిల్లలు ఉండడంతో అందరి మనసుని కదిలించింది, ఆ కుటుంబానికి అండగా ఉండాలి లింగరాజు పల్లి కుమ్మరి సంఘం సభ్యులు అందరూ నిర్ణయించి 71000 లు రూపాయలు ఇద్దరి ఆడపిల్లలకు సమానంగా సుకన్య సమృద్ధి యోజన అనే అకౌంట్లో లో డిపాజిట్ చేసి ఆ యొక్క రసీదుని ఆ కుటుంబానికి అందజేయడం జరిగింది.ఈ యొక్క కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ బొడ్డుపల్లి ఉమా కృష్ణ మరియు కుమ్మరి సంఘం అధ్యక్షులు బొడ్డుపల్లి మహేష్ మరియు కుమ్మరి సంఘం సభ్యులు కుల పెద్దలు అందరూ కలిసి అందజేయడం జరిగింది గ్రామంలో ఇంకోవరైన సేవాగుణంతో వారి కుటుంబానికి సహాయం చేసి ఆదుకోవాలని పత్రిక ద్వారా తెలిపినారు.

# వర్షాకాలంలో పిల్లల ఆరోగ్యం పై ప్రత్యేక శ్రద్ధ



**బోథ్, జులై 12,తెలంగాణ పత్రిక :**బోథ్ లోని ఆశ్రమ పాఠశాలలో మెడికల్ క్యాంప్ ఆరోగ్య పాఠశాల ప్రోగ్రాం నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా మెడికల్ ఆఫీసర్ నవీన్ రెడ్డి యం.ఎల్. హెచ్.పి అనూష మాట్లాడుతూ విద్యార్థులకి ఆరోగ్యం,పరిశుభ్రత వర్షకాలంలో వచ్చే వ్యాధుల గురించి వివరించడం జరిగింది ఇందులో ఎ.యన్.యం స్నేహ ఆశ వర్కర్లు ప్రమీల, అరుణ ,శోభ, పుష్ప ఉపాధ్యాయ బృందం లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# బీసీ రిజర్వేషన్లపై కాంగ్రెస్ శ్రేణుల సంబరాలు



**జన్నారం,జూలై,12 :**బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రభుత్వం చారిత్రాత్మక నిర్ణయం తీసుకున్న సందర్భాన్ని పురస్కరించుకొని శనివారం జన్నారం లో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా జన్నారం మండలంలోని పలు ప్రాంతాల్లో జాతీయ రహదారిపై బాణాసంచా కాల్చి స్వీట్లు పంపిణీ చేశారు. కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, బీసీ సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ఫ్లెక్సీలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా జన్నారం మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ముజఫర్ అలీ ఖాన్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గతంలో ఇచ్చిన హామీ మేరకు రాష్ట్రంలో బీసీలకు 42 శాతం రిజర్వేషను ఆర్డినెన్స్ ద్వారా సాకారం చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు రావడం శుభ పరిణామమన్నారు. 42శాతం బీసీ రిజర్వేషన్ల అమలు నిర్ణయం చారిత్రాత్మకమైనదని, దీని వల్ల వల్ల ఆ వర్గాలకు పూర్తిస్థాయిలో న్యాయం జరుగుతుందన్నారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో అణచి వేయబడిన బీసీలకు కాంగ్రెస్ పాలనలో న్యాయం జరిగిందన్నారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న కాలంలో బీసీలకు పెంచిన రిజర్వేషన్లను కేసీఆర్ ముఖ్యమంత్రి అయ్యాక తగ్గించి అన్యాయం చేసిన విషయాన్ని కాంగ్రెస్ నాయకులు గుర్తు చేశారు. బీసీలకు మద్దతుగా కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని చెప్పడానికి రిజర్వేషన్ల పెంపు నిదర్శనమని పేర్కొన్నారు.జన్నారం మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తోపాటు పార్టీ బీసీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఏసీబీ వల లో మరో అవనీతి చేప

- సీసీ రోడ్డు నిర్మాణం ఎంబి రికార్డుల కోసం లంచం డిమాండ్ చేసిన పీఆర్ ఏఈ జగదీష్.
- 90000 లంచం తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్న ఏసీబీ అధికారులు.
- విచారణ కోసం పెద్దపల్లి పంచాయతీరాజ్ కార్యాలయానికి తరలించిన ఏసీబీ అధికారులు.



**పెద్దపల్లి, ప్రతినిధి జూలై 12 ( తెలంగాణ పత్రిక ) :**ఉమ్మడి కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా అవినీతి నిరోధక శాఖ అధికారులు అవినీతి అధికారులపై ఉక్కుపాదం మోపుతున్నారు. ఏసీబీ డీఎస్పీ విజయ్ కుమార్ ఆధ్వర్యంలో తన బృందం విస్తృతస్థాయి దాడులు నిర్వహిస్తోందిజిల్లాలో ఇటీవల కాలంలో పలు కార్యాలయాల్లో అవినీతి ఆరోపణలు వెల్లువెత్తున్న నేపథ్యంలో బాధితుల నుంచి ఫిర్యాదు వచ్చిన వెంటనే ఏసీబీ అధికారులు రంగంలోకి దిగి అవినీతి అధికారుల భరతం పడుతున్నారు. తాజాగాఓ లంచగొండి అధికారి అవినీతి నిరోధక శాఖ అధికారులకు చిక్కాడు. పెద్దపల్లి జిల్లా కాల్వ శ్రీరాంపూర్ మండలం గంగారం వద్ద పంచాయతీరాజ్ ఏఈ జగదీష్ రూ.90 వేలు లంచం తీసుకుంటుండగా కరీంనగర్ ఏసీబీ డీఎస్పీ విజయ్ కుమార్ ఆధ్వర్యంలో శనివారం పట్టుకున్నారు.కాల్వ శ్రీరాంపూర్ పంచాయతీరాజ్ ఏఈ జగదీష్ ఓదెల మండలం బాయమ్మపల్లి గ్రామానికి చెందిన కాంట్రాక్టర్ రాజు నుండి సీసీ రోడ్డు బిల్లు మంజూరు కోసం రూ.90 వేలు డిమాండ్ చేశాడు. దీంతో బాధితుడు ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు. దీంతో పథకం ప్రకారం.. బాధితుడి నుండి ఏఈ డబ్బులు తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు పట్టుకున్నారు

# రాష్ట్ర సేవాలాల్ సేన ప్రధాన కార్యదర్శిగా బుల్లెట్ కృష్ణ నాయక్ నియామకం



**కోటగిరి తెలంగాణ పత్రిక 12 :**రాష్ట్ర సేవాలాల్ సేన కార్యాలయంలో ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం సందర్భంగా తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన డాక్టర్ బుల్లెట్ కృష్ణ నాయక్ రాష్ట్ర ఆర్గనైజేషన్ ప్రధాన కార్యదర్శిగా నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షుడు అంగోతు రాంబాబు నాయక్ ఉత్తర్వులు జారీ చేశారు. కృష్ణా నాయక్ సేవలు జాతికి అవసరమని ప్రశంసించారు. అనంతరం ఆయనకు నియామక పత్రాన్ని అందజేస్తూ శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ భూక్యా రవి రాథోడ్ఉపాధ్యక్షుడిగా పాత్లావత్ రవి నాయక్ గ్రేటర్ ఇంచార్జ్ ధారావత్ గణేష్ నాయక్ నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు కోలా సీతారాం నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ఆకుల రాజయ్య కుటుంబాన్ని పరామర్శించిన మాజీ మంత్రి కొప్పులలి




**తెలంగాణ పత్రిక జూలై 12 ధర్మారం :**ఆరు నెలలుగా జీతాలు ఆవేదన తో గుండె పోటు తో మృతి చెందిన ఆకుల రాజయ్య కుటుంబాన్ని పరామర్శించిన మాజీ మంత్రి కొప్పులధర్మారం మండలం దొంగతుర్తి గ్రామానికి చెందిన పారిశుధ్య కార్మికుడు ఆకుల రాజయ్య గారు ఇటీవలే వారికి ఆరు నెలల నుండి జీతాలు రావడం లేదని ఆవేదన తో గుండె పోటుతో మృతి చెందడం జరిగింది.శనివారం రాజయ్య వారి కుటుంబాన్ని పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపి,10 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ గారు అందించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ పారిశుధ్య కార్మికులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు నెలల నుంచి జీతాలు ఇవ్వక పోవడంతో జీతాలు ఇవ్వడని ఎమ్మార్వో ఆఫీస్ ధర్నా చేస్తూ ఆవేదనకు లోనై రాజయ్య హటాత్తుగా గుండె పోటుతో మృతి చెందాడని అన్నారు ప్రభుత్వం ద్వారా రాజయ్య కుటుంబానికి ఎలాంటి స్పందన లేదు అధికారులు, ఇక్కడి మంత్రి కూడా ఆదుకుంటామని ఏవిధమైన హామీ ఇవ్వలేదు..రాజయ్య కుటుంబాన్ని ఆదుకోవాలని, కచ్చితంగా ఆ కుటుంబానికి న్యాయం జరిగాయని బిఆర్ఎస్ పార్టీ తరుపు నుండి డిమాండ్ చేశారు మాజీ మంత్రి గారితో టిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు

# బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు చరిత్రాత్మకం

■ జాతీయ బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షులు పరమాల మల్లేశం యాదవ్



**రాజన్న సిరిసిల్ల జిల్లా :ఆర్ సి తెలంగాణ పత్రిక జులై 12:** రాజన్న సిరిసిల్ల జిల్లా వీర్నపల్లి మండల కేంద్రంలో ఈరోజు జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆర్ కృష్ణయ్య ఆదేశాల మేరకు జిల్లా అధ్యక్షులు మేకల పరుశురాముల సూచనల మేరకు వీర్నపల్లి మండల అధ్యక్షులు పరమాల మల్లేశం యాదవ్ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షులు మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికలకు లైన్ క్లియర్ బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఆర్డినెన్స్ తీసుకురావాలని కేబినెట్ నిర్ణయం స్థానిక సంస్థలలో పెరగనున్న బీసీల ప్రతిని ద్యేమ్ స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 సాధన రిజర్వేషన్ కల్పించేందుకు ఆర్డినెన్స్ తీసుకురావాలని రాష్ట్ర కేబినెట్ నిర్ణయించడంతో ఎవరు కోర్టును ఆశ్రయించకుంటే సెప్టెంబర్ నెల ఆఖరిలోగా గ్రామపంచాయతీ మండల జిల్లా పరిషత్ ఎన్నికలు పూర్తయ్య అవకాశాలు ఉన్నాయి స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించిన నెల రోజుల్లో రిజర్వేషన్లు ప్రక్రియ పూర్తి చేసి సెప్టెంబర్ నెల వరకు ఎన్నికలు పూర్తి చేయాలని హైకోర్టు ప్రభుత్వానికి గడువు విధించిన విషయం తెలిసిందే అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా బీసీ కుల గణన చేపట్టి విద్యా ఉద్యోగాలు స్థానిక సంస్థలు 42 శాతం ఇచ్చిన ఆమె మేరకు కుల గణనా చేపట్టి ఈ బిల్లును రాష్ట్రపతి ఆమోదం కోసం పంపించారు ఆర్డినెన్ను గవర్నర్ ఆమోదం తెలిపితే ప్రభుత్వం ఇది రిజర్వేషన్ సంబంధించి జీవోను జారీ చేయనున్నది ఈ జీవోను సవాల్ చేస్తూ ఎవరు కూడా కోర్టును ఆశ్రయించకుండా ఉండేందుకు ముందస్తుగా కోర్టులో కెవి యాట్ దాఖలు చేయాలని నిర్ణయించింది 30% సీట్లను జనరల్ కు కేటాయించనున్నారు వాటిలో కూడా బీసీలు పోటీ చేసే తమ ప్రతినిధ్యాన్ని పెంచుకునే అవకాశాలు ఉన్నాయి బిజెపి పార్లమెంట్ ఎంపీలు ఎమ్మెల్యేలు వారందరూ కూడా బీసీల పక్షాన ఉండి పార్లమెంట్లో ఆమోదింప చేయాలని బిజెపి ప్రభుత్వానికి మేము తెలుపుకుంటున్నాము బీసీల పక్షాన ఉన్నటువంటి ప్రభుత్వాలను బీసీలు ఆదరిస్తారని నేను వారికి సూచిస్తున్నాను అదేవిధంగా రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వానికి సీఎం రేవంత్ రెడ్డి కి రాష్ట్ర అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ కి బీసీ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ కి వేములవాడ శాసనసభ్యులు ఆది శీనన్న కి ఉమ్మడి కరీంనగర్ జిల్లా కోఆర్డినేటర్ కనమేని చక్రధర్ రెడ్డి కి సిరిసిల్ల జిల్లా ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి రాష్ట్ర ఎమ్మెల్యేలకు ఎమ్మెల్సీలకు అనుబంధ సంఘాలకు జిల్లా నాయకత్వానికి బీసీ 42 శాతం సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా బీసీ కుల బంధువులకు అందరికీ మండల పక్షాన ధన్యవాదాలు అదే మాదిరిగా బిసి జనరల్ స్థానాలు వస్తే బీసీల నుంచి వీర్నపల్లి మండలంలో జాతీయ బీసీ మండల అధ్యక్షులు ఫర్మాల మల్లేశం యాదవ్ గ్రామ గ్రామాన ప్రతి ఒక్కరిని వార్డ్ నెంబర్లను సర్పంచులను మరియు జెడ్పిటిసి గా కూడా మల్లేశం యాదవ్ బరిలో ఉంటాడు అందరిని బరిలో ఉంచుతాము అని నిర్ణయించుకోవడం జరిగింది బీసీ కుల బంధువులు అందరూ ఆదరించాలని వారికి విజ్ఞప్తి చేస్తున్నాము మన బీసీ ఓటు శాతాన్ని పెంచుకోవడం కోసం అందరూ ఏకధాటిగా రావాలని వారికి పిలుపునిస్తున్నాను ఈ కార్యక్రమంలో బీసీ నాయకులు ఉపాధ్యక్షులు సీర్ల శ్రీనివాస్, సలహాదారుడు దేశ సత్తయ్య, అధికార ప్రతినిధి నరేందర్, కోశాధికారి తిరుపతి ,కార్యదర్శి ఆకుల మహేందర్ కళాకారుల మండల అధ్యక్షుడు నేరెళ్ల ముత్యం ,కార్యవర్గ సభ్యులు పిట్ల రాజేశం, దేశరాజ్ దేవయ్య తదితరులు పాల్గొన్నారు.

## బాచుపల్లిలోని ప్రణీత్ ఆంటీలియా గేటెడ్ కమ్యూనిటీలో పర్యటించిన మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్



**కుత్బుల్లాపూర్ /జూలై /12 (తెలంగాణ పత్రిక ప్రతినిధి లక్ష్మణ్):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బాచుపల్లి,ప్రణీత్ ఆంటీలియా గేటెడ్ కమ్యూనిటీ వాసుల విన్నపం మేరకు మాజీ ఎమ్మెల్యే,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ ఈ రోజు ప్రణీత్ ఆంటీలియా గేటెడ్ కమ్యూనిటీ లో పర్యటించడం జరిగింది. గేటెడ్ కమ్యూనిటీ ప్రజల రహదారి సమస్యను తెలుసుకొని ఆ ప్రాంతం ప్రజలకు జరుగుతున్న అన్యాయం పట్ల సంబంధిత అధికారులతో మాట్లాడారుఅనంతరం ప్రణీత్ ఆంటీలియా గేటెడ్ కమ్యూనిటీ గుండా 100 అడుగుల రహదారి ప్రవేశపెట్టే ప్రయత్నాలు నిలిపివెయ్యాలని సంబంధిత అధికారులను కోరారు ఎన్నో సంవత్సరాల నుండి నివసిస్తున్న ప్రజలను భయభ్రాంతులకు గురిచేయొద్దన్నారుఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మీడియాతో మాట్లాడుతూప్రణీత్ ఆంటీలియా గేటెడ్ కమ్యూనిటీ గుండా ఏర్పాటు చేసే రహదారి ప్రయత్నలను తీవ్రంగా ఖండించారురియల్ ఎస్టేట్ భడా వ్యాపరులు వారి స్వలాభ ప్రయోజనాల కోసం ప్రభుత్వాన్ని, ప్రజలను తప్పుత్రోవ్వా పట్టించే ప్రయత్నం చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను కోరారుప్రణీత్ ఆంటీలియా కాంపౌండ్ వెనుక భాగంలోని భూమి సర్వే నం.170 మరియు ఉప సర్వే నంబర్లు, నిషేధిత జాబితాలో ఉన్నాయని అదేవిధంగా ఈ విషయాన్ని ముఖ్యమంత్రి శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి ,ఇంచార్జ్ మంత్రివర్యులు శ్రీ శ్రీధర్ బాబు దృష్టికి తీసుకెళ్తానని భరోసా ఇచ్చారుఈ భూమిని సర్వే జరిపించి మల్లంపేట నివాసితుల కోసం కమ్యూనిటీ హాల్ ఫంక్షన్ హాల్ వంటి ప్రజా ప్రయోజనార్ధ కార్యక్రమాల కోసం వినియోగిస్తామని హామీ ఇచ్చారు

ఈ కార్యక్రమంలో ప్రణీత్ ఆంటీలియా వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు మహేష్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి నాగేశ్వరరావు, ఉపాధ్యక్షులు శ్రీ రాజ్ రెడ్డి గార్లతో పాటు కమ్యూనిటీ వాసులు, అధికారులతో పాటు తదితరులు పాల్గొన్నారు

# చత్తీస్‌ఘడ్‌లో లొంగిపోయిన 23 మంది నక్సలైట్లు



**సుక్మా:** కరుడుగట్టిన 23 మంది నక్సలైట్లు ఇవాళ చత్తీస్‌ఘడ్‌లో లొంగిపోయారు. దీంట్లో మూడు జంటలు కూడా ఉన్నాయి. ఆ మొత్తం నక్సలైట్లపై సుమారు కోటి 18 లక్షల నజరానా ఉన్నది. సుక్మా జిల్లాలో ఆ నక్సల్స్ లొంగిపోయినట్లు సీనియర్ పోలీసు అధికారి తెలిపారు. సరెండర్ అయిన నక్సల్స్‌లో 11 మంది సీనియర్ కేడర్ సబ్యులు ఉన్నారు.పీపుల్స్ లిబరేషన్ గెరిల్లా ఆర్మీ బెటాలియన్ నెంబర్ 1లో వాళ్లు ఉంటున్నారు. మావోయిస్టు ఐడియాలజీ, గిరిజనులపై నక్సల్స్ పాల్పడుతున అకృత్యాలను తట్టుకోలేక లొంగిపోయారని సుక్మా ఎస్పీ కిరణ్ చావన్ తెలిపారు. లొంగిపోయిన నక్సల్స్‌లో 9 మంది మహిళలు ఉన్నారు. లోకేశ్ అలియాస్ పొడియం బీమా, రమేశ్ అలియాస్ కల్మా కేసా, కవాసి మాసా, మడ్కమ్ హంగా, నుపు గంగి, పునెం దేవి, పరాస్కి పాండే, మాద్వి జోగా, నుప్పు లచ్చు, పొడియం సుక్రామ్, దుది బీమా.. ప్రతి ఒక్కరిపై 8 లక్షల నజరానా ఉంది.డివిజనల్ కమిటీ సభ్యుడిగా లోకేశ్ ఉన్నాడు. పీఎల్ఎల్ఏకు చెందిన బెటాలియన్ తగ్గిపోతున్నట్లు పోలీసులు చెప్పారు. సుక్మా-బీజాపూర్ అంతర్ జిల్లా సరిహద్దుల్లో ప్రాబల్యం తగ్గినట్లు ఎస్పీ చావన్ చెప్పారు. నలుగురు నక్సల్ కేడర్‌పై 5 లక్షలు, మరొకరిపై మూడు లక్షలు, మరో ఏడు మందిపై లక్ష చొప్పున నజరానా ఉన్నట్లు చావన్ తెలిపారు.

# స్వల్ప కాలంలోనే మరిన్ని కొత్త రైళ్లు

– కేంద్ర రైల్వే సహాయ మంత్రి సోమన్న



**బళ్లారి(బెంగళూరు):** దేశంలో మోదీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి రైల్వేలో విప్లవాత్మక మార్పులొచ్చాయనీ, తాను పదవీబాధ్యతలు స్వీకరించిన స్వల్పకాలంలోనే రాష్ట్రంతో సహా అనేక ప్రదేశాలలో మరిన్ని రైళ్లు మంజూరయ్యాయని కేంద్ర రైల్వే సహాయ మంత్రి సోమన్న అన్నారు. బళ్లారి రైల్వే స్టేషన్‌లో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. పది వందేభారత్ రైళ్లు నడుపుతోందన్నారు. మరిన్ని రైళ్లు నడుస్తున్నాయని, స్లీపర్ వందే భారత్ రైలు త్వరలో ప్రారంభిస్తామన్నారు.యూపీఏ హయాంలో నిలిచిపోయిన అన్ని ప్రాజెక్టులు పూర్తయ్యాయన్నారు. 3,300 అండర్‌పాసలు, ఓవర్ పాస్‌లు మాత్రమే నిర్మించారన్నారు. బీజేపీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి 6,600కిపైగా వంతెనలను నిర్మించినట్లు తెలిపారు. దీని కారణంగా చాలా రైల్వే సమస్యలు పరిష్కారమ య్యాయని తెలిపారు. గురువారం చిక్కమగళూరు-తిరుపతి కొత్త రైలును ప్రారంభించినట్లు తెలిపారు. రాష్ట్రంలో ప్రస్తుతం 14 కొత్త రైళ్లు నడుస్తున్నాయన్నారు. మోదీ మూడోసారి ప్రధానమంత్రి అయిన తరువాత కర్ణాటక కూడా అభివృద్ధి చెందుతుందన్నారు.ఈ కారణంగా అధిక ప్రాధాన్యం ఇస్తున్నట్లు తెలిపారు. లెవెల్ క్రాసింగ్ రైల్వే శాఖకు పెద్ద తలనొప్పిగా మారిందన్నారు. ప్రస్తుతం దానిని దశల వారీగా పరిష్కరిస్తున్నట్లు తెలిపారు. చిక్కజాజూరు బళ్లారి రైల్వే డబ్లింగ్ పనులు చాలా రోజులుగా నిలిచిపోయాయన్నారు. ఇందుకోసం కేంద్ర ప్రభుత్వం రూ.3300 కోట్లు మంజూరు చేసిందన్నారు. పనులు కూడా త్వరలో ప్రారంభమవుతాయని అన్నారు.అమృత్ స్టేషన్ ప్రాజెక్టు కింద అనేక చోట్ల రైల్వే స్టేషన్ల ఆధునికీకరణ చేపడుతున్నామని తెలిపారు. దేశ ప్రతిరూపాన్ని మార్చడానికి మోదీ కర్ణాటకకు ప్రాధాన్యం ఇస్తున్నారన్నారు. రాష్ట్రంలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలన్నారు. పునరుజ్జీవనం బళ్లారి జిల్లా చుట్టూ 40 కిలోమీటర్లు ఎక్కడా రైల్వే క్రాసింగ్‌లు లేకుండా అన్ని చోట్లా ఎల్‌వోబీలు, ఆర్‌ఓబీలు నిర్మించాలని ప్రణాళిక రూపొందించినట్లు తెలిపారు.త్వరలోనే ఈ విషయంలో ఒక ఉత్తర్వు జారీచేసి సర్వే నిర్వహించాలని ఆదేశిస్తానన్నారు. నేను వచ్చినప్పటి నుంచి బళ్లారిలో అన్ని పనులకు ప్రాధాన్యం ఇచ్చానన్నారు. రైల్వే ఆధునికీకరణ పనులు పూర్తిస్థాయిలో జరుగుతున్నాయన్నారు. ఎక్కడైనా సమస్యలు ఉన్నాయని తన దృష్టికి తెస్తే వెంటనే పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు.

# అమెరికాలో ఉద్యోగాల కుదింపు

## 1300 మందికిపైగా దౌత్యాధికారుల తొలగింపు



**అమెరికా:** అమెరికాలో ఉద్యోగాల కుదింపు జరుగుతోంది. విదేశాంగ శాఖలో చర్యలు చేపట్టిన అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌యంత్రాంగం.. 1300 మందికిపైగా దౌత్యాధికారులను తొలగించేందుకు సిద్ధమైంది. ఆ జాబితాలో 1107 మంది సివిల్ సర్వెంట్లు, స్థానికంగా పనిచేస్తున్న 246 మంది దౌత్యవేత్తలు ఉన్నట్లు తెలుస్తోంది. వారందరికీ లేఆఫ్ నోటీసుల జారీ మొదలైనట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి.నోటీసులు అందుకున్న దౌత్యవేత్తలు, సివిల్ సర్వెంట్లను 120 రోజులపాటు సెలవుల్లో ఉంచనున్నారని, ఆ తర్వాత అధికారికంగా ఉద్యోగం నుంచి తొలగిస్తారని తెలిసింది. వారిలో చాలామందికి 60 రోజుల సమయం మాత్రమే ఇచ్చినట్లు సమాచారం. శాఖల పునర్వ్యవస్థీకరణలో భాగంగా దౌత్య ప్రాధాన్యాలపై దృష్టి పెట్టామని తాజా నోటీసుల్లో పేర్కొన్నట్లు తెలుస్తోంది.ట్రంప్ యంత్రాంగం ప్రణాళికను అధ్యక్షుడు ట్రంప్, విదేశాంగ మంత్రి మార్కో రూబియోతోపాటు వారి మిత్రపక్షాలు ప్రశంసిస్తున్నప్పటికీ.. డొనాల్డ్ ట్రంప్ జారీచేసిన వివాదాదాస్పద ఎగ్జిక్యూటివ్ ఆర్డర్ సుప్రీంకోర్టులో విచారణకు రానున్నది. ట్రంప్ జారీచేసిన ఎగ్జిక్యూటివ్ ఉత్తర్వును గురువారం న్యూ హ్యాంప్‌షైర్‌లోని ఫెడరల్ కోర్టు నిలిపివేసింది. కోర్టు ఉత్తర్వు దేశవ్యాప్తంగా వర్తిస్తుంది. అమెరికాలో చట్టవిరుద్ధంగా లేక తాత్కాలిక వీసాలతో నివసిస్తున్న వారికి పుట్టిన పిల్లలకు జన్మతః పౌరసత్వం లభించే చట్టాన్ని రద్దు చేస్తూ ఈ జనవరిలో ట్రంప్ ఎగ్జిక్యూటివ్ ఆర్డర్ జారీచేశారు.ప్రస్తుత, మాజీ దౌత్యవేత్తలు మాత్రం తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. విదేశాల్లో ఇప్పటికే ఉన్న ముప్పుతోపాటు భవిష్యత్తులో ఎదురయ్యే సవాళ్లను ఎదుర్కొనే సామర్థ్యాన్ని తాజా చర్యలు బలహీనపరుస్తాయని వారు ఆందోళన వ్యక్తంచేశారు.కాగా విదేశాంగ శాఖలో ఉద్యోగాల కోతలను నిలిపివేయాలని కోరుతూ అమెరికన్ ఫారిన్ సర్వీసెస్ అసోసియేషన్ గత నెలలోనే ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. విదేశీ సేవలందించే ఈ విభాగానికి అంతరాయం కలిగించడం జాతీయ ప్రయోజనాలను ప్రమాదంలో పడేస్తుందని, ప్రపంచవ్యాప్తంగా ఉన్న అమెరికన్లపై ప్రభావం పడుతుందని అసోసియేషన్ అధ్యక్షుడు టామ్ యజ్‌గెర్డీ అభిప్రాయపడ్డారు.అయితే అమెరికా ప్రభుత్వ వ్యయాల తగ్గింపు ప్రణాళికలో భాగంగా పెద్దఎత్తున ఫెడరల్ ఉద్యోగులను ట్రంప్ యంత్రాంగం తొలగిస్తోంది.

# ఐఐఎమ్ కోల్‌కతాలో దారుణం

## బాయ్స్ హాస్టల్‌లో యువతిపై అత్యాచారం




**పశ్చిమ బెంగాల్ :** పశ్చిమ బెంగాల్ లో దారుణం చోటుచేసుకుంది. ఓ యువకుడు.. యువతిపై అత్యాచారం చేశాడు. ఐఐఎమ్ బాయ్స్ హాస్టల్‌లో ఈ దారుణానికి ఒడిగట్టాడు. బాధిత యువతి పోలీసులకు ఫిర్యాదు చేయటంతో దారుణం వెలుగులోకి వచ్చింది. బాధిత యువతి పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్న వివరాల మేరకు.. ఓ యువతి కోల్‌కతా ఐఐఎమ్‌లో ఫస్ట్ ఇయర్ చదువుతోంది. యువతికి సెకండ్ ఇయర్ చదివే యువకుడితో సోషల్ మీడియా ద్వారా పరిచయం అయింది. ఇద్దరూ తరచుగా చాటింగ్, ఫోన్లు చేసుకునేవారు.గత కొంత కాలంనుంచి ఆ యువతికి తోటి విద్యార్థినితో గొడవలు జరుగుతున్నాయి. శుక్రవారం రాత్రి యువతి సెకండ్ ఇయర్ యువకుడికి ఫోన్ చేసింది. విషయం చెప్పి ఏం చేయాలో సలహా అడిగింది. 'ఈ విషయం గురించి చర్చిద్దాం.. మా హాస్టల్‌కు వచ్చేయ్'అని అన్నాడు. అమె అతడ్ని గుడ్డిగా నమ్మింది. మరో స్నేహితురాలిని వెంట బెట్టుకుని అక్కడికి వెళ్లింది. ఒంటరిగా మాట్లాడదాం అని చెప్పి.. ఆ యువకుడు ఆమెను తన గదిలోకి తీసుకెళ్లాడు. లోపలికి వెళ్లిన తర్వాత తినడానికి తిండి, తాగడానికి కూల్ డ్రింక్స్ ఇచ్చాడు.అతడు పెట్టిన ఆహారం తినగానే ఆమె స్పృహ కోల్పోయింది. తర్వాత అతడు ఆమెపై అత్యాచారం చేశాడు. ఈ విషయం బయటకు చెబితే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించాడు. యువతి అతడి బెదిరింపులకు భయపడలేదు. అక్కడినుంచి తప్పించుకుని పోలీస్ స్టేషన్‌కు వెళ్లింది. అతడిపై పోలీసులకు ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు. అదే రోజు రాత్రి ఐఐఎమ్ హాస్టల్‌లో అతడ్ని అదుపులోకి తీసుకున్నారు. అతడ్ని విచారిస్తున్నారు. బాధిత యువతికి వైద్య పరీక్షలు నిర్వహించారు. దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

# ఏ పార్టీలో ఉండాలనేది ప్రజలే నిర్ణయిస్తారు

– ఎమ్మెల్యే జీటీ దేవెగౌడ



**బెంగళూరు:** ఏ పార్టీలో ఉండాలనేదిగానీ, వచ్చే ఎన్నికల్లో పోటీ చేయాలనేదిగానీ నియోజకవర్గ ప్రజలే నిర్ణయిస్తారు కానీ పోటీ చేయడం మాత్రం తథ్యమని చాముండేశ్వరి ఎమ్మెల్యే జీటీ దేవెగౌడ స్పష్టం చేశారు. మైసూరులో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. జేడీఎస్ ఎమ్మెల్యేగా గెలిచానన్నారు. పార్టీ ప్రముఖ నేతలతో సరిపడక దూరంగా ఉన్నానన్నారు. జేడీఎసలో కొనసాగాలా లేదా బీజేపీ, కాంగ్రెస్ లలోకి వెళ్లాలా అనేది ప్రజలు తీర్మానిస్తారన్నారు.కాంగ్రెస్ కి రావాలని సీఎం సిద్దరామయ్య లేదా డీసీఎం డీకే శివకుమార్ పిలవలేదన్నారు. బీజేపీ నాయకులు కూడా ఆహ్వానించలేదన్నారు. జేడీఎస్ వారు ఇటీవల జరిగిన చన్నపట్టణ ఎన్నికలకు పిలవలేదన్నారు. పార్టీ ప్రణాళికా సంఘం అధ్యక్షుడినైనా ఎవరూ ఆహ్వానించలేదన్నారు. నా రాజకీయ భవిష్యత్తు కాలమే నిర్ణయిస్తుందన్నారు.సిద్దరామయ్య లాంటి బలమైన నాయకుడిపైనే గెలిచానన్నారు. కానీ కుమారస్వామి, సురేశ్‌బాబుకు శాసనసభలో పార్టీపక్షనేత అవకాశం ఇచ్చారన్నారు. అందుకే ఎమ్మెల్యేగా నా నియోజకవర్గ పరిధిలో పనిచేస్తున్నా అన్నారు. నిఖిల్ కుమారస్వామిమూడు ఎన్నికల్లో ఓడారని, అయితే పార్టీని ముందుకు తీసుకెళ్లే సత్తా ఉందన్నారు.

# శుభకార్యానికి వెళ్లి వస్తున్నారు

## సడెన్‌గా కాలువలోకి దూసుకెళ్లిన కారు



**బీహార్ :** బీహార్‌లోని పాట్నా జిల్లాలోని పాలిగంజ్ సబ్ డివిజన్‌లోని రాణితలాబ్ పోలీస్ స్టేషన్ ప్రాంతంలో శనివారం తెల్లవారుజామున ఒక ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. రాణితలాబ్ పోలీస్ స్టేషన్ ప్రాంతంలోని సరయ్య గ్రామం సమీపంలో ఒక కారు అదుపు తప్పి కాలువలో పడింది. ఈ ప్రమాదంలో ముగ్గురు మరణించగా, ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు.ఈ సంఘటన గురించి సమాచారం అందుకున్న స్థానిక పరిపాలన బృందం, చుట్టుపక్కల ప్రజలు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. జెసిబి సహాయంతో కారును బయటకు తీశారు, కానీ అప్పటికి కారులో ఉన్న ఐదుగురిలో ముగ్గురు చనిపోయారు. ఇద్దరు వ్యక్తులు తీవ్రంగా గాయపడగా, వారిని చికిత్స కోసం పాట్నా ఎయిమ్స్‌కు తరలించారు. మృతులను 52 ఏళ్ల నిర్మలా దేవి, 36 ఏళ్ల నీతు సింగ్, 10 ఏళ్ల అస్తితు కుమారిగా గుర్తించారు.వారంతా వైశాలి జిల్లాలోని మహువా ప్రాంతానికి చెందినవారు. గాయపడిన వారిలో నందన్ సింగ్, రిద్ధి సింగ్ ఉన్నారు, వారు చికిత్స పొందుతున్నారు. సమాచారం ప్రకారం.. వారు ఒకరి వివాహ వార్షికోత్సవంలో పాల్గొనడానికి ఛత్తీస్‌గఢ్ నుండి వైశాలిలోని హాజీపూర్‌కు వెళుతున్నారు. అప్పుడు ఈ ప్రమాదం జరిగింది. సంఘటన గురించి సమాచారం అందగానే, కుటుంబంలో అరుపులు, ఏడుపులు మిన్నంటాయి. కుటుంబం మొత్తం శోకసంద్రంలో మునిగిపోయింది.ఈ సంఘటన గురించి ఎస్‌హెచ్‌ఓ ప్రమోద్ కుమార్ మాట్లాడుతూ.. ఉదయం పోలీస్ స్టేషన్ ప్రాంతంలోని సరయ్య గ్రామం సమీపంలో కాలువలో కారు బోల్తా పడిందని పోలీసులకు సమాచారం అందిందని, ఆ తర్వాత స్థానికులు, జెసిబి సహాయంతో పోలీసు బృందం కాలువ నుండి కారును బయటకు తీశారని చెప్పారు. కానీ అప్పటికి కారులో ఉన్న ఐదుగురిలో ముగ్గురు చనిపోయారు. ఇద్దరు గాయపడ్డారు. గాయపడిన వారిని ఆసుపత్రికి తరలించారు. వారంతా ఛత్తీస్‌గఢ్ నుండి వైశాలికి వెళ్తున్నారు

# బంగ్లాదేశ్ ప్రియురాలి చొరబాటుకు సహాయం. కర్ణాటక వ్యక్తి అరెస్ట్

**అగర్తల:** బంగ్లాదేశ్ ప్రియురాలు భారత్‌లోకి అక్రమంగా చొరబడేందుకు కర్ణాటక వ్యక్తి సహాయం చేశాడు.త్రిపురలోకి ప్రవేశించించిన ఆ మహిళను సరిహద్దు భద్రతా దళం (బీఎస్ఎఫ్) సిబ్బంది అదుపులోకి తీసుకున్నారు. ఆమెను ప్రశ్నించిన తర్వాత త్రిపురలో ఉన్న ప్రియుడ్ని కూడా అరెస్ట్ చేశారు. బంగ్లాదేశ్‌లోని బోగ్రా జిల్లాకు చెందిన 35 ఏళ్ల మహిళ గతంలో ముంబైలోని ఒక బ్యూటీ పార్లర్‌లో, ఆ తర్వాత బెంగళూరులోని ఒక ప్రైవేట్ సంస్థలో పని చేసింది. ఈ సందర్భంగా బీదర్‌కు చెందిన కాంట్రాక్టర్ దత్తా యాదవ్‌తో ఆమెకు పరిచయం ఏర్పడింది. దీంతో వీరిద్దరూ రిలేషన్‌లో ఉన్నారు.కాగా, కొంత కాలం తర్వాత ఆ మహిళ బంగ్లాదేశ్‌కు తిరిగి వెళ్లింది. అయితే కర్ణాటకకు తిరిగి రావాలని ప్రియుడైన దత్తా యాదవ్ ఆమెను కోరాడు. తాను సహాయం చేస్తానని చెప్పిన అతడు త్రిపుర చేరుకున్నాడు. వీరిద్దరూ కలిసి రైలులో బెంగళూరు చేరుకోవాలని ప్లాన్ వేశారు. ఈ నేపథ్యంలో జూలై 9 బంగ్లాదేశ్ మహిళ ఎలాంటి పత్రాలు, వీసా లేకుండా త్రిపురలోకి అక్రమంగా ప్రవేశించింది.మరోవైపు ఈ సమాచారం తెలుసుకున్న బీఎస్ఎఫ్ సిబ్బంది ఆ మహిళను అరెస్ట్ చేశారు. త్రిపుర పోలీసులకు ఆమెను అప్పగించారు. ఆ మహిళను ప్రశ్నించగా అక్రమ చొరబాటుకు ప్రియుడు దత్తా యాదవ్ సహకరించినట్లు తెలిపింది. దీంతో త్రిపురలో ఉన్న ఆమె ప్రియుడ్ని కూడా పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీస్ అధికారి తెలిపారు. బంగ్లాదేశ్ మహిళ అక్రమంగా దేశంలోకి ప్రవేశించడానికి సహాయం చేసిన ఏజెంట్లు ఎవర్నది దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు.